పరబ్రహ్మణే నమః.

శ్రీమదష్టాదశ మహాపురాణాంతర్గతంబగు
శ్రీస్కాంద పురాణమందలి

శ్రావణమాస మాహాత్మ్యము.

ఈ గ్రంథము

బ్రహ్మశ్రీ చల్లా నాగలింగశాస్త్రులవారి పుత్రుఁడగు
లక్ష్మీనృసింహశాస్త్రిచే

ఆంధ్రతాత్పర్యసహితముగా చేర్పఁబడి,

బ్రహ్మశ్రీ కాపూరి రంగయ్యశాస్త్రులవారిచేఁ
పరిష్కరింపఁబడి,

స్వకీయ శ్రీ
ఆర్యానంద ముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రకటింపఁబడియె,

ప్రథమ ముద్రణము ౧౦౦ ప్రతులు.

మచిలీపట్టణము.

దీని వెల రు. 1—0—0

1932

శ్రీరస్తు.

స్కాంద పురాణాంతర్గత

శ్రావణమాస మాహాత్మ్యమ్.

శ్లో॥ శుక్లాంబరధరంవిష్ణుం శశివర్ణంచతుర్భుజం । ప్రసన్న వదనంధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే॥ వ్యాసంవశిష్ఠనప్తారం శక్తేః పౌత్రమకల్మషం । పరాశరాత్మజంవందే శుకతాతంతపోనిధిం॥ వ్యాసాయవిష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే । నమోవై బ్రహ్మనిధయే వాసుదేవాయ తేనమః ॥ అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే। సదైకరూపరూపాయ విష్ణవేసర్వజిష్ణవే ॥ నారాయణం నమస్కృత్య నరంచైవనరోత్తమం । దేవీంసరస్వతీంచైవ తతోజయముదీరయేత్॥ అభ్రశ్యామః పింగజటాబద్ధ కలాపః ప్రాంశుర్దండీ కృష్ణమృగత్వక్పరిధానః। సర్వాన్ లోకాన్ పావయమానః కవిముఖ్యఃపారాశర్యః పరమసురూపం వివృణోతు॥ అచతుర్వదనో బ్రహ్మాద్విబాహురపరోహరిః। అఫాలలోచనశ్శంభుర్భగవాన్ బాదరాయణః॥

శౌనకఉవాచ॥ శ్లో॥ సూతసూత మహాభాగ వ్యాసశిష్యమహామతే। త్వదీయవదనాంభోజా దుపాఖ్యానానిశృణ్వతాం ॥ తృప్తిర్నజాయతేభూయశ్శ్రావణేచ్ఛాప్రవర్ధతే॥

తా॥ మహానుభావుడవును విశేషమైన జ్ఞానము గలవాడవును వ్యాసమునీశ్వరునకు శిష్యుడవునగు ఓసూతమునీశ్వరా! నీముఖ పద్మమువలన ననేకయితిహాసములను వింటిమి. ఆయినను తృప్తి తీరలేదు, తిరిగి శ్రావణమాస మాహాత్మ్యము వినవలయునని కోరిక గలిగి యున్నది. అని శౌనకుడు పలికెను.

శ్లో॥ కార్తికస్యచమాహాత్మ్యం తులాసంస్థేదివాకరే। మాఘమాసస్యమాహాత్మ్యం మకరస్థేదివాకరే। వైశాఖమాసమాహాత్మ్యం తథామేషగతేరవౌ ॥ తత్రతత్రచయేధర్మాః కథితాస్సర్వశస్త్వయా॥

తా॥ ఓమునీశ్వరుడా! సూర్యుడు తులారాశియందు ప్రవేశించి నప్పుడు కార్తికమాస మాహాత్మ్యమును సూర్యుడు మకరరాశియందు ప్రవేశించి నప్పుడు

మాఘమాస మాహాత్మ్యమును సూర్యుఁడు మేషరాశి యందు ప్రవేశించి నప్పుడు వైశాఖమాస మాహాత్మ్యమును చెప్పియా యా మాసముల యందు జేయతగిన ధర్మములను సవిస్తరముగా జెప్పియుంటిరి.

శ్లో॥ ఏతేభ్యోప్యధికః కశ్చిన్మాసశ్చేత్తవసంమతః । యచ్ఛ్రుత్వాపునరన్యత్ర శ్రోతుమిచ్ఛానవోభవేత్ । శ్రద్ధాళోశ్శ్రోతురగ్రేతు వక్తాగోప్యం నకారయేత్ ॥

తా॥ ఓమునీశ్వరుడా! ఏమాసము యొక్క మహిమను వినిన యెడల మఱి యొకధర్మమును వినవలయునని కోరిక కలుగదో అటువంటిదియు ఈచెప్పబడిన మాసములకంటె నుత్తమమైన మాసమున్న యెడల చెప్పవలయును. ఎవరైనను ధర్మమును వినవలయునని కోరిక గలిగి యున్నయెడల తెలిసినవారు దానిని చెప్పవలయును గాని దాచగూడదు.

సూతః॥ శ్లో॥ శృణుధ్వంమునయస్సర్వే భవతాంవాఖ్యగౌరవాత్ । తుష్టోహంనచగోప్యంమే భవదగ్రేతుకించన ॥

తా॥ సూతుడు చెప్పుచున్నాఁడు. ఓశౌనకాది మునులారా! మీరందరు వినుఁడు. మీకందరకు నాయందుండు గౌరవమువలనసంతసించితిని. ఇంతశ్రద్ధ గలిగి యున్న మీయెదుటను సర్వమును జెప్పెదనుగాని రహస్యముగా నుంచువాడను కాను.

శ్లో॥ అదాంభిత్వంతథాస్తిక్య మశఠత్వంసుభక్తతా । శుశ్రూషత్వంవినీతత్వం బ్రహ్మణ్యత్వంసుశీలతా॥ ధృవత్వంచశుచిత్వంచ తపస్విత్వానసూయతే। ఏతేద్వాదశసంఖ్యాకా గుణాశ్శ్రోతుఃప్రకీర్తితాః॥ తేసర్వేపిభవత్స్వేవ తుష్యంస్తత్వాంబ్రవీమ్యతః॥

తా॥ డాంబికము లేకయుండుట, ఈశ్వరుండుండు ననుట, ద్వేషము లేక పోవుట, భక్తికలిగి యుండుట, పెద్దలను సేవించుట, నమ్రగా నుండుట, సమస్త విద్యలు నేర్చి యుండుట, మంచిస్వభావము గలిగియుండుట, ధైర్యము గలిగియుండుట, శుచిగానుండుట, తపస్సు జేసికొనుట, అసూయతలేకపోవుట, అనునట్టి గుణములు పండ్రెండును ధర్మములను వినవలయునను వారికి ముఖ్యముగా నుండవలయును. కాఁబట్టి అట్టి సమస్తగుణములు మీయందు నున్నందు వలన సంతోషించి యథార్థముగా నంతయు మీకు జెప్పదలచిన వాడనైతిని.

శ్లో॥ సనత్కుమారో మేధావీ ధర్మజిజ్ఞాసురానతః । ఈశ్వరం పరిపప్రచ్ఛ భక్త్యాపరమయాయుతః॥

తా॥ ఓమునులారా! మిక్కిలిజ్ఞాన సంపన్నుడైన సనత్కుమారుడుధర్మములను దెలిసికొన నిశ్చయించినవాడై యీప్రకారముగా నడిగెను.

సనత్కుమారః॥ శ్లో॥ దేవదేవమహాదేవ యోగిధ్యేయపదాంబుజ। వ్రతానిబహుళ స్త్వత్త శ్శ్రుతాధర్మాశ్చసర్వశః॥

తా॥ సనత్కుమారుడడుగుచున్నాడు. దేవతులకు దేవుడవును మునీశ్వరులచే ధ్యానము చేయుతగిన పాదపద్మములు కలవాడవునగు యోసాంబమూర్తీ! అనేకమైన వ్రతములు ధర్మములు సవిస్తరముగా నీవలన వినియుంటిని.

శ్లో॥ తథాపిశ్రోతుమిచ్ఛైకా వర్తతేహృదిసాంప్రతం । ద్వాదశస్వపిమాసేషు మాసశ్శ్రేష్ఠతమస్స్మృతః । తవప్రీతికరోత్యంతం సిద్ధిదస్సర్వ కర్మణామ్ ॥

తా॥ అయినను ఇప్పుడు నామనస్సునందు మఱియొకకోరికగలదు అది యెట్లనగా పండ్రెండు మాసములలోను శ్రేష్ఠమైనదియు మీకు ప్రియమైనదియు సమస్తకర్మలకు ఫలమునిచ్చు నట్టి మాసమును వినవలయునని కోరిక జనియించి యున్నది.

శ్లో॥ అన్యమాసేకృతంకర్మ తదేవాస్మిన్ కృతంయది । స్యాదనంతఫలం దేవ తంమాసం వక్తుమర్హసి ॥ తత్రత్యాన్ సర్వధర్మాంశ్చ లోకానుగ్రహ కామ్యయా॥

తా॥ ఓస్వామీ ! ఇతరమాస ములయందు జేయు నట్టి కర్మ ఏమాసమందు జేసిన విశేషఫలము నొసగునో అట్టి మాసమును ఆమాసము నందుండెడి సమస్తధర్మములను జెప్పి లోకులను తరింపజేయునను గ్రహము కలవాడ వగుమని సనత్కుమార మునీశ్వరుఁ డీశ్వరునితో బలికెను.

ఈశ్వర ఉవాచ ః శ్లో॥ సనత్కుమారవక్ష్యామి సుగోప్యమపి సువ్రత। శుశ్రూషత్వేనభక్త్యాచ ప్రీతోస్మివిధినందన ॥

తా॥ బ్రహ్మమానస పుత్రుడవునగు యోసనత్కుమారా! నీయొక్కశుశ్రూషచేతను భక్తిచేతను సంతోషించితిని. నేజెప్పెదు ధర్మము రహస్యముగా నుంచ తగినదైనను జెప్పెద వినుము.

శ్లో॥ ద్వాదశస్వపిమాసేషు శ్రావణోమేతివల్లభః । శ్రవణార్హంయన్మహాత్మ్యంతతోసౌశ్రావణోమతః॥

తా॥ పండ్రెండు మాసములలోను శ్రావణ మాసము నాకు చాలా ప్రియమయినది, దాని మహిమ వినతగినది గాన శ్రావణ మాసమని పెద్దలచే నుడువఁబడియున్నది.

శ్లో॥ శ్రవణర్షేం పౌర్ణమాస్యాం తతోపిశ్రావణస్స్మృతః । యశ్చశ్రవణమాత్రేణ సిద్ధిదఃశ్రావణోప్యతః॥

తా॥ శ్రవణ నక్షత్రముతో గూడిన పూర్ణిమ గలదు కాఁబట్టి శ్రావణ మాసమని చెప్పబడు చున్నది, ఏమాస మహిమ వినఁబడినంత మాత్రముననే ఫలము నిచ్చుచున్నదో, అందువలనను ఆమాసము శ్రావణమాసమని చెప్పబడు చున్నది.

శ్లో॥ స్వచ్ఛత్వాచనభస్తుల్యో నభాఇతీతతస్స్మృతః । తత్రత్య ధర్మగణనాంకర్తుం కఃశక్నుయాద్భువి॥

తా॥ ఆకాశమువలె నిర్మలమయినది కాఁబట్టి శ్రావణమాసమునకు, నభా, అనిపేరువచ్చినది, ఆమాసము నందుండు ధర్మములను లెక్క పెట్టుటకు ఈ భూమియందు నెవఁడును సమర్థుఁడు కాఁడు.

శ్లో॥ సర్వతోయత్ఫలంద్రష్టుం చతురాస్యోభవద్విధిః। ద్రష్టుం యత్ఫలమాహాత్మ్యం సహస్రాక్షోభవద్వృషా ॥

తా॥ ఈ శ్రావణ మాస మహిమను సర్వమును చూచుటకు బ్రహ్మ దేవుడు నాలుగు ముఖములుగలవాడయ్యెను, దేవేంద్రుడును వేయి నేత్రములుగలవాడయ్యెను.

శ్లో॥ అనంతోయత్ఫలంవక్తుం సహస్రద్వయ జిహ్వకః । కింబహూక్తేనకోప్యేతద్ద్రష్టుంవక్తుంనచక్షమః ॥

తా॥ ఈ శ్రావణమాస ఫలమును చెప్పుటకు ఆదిశేషుఁడు రెండు వేల నాలుకలు గలవాడయ్యెను. మఱియు నిదియదియని విశేషముగా జెప్ప నేల. ఈమాసము యొక్క ఫలమును జెప్పుటకు ఈప్రపంచములో నెవరును సమర్థులు లేరు.

శ్లో॥ ఏతత్కాలామపిమునే లభతేనాన్యమాసకః । సర్వోవ్రతమయశ్చైవ సర్వోధర్మమయస్స్మృతః॥

తా॥ ఓ మునీశ్వరుఁడా! ఈ శ్రావణమాస మహిమలో వేదు సారవ వంతు

మహిమనైనను ఇతర మాసములు పొందలేవు, కాఁబట్టి యీ మాసమంతయు వ్రత స్వరూపముగాను ధర్మ స్వరూపముగా నున్నదని మునీశ్వరులు చెప్పిరి.

శ్లో॥ నకోపివాసరోయత్ర వ్రతశూన్యః ప్రదృశ్యతే । ప్రాయేణ తిథయశ్చాపి వ్రతవత్యోత్రమాసికై॥

తా॥ ఈ శ్రాకణమాసమునందు ఒక దినమయినను వ్రతములేని దినములేదు ఈ మాసమునందు తిథులన్నియు వ్రతదినములైనవి.

శ్లో॥ అత్రోచ్యతేమహాయుష్య దర్థవాదోనచోత్రహి। ఆర్తైర్జిజ్ఞాసుభిర్భక్తైస్తథా ర్థార్థిభిర్ముముక్షుభిః ॥ చతుర్విధైరపి జనైస్సేవ్యస్స్వస్వేష్టకాంక్షిభిః॥

తా॥ ఈ శ్రావణమాస మహిమను గురించి చెప్పినదంతయు యదార్థమే గాని స్తోత్రము కాదు ఆర్తులు, జ్ఞానేచ్ఛగల భక్తులు, ప్రయోజనము నపేక్షించువారు, మోక్షాపేక్షగలవారు, ఈ నాలుగు విధములైనవారును తమ తమ కోరికలను పొందుటకు ఈ శ్రావణమాస ధర్మముల నాచరింపవలయును.

సనత్కుమారఉవాచ ॥ శ్లో ॥ భగవన్యత్త్వయాప్రోక్తో వ్రతశూన్యోనవాసరః । ప్రాయేణతిథిరప్యత్ర తన్మమాచక్ష్వసత్తమ ॥ కస్యాంతిథౌ కింవ్రతం స్యాత్కస్మిన్వారేచకింవ్రతం । తత్రతత్రాధికారీ కః కింఫలంకీదృశోవిధిః॥

తా ॥ సనత్కుమారు డడుగుచున్నాఁడు, ఓ సాంబమూర్తీ ! ఈ శ్రావణ మాసమునందు ఒకవారమైనను ఒకతిథియైనను. వ్రతములేనిదికాదు. తిథులన్నియు తరుచుగా వ్రతములు కలవియే యని చెప్పితిమి. దానినే విస్తరించి నాకుచెప్పవలయును. ఏతిథియందేమి వ్రతముకలదు, ఏవారమునందేమి వ్రతముకలదు, ఆయా వ్రతముల నెటువంటివాఁడు చేయవలయును చేసినందువలన నేమిఫలముకలుగును. చేయువిధాన మెటువంటిది.

శ్లో॥ కేనకేనాపిచాచీర్ణ ముద్యాపనవిధిశ్చకః। కోదేవఃకోత్ర పూజ్యస్స్యాత్కాసామగ్రీప్రపూజనస్యకా॥ ప్రధానంపూజనంకుత్ర జాగరశ్చాపితద్విధః । కస్యవ్రతస్యకః కాలస్తత్సర్వం వదమేప్రభో॥

తా ॥ ఈ శ్రావణమాస వ్రతములను పూర్వమందాచరించిన వారెవరు ఉద్యాపనము చేయుటెట్లు. ఏదేవతను పూజింపవలయును ఆపూజకు సామాగ్రియెటు

తా ॥ నిన్ను పూజించినయెడల పంచాయతనపూజ జరుఁగును ఇతరదేవతలను పూజించినయెడలఆవిధముగా సంభవించదు.

శ్లో॥ స్వయంశివ స్త్వంవామేశా శక్తిర్గణపతి స్తథా। దక్షిణో రావక్ష్ణి సూర్యో హృదయే భక్తరాణ్ హరిః॥ అతోఽస్య బ్రహ్మరూపత్వా ద్భవాత్సత్వాద్ధరేరపి॥ భోక్తృత్వాచ్ఛుత వేశాన శ్రేష్ఠత్వే కస్య సంశయః॥

తా ॥ ఓసాంబమూర్తీ! నీవు ప్రధానుడవై యుండగా నీయెడమ భాగమందు శక్తియు, కుడితొడయందు గణపతియు, నేత్రంబులయందు సూర్యుఁడును, భక్తాగ్రగణ్యుఁడగు విష్ణువు హృదయమందును నివసించి యుండుటవలన సృష్టిస్థితిలయములను జేయుటవలనను నీవు బ్రహ్మస్వరూపుఁడవైతివి ఓశివుడా! నీవుసమస్తదేవులకును జీవస్వరూపముగా నుండుటవలన నీవు శ్రేష్ఠుఁడవనుటకు నెవరికి సందేహము లేదు.

శ్లో॥ విరక్తత్వంశితుయతి శ్మశానేపర్వతేస్థితిః। ఉతామృతత్వస్యేశాన మంత్రలింగైనసూక్తకే। పౌరుషేప్రతిపాద్యోసి ఇతిప్రాహుర్మహర్షయః॥

తా ॥ విరక్తినికెంద శ్మశానమునందు, పర్వతములయందు, నీయొక్క నివాసము ప్రతివారికిని వైరాగ్యము నవలంబించి మోక్షాపేక్షులుగా నుండవలయునని బోధించుచున్నది మఱియూ పురుషసూక్తములో (ఉతామృతత్వస్యేశానః) అను మంత్రముచే ప్రతిపాదింపఁబడు దేవుఁడవు నీవేయని మునీశ్వరులు చెప్పుచున్నారు.

శ్లో॥ జగత్సంహారకంహాలా హాలం కేనధృతంగళే। మహాప్రలయకాలాగ్నిం ఫాలేధర్తుంచకః క్షమః॥ భవాంధకూపపతనే హేతుః కేనహా తస్స్మరః। కింవర్ణ్యాం భాగధేయం తేయద్వక్తుంహీనాదృశోభవాన్ ॥

తా ॥ ప్రపంచమును సంహరింప జేయునట్టి హాలాహలమను విషయమును నశింపజేయు ప్రళయకాలాగ్నిని మూడవనేత్రముగా నెదుటనుధరించిన సమర్థుఁడవు నీవేకదా సంసార మనెడు చీకటి నూతిలో పడద్రోయుటకు సమర్థుఁడగు మన్మథుని సంహరించిన వాఁడవుగదా నీవుయిటువంటి వాడవని నీమహిమను జెప్పుటకు నేనెంతటివాఁడను.

శ్లో॥ త్వాం స్తోతుం జన్మకోట్యాపి వరాకోహం నచక్షమః । కృత్వామయి కృపామేవ మత్ప్రశ్నాన్ వక్తుమర్హసి॥

తా॥ గ్రుడ్డిగర్వతో సమానుడనైన నేను కోటిజన్మము లెత్తినను నిన్ను స్తుతించుటకు సమర్థుఁడనుకాను కాఁబట్టి నాయందు దయయుంచి నేజేసిన ప్రశ్నలకు నన్నిటికిని తగిన సమాధానములను జెప్పి నన్నుకృతార్థుఁడను జేయుము.

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే
శ్రావణమాస మాహాత్మ్యే ప్రథమోధ్యాయ
స్సమాప్తః

అథ ద్వితీయోధ్యాయః.

ఈశ్వర ఉవాచ॥ శ్లో॥ సాధుసాధుమహాభాగ విదితోసివిరించిజ। శ్రోతాగుణయుతో యస్మాచ్ఛ్రద్ధాళుర్భక్తిభూషితః ॥

తా॥ ఈశ్వరుఁడు చెప్పుచున్నాఁడు మహానుభావుఁడవును బ్రహ్మమానసపుత్రుఁడవునగు ఓ సనత్కుమారా! నీవుచేసిన ప్రశ్నబాగుగానున్నది జ్ఞానము కలవాఁడవు వినువారు మంచిగుణములు కలవారును, భక్తికలవారును, శ్రద్ధకలవారునై నయెడల వారికి కోరినప్రశ్నలను గురించి ముఖ్యముగా జెప్పవలయును.

శ్లో॥ శ్రావణేమాసివిషయే యత్త్వప్రష్టంభవతానఘ । అదృష్టమపి తేవక్ష్యే ప్రేమ్ణాపరమయాముదా॥

తా॥ ఓమునీశ్వరా! శ్రావణమాసమును గురించి నీవుచేసిన ప్రశ్నను ఇదివరలో నెవరికి దెలియబడనప్పటికిని నీయందుండెడి మిక్కిలి ప్రేమచేతను జెప్పుచున్నాను.

శ్లో॥ ప్రియోభవసిచాద్వేష్టా నమ్రస్త్వంచతథావిధిః । పంచమోమస్తకశ్ఛిన్నః ప్రోద్ధతస్యపితుస్తవ ॥ త్వంచతం మత్సరంత్యక్త్వా మాంయత శ్శరణంగతః । అతోవక్ష్యామి తేతాత భూత్వాచైకమనాశ్శృణు ॥

తా॥ నీవు ద్వేషములేనివాఁడవును విధేయుఁడవును ప్రియమైనవాఁడవునై తివి నీతండ్రియైనబ్రహ్మ గర్వించియుండుటచేనైదవశిరస్సును ఛేదించితిని నీతండ్రికి కలిగి

వదనే ద్వేషములేక నన్ను శరణుపొందితివి గావున నీవడిగిన ప్రశ్నలకు సమాధానము జెప్పెదను సావధాన మనస్సుగలవాడవై వినుము.

శ్లో॥ కుర్యాన్నక్తవ్రతం యోగీ శ్రావణే నియతో నరః। రుద్రాభిషేకం కుర్వీత మాసమాత్రం దినే దినే॥

తా॥ ఓమహేశ్వరా! ప్రతిమనుష్యుఁడును శ్రావణమాసములో నక్తవ్రతమును జేసి నెలదినములలో ప్రతిదినమందును రుద్రాభిషేకమును జేయుచుండవలెను

శ్లో॥ స్వప్రీతివిషయస్యాపి కస్యచిత్త్యాగమాచరేత్। పుష్పైః ఫలైశ్చ ధాన్యైశ్చ తులసీమంజరీదళైః॥ బిల్వపత్రైర్లక్షపూజాం శంకరస్య సమాచరేత్। కోటిలింగాదికర్తవ్యం బ్రాహ్మణాంశ్చైవ భోజయేత్॥ ధారణాపారణే కుర్యాదుపోషణముథాపిచ। పంచామృతాభిషేకంచ మమప్రీతికరంపరం॥

తా॥ తనకుప్రియమైన వస్తువేదియైన నొకటివిడువవలయును పుష్పములు, ఫలములు, ధాన్యములు, తులసీదళములు, మారేడుదళములు మొదలగు వానిచే నీశ్వరునకు లక్షపత్రిపూజ చేయవలయును కోటిలింగార్చనమును జేయించి బ్రాహ్మణులకు భోజనము పెట్టవలయును ఈశ్వరప్రసాదమును ధరించుటయు, నొకప్పుడు పారణజేయుటయు, నొకప్పుడు నుపవాసము జేయుటయు, నాకుమిక్కిలి ప్రీతికరమైన పంచామృతములతో నభిషేకమును జేయుచుండవలయును.

శ్లో॥ అస్మిన్మాసే కృతం యద్యత్తదానంత్యాయ కల్పతే। భూమిశాయీ బ్రహ్మచారీ సత్యవాదీ భవేన్మునే॥

తా॥ ఓమునీశ్వరుడా! ఈశ్రావణమాసములో జేయబడుధర్మములన్నియు విశేషఫలమునిచ్చునవి యగును ఈవ్రతముల నాచరించువాఁడు మంచము మొదలగు వానిని విడచిపెట్టి నేలయందే శయనించవలయును సత్యముగామాట్లాడుచుండ వలయును బ్రహ్మచర్యవ్రతమును సలుపుచుండవలయును.

శ్లో॥ నవయేన్మాసమేనంతు వ్రతంవర్జ్యం కదాచన। అనోదనం సమశ్నీయాద్ధవిష్యాన్నమథాపివా॥

తా॥ ఈమాసము నెప్పుడును వ్రతశూన్యమైన దానిగా వెళ్లబుచ్చగూడదు అహోరవిషయములో అన్నము తినగూడదు హోమాదులయందు నుపయోగింపఁబడిన యన్నము మిగిలినయెడల నట్టియన్నమును భుజియించవచ్చును.

శ్లో॥ పత్రంచైవసమశ్నీయా చ్ఛాకమూత్రాంత్యజేత్రతీ। కించి
ద్వ్రతీసర్వధాన్యా ద్భక్తిమాన్మునిసత్తమ ॥

తా॥ ఓమునీశ్వరుఁడా! ఆకులను భక్షింపవచ్చును కూరలను భుజియింప గూడదు వ్రతముజేయువాఁడుసమస్తవిధములచేతను భక్తిగలవాఁడై యుండవలయును.

శ్లో॥ సదాచారోభూమిశాయీ ప్రాతస్నాయీ జితేంద్రియః।
మత్పూజాంప్రత్యహంకుర్యా దేకాగ్రకృతమానసః ॥

తా॥ వ్రతము నాచరించువాఁడు యోగ్యమైన యాచారముగల వాఁడై స్థిరమైనమనస్సు గలవాఁడగుచు నింద్రియములను జయించి యుదయమున స్నానము జేయుచు భూమియందు శయనించుచు నిత్యము నాపూజ జేయుచుండవలయును.

శ్లో॥ పునశ్చరణమప్యత్ర మంత్రాణాంసిద్ధిదంపరం। శివషడ్వ
ర్ణమంత్రస్య గాయత్ర్యాశ్చజపంచరేత్ ॥

తా॥ శ్రావణ మాసమునందు మంత్రములను పునశ్చరణము జేసిన యెడల కోరికలు సిద్ధింపగలవు కాఁబట్టి యోంకారముతో గూడిన యారువర్ణములు గలది గాన శివపంచాక్షరీ మంత్రమును గాయత్రీమంత్రమును జపించవలయును.

శ్లో॥ ప్రదక్షిణానమస్కారాన్ వేదపారాయణంతథా। కృతం
ఫలతి సద్యోవా వాంఛితార్థఫలప్రదః ॥

తా॥ ప్రదక్షిణములు నమస్కారములు వేదాపారాయణము జేయించవలయును. ఈచెప్పబడినవన్నియు చేయించిన యెడల వెంటనే కోరిన ఫలము నిచ్చునవి యగును.

శ్లో॥ జపఃపురుషసూక్తస్య చాధికంఫలదోభవేత్। గ్రహాయ
జ్ఞఃకోటిహోమో లక్షహోమోయుతస్తథా। కృతఃఫలతి సద్యోత్రవాం
ఛితార్థఫలప్రదః॥

తా॥ పురుషసూక్తముచే జపముచేయుటయు విశేషఫలము కలుగును నవగ్రహములను గురించి కోటిహోమములుగాని లక్షహోమములుగాని పదివేలుహోమములుగాని తనశక్తికొలది చేయించిన కోరిన కోరికలు ఫలించునవి యగును.

శ్లో॥ అస్మిన్మాసే చైకదినం యోవంధ్యం వ్రతతోనయేత్।
సయాతినరకంఘోరం యావదాభూతసంప్లవం॥

తా ॥ ఎవఁడైన నీశ్రావణమాసములో నొక్క దినమందైనను ధర్మము నాచరింపక వ్యర్థముగాఁ గడపువాఁడు ప్రళయకాల పర్యంతము నరకములో నుండువాఁడగును.

శ్లో॥ యథాచాయంప్రియోమాస స్తథాకించిన్నమేప్రియం । కామ్యశ్చఫలదశ్చాయం నిష్కామస్యతుమోక్షదః ॥

తా ॥ నాకు ఈమాసము ప్రియమైనట్లు మఱియొకటి యేదైనను ప్రియము కాదు ఈమాసము కోరికలు గలవానికి కోరికలు నిచ్చునదియు మోక్షము కోరువానికి మోక్షము నిచ్చునదియగును.

శ్లో॥ తత్రతత్రతుయేధర్మా స్తాన్వక్ష్యేశృణుసత్తమ । రవౌరవివ్రతంసోమే మత్పూజానక్తభోజనం॥

తా॥ ఓమునీశ్వరా! యేయేదినములయం దేయేవ్రతముల నాచరింపవలయునో జెప్పెదవినుము ఆదివారమునందు సూర్యునివ్రతమును సోమవారమునందు నాయొక్క పూజనుచేసి రాత్రులయందు భుజింపవలయును.

శ్లో॥ ప్రథమంసోమమారభ్య వ్రతంస్యాద్రోటకాభిధం । సార్ధమాసత్రయంతత్స్యా త్సర్వకామార్థసిద్ధిదం॥

తా ॥ మొదటిసోమవారము మొదలు మూఁడుమాసముల పదిహేనుదినముల వఱకు రోటకమను వ్రతము ప్రతిసోమవారమునందు నాచరింపవలెను. సమస్త కోరికల నొసగును.

శ్లో॥ భౌమేమంగళగౌర్యాశ్చ తదహ్నోర్బుధజీవయోః । శుక్రేజీవంతికాయాశ్చ ఆంజనేయనృసింహయోః ॥

తా ॥ మంగళవారమునందు మంగళగౌరీదేవిని బుధవార గురువారముల యందు బుధుని బృహస్పతిని పూజింపవలయును శుక్రవారమునందు జీవంతిక యను దేవతను ఆంజనేయ నరసింహ దేవతలనుబూజింపవలెను.

శ్లో॥ శనౌవ్రతంసమాదిష్టం తిథివ్రతమునేశృణు ॥ నభశ్శుక్ల ద్వితీయాయాం వ్రతమౌదుంబరాభిధం॥

తా॥ శ్రావణమాసమునందు శనివారముతోఁ గూఁడిన యేయేతిథుల యందు నేయేవ్రతము నాచరింపవలయునో జెప్పెదవినుము. శుక్లవిదియందు ఔదుంబర వ్రతమును చేయవలెను.

శ్లో॥ గౌరీవ్రతం తృతీయాయాం శ్రావణే శుక్లపక్షకే । తథా శుక్లచతుర్థ్యాంతు దూర్వాగణపతివ్రతం॥

తా ॥ శ్రావణశుక్ల తదియ యందు గౌరీవ్రతమును శుక్ల చవితియందు దూర్వా గణపతి వ్రతము నాచరింపవలయును.

శ్లో॥ వినాయకేతితస్యైశ్చ సంజ్ఞాస్యాదపరామునే । నాగానాం పూజనేశస్తా పంచమీ శుక్లపక్షకే॥

తా॥ ఓ మునీశ్వరుడా! ఆ దూర్వాగణపతి వ్రతమునకే వినాయక వ్రతమని యు రెండవ పేరుగలదు మఱియు శుద్ధపంచమి యందు సర్పములను పూజించవలెను.

శ్లో ॥ ఇమాంమానవకల్పాది జానీహిమునిసత్తమ । సూపోదన వ్రతంషష్ట్యాం సప్తమ్యాంశీతలవ్రతం॥ పవిత్రారోపణం దేవ్యా హ్యష్ట మ్యాంశుక్లపక్షకే। శుక్లకృష్ణనవమ్యోస్తు నక్తవ్రతవిధిస్మృతః ॥

తా ॥ ఈ సర్పపూజయే సృష్టి మొదలుకొని జరుగు చున్నది షష్ఠియందు సూపోదన వ్రతము, సప్తమియందు శీతలవ్రతము, అష్టమియందు పవిత్రారోపణ వ్రతము, శుక్లకృష్ణ పక్షముల రెండు నవమలయందు నక్తవ్రత మాచరించ వలెను.

శ్లో॥ దశమ్యాంశుక్లపక్షేతు ఆశాసంజ్ఞంవ్రతంచరేత్ । పక్ష ద్వయేవిశేషోస్మి న్నేకాదశ్యోస్తుకశ్చన ॥

తా ॥ శుక్ల దశమియందు ఆశయనెడు వ్రతమును చేయవలయును శుక్ల కృష్ణ రెండుపక్షముల యేకాదశుల యందును విష్ణు సంబంధమైన వ్రతమును చేయ వలయును.

శ్లో ॥ పవిత్రారోపణంశుక్ల ద్వాదశ్యాంతు హరేస్స్మృతం । ద్వాదశ్యాంతుశ్రీధరం పూజ్య పరాంగతిమవాప్నుయాత్ ॥

తా ॥ శుక్ల ద్వాదశియందు విష్ణువునకు పవిత్రారోపణమను వ్రతమును చేయ వలయును, ద్వాదశియందు విష్ణుమూర్తిని పూజించినయెడల నుత్తమమైన పదమును పొందగలరు.

శ్లో॥ ఉత్సర్జనముపాకర్మ సభాదీపస్తథైవచ । ఉపాకర్మసభా యాంతు రక్షాబంధస్తథాపరః ॥ శ్రవణాకర్మతథైవ తథాసర్ప బలి స్స్మృతః। హయగ్రీవస్యావతారః పూర్ణిమాయాంతుసప్తకమ్।

తా ॥ ఉపాకర్మ, ఉత్సర్జనము, సభాదీపము, రక్షాబంధము, శ్రవణాకర్మ, సర్పబలి, హయగ్రీవావతారము, అనెడు నీయేడును పూర్ణిమయందు నాచరింపవలయును

శ్లో॥ నభఃకృష్ణే తుసంకష్ట చతుర్థీవ్రతముచ్యతే । జ్ఞేయా మానవకల్పాది శ్రావణేకృష్ణపంచమీ॥

తా ॥ శ్రావణబహుళ చవితియందు సంకష్టచతుర్థీ వ్రతమును చేయవలెను శ్రావణబహుళ పంచమియందు మానవ కల్పాదియను వ్రతమును చేయవలయును.

శ్లో॥ పూర్ణావతారఃకృష్ణస్య కృష్ణాష్టమ్యాంద్విజో త్తమ।అవతారస్సమభవద్వ్రతంతస్య మహోత్సవః॥

తా ॥ శ్రావణబహుళ అష్టమియందు శ్రీకృష్ణ స్వరూపముగా భగవంతుని పూర్ణమైన తావతార ముద్భవించెను గాన ఆదినమందు మిక్కిలి యుత్సవముతో కృష్ణాష్టమీవ్రతమును చేయవలెను.

శ్లో॥ అమాయాంశ్రావణేమాసి పిఠోరావ్రతముచ్యతే । కుశానాంగ్రహణంచైవ వృషభాణాంచపూజనమ్॥

తా ॥ శ్రావణబహుళ అమావాస్యయందు పిఠోరమను వ్రతమునునాచరింపవలయును ఆదినమునందు దర్భలను గ్రహించి వృషభములను పూజింప వలయును.

శ్లో॥ శుక్లాద్యతిథిమారభ్య త త్తిథిషు దేవతాః। వహ్నిర్దేవః ప్రతిపదిద్వితీయా బ్రహ్మదేవతా ॥ తృతీయాయా స్తథాగౌరీ చతుర్థ్యాంగణనాయకః। సర్పాధిపాపంచమీస్యాత్షష్ఠీస్యా త్స్కంద దేవతా॥ సప్తమ్యాంభాస్కరోదేవ శివదేవాష్టమీతిథిః । దుర్గాధిపాతు నవమీ దశమ్యంతక దేవతా॥ ఏకాదశ్యాస్తథైవ విశ్వేదేవాః ప్రకీర్తితాః। ద్వాదశ్యాశ్చహరిః కామస్త్రయోదశ్యధిపోయమః॥ చతుర్దశ్యాంశివశ్చైవ పౌర్ణమాస్యాం శచీపతిః । అమాయాం పితరోదేవా ఏతేతిథ్యధిపాస్స్మృతాః ॥ ససదేవ స్తత్ర పూజ్యోయస్యదేవస్యయాతిథిః। అగస్త్యస్యోదయేమాసే ప్రాయేణాత్రివజాయతే॥ కథయామి చతంకాలం శృణుష్వైకమనామునే॥

తా ॥ శుక్ల పాడ్యమి మొదలు ఏయేతిథులకు ఏయేదేవతలు అధిపతులైయుందురో వానిని చెప్పెదను సావధానమనస్సు గలవాడవై వినుము పాడ్యమికి నగ్నియు,

విదియకు బ్రహ్మయు, తదియకు పార్వతియు, చవితికి గణపతియు, పంచమికిసర్పములును, షష్ఠికి కుమారస్వామియు, సప్తమికి సూర్యుఁడును, అష్టమికి శివుడును, నవమికి దుర్గయు, దశమికి మృత్యుదేవతయు, ఏకాదశికివిశ్వేదేవతలును, ద్వాదశికి విష్ణుమూర్తియు, మన్మధుడును, త్రయోదశికియముడును, చతుర్దశికి శివుడును, పౌర్ణమికి చంద్రుఁడును, అమావాస్యకుపితృదేవతలును అధిపతులై యుండిరి కాఁబట్టి యేయేతిథికి నేయేదేవత లధిపతులై యుండిరో ఆయాతిథుల యందాయా దేవతలను పూజింప వలయును అగస్త్యోదయ మాసముకూడ తరచుగా ఈశ్రావణ మాసమునందే కలుగును కాఁబట్టి రోమమునీశ్వరుఁడా అట్టికాలమును గురించి వివరించి చెప్పుచున్నాను స్థిరచిత్తముతో వినుము.

శ్లో॥ సింహసంక్రాంతిదివసాయదా ద్వాదశయాంతివై। చత్వారింశ్చఘటికాతదాగస్త్యోదయోభవేత్॥

తా॥ సింహ సంక్రమణము ప్రవేశించిన పిమ్మట పండ్రెండు దినములు నలుబది ఘడియలు గడచిన యనంతరము అగస్త్యోదయమగు. ఇది మిక్కిలి పుణ్యకాలమని చెప్పఁబడెను.

శ్లో॥ సప్తాహానితతఃపూర్వే హ్యగస్త్యార్ఘ్యంసమాచరేత్॥

తా॥ అగస్త్యోదయమునకు పూర్వము ఏడుదినములు అగస్త్యునకు పూజఁజేయవలయును మఱికొందఱిమతము ఉదయాత్పర మందును కూడ చేయవచ్చు నని యున్నది.

శ్లో॥ ద్వాదశేష్వపిమాసేషు ఆదిత్యోభిన్నసంజ్ఞయా। తపతే శ్రావణేతత్ర గభస్తిరితిసంజ్ఞితః॥ తత్పూజనంచకర్తవ్యం మాసేస్మిన్ భక్తితత్పరైః॥

తా॥ చైత్రము మొదలు పండ్రెండు మాసములయందు సూర్యుఁడు పండ్రెండు నామములచే జెప్పబడు చున్నాఁడు శ్రావణమాసము నందు సూర్యుఁడు (గభస్తి) యనిపేరుచే ప్రకాశించుచుండును కాఁబట్టి ఈ శ్రావణ మాసము నందు మిక్కిలి భక్తిగలవారలై గభస్తియను సూర్యునికి పూజచేయవలయును.

శ్లో॥ చతుర్ష్వమాని మాసేషు వ్రతానివిహితానిచ। శ్రావణే చత్యజేచ్ఛాకం దధిభాద్రపదేతథా॥

తా ॥ శ్రావణము మొదలు నాలుగుమాసముల యందును చెప్పఁబడిన వ్రతములను జేయుచు శ్రావణ మాసములో కూరను భాద్రపదములో పెరుగును భుజింపక విడువవలయును.

శ్లో॥ దుగ్ధమాశ్వయుజేమాసి కార్తికేద్విదళంత్యజేత్ । ఇత్యాదీనిసమస్తాని తానికర్తుమశక్నువన్॥ ఏకస్మిన్ శ్రావణేమాసి కుర్వంస్తత్ఫలభాగ్భవేత్। ఉద్దేశోయంమయాప్రోక్తస్సంక్షేపాత్తవ మానద॥

తా ॥ ఓమునీశ్వరా! ఆశ్వయుజ మాసమునందు పాలును కార్తికమాసమున ద్విదళమును విడువ వలయును ఈచెప్పఁబడిన వన్నియు జేయుటకు సమర్థుఁడు కానియెడల ఒకశ్రావణమాసము నందైనను జెప్పినరీతిగా జేసినయెడల నన్నిమాసములయందును జేసినఫలమును పొందువాఁడగును కాఁబట్టి నాయుద్దేశము సంక్షేపముగా నీకు జెప్పితిని.

శ్లో॥ అత్రత్యానాంవ్రతానాంతు ధర్మాణాంమునిసత్తమ। కేనాపివిస్తరోవక్తుం నాలంవర్షశతైరపి॥

తా ॥ ఓమునీశ్వరా! ఈ శ్రావణమాసమునందు చేయతగిన వ్రతములను ధర్మములను గురించి నూరుసంవత్సరముల పర్యంతమును జెప్పుటకు నెవడును సమర్థుఁడు కాడు.

శ్లో। మమప్రీత్యైహరేర్వాపి కుర్యాద్వ్రతమతన్ద్రితః।ఆవయోర్నహిభేదోస్తి పరమార్థవిచారతః॥

తా ॥ నాకును విష్ణుమూర్తికిని ప్రీతికొరకు సమస్త వ్రతములను చేయవలయును యథార్థముగా విచారించినయెడలమాయిద్దఱికినెంతమాత్రము భేదములేదు.

శ్లో॥ కల్పయంత్యత్రయేభేదం తేవైనిరయగామినః । సనత్కుమారతస్మాత్త్వం శ్రావణేధర్మమాచర ॥

తా ॥ ఎవరు మాయుభయులకు భేదమున్నట్లు తలచునో అట్టివారు నరకమును పొందుచున్నారు కాఁబట్టి యోమునీశ్వరా! శ్రావమాసమునందు ధర్మమాచరింపవలయును.

ఇతి స్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే
శ్రావణవ్రతోద్దేశన కథనంనామ ద్వితీయోధ్యాయ
స్సమాప్తః

అథ తృతీయోధ్యాయః.

సనత్కుమార ఉవాచ ॥ శ్లో॥ భగవన్వ్రతసంఘస్య చోద్దేశః కథిత స్త్వయా । తృప్తిర్నజాయతే స్వామిన్ విస్తరాద్వక్తు మర్హసి ॥ యచ్ఛ్రుత్వాకృతకృత్యోహం భవిష్యామి సురేశ్వర॥

తా ॥ సనత్కుమారు డనుగుచున్నాఁడు ఓభగవంతుఁడా! వ్రతములను గురించి సామాన్యముగా చెప్పితివి అందువలన నాకుతృప్తికాలేదు ఓదేవోత్తమా! దేనివలన నేను తరింతునో దానిని విస్తరించి చెప్పవలయునని సనత్కుమారు డడిగెను.

ఈశ్వరఉవాచ॥ శ్లో॥ నక్తవ్రతేనయోగీశ శ్రావణంయోనయే త్సుధీః। ద్వాదశస్వపిమాసేషు నక్తఫలభాగ్భవేత్ ॥సాయాహ్నేపూర్వంతు నక్తంస్యాద్రాత్రిభోజనమ్॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాఁడు ఓమునీశ్వరా! ఎవడు నక్తవ్రతముచే శ్రావణమాసమును వెళ్లబుచ్చునో వాడుపన్నెండు మాసములయందు నక్తవ్రతమును చేసినఫలమునొందును సాయంకాలమునకు పూర్వము భుజించుట నక్తభోజనము అదియే రాత్రిభోజనమనియు జెప్పఁబడును.

శ్లో॥ తత్రాద్యత్రిఘటింత్యక్త్వా కాలస్యాన్నక్తభోజనే।తత్సంధ్యాత్రిఘటికా అస్తాదుపరిభాస్వతః॥

తా ॥ సూర్యాస్తమమైన పిమ్మట మూడు ఘడియలు సంధ్యాకాలముగా జెప్పబడు చున్నది గానయనంతరము నక్తభోజనమునకు ప్రశస్తమైన కాలముగా జెప్పఁబడెను.

శ్లో॥ చత్వారీమానికర్మాణి సంధ్యాయాంపరి వర్జయేత్ । ఆహారంమైథునంనిద్రాం స్వాధ్యాయంచచతుర్థకమ్॥

తా ॥ భుజించుట, సంభోగించుట, నిద్రించుట వేదముచదువుట, ఈనాలుగు కర్మలు సంధ్యాకాలమునందు విడువవలయును.

శ్లో॥ గృహస్థయతిభేదేన వ్యవస్థాంచైవమేశృణు । ఆత్మనోద్విగుణేఛాయా మందీభవతిభాస్కరే॥ యతేర్నక్తంతు తత్రోక్తం ననక్తంనిశిభోజనం । నతత్రదర్శనాన్నక్తం గృహస్థస్యబుధైస్స్మృతమ్॥

తా ॥ ఓమునీశ్వరా! నక్తమును గుఱించి గృహస్థులకు యతీశ్వరులకునుండు భేదమును జెప్పెదవినుము సూర్యుఁడు పడమటి దిక్కునకు వెళ్లగా మనుష్యుని యొక్కనీడ దేహప్రమాణముకంటె రెండురెట్లుహెచ్చుగానుండు సమయమున నక్త కాలమని యతీశ్వరులకు చెప్పఁబడినది గాని రాత్రిభోజనము యతీశ్వరులకు జెప్ప బడలేదు. గృహస్థులకు నక్షత్రము లుదయించిన పిమ్మట శ్రేష్ఠముగా జెప్పఁబడెను.

శ్లో॥ యతేర్దినాష్టమేభాగే రాత్రౌతస్యనిషిధ్యతే। నక్తంనిశా యాంకుర్వీత గృహస్థోవిధిసంయుతః॥

తా ॥ పగటి ప్రమాణము నెనిమిదిభాగములు చేయుగా చివరదైన యెనిమి దవభాగకాలము యతీశ్వరులకు జెప్పఁబడినది గానిరాత్రిభోజనము నిషేధింపఁ బడినది గృహస్థుఁడు రాత్రియందే యథావిధిగా నక్తవ్రతమును చేయవలయును.

శ్లో॥ యతిశ్చవిధవాచైవ విధురశ్చ ససూర్యకమ్। విధురశ్చే త్పుత్రవాన్స్యాత్సతురాత్రౌసమాచరేత్॥

తా ॥ యతీశ్వరుఁడును, విధవయు, భార్యావియోగమైన వాడును సాయం కాలమున సూర్యాస్తమయము కాకపూర్వమే భుజింపవలయును భార్యావియోగ మైన వాఁడైనను పుత్రులుకల వాఁడైననేని రాత్రియందు భుజింపవచ్చును.

శ్లో॥ అనాశ్రమోవాప్యాశ్రమీవాస్యాదపత్నీకోపిపుత్రవాన్। ఏవం యథాధికారంతు కుర్యాన్నక్తవ్రతంసుధీః॥

తా ॥ పుత్రులుకల వాఁడైనయెడల భార్యావియోగమైన వాఁడును గృహ స్థుడనియే చెప్పవచ్చును కాఁబట్టి వారివారికి చెప్పఁబడిన విధిచొప్పున నక్తవ్రతము నాచరింపవలయును.

శ్లో॥ అత్రనక్తవ్రతీమాసే పరాంగతిమవాప్నుయాత్॥

తా ॥ ఈశ్రావణమాసమునందు నక్తవ్రతము నాచరించువారు ఉత్కృష్ట మైన లోకమును జెందగలరు.

శ్లో॥ తిథౌప్రతిపదిప్రాతః శ్రావణేసముపస్థితే। సంకల్పయేన్మా సమేకం శ్రావణేప్రత్యహంత్వహం। ప్రాతస్స్నానం కరిష్యామి బ్రహ్మ చర్యవ్రతేస్థితః॥ భోక్ష్యామినక్తం భూశయ్యాం కరిష్యే ప్రాణినాందయామ్। హరభేస్మిన్ వ్రతేదేవ యద్యపూర్ణే మ్రియేహ్యహమ్॥ తదాసంపూర్ణతాం యాతు ప్రసాదాత్తే జగత్పతే। ఇతిసంకల్ప్య

మేధావీ మాసేన నక్తవ్రతంచరేత్। ఏవం నక్తవ్రతం కుర్వన్మమ ప్రియతమో భవేత్ ॥

తా ॥ శ్రావణశుద్ధ పాడ్యమీ దినము రాగానే ప్రాతఃకాలమున నిట్లు సంకల్పము జేయవలయును ఓస్వామీ! యీ శ్రావణ మాసము ముప్పది దినములును ప్రాతఃకాలంబున స్నానము చేయుచు బ్రహ్మచర్య వ్రతమును జరుపుకొనుచు రాత్రులయందే భుజింపుచు భూమియందే శయనించుచు సమస్త ప్రాణులయందు దయగానుండుచు నీవ్రతమును ప్రారంభించి చేయుచున్నాను. ఒకవేళ యీవ్రతము పూర్తికాక పూర్వమే నేను మరణించితినేని యీవ్రతము సంపూర్తియైనదానిగా నీయనుగ్రహము వలన జేయుమని బుద్ధిమంతుఁడైనవాడు ఇట్లు సంకల్పము చేసి శ్రావణమాసము నంతయు నక్తవ్రతముచే గడప వలయును ఇట్లు నక్తవ్రతమును చేసిన వాఁడు నాకుమిక్కిలి ప్రియమైన వాఁడగును.

శ్లో॥ విప్రద్వారాతిరుద్రేణ మహారుద్రేణ వాస్వయం। అభిషేకం మాసమాత్రం రుద్రేణ ప్రత్యహం చరేత్ ॥ తస్య శ్రీణామ్యహం వత్స జలధారాప్రియోయతః॥

తా ॥ నాశిరస్సున నెప్పుడు జలధారలు పడుచుండుటేని నాకు ప్రియము కాఁబట్టి శ్రావణమాసము ప్రతిదినమునను తానుగాని యొక బ్రాహ్మణుని ద్వారాగాని రుద్రము, అతిరుద్రము, మహారుద్రము, మొదలగు వానిలో తనశక్తి ననుసరించి రుద్రాభిషేకమును జరిపించవలయును.

శ్లో॥ కుర్యాద్రుద్రేణవాహోమం మమప్రీతికరంపరమ్।స్వస్య యద్రోచతేత్యంతం భోజ్యంవాభోగ్యమేవవా॥ సంకల్ప్యద్విజవర్యాయ దత్వామాసే స్వయంత్యజేత్॥

తా ॥ నాకుసంతోషకరముగా రుద్రముచే హోమము చేయించ వలయును శ్రావణమాసములో ముప్పది దినములయందును తనకునిష్టమైనదిగా యిష్టము లేనిదిగాని పదార్థమును సంకల్పము జేసి బ్రాహ్మణులకు దానమియ్య వలయును అట్టి పదార్థమును తానుభుజింపగూడదు.

శ్లో॥ అతఃపరం శృణుమునే లక్షపూజావిధింపరమ్॥ శ్రీకామో బిల్వపత్రైశ్చ దూర్వాభిశ్శాంతి కాముకః। ఆయుః కామేనకర్తవ్యం చంపకైఃపూజనంహరేః॥

తా ॥ ఓమునీశ్వరుఁడా! ఇకముందు లక్షపత్రి పూజావిధానము జెప్పెదను వినుము సంపత్తును కోరువాడు మారేడు దళములతోటి శాంతిని కోరువాడు గరికెతోటి ఆయుష్షును కోరువాడు చంపక పుష్పములతోటి భగవంతునిపూజించవలెను.

శ్లో॥ విద్యాకామేనక ర్తవ్యం మల్లికాజాతిభి స్తథా। శివవిష్ణ్వోః ప్రసన్నత్వం తులసీభిఃప్రసిధ్యతి ॥ పుత్రకామేనక ర్తవ్యం బాహ్లాకైః పూజనం శుభం। దుస్స్వప్న ప్రశమాయ ధాన్యై స్తథా న్యైశ్చ పూజయేత్ ॥

తా ॥ విద్యనుకోరువాడు మల్లి పుష్పములను జాజిపుష్పముల చేతను శివునకు విష్ణువునకు తృప్తినొందుటకు తులసీదళములతోటి పుత్రులను కోరువాడు వాకుడు పువ్వులతోటి దుస్వప్నదోషము పోవుటకు ప్రశస్తమైనధాన్యములతోటి పూజింపవలెను.

శ్లో॥ రంగవల్ల్యాదిభి దేవం దేవస్యాగ్రేవినిర్మితైః। పద్మాదిభి స్స్వస్తికాద్యైశ్చ శాస్త్రైద్యైఃపూజయేద్విభుమ్॥

తా ॥ భగవంతుని సన్నిధానమందు పద్మము స్వస్తికము చక్రము శంఖము మొదలగు నాకారములుగా ముగ్గులతో నలంకరించి భగవంతుని పూజింపవలయును.

శ్లో ॥ ఏవంహిసర్వపుష్పైశ్చ స్సర్వకామార్థసిద్ధయే । లక్ష పూజాంప్రకుర్యాచ్చే త్సుప్రసన్నోహరోభవేత్ ॥

తా ॥ ఈప్రకారము తాను కోరిన కోర్కెలన్నియు పొందుటకు సమస్త పుష్పములచేతను లక్షపత్రిపూజను చేసినయెడల సాంబమూర్తి యనుగ్రహించి కోరికల నొసంగును.

శ్లో॥ ఉద్యాపనంతతఃకార్యం మండపంచైవ సాధయేత్ । వేదికాచప్రక ర్తవ్యా మండపస్యత్రిభాగతః ॥

తా ॥ అటుపిమ్మట నుద్యాపనము చేయ వలయును అందునిమిత్తమై మండపమేర్పరచ వలయును మంటపమునకు మూడురెట్లు హెచ్చుగా నుండునట్లు అరుగు నేర్పరచవలెను.

శ్లో॥ పుణ్యాహవాచనంకృత్వా ఆచార్యంవరయే త్తతః।గీతవాదిత్రనిఘోషై బ్రహ్మఘోషేణభూయసా। ప్రవిశ్యమండపేతస్మిన్ రాత్రౌజాగరణంచరేత్॥

తా ॥ అనంతర మాచార్య నేర్పరచుకొని పుణ్యాహ వాచనము చేసి గీత వాద్యధ్వనులతోడను బ్రాహ్మణుల స్వస్తివాచనాది ధ్వనుల తోడను మంటపము నందు ప్రవేశించి రాత్రియందు జాగరణము చేయవలయును.

శ్లో ॥ వేదికాయాం ప్రకర్తవ్యం లింగతోభద్ర ముత్తమమ్। తన్మధ్యే తండులైః కుర్యాత్ కైలాసంచ సుశోభనమ్ ॥

తా ॥ ఆవేదికయందు శుభప్రదమైన లింగాకారము నేర్పరచవలయును దానిమధ్యయందు తండులములనుంచి కైలాసాకారముగా నేర్పరచవలయును.

శ్లో॥ కలశంస్థాపయే త్తత్ర తామ్రంచైవమహాప్రభమ్ । పంచపల్లవసంయుక్తం న్యసేద్వస్త్రంసుసూక్ష్మకమ్॥

తా ॥ అక్కడచక్కని వర్ణముగల రాగికలశమునుంచి దానిలో నైదువిధములగు చిగుళ్లనుంచి యాకలశమునకు మృదువైన నూతనవస్త్రమునుజుట్టవలయును.

శ్లో॥ సౌవర్ణీం ప్రతిమాంతత్ర స్థాపయేత్పార్వతీపతేః। పూజాం తత్రప్రకుర్వీత పంచామృతపురస్సరైః॥

తా॥ బంగారముతో చేయఁబడిన యీశ్వరునిప్రతిమ నాకలశమునందుంచి పంచామృతము మొదలగువానిచే నభిషేకము చేసి షోడశోపచార పూజచేయవలయును.

శ్లో ॥ ధూపైర్దీపైస్సనైవేద్యై గీతవాదిత్రనృత్యకైః । వేదశాస్త్రపురాణైశ్చ రాత్రౌ జాగరణంచరేత్ ॥

తా ॥ ధూపము, దీపము, నైవేద్యము మొదలగునవి యాచరించి పిమ్మట నృత్తము, గీతము, వాద్యము, వేదశాస్త్ర పురాణములయొక్క పఠనము మొదలగు వానిచే రాత్రిజాగరణము చేయవలెను.

శ్లో॥ తతః ప్రభాతసమయే సుస్నాతస్సుశుచిర్భవేత్ । స్థండిలం కారయే త్తత్ర స్వశాఖోక్తవిధానతః॥ హోమంచసతిలాజ్యేన పాయసేనచ కారయేత్ । మూలమంత్రేణ గాయత్ర్యా శివనామ్నాంసహస్రకైః ॥

తా ॥ తెల్లవారిన పిమ్మట ప్రాతః కాలమున స్నానముచేసి పరిశుద్ధుఁడై యావేదికయందు స్థండిలము నేర్పరచిన పిమ్మట తనశాఖకు సంబంధించిన మంత్రములచేతను, గాయత్రీమూలమంత్రముచేతను, శివసహస్ర నామములచేతను, నేతితో కలిపిననువ్వులు, పాయసము, మొదలగువానితో హోమము చేయవలెను.

శ్లో॥ యేనమంత్రేణ పూజాతు కృతా తేనైవ హోమయేత్ ।
శర్కరాఘృతమిశ్రేణ చరుణా జుహుయాత్తతః ॥

తా॥ ఏమంత్రములచే పూజచేయఁబడినదో ఆమంత్రములనే యుచ్చరించుచు నేతితో కలిపిన పంచదారతోఁటి యన్నముతోఁటి హోమము చేయవలయును.

శ్లో॥ తతస్స్విష్టకృతం హుత్వా పూర్ణాహుతిమనంతరం। ఆచార్యం పూజయేత్సమ్యగ్వస్త్రాలంకారభూషణైః॥

తా॥ అనంతరము స్విష్టకృత్తు హోమముచేసి పిమ్మట పూర్ణాహుతిని జేయవలయును అనంతరము వస్త్రములు ఆభరణములు మొదలగు వానిచే నాచార్యుని బాగుగా పూజింపవలెను.

శ్లో॥ బ్రాహ్మణాన్ పూజయేత్పశ్చాత్తేభ్యో దద్యాచ్చ దక్షిణామ్। యేనయేన ప్రకుర్యాచ్చ లక్షపూజాం మహామతే ॥ తత్తద్దద్యాత్సువర్ణేన కృత్వా శంభుం ప్రపూజయేత్ । యదిదీపః కృతస్తేన తద్దానం చైవ కారయేత్ ॥ సువర్ణవర్తికాం కృత్వా దీపపాత్రం చ రౌప్యకం। గోఘృతేన సమాయుక్తం సర్వకామార్థసిద్ధయే ॥

తా॥ అనంతర బ్రాహ్మణులకు దక్షిణ తాంబూలములనిచ్చి పూజింపవలెను సాంబమూర్తికి లక్షపూజను చేసిన వారందఱును బంగారముతో సాంబమూర్తి ప్రతిమను జేయించి దానిని పూజించి బ్రాహ్మణునకు దానమియ్యవలయును దీపములను కూడ వెలిగించిన యెడల దీపదానము చేయవలయును అదియెట్లనఁగా వెండితో దీపపాత్రయును బంగారముతో వత్తియును చేయించి ఆవునేతితోకూడ దానమిచ్చిన యెడల సమస్తకోరికలు సిద్ధించును.

శ్లో॥ క్షమాపయేత్తతో దేవం బ్రాహ్మణాన్ భోజయేచ్ఛతమ్। ఏవం యః కురుతే పూజాం తస్య ప్రీణామ్యహం మునే॥

తా॥ భగవంతుని క్షమార్పణముఁ గోరి పిమ్మట నూరుగురు బ్రాహ్మణులను భుజింపవలయును ఓమునీశ్వరుఁడా యీప్రకారము పూజచేసిన వాని ననుగ్రహించెదను.

శ్లో॥ తత్రాపి శ్రావణే కుర్యాత్తద్దానం త్వాయుకల్పతే। స్వప్రీతి

విషయఃకశ్చి త్ప్రదార్థ స్త్యజ్యతే యది । మదర్పణధియాచాత్ర మాసి తస్యఫలంశృణు । ఇహాముత్రచతత్ప్రాప్తి ర్భవేల్లక్షగుణాధికా॥

తా॥ అదియు శ్రావణ మాసములో చేసిన యెడల విశేషఫలము నిచ్చునది యగును తనకునిష్టమగు పదార్థమును నాకునర్పణ పూర్వకముగా విడచి పెట్టిన యెడల వానియొక్క ఫలమును జెప్పెదవినుము వదలివేసిన వస్తువును లక్షరెట్లు ఇహలోకపరలోకముల యందు పొందువాడగును

శ్లో॥ సకామత్వేతుచైవంస్యా న్నిష్కామత్వేపరాగతిః । రుద్రాభిషేకంకుర్వాణ స్తత్రత్వ్యాక్షరసంఖ్యయా ॥ ప్రత్యక్షరంకోటివర్షం రుద్రలోకేమహీయతే।పంచామృతస్యాభిషేకాదమృతత్వంసమశ్నుతే॥

తా॥ కోరికలుగలవాడై చేసిన యెడల కోరికలు సిద్ధించును కోరిక రహితముగా చేసినయెడల నుత్తమలోకమును జెందును ఆ చెప్పబడిన మంత్రాక్షరసంఖ్య ప్రకారముగా రుద్రాభిషేకమును చేసినయెడల నొక్కొక్క యక్షరమునకు కోటి సంవత్సరములు నభిషేకముచేసిన జన్మరాహిత్యమును జెందును.

శ్లో॥ తస్మిన్మాసేభూమిశాయీ ఫలంతస్యాపిమేశృణు। ప్రవాళనిర్మితాంశ్రేష్ఠాం గజదంతభవామపి ॥ పటీరనిర్మితాంచాపి ఖచితాం నవరత్నకైః।నిస్సీమమృదుపక్షీంద్రవిశేషాంద్విజసత్తమ॥రమ్యాంవస్త్రైణసంఛన్నాం తూలికాంచాత్ర శోభనామ్ । దశోపబర్హణైర్యుక్తాం శయ్యాం సలభతేశుభామ్ । రమ్యాంగనాసమాయుక్తాం రత్నదీపవిభూషితామ్॥

తా॥ ఆ శ్రావణమాసములో భూమియందే శయనించిన వానియొక్క ఫలమును జెప్పెదను వినుము పగడములు, ఏనుగుదంతములు, స్ఫటికలు, నవరత్నములు, మొదలగు వానిచే నిర్మింపబడినదియు మిక్కిలియందమైనపక్షిబొమ్మలచే నలంకరింపబడినదియు నో బ్రాహ్మణోత్తమా! రమ్యమగు వస్త్రముచే గప్పబడిన హంసతూలిక గలదియు, పది తలగడదిండ్లు గలదియు, సుందరమగు స్త్రీలతో గూడినదియు,రత్నదీపములతో నలంకరింప బడినదియు, శుభప్రదమైన శయ్యను పొందువాడగును.

శ్లో॥ బ్రహ్మచర్యేణచాప్యత్ర వీర్యపుష్టిర్భవేద్ధ్రువా॥ ఓజో బలం దేహదార్ఢ్యం యద్ధర్మస్యోపకారకమ్ । ప్రత్యక్షం వైభవే త్తస్య బ్రహ్మప్రాప్తిర్నసంశయః॥

తా॥ బ్రహ్మచర్య వ్రతమును జరిపిన యెడల దృఢమైన వీర్య పుష్టియు, తేజస్సును, ధర్మములు చేయుటకు నుపయుక్తమైన దేహబలమును పరిపూర్ణముగా నే పొందగలుగును జన్మానంతరమున మోక్షమును పొందువాడగును.

శ్లో॥ నిష్కామస్యసకామస్య స్వర్గం దేవాంగనాశుభమ్। అత్ర మౌన వ్రతధరో మహాన్భక్తో ప్రజాయతే ॥ అహోరాత్రి దినేచాపి భుక్తికాలే ధవాపునః॥

తా॥ రాత్రిగాని పగలు గాని లేక భోజనకాలమందు గాని మౌనవ్రతమును బూనిన వాడు కోరికలు గలవాడైనను లేనివాడయినను దేవతా స్త్రీలచే ప్రకాశించుచున్న స్వర్గలోకసుఖముల ననుభవించి పిమ్మట భూలోకములో మిక్కిలి సత్యసంధుడుగా జన్మించును

శ్లో॥ ఘంటాయాః పుస్తకస్యాపి వ్రతాంతే దానమాచరేత్। సర్వశాస్త్రప్రవీణస్స్యా ద్వేదవేదాంగపారగః। వాచస్పతిసమోబుద్ధ్యా మౌన మాహాత్మ్యతోభవేత్ ॥ మౌనినః కలహోనాస్తి తస్మాన్మౌన వ్రతంపరమ్ ॥

తా॥ వ్రతమును పూర్తిజేసిన పిమ్మట ఘంటనుగాని పుస్తకమునుగాని దానమిచ్చిన యెడల మౌనవ్రత మహిమచే వేదములను వేదాంగములను జదివి సమస్త శాస్త్రములయందు నేర్పుగలవాడయి బృహస్పతి వంటి బుద్ధిగలవాడై యుండును మౌనముగానుండిన కలహము కలుగ నేరదని చెప్పబడియున్నది గనుక నే మౌనవ్రతమును ముఖ్యముగా నాచరింపతగినది.

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాస మాహాత్మ్యే ఈశ్వర
సనత్కుమార సంవాదే నక్తవ్రత లక్షపూజా భూమి
శయనమౌనాది వ్రతకథనంనామ తృతీయోధ్యాయ
స్సమాప్తః

అథ చతుర్థోఽధ్యాయః.

ఈశ్వర ఉవాచ॥ శ్లో॥ సనత్కుమార వక్ష్యామి ధారణాపారణా వ్రతమ్। పుణ్యాహం వాచయేత్పూర్వ మారభ్య ప్రతిపద్దినమ్ ॥ సంకల్పయేన్మమ ప్రీత్యై ధారణాపారణావ్రతం। ఏకస్మిన్ ధారణం కుర్యాత్పారణంచ తథాపరే ॥

తా॥ ఈశ్వరుఁడు చెప్పుచున్నాఁడు ఓసనత్కుమారా! ధారణా పారణా వ్రతమును గురించి చెప్పెదవినుము శ్రావణశుద్ధ పాడ్యమియందు ముందుగా పుణ్యాహవాచము జేసి నాప్రీతి నిమిత్తమై ధారణా పారణా వ్రతమును గురించి సంకల్పము జేయవలయును అనఁగా నొకదినంబున ధారణయు మరుదినంబున పారణయు జరుపవలయును.

శ్లో॥ ఉపవాసో ధారణే స్యాత్పారణే భోజనం భవేత్। సమాప్తే మాసి చైవాత్ర కుర్యాదుద్యాపనం వ్రతీ॥

తా॥ ధారణ అనఁగా నుపవాసము జేయుట, పారణ అనఁగా భోజనము చేయుట, ఇట్లు మాసము పూర్తి కాఁగానే వ్రతము చేయువాఁడు ఉద్యాపనము చేయవలయును.

శ్లో॥ సమాప్తే శ్రావణే మాసి పుణ్యాహం కారయేత్పురా। ఆచార్యం వరయేత్పశ్చా ద్బ్రాహ్మణాంశ్చైవ మానద ॥

తా॥ ఓ మునీశ్వరా! శ్రావణ మాసము పూర్తియైన పిమ్మట ముందుగా పుణ్యాహవాచనము చేసి ఆచార్యునకు బ్రాహ్మణులకు వరుణల నివ్వవలెను.

శ్లో॥ పార్వతీశం కరస్యాపి ప్రతిమాం స్వర్ణ నిర్మితామ్। పూర్ణకుంభేతు సంస్థాప్య పూజయేన్నిశి భక్తితః॥

తా॥ బంగారముతో పార్వతీ పరమేశ్వరుల ప్రతిమను చేయించి పూర్ణకలశము నందుంచి రాత్రి వఱకు నుపవాసము చేసి భక్తి గలవాఁడయి రాత్రియందు పూజింప వలయును.

శ్లో॥ రాత్రౌ జాగరణం కుర్యాత్పురాణ శ్రవణాదిభిః। ప్రాతరగ్నిం సమాధాయ హోమం కుర్యాద్యథావిధి॥

తా॥ పురాణ పఠనము మొదలగు వానిచే రాత్రి యంతయు జాగరణము చేసి ప్రాతఃకాలమున నగ్ని హోత్రమునుంచి యథావిధిగా హోమములను చేయవలెను.

శ్లో॥ త్ర్యంబకేనైవ మంత్రేణ జుహుయాచ్ఛతి కాదనమ్। తథై వశివగాయత్ర్యా జుహుయాచ్ఛఘృతౌదనమ్ ॥

తా॥ త్ర్యంబకమను మంత్రముచే నువ్వులు కలిపిన యన్నముతోను శివగాయత్రీ మంత్రముచే నెయ్యి కలిపిన యన్నముతోను హోమమును చేయవలెను.

శ్లో॥ షడక్షరేణమంత్రేణ పాయసంజుహుయాత్తతః। పూర్ణాహుతింతతోహుత్వా హోమశేషంసమాపయేత్ ॥

తా॥ ఆఱు అక్షరములు గల శివసంబంధ మగుమంత్రముచే పరమాన్నమును హోమముచేసి పిమ్మట పూర్ణాహుతి హోమమును చేసి మఱియు మిగిలిన హోమము లన్నియు చేయవలెను.

శ్లో॥ బ్రాహ్మణాన్భోజయేత్పశ్చా దాచార్యంచైవపూజయేత్। ఏవంకృత్వా మహాభాగ బ్రహ్మహత్యాది పాతకైః॥ ముచ్యతేనాత్ర సందేహ స్తస్మాత్కుర్యాన్మహావ్రతమ్। శృణుమాసోపవాసస్య శ్రావణేవిధి మాదరాత్ ॥

తా॥ ఓ మహానుభావా! అనంతరము బ్రాహ్మణులను భుజింపఁ జేయవలెను. పిమ్మట స్వశక్తి కొలఁది నాచార్యుని పూజింపవలయును, ఇట్లు చేసినయెడల బ్రహ్మహత్య మొదలగు గొప్ప పాపములన్నియు నశించును దీని విషయమై సందేహ మేమియును లేదు, అందువలన ఈగొప్పవ్రతము తప్పక చేయవలయును, శ్రావణ మాసమందు నెలదినము లుపవాసము చేయునట్టి విధానము చెప్పెదను శ్రద్ధతో వినుము.

శ్లో॥ సంకల్పయేత్తుంప్రతిప ద్దినేప్రాతర్వ్రతింమునే। నారీవాపురుషోవాపి సంయతాత్మాజితేంద్రియః ॥ తతోర్చయే దమాయాంతు శంకరంలోకశంకరం। సంపూజయేత్షోడశభి రుపచారై ర్వృషధ్వజం॥

తా॥ ఓ మునీశ్వరుఁడా! పురుషుఁడుగాని, స్త్రీగాని, శ్రావణశుద్ధ పాడ్యమియందు సంకల్పము చేసి వ్రతము నారంభించి చేయుచు నింద్రియములను జయించి స్థిరచిత్తము గలవాఁడై పిమ్మట నమావాస్యయందు లోకములకు సుఖమును చేయునట్టి సాంబమూర్తిని షోడశోప చారములచే పూజింపవలెను.

శ్లో॥ బ్రాహ్మణాన్పూజయేద్భక్త్యా వస్త్రాలంకరణాదిభిః। భోజయేచ్చయథాశక్త్యా ప్రణిపత్యవిసర్జయేత్ ॥

తా॥ భక్తిచే బ్రాహ్మణులకు వస్త్రములు అలంకారముల నిచ్చి పూజించి తన శక్తికొలదియు భోజనం పెట్టి నమస్కారములనుచేసి వారినిపంపవలెను.

శ్లో॥ ఏవంమాసోపవాసస్తు మమప్రీతికరోభవేత్ । రుద్రవర్తి విధానంచ సంశ్రుతంలక్షసంఖ్యయా॥

తా॥ ఇట్లు మాసోపవాస వ్రతము చేసినయెడల నాకు ప్రియమైన దగును, రుద్రవర్తివిధానమును జెప్పెద వినుము లక్షసంఖ్యగల వర్తులనుచేయవలెను.

శ్లో॥ శృణుష్వావహితోభూత్వా సర్వసిద్ధికరంన్నృణాం। కార్పాసతంతుభిః కార్యా ఏకాదశభిరాదరాత్॥

తా॥ సర్వజనులకు ఫలమును కలిగింపచేసి యీ వ్రతమును గురించిచెప్పెదను వినుము ప్రత్తిగారంతో పదు కొండు వర్తులనుచేసి యా దారముతో రుద్రునకు నీరాజన మివ్వవలయును.

శ్లో॥ వర్తయస్తారుద్రవర్తీతి సంజ్ఞాప్రీతికరామమ। శ్రావణస్యాద్యదివసే సంకల్ప్యవిధిపూర్వకమ్ ॥ దేవదేవం మహాదేవం లక్షవర్తిభిరాదరాత్। నీరాజయామిగౌరీశం శ్రావణేమాసిభక్తితః ॥

తా॥ పదునొకండు వత్తులతో చేసిన యెడల నాకు ప్రీతి కలుగును శ్రావణ మాసంలో శుద్ధపాడ్యమియందు యథావిధిగా సంకల్పంచేసి భక్తిపూర్వకంగా దేవదేవుడగు సాంబమూర్తికి లక్ష వత్తులతో శ్రావణ మాసము నందు నీరాజన మిచ్చుచున్నానని మనస్సునందు నిశ్చయంచేసికొని యాచరింపవలెను.

శ్లో॥ పూజయిత్వాప్రతిదినం వర్తీనాంతుసహస్రతః। నీరాజయే దంత్యదినే సహస్రాణ్యేకసప్తతిః॥

తా॥ ప్రతిదినము సాంబమూర్తిని పూజింపుచు వెయ్యివత్తులతో నీరాజన మివ్వ వలయును, చివర దినమునంను డెబ్బైయొక్క వేల వత్తులతో నీరాజనమివ్వ వలయును.

శ్లో॥ అథవాప్రత్యహందద్యాత్సహస్రత్రయమాదృతః। చరమేతుదినేదద్యాత్సహస్రాణిత్రయోదశ॥

తా॥ లేక మతియొక పక్షమునందు నిత్యము మూడువేల వత్తులతో నీరాజన మిచ్చుచు చివరదినమునందు పదమూడు వేల వత్తులతోనైనా నీరాజనమివ్వవలెను.

శ్లో॥ ఏకస్మిన్వా దినేరుద్ర వర్తిలక్షం ప్రదీపయేత్ । సుఘృతే నాపిబహులా సిద్ధాస్తామమవల్లభాః । పూజయిత్వాతువిశ్వేశం శృణుయాచ్చకథాంతతః॥

తా॥ నాకుప్రీతికరమైనవియు మృదువైనవత్తులను విశేషముగ ఆవు నేతితో తడిపి లక్షవత్తుల నొక్కదినమందైనా వెలిగింప వచ్చును ఈ విధముగా సాంబమూర్తిని పూజించి యనంతరం కథను వినవలయును

సనత్కుమారఉవాచ ॥ శ్లో॥ దేవదేవ జగన్నాథ జగదానంద కారక । వ్రతస్యాస్యప్రభావంమే కృపాంకృత్వావదప్రభో॥ కేనచీర్ణం వ్రతమిదం విధిరుద్యాపనేకథమ్॥

తా॥ దేవతులకు దేవుడవును, ప్రపంచమునకు సంతోషమును కలిగించు వర్తి ప్రభువా ! నాయందు దయయుంచి పూర్వమున ఈవ్రతము దీనికి నుద్యాపనం చేయుటెట్లో యీ మొదలగు విషయములను జెప్పి యీ వ్రతమహిమను నాకు జెప్పుమని సనత్కుమారుఁడు సాంబమూర్తినడిగెను.

శ్లో॥ శృణువై ధాత్రుయత్నేన వ్రతానాముత్తమంవ్రతం। రుద్రవర్త్యామహాపుణ్యాం సర్వోపద్రవనాశనమ్॥ ప్రీతిసౌభాగ్యజననం పుత్రపౌత్రసమృద్ధిదమ్। శంకరప్రీతిజననం శివలోకప్రదంపరమ్॥ రుద్రవర్తి సమంనాస్తి త్రిషులోకేషు సువ్రతం । అత్రైవోదాహరంతీమ మితిహాసం పురాతనమ్॥

తా॥ ఈశ్వరుడు చెప్పుచున్నాడు ఓ మునీశ్వరా! బ్రహ్మయత్నముచే నేర్పడినదియు, వ్రతములలో శ్రేష్ఠ మయినదియు, మిక్కిలి పుణ్యకరమైనదియు, సర్వకష్టములను పోగొట్టునదియు, సంతోషమును మంచియోగ్యత నిచ్చునదియు, పుత్రులను పౌత్రులను వృద్ధినొందించునదియు, సాంబమూర్తికి సంతోషమునుకలిగించునదియు యుత్కృష్టమైన కైలాసస్థానము నొసగు నదియు నగు రుద్రవర్తి యను వ్రతముతో సమానమగువ్రతం మూడులోకములలో నెచ్చటనులేదు, కాబట్టి యీ వ్రతమును గురించి పూర్వం జరిగిన కథ నొక దానిని చెప్పెదను సావధాన మనస్సు గలవాడవై వినుము.

శ్లో ॥ క్షిప్రానద్యాస్తటేరమ్యే పురీఉజ్జయినీశుభా। తస్యామాసీత్సుగంధాఖ్యా వారస్త్రీహ్యతిసుందరీ॥

తా ॥ పూర్వకాలమున క్షిప్రయను నదీతీరమందు శుభప్రదమగు ఉజ్జయిని యను పట్టణం కలదు ఆ పట్టణంలో విశేష సౌందర్యము గల సుగంధయను వేశ్యాస్త్రీగలదు.

శ్లో॥ తయాశుల్కంకృతంస్వీయే సురతేతుసుదుస్సహం। సువర్ణానాంశతంలోకే ప్రతిజ్ఞాంకృత వత్యథ ॥

తా॥ తనతో సంభోగింప వలెనని కోరువారు తనకు నూరు మాడల నిచ్చిన యెడల నంగీకరింతునని యా భోగంస్త్రీ నందరికి తెలియపరచెను.

శ్లో ॥ యువానశ్చ తయావిప్ర భ్రంశితాశ్చసుగంధయా। రాజానో రాజపుత్రాశ్చ నగ్నీకృత్యపునఃపునః॥

తా॥ ఓ మునీశ్వరా ! సుగంధయను యాభోగంస్త్రీ, వయస్సున నుండి తన యందు నభిలాషముగల రాజులను, రాచకొమాళ్లను, తనకు స్వాధీనము జేసికొని వారివద్దనుండు ధనమంతయు దీసికొని దరిద్రులుగాను, దిగంబరులనుగాజేసి మాటి మాటికి పంపుచుండెను.

శ్లో ॥ తేషాంభూషాః గృహీత్వాతు ధిక్కృతాస్తు సుగంధయా। ఏవంహిబహవోలోకా లుంఠితాస్తేసుగంధయా ॥

తా ॥ ఆసుగంధ తనవద్దకు వచ్చిన వారియొక్క ఆభరణములనుకూడ తీసికొని వారిని తిరస్కరించి పంపుచుండెను ఈప్రకారము అనేకజనులు సుగంధచే వంచింపబడిరి.

శ్లో॥ తస్యాస్తుదేహగంధేన క్రోశమాత్రం సుగంధితం । రూపలావణ్యకాంతీనాం సాప్రతిష్ఠాధరాతలే॥

తా ॥ దానియొక్క దేహసంబంధమైన పరిమళము యొకక్రోశెడు దూరము వఱకు పరిమళించును సౌందర్యము కాంతి మొదలగు గుణములుగల యాస్త్రీతో సమానమైన స్త్రీ భూలోకము నందెచ్చటనులేదు.

శ్లో॥ షట్త్రింశద్రాగ భార్యాణాం షడ్రాగాణాంచ గాయనే। తత్సంతత్యైవంతాశ్చ కుశలాగానకర్మణి ॥

తా ॥ ఆఱురాగములు,ముప్పదియాఱు ఆరాగములగల, భార్యలుగల రాగములను,పాడుటయందు ఆమెయు, ఆమెయొక్క, సంతానము వంశీకులు, మొదలగు వారందఱును సమర్థులు.

శ్లో॥ నృత్యైరంభాదికాస్సర్వా స్తర్జయంతీ సురాంగనాః। గత్యాగజాంశ్చహంసాంశ్చ విహసంతీపదేపదే॥

తా॥ నాట్యమునందు రంభ మొదలగు సమస్త దేవతా స్త్రీలను తిరస్కరించునది నడకచే ఏనుగులను, హంసలను ప్రతియడుగు నందును ఆక్షేపించుచుండును.

శ్లో॥ కామబాణాన్ ప్రేరయంతీ కటాక్షైర్భ్రూకృతైశ్చతైః। కదాచిత్సాగతాక్షిప్రాం కౌతుకాదిష్టమానసా॥

తా॥ దానియొక్క చూపులచేతను ప్రతివారియందును మన్మథబాణములను ప్రయోగించి మోహపెట్టుచుండెను ఇట్లుకొంతకాలము వెళ్లగా నొకప్పుడు క్షిప్రా నదిని చూడవలెనని కోరికగలిగి యానదియొద్దకు వెళ్లెను.

శ్లో॥ దదర్శసామనోరమ్యా మృషిభిఃపరిసేవితామ్। కేచిద్ధ్యాన పరావిప్రాః కేచిజ్జపపరాయణాః ॥ రతాశ్శివార్చనే కేచి ద్విష్ణోః కేచిత్ప్రపూజనే। తేషాంమధ్యేవశిష్ఠోహి తయాదృష్టోమహామునే॥

తా॥ ఓమునీశ్వరుఁడా! మునీశ్వరులచే సేవింప బడుచుండెడి యానదిని చూడఁగా నచ్చటకొందఱు మునులు ధ్యానముచేయువారును, మఱికొందఱు జపము చేయువారును, కొందఱు శివుని పూజించువారును, కొందఱు విష్ణువును పూజించు వారునై యుండిరి వారిలో వశిష్ఠమహామునిని యా స్త్రీజూచెను.

శ్లో॥ తస్యాధమేఽభవద్బుద్ధి స్తద్దర్శనమహాత్మ్యతః। విగతాశా జీవనేతి విషయేష్వవిశేషతః॥ వినమ్రకం ధరాభూత్వా ప్రణిపత్యపునః పునః। స్వకర్మపరిహారాయ పప్రచ్ఛమునిపుంగవమ్॥

తా॥ ఆవేశ్యాస్త్రీకి వశిష్ఠమహామునిని చూచినంతమాత్రమున ధర్మమాచరింపవలయునను నెడి బుద్ధిగలిగి జీవనమునందును భోగములయందును వాంఛవదలిపెట్టి శిరస్సువంచి వినయవిధేయతలతోఁగూడి యామునీశ్వరునకు నమస్కరించి తాను జేసిన దుష్టకర్మలను నశింపుజేసి కొనుటకు నుపాయము ఆవశిష్ఠమహా మునినడిగెను.

సుగంధోవాచ॥ శ్లో॥ అనాథనాథవిప్రేంద్ర సర్వవిద్యావిశారద। మయాకృతానిపాపాని యోగీశసుబహూన్యపి॥ తత్సర్వపాపనాశాయ ఉపాయంబ్రూహిమేప్రభో॥

తా ॥ దిక్కులేనివారలను రక్షించు వాడవును సమస్త విశ్వులయందు సమధుండవునగు ఓ బ్రాహ్మణోత్తమా! నేనుయిదివరలో ననేకపాపములను జేసితిని ఆసమస్తపాపములు నశించునట్టి యుపాయమును జెప్పుమని సుగంధయడిగెను.

ఈశ్వరఉవాచ॥ శ్లో॥ ఏవముక్తస్తయావిప్రో వసిష్ఠోమునిరబ్రవీత్। తస్యాఃకర్మసవిజ్ఞాయ సోఽబ్రవీద్దీనవత్సలః॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు ఇట్లుభోగముస్త్రీయడుగగా నదాని యొక్క కర్మమును దెలిసికొనినవాడై దీనులయందు దయాస్వభావముగల వశిష్ఠమహాముని యిట్లు చెప్పుచున్నాడు.

వసిష్ఠఉవాచ ॥ శ్లో ॥ శృణుష్వావహితా భూత్వా తవపాపస్య సంక్షయః। యేనపుణ్యేనజాయేత తత్సర్వంతథయామితే ॥

తా ॥ వసిష్ఠమహాముని చెప్పుచున్నాడు ఓచిన్నదానా! ఏపుణ్యము జేసిన నీవుజేసిన పాపములన్నియు నశించునో అట్టిధర్మముల నన్నియు జెప్పెదను సావధాన మనస్సుగలదానవై వినుము.

శ్లో॥ గచ్ఛవారాణసీంభద్రే త్రిషులోకేషువిశ్రుతాం। గత్వా కురుష్వతత్ క్షేత్రే వ్రతంత్రైలోక్యదుర్లభమ్॥

తా ॥ ఓచిన్నదానా! మూడులోకములయందును మిక్కిలి పుణ్యక్షేత్రమని ప్రసిద్ధికెక్కిన కాశీపట్టణమునకువెళ్లి నచ్చట నిదివరలో నెవరికిని సాధ్యముగాని వ్రతమును జెప్పెదను దానిని జేయుము.

శ్లో॥ రుద్రవర్త్యామహాపుణ్యాం శివప్రీతికరంపరమ్।కృత్వావ్రతమిదం భద్రేప్రాప్స్యసిత్వంపరాంగతిమ్।

తా ॥ ఓమంగళస్వభావురాలా! మిక్కిలిపుణ్యప్రదమైనదియు శివునకుప్రీతికరమైన రుద్రవర్తియను వ్రతమును చేసినయెడల నీవు యుత్తమమైన లోకమును పొందగలవు.

శ్లో॥ తతస్సాకోసమాదాయ భృత్యంచైవసుమిత్రకమ్। గత్వా కాశీంవ్రతంచక్రే వసిష్ఠోక్తవిధానతః॥

తా ॥ అనంతరమాచిన్నది తనకుకావలసినంత ధనమునుతీసికొని మిక్కిలి పరమాప్తుడైన భృత్యునితోగూడ కాశీ పట్టణము నకువెళ్లి వశిష్ఠ మునీశ్వరుడు చెప్పినరీతిగా వ్రతమునుజేసెను.

శ్లో॥ తతస్సాన శరీరేణ తస్మిన్ లింగే లయం యయౌ ॥

తా ॥ అనంతరమా చిన్నది శరీరముతో కూడ లింగము నందైక్యమయ్యెను.

శ్లో ॥ ఏవం యః కురుతే నారీ వ్రతమేతత్సుదుర్లభమ్। యం యం చింతయతే కామం తం తం ప్రాప్నోత్యసంశయః ॥

తా ॥ ఇతరులకు సాధ్యముగాని యిట్టి వ్రతము నాచరించినవారు మనస్సున తలచిన కోరికలన్నియు పొందగలరు.

శ్లో॥ మాహాత్మ్యం శృణు మాణిక్య వర్తీనామపి సువ్రత। వ్రతేన తాసాం విప్రేంద్ర మదర్ధాసన భాగినీ॥

తా॥ మాణిక్యములను కూడ వత్తులకు చేర్చి దీపములను వెలిగించిన యెడల ఓ మునీశ్వరా! అట్టి వ్రతము చేత నాలోకమునకు వచ్చి నా సింహాసనము నందు కూర్చుండు వాడగును.

శ్లో॥ జాయతే మత్ప్రియా సాహి యావదాభూతసంప్లవం। ఉద్యాపనమథో వక్ష్యే వ్రతసంపూర్ణ హేతవే ॥

తా ॥ ఇట్టి వ్రతము చేసిన స్త్రీ ప్రళయమయ్యే వఱకు నాకు ప్రియమైన దగును మరియు వ్రతము సంపూర్తినొందుటకు నుద్యాపన విధిని చెప్పెద వినుము,

శ్లో ॥ కలశే స్థాపయేద్దేవ ముమయా సహితం శివమ్ । సువర్ణ నిర్మితం దేవం వృషభం రౌప్య నిర్మితమ్॥

తా ॥ బంగారముతో సాంబమూర్తి, పార్వతీ ప్రతిమను, వెండితో వృషభ ప్రతిమన్ను, చేయించి కలశమునందుంచవలయును.

శ్లో॥ విధినా పూజనం కృత్వా రాత్రౌ జాగరణం చరేత్ । తతః ప్రభాతే విమలే స్నాత్వా నద్యాం విధానతః ॥ ఆచార్యం వరయేద్భక్త్యా ద్విజైరేకాదశైస్సహ । హోమశ్చైవ ప్రకర్తవ్యో ఘృతపాయస బిల్వకైః॥ రుద్రసూక్తేన గాయత్ర్యా మూలమంత్రేణ వా పునః । తతః పూర్ణాహుతిం హుత్వా ఆచార్యాదీన్ప్రపూజయేత్ ॥

తా ॥ యథావిధిగా పూజించి రాత్రియంతయు జాగరణముతో వెళ్లబుచ్చవలయును అనంతరము తెల్లవారగానే నదికి వెళ్లి నిర్మలమగు నీటిలో యథావిధిగా స్నానం చేసి భక్తికలిగి ఆచార్యుని మఱియు పదునొకండు జలములచేయు బ్రాహ్మణులను నియమించి రుద్రసూక్తము గాయత్రీ మూల మంత్రముల నుచ్చరించుచు

నెయ్యి పరమాన్నము మారేడు దళములు మొదలగు వానిచే హోమము చేసి యనంతరము హోమ సంపూర్తికరమైన పూర్ణాహుతిని చేసి యాచార్యుడు మొదలగు ఋత్విక్కులను పూజింప వలయును.

శ్లో॥ తద్వై కాదశసద్విప్రాన్స పత్నీకాం స్తుభోజనమ్। ఏవం యాకురుతేనారీ సర్వపాపైః ప్రముచ్యతే।

తా॥ అనంతరము పదునొకండు బ్రాహ్మణులను భార్యలతో కూడ భుజింప చేయవలయును, యిట్లు యాచరించిన స్త్రీ సమస్త పాపముల వలన విడువ బడును.

శ్లో॥ కథాంశ్రుత్వావిధానేన స్థాప్యంసర్వంన్య వేదయేత్ ।అశ్వమేధసహస్రస్య ఫలంభవతినిశ్చితమ్ ॥

తా॥ అనంతరము యధా విధిగా కథను విని యచ్చట నావాహనము చేయబడిన మంటపము నంతయూ నాచార్యున కొసగ వలయును ఈ ప్రకార మాచరించిన వారికి అశ్వమేధమను యజ్ఞము చేసినంత ఫలంగలుగును సందేహంలేదు.

ఇతి స్కాందపురాణే శ్రావణమాస మాహాత్మ్యే ఈశ్వర

సనత్కుమార సంవాదే ధారణా పారణామాసోప

వాస రుద్రవ ర్తికథనంనామ చతుర్థోధ్యాయ

స్సమాప్తః.

అథ పంచమో ధ్యాయః.

ఈశ్వర ఉవాచ ॥ శ్లో॥ మాహాత్మ్యంకోటిలింగానాం పుణ్యం వక్తుంనశక్యతే। ఏకైకస్యాపిలింగస్య కింపునఃకోటిసంఖ్యయా ॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు కోటి లింగముల యొక్క మహిమను చెప్పెదను వినుడు ఒక్క లింగము యొక్క మహిమను చెప్పడము సాధ్యము కాకయుండగా కోటిలింగముల యొక్క మహిమను చెప్పుటకు నెట్లు సాధ్యమగును.

శ్లో॥ అశక్తోలతుకంకుర్యా త్సహస్రమథవాశతమ్। ఏకస్యాపిహి లింగస్య కారణా న్మమసన్నిధిః॥

తా॥ కోటి లింగములను పూజించుటకు సమర్థతలేని పక్షమున లక్ష లింగములను గాని వేయిలింగములను గాని నూఱు లింగములను గాని లేక ఒక్క లింగమును గాని పూజించినయెడల నాలోకములో నాసమీపమున నుండగలడు.

శ్లో॥ షడక్షరేణ మంత్రేణ పూజాకార్యా స్మరద్విషః। ఉపచారై ష్షోడశభిర్భక్తియుక్తేనచేతసా॥

తా॥ ఆఱుఅక్షరములు గల యీశ్వరుని సంబంధమగు మంత్రముచే భక్తి, శ్రద్ధలుగలిగిన మనస్సుతో గూడిన వాడై సాంబమూర్తిని పూజింపవలయును.

శ్లో॥ ఉద్యాపనంచకర్తవ్యం గ్రహయజ్ఞపురస్సరమ్। సంపాదనీయోహోమశ్చ బ్రాహ్మణాంశ్చైవభోజయేత్॥

తా॥ నవగ్రహములను గుఱించి హోమముచేసి యనంతరము ఉద్యాపనము చేయవలయును అనంతరము బ్రాహ్మణులకూడ భుజింపచేయవలయును.

శ్లో॥ నాకాలమరణంతస్య వంధ్యత్వహరణం పరమ్। సర్వాపత్తిక్షయకరం సర్వసంపత్ప్రవర్ధనమ్॥ ప్రేత్యకైలాసవాసశ్చ ఆకల్పంమమసన్నిధౌ। పంచామృతాభిషేకంచ యఃకుర్యాచ్ఛ్రావణేనరః॥

తా॥ శ్రావణ మాసములో శివుని పంచామృతముల చే నభిషేకము చేసినవానికి అకాలమృత్యువులేకపోవుటయు సంతానవంతుడుగా నుండుటయు సమస్త విపత్తులునశించుటయు సమస్తఐశ్వర్యములు వృద్ధిపొందుటయు గలిగి సర్వకాలములయందును నాసన్నిధానమున నుండగలడు.

శ్లో॥ సపంచామృతభోజీస్యా త్సంపన్నోగోధనేనచ। అత్యంతమధురాలాపీ ప్రియశ్చత్రిపురద్విషః॥

తా॥ అట్టి వాడు నిత్యము పంచామృతములతో భుజించు వాడును గోవుల సంపత్తు గలవాడును. మిక్కిలి మనోహరముగ సంభాషించు వాడును, సాంబమూర్తికి ప్రియమైనవాడు నగును.

శ్లో॥ అన్నోదనవ్రతీచైవ హవిష్యాశీచయోనరః। వ్రీహ్యాదిసర్వధాన్యానా మక్షయోసౌనిధిర్భవేత్॥

తా॥ అన్నమును భుజింపక హోమమునుచేయగా మిగిలిన హవిస్సును భుజించినవాడు వ్రీహులు మొదలగు సమస్త ధాన్యములతో నెల్లప్పుడు నిండి యుండువాడు అగును.

శ్లో॥ పత్ర్యావల్యాంతుభుంజాన స్స్వర్ణభాజనభోజనః। శాకవర్జనతస్స్యాద్వై శకకర్తానరోత్తమః॥

తా॥ విస్తర్లయందు భుజించినవాడు బంగారు పాత్రలయందు భుజించువాడగును కూరను వదలివేసిన వాడు విక్రమార్కుడు మొదలగువారి వంటి శకములను చేయురాజగును.

శ్లో॥ కేవలంభూమిశాయీతు కైలాసేవాస మాప్నుయాత్। ప్రాతస్స్నానాన్నభోమాసి అబ్దతత్ఫలభాగ్భవేత్॥

తా॥ భూమియందు శయనించిన యెడల కైలాసము పొందగలడు శ్రావణ మాసములో ప్రాతఃకాలమున స్నానము చేసిన యెడల సంవత్సరము చేసినఫలము పొందును.

శ్లో॥ జితేంద్రియత్వాన్మాసేస్మిన్ బలమైంద్రియకంభవేత్।

తా॥ ఈ మాసములో నింద్రియములజయించినవాడయ్యెనేని ఇంద్రియములకు బలము కలవాడగును

శ్లో॥ స్ఫాటికేరాజతేస్వర్ణే మార్త్స్నే మారకతేపివా। స్వయంభువా స్థాపితేవా పైష్టేధాతు మయేపివా॥ చందనే నవనీతేవా అన్యస్మిన్వాపిలింగకే॥ సకృత్పూజాం ప్రకుర్వాణో బ్రహ్మహత్యాశతంహరేత్।సూర్యచంద్రోపరాగేషు సిద్ధిః క్షేత్రేషు వాక్యచిత్॥

తా॥ స్ఫటికము, వెండి, బంగారు, మట్టి మొదలగు వానితో చేర్పడిన లింగముగాని మరకతముగాని లేక స్వయముగ పుట్టినదియు లేక చేయబడి నదియు, లేక మఱియొక ధాతువులు మంచిగంధము నవనీతము మొదలగు వానితో చేయబడినదిగాని యేలింగమందైనను ఒక్కసారి పూజించినవాడు అనేక బ్రహ్మహత్యాది పాపములను పోగొట్టుకొన్న వాడగును, సూర్యచంద్ర గ్రహణములయందును పుణ్య క్షేత్రములయందును మంత్రములను జపించిన సిద్ధికలది యగును.

శ్లో॥ సిద్ధిర్యాలక్షజాప్యేన సకృత్సాన్యజ్జపతోత్రసా। పన్యకాలే కృతాదోన్యస్యర్ణమస్కారాః ప్రదక్షిణాః॥ సహస్రేణ ఫలంయత్స్యాత్ స్మాసేస్మిన్నేకవారతః॥

తా॥ పూర్వమున చెప్పబడి నట్టి సమయముల యందు నొక్కసారి జపము చేసినయెడల లక్ష పర్యాయములు జపముచేసిన ఫలము కలుగును, మఱియు ఈ శ్రా

వణ మాసములో నొక్క పర్యాయము జపించిన యెడల నితర కాలముల యందు వేయి పర్యాయములు చేసినంత ఫలము కలుగును ఆ ప్రకారమే నమస్కారములు ప్రదక్షిణలు కూడ ఫలము నిచ్చునవియగును.

శ్లో॥ మత్ప్రియే శ్రావణేమాసి వేదపారాయణే కృతే। సర్వేషాం వేదమంత్రాణాం సిద్ధిస్సమ్యక్ప్రజాయతే। మాసేస్మిన్ పౌరుషంసూక్తం జపేత్ శ్రద్ధయాన్వితః ॥ కృత్వాక్షర సంఖ్యా సహస్రంతు కలౌస్యాత్తుచతుర్గుణమ్। వర్ణానాంసంఖ్యయావాపి శతంకుర్యాత్ తంద్రితః ॥

తా॥ నాకు ప్రీతి కరమైన శ్రావణ మాసములో వేద పారాయణము చేసిన యెడల సమస్త వేద మంత్రములు సిద్ధికలవి యగును ఈ మాసములో శ్రద్ధ కలిగి పురుషసూక్త మెన్ని యక్షరములు కలిగియున్నదో అన్ని వేల పర్యాయములు పఠించిన యెడల కలియుగములో నాలుగురెట్లు ఫలము గలదియగును లేక యెన్ని యక్షరములు కలిగియుండునో అన్ని వందల పర్యాయములు చేయవలెను.

శ్లో॥ అశక్తసంఖ్యయాకర్తుం శతమానేనవాజపేత్ । బ్రహ్మహత్యాదిపాపేభ్యో ముచ్యతేనాత్రసంశయః ॥

తా॥ అన్ని పర్యాయములు చేయుటకు సమర్థుడు కానియెడల నూరుపర్యాయములు పఠించినయెడల బ్రహ్మహత్య మొదలగు సమస్త పాపముల వలననువిడువబడును సందేహము లేదు.

శ్లో॥ గురుతల్పేకృతేపాపే ప్రాయశ్చిత్తమిదంపరమ్ । నాస్త్యేతత్సదృశంపుణ్యం పవిత్రంపాపనాశనమ్॥

తా॥ గురుభార్యా సంభోగము చేసినవానికి ఇది మిక్కిలి ప్రాయశ్చిత్తముగా చెప్పబడినది గాన దీనితో సమాన మైనదియు, పవిత్ర మైనదియు, పాప ములను పోగొట్టునదియు మఱియొకటిలేదు.

శ్లో॥ వినాపౌరుషజాప్యేన నవయేదేకమప్యహమ్। అర్థవాదమిదంబ్రూయాత్ సవదోనిరయీభవేత్ ॥

తా ॥ ఒక్క దిన మయినను పురుషసూక్త పఠనము లేకుండా వెళ్లబుచ్చ కూడదు ఇది అసత్య మని చెప్పువాడు అనేక జన్మముల పర్యంతము నరక మును పొందువాడగును.

శ్లో॥ గ్రహయజ్ఞః ప్రకర్తవ్య స్సమిచ్చరుతిలాజ్యకైః। ధూపగంధప్రసూనాది నైవేద్యాదిప్రభేదతః।

తా॥ ధూపము, గంధము, పుష్పములు, మొదలగువానిచే పూజించి నైవేద్యమును చేసి పిమ్మట సమిధలు అన్నము తిలలు ఆజ్యము మొదలగు వానిచే గ్రహములను గురించి హోమము చేసిన యెడల గ్రహయజ్ఞమని చెప్పబడును

శ్లో॥ తద్రూపాణాంచ ధ్యానాది సంపాద్యచ యథావిధిః। కోటిహోమో లక్షహోమో యుతహోమస్తుశక్తితః। తైర్వ్యాహృతిభిః కార్యో గ్రహయజ్ఞోభినోప్యసౌ।

తా॥ ఆ గ్రహముల రూప ప్రకారముగా ధ్యానము చేసి యథా విధిగా కోటి పర్యాయములుగాని, లక్ష పర్యాయములుగాని, పదివేల పర్యాయములుగాని, తన శక్తికొలది వ్యాహృతుల నుచ్చరింపుచు తిలలతో హోమముచేసిన గ్రహయజ్ఞమని చెప్పబడుచున్నది అందువలన నుత్తమ లోకములను పొందగలరు.

శ్లో॥ అథవక్ష్యామివారాణాం వ్రతానిశ్రుణుసాంప్రతమ్॥

తా॥ యింకను వారముల గురించి చేయువ్రతము చెప్పెదను వినుము.

శ్లో॥ తత్రాదౌరవివారస్య వ్రతంవక్ష్యామి తేనఘ। అత్రాప్యుదాహరంతీమ మితిహాసంపురాతనమ్॥

తా॥ ఓ పుణ్యాత్మా! ఆ వారములలో మొదటిదగు నాదివారమును గురించి చెప్పెదను వినుము మరియు నిందును గురించి పూర్వము జరిగిన యొకకథను చెప్పెదను వినుము.

శ్లో॥ ప్రతిష్ఠానపురేరమ్యే సుకర్మానామవై ద్విజః। ఆసీద్దరిద్రః కృపణో భైక్ష్య చర్యాపరాయణః॥

తా॥ పూర్వకాలమున ప్రతిష్ఠా నగరమందు దరిద్రుడును కుచ్ఛిత స్వభావుడును భిక్షముచే జీవించు వాడునగు సుకర్ముడను బ్రాహ్మణుడు కలడు

శ్లో॥ ఏకదాసగతో ధాన్యం యాచితుంపర్యటన్పురమ్। స్త్రీయోదదర్శసదనే కస్యచిద్గృహమేధినః॥ చరంత్యోరవివారస్య మిలితావ్రతముత్తమమ్। తదోచుస్తాశ్చతంగృష్ట్వా ఆచ్ఛాదయుతసత్వరమ్॥

తా॥ ఒకానొకప్పుడా బ్రాహ్మణుడు భిక్షముచే ధాన్యమును సంపాదించుటకు నా పట్టణములో దిరుగుచుండగా నొక గృహస్థునింట కొందరు స్త్రీలు కలిసి

యాదివార వ్రతమును చేయుచున్నవారలై యచ్చటకు వచ్చిన బ్రాహ్మణునిచూచి యీ బ్రాహ్మణునకు పూజావిధిని కనుపరచ గూడదని యాస్త్రీ లనుకొనిరి.

శ్లో॥ పూజావిధింతతోవిప్రః ప్రార్థయామాస తాస్త్రియః। భాద్యతేకిం నుభోః సాధ్వ్యో భవతీభిరిదంవ్రతమ్। కథయధ్వం కృపాం కృత్వా మమోపరి దయాళవః। పరోపకార సదృశోధర్మో నాస్తి జగత్త్రయే॥

తా॥ ఆ స్త్రీలు పూజా విధిని కనుపరచక పోవుటచే ఓ నారీమణులారా! మీరలు చేయుచుండెడి వ్రతమును నేను జూడకుండగ జేసితిరి ఏమి కారణము దయా స్వభావము గల మీరలు నాయందు దయనుంచి చెప్ప వలయును మూడు లోకములయందును పరోప కారముతో సమానమగు ధర్మంలేదు అని బ్రాహ్మణుడా స్త్రీలను ప్రార్థించెను.

శ్లో॥ సాధూనాం సమచిత్తానాం పరార్థస్స్వార్థ ఏవహి। దరిద్రపీడితశ్చాహం శ్రుత్వేతంవ్రతముత్తమ్। చరిష్యామివ్రతంబ్రూత ఫలంచాస్య వ్రతస్యహి॥

తా॥ సర్వ భూతములయందు సమాన భావముగల సజ్జనులకు పరోపకారం చేయుట తమ స్వకార్యముగానే భావింతురు కాబట్టి నేను దరిద్రుడనౌటవలన ఈ వ్రతమును మీవలన విని నేనాచరింప వలయునని కోరిక గలిగియున్నవాడనుగాన వ్రత విధానమును వ్రతఫలమును జెప్పవలయునని యాబ్రాహ్మణుడు స్త్రీలనడిగెను.

స్త్రియఊచుః॥ శ్లో॥ ఉన్మాదంవాప్రమాదంవా విస్మృతింవా కరిష్యసి। అభక్తింవాప్యనాస్థాంవా కథందేయంతవద్విజ॥

తా॥ ఓ బ్రాహ్మణుడా! నీవు యోగ్యమైన మనస్సు కలవాడవు కావు ఈ వ్రతమును నీకు చెప్పితిమేని దీనియందు దాసక్తి యుంచువాడవు కావు భక్తిగానుండవు మఱచి పోయెదవు ఆక్షేపింతువు కాబట్టి నీకు చెప్ప కూడదని యాస్త్రీలనిరి.

శ్లో॥ ఇతిచాసాంవచశ్శ్రుత్వా విప్రేంద్రోవాక్య మబ్రవీత్। జ్ఞానవానస్మిభోసాధ్వ్యో భక్తిమాంశ్చాస్మిసువ్రతాః॥

తా॥ యిట్లు పలికిన యాస్త్రీల మాటలను విని యాబ్రాహ్మణుడు యో పతివ్రతలారా! నేనుజ్ఞానము కలవాడను భక్తికలవాడనై తిని కాబట్టి యీ వ్రతమును జెప్పుమని యడిగెను.

శ్లో ॥ ఏవంతద్వచనంశ్రుత్వా ప్రౌఢాతాసుచ సూర్థవేత్ ।
సాప్రోవాచ వ్రతంతస్మై యథాభూతంచతద్విధమ్॥

తా ॥ ఇట్లు పలికిన యాబ్రాహ్మణుని మాటలనువిని యాస్త్రీలలో నేర్పుగల యొకస్త్రీ ఆవ్రతముయొక్క యదార్థజ్ఞానము సవిస్తరముగా నాబ్రాహ్మణునితో నిట్లుజెప్పెదను.

శ్లో ॥ శ్రావణేశుక్లపక్షేతు ప్రథమేరవివాసరే । మాసేనోత్థాయావగాహం కుర్యాచ్ఛీతోదకేనతు॥

తా ॥ శ్రావణమాసములో మొదటగా వచ్చెడి యాదివారమునందు ప్రాతఃకాలమున మౌనముగానుండి చల్లని యుదకములో స్నానము జేయవలయును.

శ్లో॥ స్వనిత్యకర్మ సంపాద్య నాగవల్లీదళేశుభే । పరిధిద్వాదశయుతం మండలంతత్రసంలిఖేత్ ॥

తా॥ ప్రాతఃకాల సంబధమైన సంధ్యావందనాదికృత్యముల దీర్చుకొని తమలపాకులను పండ్రెండు మండలముల నేర్పరచ వలయును.

శ్లో॥ అర్కవద్వర్తులంసమ్యక్ రక్తచందన తశ్శుభమ్ । తత్రసంజ్ఞాయుతంసూర్యం పూజయేద్రక్తచందనాత్ ॥

తా ॥ ఆ మండపమునందు సూర్యబింబము వలెనే గుండ్రముగా ఎఱ్ఱనిగంధముతో పండ్రెండు మండలముల నేర్పరచి సంజ్ఞాఛాయా సమాయుక్తుడగు సూర్యుని యావాహనముచేసి యెఱ్ఱనిగంధముతో పూజచేయవలయును.

శ్లో ॥ జానుభ్యామవనీంగత్వా అర్ఘ్యాన్ద్వాదశ తండులైః ।
రక్తచందనమిశ్రైశ్చ జపాకుసుమసంయుతమ్ ॥

తా ॥ మోకాళ్లను భూమియందుంచి పండ్రెండు పర్యాయము లర్ఘ్యమివ్వవలయును ఎఱ్ఱని గంధముతో మిశ్రితములైన బియ్యముతోను పూజచేయవలయును.

శ్లో ॥ దద్యాద్గభస్తయేసమ్యక్ శ్రద్ధాభక్తిపురస్సరమ్ । రక్తాక్షతైర్జపాపుష్పై స్తథాన్యైరుపచారకైః॥

తా ॥ శ్రద్ధయు, భక్తియు, కలిగి దాసనపుష్పములు, ఎఱ్ఱని యక్షంతలు, మరియునితరమైన యుపచారముల చేతను సూర్యునికి పూజచేయవలయును.

శ్లో॥ నారికేలస్యబీజంతు ఖండశర్కరయాయుతమ్ । నైవేద్య మర్పయిత్వాతు మంత్రైరాదిత్యలింగకైః॥ స్తుత్వాద్వాదశవర్ణైర్నమస్కారాన్ప్రదక్షిణాః । షడ్తంతు సిక్తంసూత్రం షడ్భిర్గ్రంథిభిరన్వితమ్॥ అర్పయిత్వాతు దేవేశం బధ్నీయాత్తుగళేచతత్ । ద్విజాయవాయనందద్యాత్ఫలైర్ద్వాదశభిర్యుతం ॥

తా॥ కొబ్బరిచిప్పలు, పంచదార, పటికిబెల్లము, మొదలగునవి నివేదనము జేసిసూర్యుని నిరూపణచేయునట్టి పండ్రెండు మంత్రములచేత స్తోత్రము చేసి పండ్రెండు నమస్కారములను పండ్రెండు ప్రదక్షిణములుజేసి ఆరు పోగులుగల తోరమునుపోసి ఆరుముళ్లనువేసి యాతోరమును సూర్యునకు సమర్పించి దానినికంఠమునందు ధరించవలయును పిమ్మట పండ్రెండు ఫలములను బ్రాహ్మణునకు వాయన మివ్వవలయును.

శ్లో॥ ఏతద్వ్రతప్రకారంన శ్రావణేతర్కస్య చిత్పురా । ఏవం వ్రతేకృతేవిప్ర నిర్ధనోధన మాప్నుయాత్ ॥ అపుత్రోలభతేపుత్రం కుష్ఠీకుష్ఠాత్ప్రముచ్యతే బద్ధస్స్యాద్బంధరహితో రోగీ రోగేణహీయతే॥

తా॥ ఈవ్రతవిధానము పూర్వమెవ్వరికిని తెలియదు కాబట్టి యీప్రకారము వ్రతముజేసినయెడల దరిద్రుఁడు ధనముపొందును పుత్రులులేనివాఁడు పుత్రులనుపొందును కుష్ఠురోగి రోగమువలన విముక్తుడగును బంధింపబడినవాడు బంధనము వల్ల విముక్తుఁడగును మరియేయితర రోగములు కలవాడైనను వానివలన విడువఁబడును.

శ్లో॥ కింబహూక్తేనవిప్రేంద్ర యద్యదిచ్ఛతివాంఛితమ్ । తత్తల్లభేత్సాధకోసౌ వ్రతస్యాస్యప్రభావతః॥

తా॥ ఓబ్రాహ్మణోత్తమా! ఇది యది యని చెప్పనేల ఈవ్రతముచేయువాడు వ్రతమహిమచే కోరినన్నియు పొందగలడు.

శ్లో॥ ఏవంచతుర్షువారేషు కదాచిదపిపంచసు । ఉద్యాపనం తతఃకార్యం వ్రతసంపూర్ణహేతవే ॥

తా॥ ఈప్రకారము శ్రావణమాసములో వచ్చిననాలుగు వారములయందుగాని అయిదు వారములయందుగాని వ్రతమునుజేసి పిమ్మట వ్రతముసంపూర్తినొందుటకు నుద్యాపనము చేయవలయును.

శ్లో॥ ఏవంకురుష్వవిప్రేంద్ర సర్వసిద్ధిర్భవిష్యతి।నమస్కృత్వా తుతాస్సాధ్వీ ర్విప్రస్స్వగృహం మాయయా ॥ తథాచకారతత్సర్వం వ్రతంచైవ యథాశ్రుతం । స్వకన్యకాద్వయస్యాపి శ్రావణమాస తద్విధిమ్ ॥

తా ॥ ఓబ్రాహ్మణోత్తమా! ఈప్రకారము చేసిన సమస్తకోరికలు పొందగలవని యాస్త్రీలు చెప్పఁగా నాబ్రాహ్మణుఁడు వారికినమస్కారముచేసి తన యింటికివెళ్లి యాస్త్రీ చెప్పిన ప్రకారము వ్రతమునాచరించి యావ్రతవిధానమునంతయు తన యిద్దరు కుమార్తెలకు జెప్పెను.

శ్లో॥ తస్యశ్రవణమాత్రేణ దర్శనాత్పూజనస్యచ। స్వరాంగనోపమేకన్యే జాతేతస్యప్రభావతః॥

తా ॥ ఆబ్రాహ్మణుని కుమార్తెలు తండ్రిచెప్పినకథనువినుటవలననుఆయన చేసినపూజ చూచుటవలనను ఆవ్రత ప్రభావముచే దేవతా స్త్రీలతో సమానమైన సౌందర్యముగలవారైరి.

శ్లో॥ తదాప్రభృతివిప్రస్య గృహేలక్ష్మీర్వ్యవేశహ। నానామార్గైర్నిమిత్తైశ్చ లక్ష్మీవానితిసోభవత్ ॥

తా ॥ ఆదిమొదలుకొని యాబ్రాహ్మణునింట లక్ష్మీదేవి నివసించియుండెను అనేకవిధములుగా నాబ్రాహ్మణుడు ధనమును సంపాదించుచు లక్ష్మీసంపన్నుడని ప్రసిద్ధికెక్కెను.

శ్లో॥ కదాచిద్గచ్ఛతారాజ్ఞా విప్రసద్మపురాధ్వనా। వాతాయనే సితేకన్యే దృష్టేనిరుపమేశుభే ॥

తా ॥ ఒకానొకప్పుడా పట్టణపురాజువీధివెంబడి వచ్చుచుండగా నాబ్రాహ్మణుని యింటివద్దకు వచ్చునరికి కిటికీగుండా యిద్దరు మిక్కిలి సౌందర్యముగల స్త్రీలు కనబడిరి.

శ్లో॥ దేహావయవసంస్థానై ర్వస్తుయద్యచ్చసుందరమ్। త్రైలోక్యేతత్సర్వంజయంత్యౌతే పద్మచంద్రాదికంచయత్ ॥

తా ॥ లోకములో పద్మము చంద్రుఁడు మొదలగు వస్తువు లెవ్విగలవో వానినన్నిటిని తమదేహము అవయవములయొక్క సౌందర్యముచే తిరస్కరించుచుండెడివారు.

శ్లో॥ రాజామోహంసమాపేదే తత్రైవావస్థితః క్షణమ్। అమంత్ర్య బ్రాహ్మణం సద్యః ప్రార్థయామాస కన్యకే ॥

తా ॥ అట్టి మిక్కిలి సౌందర్యవతులగు స్త్రీలను జూచి రాజు మోహమును జెంది క్షణకాలమైమరచి పరవశుడై వెంటనే యాబ్రాహ్మణుని బిలచి యాయన కుమార్తెలను తనకిమ్మని యడిగెను.

శ్లో॥ విప్రోపిహృష్టచిత్తోభూత్వా ప్రాదాద్రాజ్ఞేసుతాద్వయం। రాజానంప్రాప్యభర్తారం తేపికన్యేముదాన్వితే॥

తా ॥ ఆస్త్రీలను రాజు కోరుటచే నాబ్రాహ్మణుడు సంతసించినవాడై తన కుమార్తెలను రాజునకిచ్చి పెండ్లిచేసెను.ఆకన్యకలను తమకు రాజుభర్తయగుటవలన మిక్కిలియానందముగలవారైరి.

శ్లో॥ పుత్రపౌత్రాదిసంపన్నే చక్రతుశ్చస్వయంవ్రతం। వ్రతమేతత్సమాఖ్యాతం మునేతవమహాదయమ్ ॥ యస్యశ్రవణమాత్రేణ సర్వాన్ కామాన వాప్నుయాత్। అనుష్ఠాన ఫలంతస్య కింవర్ణ్యం విధినందన ॥

తా ॥ బ్రహ్మపుత్రుడవగు నోసనత్కుమార! ఆస్త్రీలు అది మొదలుకొని పుత్రులు పౌత్రులు మొదలగువారితోగూడ ఈవ్రతమును జేసిరి గాన యిట్టివిశేష ఫలదాయకమగు వ్రతమును నీకు జెప్పితిని ఈవ్రతకథను వినినంత మాత్రముననే వ్రతమును చేసిన ఫలమునొంది సమస్తకోరికలను పొందగలడు.

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాస మాహాత్మ్యే ఈశ్వర

సనత్కుమార సంవాదే ప్రకీర్ణక నానావ్రతరవివార

వ్రతాది కథనంనామ పంచమోధ్యాయ

స్సమాప్తః

అథ షష్ఠోధ్యాయః

సనత్కుమారఉవాచ ॥ శ్లో॥ రవివారస్యమాహాత్మ్యం శ్రుతంమే పాపనాశకమ్ । సోమవారస్య మాహాత్మ్యం శ్రావణేమాసిమేవద॥

తా ॥ ఓసాంబమూర్తీ! సంతోషమును కలుగజేసెడి యాదివార వ్రతమును వింటిని శ్రావణ మాసములో సోమవారమునకు నుండెడి మహిమను కూడ చెప్పుమని సనత్కుమారు డడిగెను.

ఈశ్వరఉవాచ ॥ శ్లో ॥ రవిర్నేత్రయనంతస్య మాహాత్మ్యమిద ముత్తమమ్। ఉమాసహితమన్నామ్న స్తస్యసోమస్యకింపునః ॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాఁడు సూర్యుఁడు నాకు నేత్రము కాఁబట్టి అట్టిసూర్యుని సంబంధమయిన ఆదివారమునకు నిట్టి మహిమ కలిగెనుఇఁక సోమవార మునుగురించి చెప్పెదను. (ఉమయాసహితః - సోమః) అనిచెప్పబడును. అనఁగా పార్వతీదేవితో కూడినవాఁడు సోముఁడుఅని చెప్పఁబడెను గాన సోమశబ్దము నాయందే వర్తించుటవలన సోమవార మనఁగా నాసంబంధమైన వార మేయగును కాఁబట్టి దానిమహిమను చెప్పుటకువలవియేకాదు.

శ్లో॥ మాహాత్మ్యం వణ్ణయిష్యామి యత్కించిదపితేబ్రువే।

తా ॥ ఈ సోమవారమును గురించి జెప్పదగిన యావత్తు మహిమ నీకు జెప్పెదను.

శ్లో॥ సోమశ్చంద్రోవిప్రరాజస్సోమస్స్యాద్యజ్ఞసాధనమ్ । నిమిత్తానిచతన్నామ్న శ్శృణుమత్తస్సమాహితః। మత్స్వరూపోయతోవార స్తతస్సోమఇతిస్మృతః॥

తా ॥ సోమశబ్దమునకు నింద్రుడనియు, బ్రాహ్మణోత్తము డనియు, యజ్ఞమునం దుపయోగించు సోమలతయనియు, ననేకయర్థములు కలవు దానియొక్క యథార్థమునంతయు సవిస్తరముగా జెప్పెదనువినుము నాస్వరూపమైనదికాఁబట్టి సోమవారమని చెప్పఁబడియెను.

శ్లో ॥ ప్రదాతాసర్వరాజస్య శ్రేష్ఠశ్చైవతతోహిసః । సహియజ్ఞస్యఫలదో వ్రతకర్తాహ్యతోహిసః॥

తా ॥ ఈ వ్రతమును జేసినవాఁడు సమస్త రాజ్యము నిచ్చునట్టి వాడును శ్రేష్ఠుడును సమస్తయజ్ఞముల ఫలమునిచ్చునట్టి వాఁడగును అనఁగా దేవత్వము పొంది సమస్తము నిచ్చువాడగును.

శ్లో॥ తస్యశ్రుణువిధింవిప్ర విస్తరాత్కథయామితే। ద్వాదశ
ష్వపిమాసేషు సోమవారఃప్రశస్యతే॥

తా॥ ఓ బ్రాహ్మణోత్తమా! ఆవ్రతమును సవిస్తరముగా చెప్పెదనువినుము పండ్రెండు మాసములయందును సోమవారము మిక్కిలి శ్రేష్ఠమైనదిగా చెప్పబడెను

శ్లో॥ తావత్కర్తుమశక్తశ్చే చ్ఛ్రావణేమాసికారయేత్। అస్మి
న్మాసే వ్రతంకృత్వా హ్యబ్దవ్రతఫలంలభేత్ ॥

తా॥ పండ్రెండు మాసములయందును సోమవారవ్రతమును చేయలేని వాడు ఒక్కశ్రావణమాసములో చేసినను సంవత్సరమంతయు చేసినఫలమునొందును.

శ్లో॥ శ్రావణెశుక్లపక్షేతు ప్రథమేసోమవాసరే । సంకల్పయే
ద్వ్రతంసమ్యక్ శివోమేప్రియతామితి॥

తా॥ శ్రావణశుద్ధములో మొదటిదియగు సోమవారమునందు వ్రతమునారంభించుచు సాంబమూర్తి నాయందు ననుగ్రహము కలవాడైయుండుగాక యని సంకల్పముచేసి యారంభించవలెను.

శ్లో॥ ఏవంచతుర్షువా రేషుభ వేయుఃపంచవాయది। ప్రాతస్సం
కల్పయేత్తత్రి నక్తంచశివపూజనమ్ ॥ ఉపచారైష్షోడశభి స్సాయంచ
పూజయేచ్ఛివం। శ్రుణుయాచ్చకథాందివ్యా మేకాగ్రకృతమానసః॥
సోమవారవ్రతస్యాస్య కథ్యమానంనిబోధమే । శ్రావణేప్రథమేసోమే
గృహ్ణీయాద్వ్రతముత్తమమ్॥

తా॥ ఇట్లు శ్రావణమాసములో నాలుగుగాని యైదుగాని వచ్చెడి సోమవారములయందు ప్రాతఃకాలంబున సంకల్పముచేసి రాత్రులయందు షోడశోపచారములచే శివుని పూజించి నిశ్చలమైన మనస్సుతోటి శ్రేష్ఠమైనసోమవార వ్రతకథను వినవలయును. కాబట్టి యీచెప్పబోవు సోమవార వ్రతవిధానమును వినుము శ్రావణమాసములో మొదటిసోమవారమున ప్రారంభింపవలెను.

శ్లో॥ సుస్నాతశ్శుచిర్భూత్వా శుక్లాంబరధరోనరః । కామ
క్రోధాద్యహంకార ద్వేషపైశున్యవర్జితః॥

తా॥ ప్రాతఃకాలంబున స్నానముచేసి పరిశుద్ధుడై తెల్లనివస్త్రములను ధరించి కామము, క్రోధము అహంకారము, ద్వేషము, పిశునత మొదలగు దుష్టగుణములను విడువవలయును.

శ్లో ॥ ఆహరేచ్ఛ్వేతపుష్పాణిమాలతీమల్లికాదికాః। అన్యైశ్చ వివిధైఃపుష్పై రభీష్టై రుపచారకైః॥ పూజయేన్మూలమంత్రేణత్ర్యంబకేణతతఃపరమ్॥

తా ॥ మాలతీ, మల్లిక, మొదలగు తెల్లనిపువ్వులను తెచ్చి త్ర్యంబకం అను మూలమంత్రముచే పూజించి పిమ్మట షోడశోపచారముల చేతను శివునకుముందు చెప్పబోవురీతి పూజచేయవలయును.

శ్లో॥ శర్వాయభవనాశాయ మహాదేవాయధీమహి। ఉగ్రాయ చోగ్రనాథాయ భవాయశశిమౌళినే॥ రుద్రాయనీలకంఠాయ శివాయ భవహారిణే। ఏవంసంపూజ్య దేవేశ ముపచారైర్మనోహరైః। యథా విభవసారేణ తస్యపుణ్యఫలంశృణు॥

తా ॥ శర్వాయ, భవనాశాయ, మహాదేవాయ, ఉగ్రాయ, ఉగ్రనాథాయ, భవాయ, శశిమౌళినే, రుద్రాయ, నీలకంఠాయ, శివాయ, భవహారిణే, ఈమొదలైన రుద్రునినామములచే తనశక్తికొలది షోడశోపచారములచేసి సాంబమూర్తిని పూజించినయెడల వారికిగలుగు ఫలము చెప్పెదవినుము.

శ్లో ॥ సోమవారేయజంతేయే పార్వత్యాసహితంశివమ్। తే లభంత్యక్షయాన్ లోకాన్పునరావృత్తిదుర్లభాన్॥

తా ॥ పార్వతీసహితుడైన సాంబమూర్తిని సోమవారమునందు పూజించిన వారు ఎప్పుడునునశింపనివియు పునరావృత్తి రహితమైన లోకములను పొందుదురు.

శ్లో ॥ అథనక్తేనయత్పుణ్యం కథయామిసమాసతః। సప్తజన్మార్జితంపాప మభేద్యం దేవదానవైః॥ ప్రణశ్యేన్నక్తభుక్తేన నాత్ర కార్యావిచారణా॥

తా॥ యీ మాసములో నక్తభోజనము చేసినందువలన గలిగెడుపుణ్యమును సంక్షేపముగా జెప్పెదను వినుము ఏడు జన్మములందు చేయబడి నదియు దేవతలు రాక్షసులు మొదలగు వారిచేతనైనను పోగొట్టబడుటకు సాధ్యముకాని పాపమైనను శ్రావణమాసములో నక్తభోజనమువలన నశింపగలదు యీ విషయమైసందేహమేమియు లేదు.

శ్లో॥ ఉపవాసేనవాకుర్యాద్వ్రతమేతదనుత్తమమ్। పుత్రార్థీ లభతేపుత్రాన్ధనార్థీ లభతేధనమ్। యంయంచింతయతేకామం తంతంప్రాప్నోతిమానవః॥

తా ॥ శ్రేష్ఠమైన యీ సోమవారవ్రతము నుపవాసముండి చేసిన యెడల పుత్రులను కోరినవాడు పుత్రులను, ధనమును కోరినవాడు ధనమును మఱియేయే కోరికలను గోరుచున్నాడో వానినన్నిటిని పొందగలడు.

శ్లో ॥ ఇహలోకేచిరంస్థిత్వా భుక్త్వాభోగాన్యథేప్సితాన్ । విమానవరమారుహ్యరుద్రలోకేమహీయతే ॥

తా ॥ ఈలోకంబున తానుకోరిన కోరికలనన్నియు ననుభవించి చిరకాలము జీవించి జన్మానంతమున శ్రేష్ఠమగుదేవతా విమానము నెక్కి కైలాసము చేరగలడు.

శ్లో ॥ చలంచిత్తం చలంవిత్తం చలంజీవితమేవచ । ఏవంజ్ఞాత్వాప్రయత్నేన వ్రతస్యోద్యాపనంచరేత్ ॥

తా ॥ బుద్ధి, ధనము, ప్రాణము, ఇవియన్నియు స్థిరములు కానివి కాన బట్టి ఎప్పుడు నశించిపోవునోయని తెలిసికొని సమస్తవిధముల త్వరలో నీవ్రతమునకు నుద్యాపనము చేయవలయును.

శ్లో ॥ ఉమామహేశ్వరౌహైమౌ రాజతేవృషభేస్థితౌ । యథాశక్త్యాప్రకర్తవ్యౌ చిత్తశాఠ్యంనకారయేత్ ॥

తా ॥ వెండితో వృషభవాహనమును బంగారముతో పార్వతీ పరమేశ్వరుల ప్రతిమలను తనశక్తికొలది చేయించవలయును శక్తియుండగా లోభించగూడదు.

శ్లో ॥ మండలంలింగతోభద్రం దివ్యంవైకారయేచ్ఛుభమ్ । తత్రసంస్థాపయేత్కుంభం శ్వేతవస్త్రయుగాన్వితమ్ ॥

తా ॥ శ్రేష్ఠమైనదియు శుభప్రదమైనదియు లింగాకారముగా నొకమండలమేర్పరచి యచ్చటరెండు తెల్లనివస్త్రములతో జుట్టబడిన కలశముnuంచవలయును.

శ్లో ॥ తామ్రపాత్రంవైణవంవా కుంభస్యోపరివిన్యసేత్ । తస్యోపరిన్యసేద్దేవ ముమయాసహితంశివమ్ ॥

తా ॥ దానిపైన రాగిపాత్రగాని వెదురుపాత్రగానియుంచి పార్వతీ సహితుడైన శివప్రతిమనుంచవలయును.

శ్లో ॥ శ్రుతిస్మృతిపురాణోక్తైర్మంత్రైస్సంపూజయేచ్ఛివం । పుష్పమండపికాకార్యా వితానంచైవశోభనమ్ ।

తా ॥ పుష్పములు మొదలగు వానిచే మంటపమును శుభప్రదమగు చాందినియు నీశ్వర విశేష స్తోత్రములు, స్మృతులు, పురాణములు మొదలగువానిచే జెప్పఁబడిన మంత్రములచే సాంబమూర్తిని యథావిధిగా పూజింప వలయును.

శ్లో ॥ రాత్రౌ జాగరణం కార్యం గీతవాదిత్రనిస్వనైః । స్వగృహ్యోక్తవిధానేన తతోగ్నింస్థాపయేద్బుధః॥ తతో హోమం చ శర్వాద్యై రేకాదశసునామభిః । పాలాశాభిస్సమిద్భిశ్చ హోమయేదష్టాధికం శతమ్ ॥

తా ॥ గీతము వాద్యము మొదలగువానిచే రాత్రిజాగరణము చేయవలయును తమశాఖయందు జెప్పఁబడిన ప్రకారముగా వహ్నిప్రతిష్ఠాపనచేసి శర్వాయ మొదలగు పదునొకండు నామములతోను మోదుగసమిధలనుంచుచు నూటయెనిమిది పర్యాయములు హోమము చేయవలయును.

శ్లో॥ యవవ్రీహితిలాద్యైశ్చ ఆప్యాయస్వేతిమంత్రతః । బిల్వపత్రైస్త్ర్యంబకేణ షడ్వర్ణేనాపివాపునః ॥ పూర్ణాహుతిం తతో హుత్వా కృత్వాస్విష్టకృతాదికమ్। ఆచార్యంపూజయేత్పశ్చాద్గాంచ తస్మైప్రదాపయేత్ ॥

తా ॥ ఆప్యాయస్వ, అను మంత్రము నుచ్చరింపుచు యవలు, వ్రీహులు, నువ్వులు, మొదలగువానితోను త్ర్యంబకం, అను మంత్రముగాని ఆరు అక్షరములు గల శివ పంచాక్షరి మంత్రమును గాని పఠియింపుచు మారేడు దళములతోను హోమముచేసి స్విష్టకృత్తు మొదలగు నవియుజేసి పిమ్మట పూర్ణాహుతిహోమము గావించి పిమ్మట నాచార్యుని పూజించి గోదానము మొదలగు దానములు నియ్యవలయును.

శ్లో॥ బ్రాహ్మణాన్భోజయేత్పశ్చాదేకాదశసుసద్గుణాన్।ఏకాదశఘటాంస్తేభ్యో వంశపాత్రసమన్వితాః ॥

తా॥ అనంతరము సద్గుణములుగల పదునొకండుగురు బ్రాహ్మణులను భుజింపచేసి వారికి వెదురుపాత్రలతోగూడిన పదకొండు కలశముల నియ్యవలయును.

శ్లో ॥ సంపూజ్యతంతతో దేవం దేవోపకరణానిచ। ఆచార్యాయ తతో దద్యాత్ప్రార్థయేత్తదనంతరం ॥ పరిపూర్ణం వ్రతంమేస్తాచ్ఛివో మేప్రీయతామితి। బంధుభిస్సహభుంజీత తతో హర్షపురస్సరం॥

తా॥ అనంతరము పూజింపఁబడిన శివుని ప్రతిమను అక్కడనుంచబడిన యుపకరణములతోగూడ నాచార్యునకు దానమిచ్చి యనంతరము నావ్రతము సంపూర్తి యగుగాక శివుఁడు నాయందు సదా ప్రసన్నుఁడై యుండుగాక యని ప్రార్థింపవలయును అనంతరము సంతోషమైన మనస్సుగలవాఁడై బంధువులు మొదలగు జాతితోగూడి భుజింపవలయును.

శ్లో॥ అనేనైవవిధానేన యయిదంవ్రతమాచరేత్। యంయం చింతయతేకామం తంతంప్రాప్నోతిమానవః॥

తా॥ ఈ ప్రకారముగా నెవడీ వ్రతమును చేయుచున్నాడో వాడు తాను కోరిన కోరికలన్నియు పొందగలడు.

శ్లో॥ శివలోకేతతోగత్వా తస్మిన్లోకేమహీయతే। కృష్ణేనాచరితంపూర్వం సోమవారవ్రతంశుభం॥ నృపైశ్శ్రేష్ఠై స్తథాచీర్ణమాస్తికై ర్ధర్మతత్పరైః। యఇదంశ్శృణుయాన్నిత్యం సోపితత్ఫలమాప్నుయాత్॥

తా॥ అనంతరము కైలాసమును చేరి యచ్చట శాశ్వతముగా నుండగలడు. ఈ సోమవార వ్రతమును పూర్వము కృష్ణమూర్తి, మఱియు ధర్మమార్గము నందాసక్తిగల యనేక రాజులు ఆచరించిరి కాఁబట్టి యీ కథను విన్నవారు సోమవార వ్రతమును చేసిన ఫలము నొందువారగుదురు.

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే
శ్రావణ మాస మాహాత్మ్యే సోమవార వ్రత
కథనంనామషష్ఠోధ్యాయస్సమాప్తః.

అథ సప్తమోధ్యాయః.

ఈశ్వరఉవాచ॥ శ్లో॥ సనత్కుమార వక్ష్యామి భౌమవ్రతము నుత్తమమ్। యస్యానుష్ఠానమాత్రేణ అవైధవ్యంప్రజాయతే॥

తా॥ ఓ సనత్కుమారా! మంగళవార వ్రతము మిక్కిలి శ్రేష్ఠమైనది గాన దానిని గుఱించి చెప్పెదను ఆవ్రతమును చేయుటవలన దీర్ఘకాలము సువాసినిగా నుండ గలదు.

శ్లో॥ వివాహానంతరంపంచ వర్షాణివ్రతమాచరేత్। నామ్నా సీన్మంగళగౌరి వ్రతంపాపప్రణాశనమ్॥

తా॥ సమస్తపాపములు బోగొట్టునట్టి యీవ్రతము మంగళగౌరీ వ్రతమని చెప్పఁబడును ఈవ్రతమును వివాహమైన పిమ్మట నైదుసంవత్సరములవఱకు నాచరింపవలెను.

శ్లో॥ వివాహానంతరంచాద్యే శ్రావణేశుక్లపక్షకే। ప్రథమే భౌమవారేతు వ్రతమేతత్తుకారయేత్॥

తా॥ వివాహమైన మొదటిసంవత్సరములో వచ్చెడి శ్రావణమాసము నందు మొదటి మంగళవారమునందు ఈవ్రతమును యథావిధిగా నాచరింపవలయును.

శ్లో॥ పుష్పమండపికాకార్యా కదళీస్తంబమండితా॥ నానావిధైః ఫలైశ్చైవ పట్టకూలైశ్చభూషయేత్॥

తా॥ అరటిస్తంభములు పుష్పములు, ఫలములు, పట్టువస్త్రములు మొదలగు వానిచే మండపమేర్పరచ వలయును.

శ్లో॥ తత్రసంస్థాపయేద్దేవ్యాః ప్రతిమాంస్వర్ణ నిర్మితాం। అన్యథాతుమయీంవాపి స్వశక్త్యాతత్రపూజయేత్॥

తా॥ బంగారముచే జేయఁబడిన గౌరీప్రతిమనుగాని లేక తనశక్తిననుసరించి మరియొకలోహముచే జేయఁబడినదిగాని గౌరీప్రతిమను ఆమంటపమునందుంచి యావాహనముజేసి పూజింపవలయును.

శ్లో॥ ఉపచారైష్షోడశభిర్మంగళగౌరిసంజ్ఞితామ్।దూర్వాదళైష్షోడశభిరపామార్గదళైస్తథా॥ తావత్సంఖ్యైస్తండులైశ్చ చణానాం శకలైస్తథా। షోడశోన్మితవర్తిభిస్తావద్దీపాంశ్చదీపయేత్॥

తా॥ షోడశోపచారములతోను పదియారు గరికచిగుళ్ల చేతను, పదియారు ఉత్తరేణిదళములచేతను, పదియారు బియ్యము గింజలచేతను, పదియారు శనగబద్దల చేతను, మంగళగౌరీదేవతను పూజించి పదియారు వత్తులచే దీపమువెలిగించి యామెకి సమర్పింపవలయును.

శ్లో॥ దధ్యోదనంచనైవేద్యం తత్రభక్త్యాప్రకల్పయేత్। సమీపంస్థాపయేద్దేవ్యా దృషదంచోపలంతథా॥

తా ॥ ఒకరాయిని కుంకుమపసుపు మొదలగువానిచే నలంకరించి యాదేవి సమీపమునందుంచి భక్తికలదియై పెరుగుతోకలిపిన యన్నమును నివేదన జేయవలయును.

శ్లో॥ ఏవంకృత్వాతుపంచాబ్దం తతఉద్యాపనంచరేత్। మాత్రే దద్యాద్వాయనంతు ప్రకారంశృణుతస్యచ॥

తా ॥ ఈ ప్రకారము అయిదు సంవత్సరములు చేసి పిమ్మట ఉద్యాపనము చేసి వాయనము తల్లికి నివ్వవలయును ఆ విధాన ప్రకారమును చెప్పెదను వినుము.

శ్లో॥ ప్రతిమాంమంగలగౌర్యా స్స్వర్ణపలనిర్మితాం। తదర్ధేన తదర్ధేన శక్త్యావాప్యథకారయేత్॥

తా ॥ నవటాకుబంగారముతో గాని అందులో సగము గాని నాలుగవవంతు గాని లేక తనశక్తి ననుసరించిన బంగారముతో మంగళ గౌరీదేవి యొక్క ప్రతిమను చేయించవలయును.

శ్లో॥ తండులైః పూరితేభాండే శక్త్యాస్వర్ణాది నిర్మితే। సంస్థాప్యపరిధానంతు రమణీయంచ కంచుకం ॥ తయోరుపరి దేవ్యాస్తు ప్రతిమాంస్థాపయేత్తతః । సమీపభాగేసంస్థాప్య దృషదంచోపలంతథా ॥ రౌప్యేణనిర్మితంమాత్రే చైవందద్యాత్తువాయనం । షోడశాపి సువాసిన్యో భోజనీయాఃప్రయత్నతః॥

తా ॥ బంగారు మొదలగు వానిచే గాని తనశక్తి ననుసరించి యొక భాండమును చేయించి దానిలో నిండుగా బియ్యముపోసి దానికి చీర రవికల గుడ్డయు జుట్టి దానియందు మంగళ గౌరీ దేవి ప్రతిమనుంచి వెండితో చేయబడిన సన్నికల్లురాయి దాని సమీపమందుంచి యది తల్లికి వాయనమిచ్చి పిమ్మట ౧౬ గురు సువాసినీ స్త్రీలకు భోజనము పెట్టవలయును.

శ్లో ॥ ఏవంకృతే వ్రతేవిప్ర సౌభాగ్యంసప్తజన్మసు । పుత్రపౌత్రాదిభిశ్చైవ రమతేసంపదాయుతా॥

తా॥ ఓ మునీశ్వరా ! ఈ ప్రకారము వ్రతముచేసిన యెడల నేడు జన్మముల పర్యంతము సువాసినీత్వము నొందుచు పుత్రులు పౌత్రులు గలదియగుచు నైశ్వర్యములతోదులదూగుచు నానందముతో నెల్లప్పుడు విలసిల్లుచుండును.

సనత్కుమార ఉవాచ ॥ శ్లో॥ కేనేదంవ్రతమాచీర్ణం కస్య జాతంఫలంపురా। యథాస్యాత్ప్రత్యయశ్శంభో కృపాంకృత్వాతథావద॥

తా॥ ఓ ఈశ్వరా! పూర్వ మీవ్రతముచేసిన వారెవరో దాని ఫలము నొందిన వారెవరో వారి వృత్తాంతమును వినవలయును కాఁబట్టి నాయందు దయగలవాడవై నాకు నమ్మిక కలుగు నట్లుగా యథార్థమ్ము నంతయు తెలియ పరచి చెప్పు మని సనత్కుమార మునీశ్వరుడు సాంబమూర్తినడిగెను.

ఈశ్వరఉవాచ॥ శ్లో॥ కురుదేశేపురారాజా శ్రుతకీర్తి రితిశ్రుతః। బభూవశ్రుతసంపన్నః కీర్తిమాన్ జితశాత్రవః॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, పూర్వకాలంబునకురుదేశములోవిశేష విద్యా సంపన్నుడును మిక్కిలి కీర్తిగల వాడును శత్రువులను జయించిన వాడు నగు శ్రుతకీర్తియను రాజుగలడు.

శ్లో॥ చతుష్షష్టికలాభిజ్ఞో ధనుర్విద్యా విశారదః। పుత్రాదన్య చ్ఛుభంసర్వం తస్యరాజ్ఞోబభూవహ॥

తా॥ ఆ రాజు అరువది నాలుగు విద్యలను జదివినవాడును ధనుర్విద్య యందు మిక్కిలి నేర్పుగలవాడునై రాజ్యము చేయుచుండగా నారాజు నకు సమస్త సంప త్తులు కలవాడై యుండెను గాని యనుభ వించుటకు సంతానములేదు.

శ్లో॥ సంతానవిషయేతాసా బహుచింతాకులోభవత్। దేవ్యా ఆరాధనంచక్రే జపధ్యానపురస్సరమ్॥

తా॥ ఆ రాజు సంతానము లేకపోవుటచే మిక్కిలిపరితాపము నొంది జపధ్యానము మొదలగు వానిచే గౌరీదేవి నారాధించెను.

శ్లో॥ క్రూరేణతపసాతస్య దేవీతుష్టాబభూవహ। ఉవాచవచనం తస్మై వరంవరయసువ్రత॥

తా॥ ఇట్లు మిక్కిలి కఠినమైన తపస్సు చేయగా గౌరీదేవి సంతోషించి యోరాజా! నీవెందు నిమిత్తము తపస్సు చేసితివో చెప్పుము వరము నిచ్చెదనని గౌరీ దేవి యారాజుతో బలికెను.

శ్లో॥ యది దేవిప్రసన్నాసి పుత్రంమేదేహిశోభనమ్। అన్యద్దేవి త్వత్ప్రసాదాన్నన్యూనంకించిదస్తిమే ॥

తా॥ ఓ గౌరీదేవీ! నీవు అనుగ్రహము గలదానవైనయెడల సుగుణసంపన్నుడైన పుత్రుడు కలుగునట్లు వరమివ్వవలయును, ఓ దేవీ అదియొకటియే లోపము గాని నీ యనుగ్రహము వలన మిగిలిన సమస్తసంపత్తులను సమృద్ధిగా నేయున్నవి.

శ్లో॥ ఇతితస్యవచశ్శ్రుత్వా దేవీప్రాహ శుచిస్మితా। దుర్లభం యాచితంరాజన్ దాస్యేతుభ్యంకృపావశాత్ ॥

తా॥ ఇట్లు పలికిన యా రాజు మాటలను విని గౌరిదేవి చెప్పుచున్నది నీవు కోరిన కోరిక పొంద శక్యముగానిదైనను నీయందుగల ప్రేమచేనిచ్చెదను.

శ్లో॥ పరంశృణుష్వరాజేంద్ర పుత్రశ్చేద్గుణవత్తరః। ఈప్సితశ్చే త్షోడశాబ్దం జీవిష్యతినచాధికమ్॥ రూపవిద్యావిహీనశ్చే చ్చిరజీవీభవిష్యతి। ఇతిదేవ్యావచశ్శ్రుత్వా నృపశ్చింతాతురోభవత్ ॥ భార్యయా సహసంమన్త్ర్య యయాచేగుణభూషితమ్ । సర్వలక్షణసంపన్నం షోడశాబ్దాయుషంసుతమ్॥

తా॥ ఓ రాజా అయినను మఱియొకటి చెప్పెదను వినుము సమస్తగుణ సంపత్తిగల కుమారుని కావలయునంటివేని అట్టివాడు పదియారు సంవత్సరములు బ్రతుకును అంతకుపైన జీవింపడు రూపము విద్య మొదలగు సుగుణము లేనియు లేనివాడు చిరకాలము జీవించును కాబట్టి యెటువంటివాడు కావలయునో కోరుమని గౌరీదేవి పలికిన వాక్యమును యా రాజు విని విచారగ్రస్తుడై తన భార్యతో కూడ ఆలోచించి సర్వలక్షణములు కలిగి సుగుణ సంపత్తిగల కుమారుడు పదియారు సంవత్సరములు జీవించువాడైనను అట్టి వానినే యివ్వమని రాజుకోరెను.

శ్లో॥ ఆజ్ఞాపయామాసతదా దేవీభక్తంనరాధిపమ్। ఆమ్రవృక్షో మమద్వారే వర్తతేనృపనందన॥ తస్యైకంఫలమాదాయ పత్న్యై దేహిమమాజ్ఞయా। భక్షణాత్తంచసాద్య గర్భంసద్యోనసంశయః॥

తా॥ అప్పుడు గౌరీదేవి చెప్పుచున్నది ఓ రాజా నా యాలయ ద్వార సమీపమునొక మామిడిచెట్టుకలదు దానియందుండు పండ్లలో నొకపండును తీసుకొనివెళ్లి నీభార్యకునివ్వగా నా మెయాపండును నాయాజ్ఞను పారముగా భక్షించినయెడల వెంటనే గర్భోత్పత్తి కలదియగును. సందేహము లేదని భక్తుడగు ఆరాజునకు గౌరీ దేవియాజ్ఞాపించెను.

శ్లో॥ హృష్టోరాజాతథాచక్రే పత్నీగర్భంచ సాదధా । దశమే మాసిసుషువే పుత్రం దేవసుతోపమమ్॥

తా ॥ ఇట్లు గౌరీదేవి చెప్పినందు వలన ఆ రాజు సంతసించి ఆప్రకారమే చేయఁగా నాతనిభార్య గర్భవతియై పదియవ మాసంబున దేవతులతో సమానముగు కుమారునికనెను.

శ్లో॥ జాతకర్మాదికంచక్రే హర్షశోకసమన్వితః। చిరాయురితి నామాస్య పితాచక్రే శివంభజన్॥

తా ॥ సంతానము కలుగుటవలన సంతోషమును అల్పాయుర్దాయము కలవాడగుటచే విచారమునుకలవాడై యారాజు సాంబమూర్తిని ధ్యానించుచు నాపిల్లవానికి చిరాయువుఅని నామకరణముచేసిన వాడాయెను

శ్లో॥ ప్రాప్తేషుషోడశేవర్షే చింతావాపసభార్యకః। తతశ్చక్రే విచారంస కష్టలబ్ధోహ్యయంసుతః ॥ స్వసమీపేకథంమృత్యుర్ద్రష్టవ్యోదుఃఖదోస్యతు। కాశీంప్రస్థాపయామాస మాతులేనసమంవిభుః ॥

తా ॥ ఆపిల్లవానికి పదియారు సంవత్సరములురాగానే మృత్యువు సమీపించినదనే యభిప్రాయముచే తాను భార్యయువిచారగ్రస్తులై తపస్సులు, వ్రతములు మొదలగువానిచే విశేష ప్రయాసము వలన ఈపిల్లవాడు మనకుగలిగెనుగదా అట్టివానికిమృత్యువు మనయెదుటనే సంభవించి నయెడల నట్టి దుఃఖమును భరింపజాలమని తలచినవాడై యారాజుతన కుమారునిమేనమామతోకూడ కాశీపట్టణము పంపుటకు నుద్దేశించెను.

శ్లో॥ భ్రాతరంప్రార్థయామాస రాజపత్నీయశస్వినీ। ధృత్వాకార్పటికంవేషం కాశీంప్రతిసుతంనయ॥ మృత్యుంజయఃప్రార్థితోస్తి పుత్రార్థంతుమయాపురా । ప్రేషయిష్యామివిశ్వేశ యాత్రార్థంచజగత్పతేః ॥ తస్మాన్నేయస్సుతోమేద్య పాలనీయశ్చయత్నతః । ఇతిశ్రుత్వాస్వసుర్వాక్యం స్వస్రీయేనసమంయయా ॥

తా ॥ అట్టిసమయములో రాజుభార్యతన సహోదరునితో చెప్పుచున్నది ఓతమ్ముడా! నీకాశీకావడి మోసుకొనివెళ్లేవాని వేషముధరించినవాడవై నాకుమారుని కాశీపట్టణమునకు తీసుకొనివెళ్లుము పూర్వము సంతానము కొఱకు కాశీవిశ్వేశ్వరుని ప్రార్థించితిమి ఇప్పుడు నీమేనల్లునకు ఆయుర్దాయము సమీపించినది

కాఁబట్టి జగద్రక్షకుండైన యావిశ్వేశ్వరుని దర్శనార్థమై యీపిల్లవానిని తీసి కొనివెళ్లి సమస్తవిధముల పిల్లవానిని రక్షించుమనిచెప్పిన తోఁబుట్టువుమాటలను విని వానిమేనమామ పిల్లవానిని తీసుకొని కాశికివెళ్లెను.

శ్లో॥ దినానికతిచిద్గచ్ఛ న్నానందనగరంయయా । తత్రరాజా వీరసేనో నామ్నాసర్వసమృద్ధిమాన్॥

తా ॥ అప్పుడు వారిద్దరుకలసి కొన్నిదినములకు ఆనందనగరమను పట్టణము నకువెళ్లిరి ఆపట్టణపురాజు సమస్తైశ్వర్యములతో గూడి వీరసేనుడను పేరుచే ప్రసిద్ధి కెక్కియుండెను.

శ్లో॥ తత్కన్యామంగళగౌరీ సర్వలక్షణసంయుతా।వయోమధ్య గతారమ్యా రూపలావణ్యశాలినీ॥

తా ॥ ఆరాజుయొక్క కుమార్తె మంగళగౌరియను పేరుగలదియు సౌంద ర్యాది సమస్తలక్షణములుగలిగి యౌవనముతోగూడి మిక్కిలిమనోహరముగా ప్రకా శింపుచుండెను.

శ్లో॥ ఉపమానానిసర్వాణి తుచ్ఛీకృత్యోదయంగతా । నగరో పవనేరమ్యే సఖీభిఃపరివారితా॥

తా ॥ ఆచిన్నది పద్మము, చంద్రుఁడు, మొదలగు సౌందర్యమునకు పోల్చ బడువస్తువులన్నిటిని తిరస్కరించి మిక్కిలిసౌందర్యముకలిగి పెరుగుచు నొకప్పుడు పట్టణమునకు సమీపమున నుండు ఉద్యానవనములో తనచెలికత్తెలతో నాడుకొను చుండెను.

శ్లో॥ తతస్తావపిసంప్రాప్తౌ చిరాయుర్మాతులశ్చసః । విశ్రాంతిం ప్రాపతుస్తత్ర తౌసాందర్శనలాలసౌ॥

తా ॥ అనంతరము చిరాయువు, ఆయనమేనమామయు. నిద్దరు నలసటజెంది మార్గాయాసము దీర్చుకొనునిమిత్తమా యుద్యాన వనములోనికిజని యాస్త్రీలను జూచుచుండిరి.

శ్లో ॥ క్రీడంతీనాంవినోదేన కుపితాతత్రకాచన । ఉవాచరాజ తనయాం సారండేత్యతిదుర్వచః॥

తా ॥ అచ్చటవినోదార్థముగా నాడుకొనుచుండెడి యాస్త్రీలలోనొకతె యాటలయందు లోపముచే రాజకుమార్తెను ఓసిరండా! అనికఠినముగా బలికెను.

శ్లో॥ శ్రుత్వాతదశుభంవాక్యముడాచనృపనందినీ। అయోగ్యం భాషసేత్వంకిం మత్కులేనైవతద్విధా॥

తా ॥ ఇట్లుపలికిన అశుభమైన మాటను ఆరాజకుమార్తెవిని ఓచెలియా! నీవు అయోగ్యమైన మాటపలికితివి మావంశమున అయోగ్యమైన వైధవ్యమాట పుట్టదు.

శ్లో॥ ప్రసాదాన్మంగళాగౌర్యాస్తద్వ్రతస్యప్రభావతః। మత్కరాదక్షతాయస్య ప్రపతిష్యంతిమూర్ధని॥ వివాహేసచిరాయుస్స్యాదల్పాయురపిచేత్సహి। తతస్సమస్తాస్తాః కన్యాస్స్వంస్వం వేశ్మయయుస్తదా ॥

తా ॥ మంగళగౌరీదేవియనుగ్రహమువలనను గౌరీదేవియొక్క వ్రతమహిమవలనను నావివాహకాలమందు నాచేతిమీదుగా తలంబ్రాలు యెవరు శిరస్సున నుంచబడునో అట్టివాడు అల్పాయుర్దాయము కలవాడైనను చిరకాలము జీవించును అని రాజకుమార్తె పలికెను పిమ్మట నాస్త్రీలందరు వారివారి గృహములకు వెళ్లిరి.

శ్లో॥ తస్మిన్నేవదినేరాజకన్యాయాః పాణిపీడనే। రాజ్ఞోబాహ్లీకదేశస్య దృఢవర్మాభిధస్యవై॥ సుకేతునామ్నేపుత్రాయ దాతుంసానిశ్చితాభవత్। సుకేతురప్యవిద్యశ్చ కురూపోబధిరస్తథా॥ తతస్తేమంత్రయామాసు రన్యోన్యేద్యవరఃపరః। అథసిద్ధేవివాహేతు సుకేతుస్తత్రగచ్ఛతు॥

తా ॥ ఆరాజకుమార్తెయొక్క వివాహవిషయములో మొదట బాహ్లీకదేశపు రాజయిన దృఢవర్మయొక్క కుమారుడు సుకేతువు యనువానికి నిశ్చయించిరి పిమ్మట విచారించగా సుకేతువు చదువురానివాడును వికారరూపుగలవాడును చెవిటివాడును అయియున్నందువలన మఱియొకవరుని విచారించి పెండ్లి చేయవలెయును పిమ్మట సుకేతువు వచ్చినను వచ్చుగాక యని నిశ్చయించుకొనిరి.

శ్లో॥ తతశ్చిరాయుషంగత్వా యాచిరేమాతులంప్రతి। దేహో స్మభ్యమయంబాలః కార్యసిద్ధిర్హినోభవేత్ ॥ పరోపకారతుల్యోహి

ధర్మోనా_స్త్యపరోభువి। మాతుల_స్తద్వదశ్శృత్వా చాంతహృష్టమనా హ్యభూత్॥

తా ॥ అనంతరము చిరాయువు నను విష్వ దలచిన వాడై యాతని మేన మామవద్దను వచ్చి ఓయీ ! మీపిల్లవానిని మాకు నిచ్చిన యెడల నా కుమార్తెను ఆ పిల్లవానికిచ్చి వివాహము చేయుదును నా కార్యము సానుకూలమగును భూమిలో పరోపకారముతో సమాన మగు ధర్మము లేదు అని పలుకగా నా మాటలను మేన మామ విని తనమనస్సులో సంతోషమునొందెను.

శ్లో॥ పూర్వంశ్రుతంచోపవనే కన్యావాక్యమనేనయత్। ఏకవా రంతథాప్యాహ యుష్మాభిర్యాచ్యతేకథం॥ వస్త్రాలంకరణాదీని యాచ్యం కార్యస్యసాధనే। నవరోయాచ్యతేక్వాపి దీయతేగౌరవాద్ధివః॥ వివాహంసాధయామాసు శ్రీత్వాతత్రచిరాయుషమ్। సప్తపద్యాదికేజాతే రాత్రౌగౌరీహరాంతికే ॥

తా ॥ పూర్వ ముద్యాన వనములో ఆ చిన్నది పలికిన ప్రకారము గానే యిప్పుడే పెండ్లి చేయుదమని తనమనస్సులో ననుకొని వచ్చి యో రాజా ! కార్య సానుకూలము కొఱకు వస్త్రములను ఆభరణములను యాచింతురు గాని పిల్లవానిని యాచింప నవసరములేదు మీయందుగల గౌరవముచే పిల్లవానినిచ్చెదనని చెప్పి యా చిరాయువును రాజుగారి యింటికి దీసికొని వెళ్లగా వివాహ విధినంతయుచేసి యా రాత్రి పార్వతీ పరమేశ్వరుల సన్నిధానమందు సప్త పదములు మొదలగు నవియు గావించి సంపూర్తినొందిరి.

శ్లో ॥ సహసామంగళాగౌర్యా సుప్తోహర్షసమన్విత ః। తద హ్నిషోడశాబ్దాని సమాప్తానిచిరాయుషః॥

తా ॥ ఇట్లు వివాహము సంపూర్తి యైన పిమ్మట నా చిరాయువు సంతు ష్టాంతరంగుడై యా రాత్రి తాను భార్యయు శయన గృహమునందు శయనించిరి. ఆదినముతో చిరాయువునకు పదియారు సంవత్సరములు సంపూర్తియైనవి.

శ్లో॥ నిశీథేసర్పరూపేణ కాల స్తత్రసమీయివాన్ । తదంతరే భూపసుతా జాగృతాదైవయోగతః॥ సాదదర్శమహాసర్పం చకంపేభ యవిహ్వలా । ధైర్యంకృత్వాతదాబాలా పూజయామాస సోరగం ॥

తా ॥ యిట్లు యా దంపతులిరువురు నిద్రించుచుండగా నర్ధరాత్రియందు పిల్లవానిని జంపుటకు మృత్యుదేవత గొప్పసర్పాకారము ను ధరించివచ్చెను ఇంతలో దైవయోగము వలన ఆ చిన్నది మేల్కాంచి యాపామును జూచి భయపడి కొంత వడికి ధైర్యము తెచ్చుకొని యాపామునకు పూజగావించెను.

శ్లో॥ ఉపచారైష్షోడశభి ర్దుగ్ధంపాతుందదౌబహు । ప్రార్థయామాసతంసర్పం దీనవాణ్యాచతుష్టువే॥ యయాచేమంగళాగౌరీ కరిష్యే వ్రతముత్తమమ్।జీవ్యాన్మేపతి రేతస్మాచ్చిరంజీవేత్తదాకురు॥ఏతస్మిన్నంతరేసర్పః కరకేప్రవివేశహ । కంచుక్యాస్స్వీయయాసాతు చక్రేతన్ముఖబంధనమ్॥

తా ॥ యిట్లు షోడశోపచారములచే పూజగావించి యాసర్పము త్రాగుటకు విశేషముగా పాలునిచ్చెను, మిక్కిలి దీనమగు మాటలతో విశేషముగా నా సర్పమును ప్రార్థించెను ఓ మంగళగౌరీ ! నీవ్రతమును తప్పక జేసెదను నా పెనిమిటి యీ సర్పగండము తప్పించి చిరకాలము జీవించు నట్లుగా జేయుమని గౌరీ దేవిని యాచిన్నది ప్రార్థించగా నంతలో ఆ సర్పము ఒక గిన్నెలో ప్రవేశించిగా నా చిన్నది తన రెవికను దీసి సర్పము బయటకు రాకుండు నట్లుగా గిన్నె మూతికి జుట్టువేసెను.

శ్లో॥ ఏతస్మిన్నంతరేభర్తా అంగమోటనపూర్వకమ్ । జాగృతశ్చాబ్రవీద్భార్యాం క్షుధామాంబాధతేప్రియే॥ మాతుస్సకాశంగత్వాసా చానయామాస పాయసమ్ । లడ్డుకాదిచ తద్దత్తం బుభుజేప్రీతమానసః ॥

తా ॥ యింతలో పెనిమిటి కొంచెము శరీరమునకు బాధకలిగి మేల్కాంచి యోప్రియురాలా! నాకు ఆకలియగుచున్నది తినుటకు నేమైనను తెమ్మనియడుగగా చిన్నది తల్లి వద్దకువెళ్లి పరమాన్నము, లడ్డూలు, మొదలగునవి తెచ్చి పెనిమిటికి నివ్వగా నాతడవిభుజించి సంతసించిన వాడాయెను.

శ్లో॥ హస్తప్రక్షాలనకాలేతు తద్ధస్తాన్ముద్రికాపతత్ । తాంబూలం భక్షయిత్వాతు ప్రసుప్తః పునరేవసః॥

తా ॥ అనంతర మాతఁడుచేయి కడిగికొనుచుండగా నాతని వ్రేలినుండి యుంగరము గిన్నెలోపడెను అనంతర మాతఁడు తాంబూలము వేసికొని తిరిగి నిద్రపోయెను.

శ్లో॥ తతస్సాకరకంత్యక్త మగచ్ఛత్తువిధేర్గతేః । హారకాంతిం బహిస్సృష్ట్వా స్ఫురంతంవిస్మయాంయయౌ॥ దృష్ట్వాఘటస్థంతంహారం స్వకంఠేచదధారసా । కించిన్నిశావశేషేతు మాతులస్తం నినాయసః॥

తా ॥ అనంతరమాచిన్నది యాగిన్నెనుతీసికొని వెళ్లుటకురాగా దైవవశముచే ముత్యాల హారముయొక్క కాంతి బయటికి కనుపించఁగా నాశ్చర్యమునొంది యాగిన్నెమూతికి జుట్టియున్న రవికెను దీసివేసి యందులోనున్న హారమునుతనకంఠమునందు ధరించెను పిమ్మట తెల్లవారుజామున పిల్లవాని మేనమామవచ్చి యాపిల్లవానిని దీసికొనివెళ్లెను.

శ్లో॥ తతస్తేవరపక్షీయాస్సుకేతుంతత్రచానయన్ । దృష్ట్వా తంమంగళగౌరీ ఉవాచాయంనమేపతిః॥

తా ॥ అనంతరము సుకేతుసంబంధీకులు సుకేతువుని తీసుకొనివచ్చి నీపెనిమిటిని తీసుకొని వచ్చితిమని యారాజు కుమార్తెయగు మంగళగౌరీతో బల్కఁగా నామె యితను నాపెనిమిటికాడని తిరిగిజవాబుచెప్పెను.

శ్లో ॥ తామూచుస్తేతతస్సర్వే కిమిదంభాషసేశుభే।పరిచాయకమస్తీహకించిత్తే తద్వదస్వనః॥

తా ॥ ఓచిన్నదాన! ఇతను నీపెనిమిటికాడనుటకు నీకేమైన గుర్తుయుండిన చెప్పుమని వారందఱుపలికిరి.

మంగళగౌర్యువాచ। శ్లో॥ మేదత్తంయేనరాత్రౌచ నవరత్నాంగుళీయకమ్। అస్యాంగులౌతన్నిక్షిప్య పశ్యధ్వంపరిచాయకమ్ ॥

తా ॥ మంగళగౌరి చెప్పుచున్నది నాపెనిమిటి రాత్రితన వ్రేలియందుండు ఉంగరము నాకిచ్చెను ఆవుంగరము యీసుకేతువు వ్రేలికిపెట్టిచూడవలయును.

శ్లో ॥ పత్యాదత్తోస్తిమేహారో రాత్రౌతత్రదత్నసంచయః। కిన్నశోనేనవావ్యో సౌప్రణిధిరపరాన్వితమ్॥

తా ॥ అనేకరత్నములతో గూడినహారము రాత్రి నాపెనిమిటి నాకిచ్చెను ఆహారమునుగుఱించియు గుర్తులను చెప్పవలెను.

శ్లో ॥ కించామత్రేచనంరాత్రౌ తత్పదంకుంకుమాన్వితం।ఊరౌ మేవర్తతేతచ్చ సర్వేపశ్యతమాచిరమ్॥

తా ॥ మరియుమామిడిచెట్టునకు నీళ్లుపోయుటయుకలదు మరియుకుంకుమతో నలంకరింపఁబడిన యాయన పాదముల నాతొడయందు నుంచినప్పుడుగుర్తుగానుండెను అదియును మీరందఱు చూడవచ్చును.

శ్లో॥ కించరాత్రౌ భాషణాది భక్షణాదిచయత్కృతమ్ । తదనేనచవక్తవ్యం తదాస్యాన్మే పతిస్వయమ్॥

తా ॥ మరియు రాత్రినాతో యేయేమాటలను సంభాషించెనో యేయేపదార్థములను భక్షించెనో అదిఅంతయునీసుకేతువు యదార్థముగాజెప్పినేని యితడు నాకుపెనిమిటియని నిశ్చయముగా నొప్పుకొందునని మంగళగౌరిపల్కెను.

శ్లో ॥ ఏవంశ్రుత్వాతుతద్వాక్యం సాధుసాధ్వితిచాబ్రువన్ । ఏకస్యాపినయోభూత్త దాసర్వైర్నిషేధితః॥

తా ॥ ఇట్లు ఆమంగళగౌరి పల్కఁగా నామాటలను వారంఱువిని యీమె చెప్పినమాటలు బాగుగానున్నవని వారందఱు నొప్పుకొన్నవారై యీసుకేతువన దుగాని నొక్కగుర్తునైనను జెప్పలేకపోయెను అప్పుడు ఆమెకు సుకేతువుపెనిమిటి కాడనిరి

శ్లో ॥ తదాతేవరపక్షీయా జగ్ముస్సర్వేయథాగతమ్ । జనకో మంగళాగౌర్యాశ్చ శ్రీతకీర్తిఃసుమనావ్యహః ॥ అన్నపానాదికం సత్రం చకారసుమహామనాః। వరపక్షస్యవృత్తాంత శ్రుత్వతఃకర్ణోపకర్ణతః॥ స్వరూపస్యకురూపత్వా దానీతఃకశ్చనాదృతః। స్థావరమామాససాధేతు కన్యాంజననికావ్యతాం॥

తా ॥ అనంతరము సుకేతువుని దీసికొని యాయనసంబంధీకులు వారిండ్లకు వెళ్లిరి పిమ్మట మంగళగౌరియొక్క తండ్రియును పరదేశాధి పతియునగు శ్రీకీర్తి మహారాజు నిర్మలమైన మనస్సుగలవాడై అన్నపానాదులను సర్వజనులకునొసగునట్టి సత్రవునేర్పాటుజేసెను ఇట్లుండగా సుకేతువును తీసికొనివచ్చి మంగళగౌరికి పెనిమిటియనుటయు నామెతన పెనిమిటి సుకేతువు కాడనుటవలన వారుతిరిగివెళ్లిపోవుటయు నామంగళగౌరిని, యామెతండ్రి మేడయందుంచుటయు నిట్టి సమాచారములను వివాహముజేసికొనిన చిరాయువు నాతని మేనమామయును నితరులవలన వినినవారైరి.

శ్లో॥ ఏవంగతేహాయనేతు యాత్రాంకృత్వా సమాతులః । చిరాయుఃప్రియయాతత్ర కింజాతమవలోకితమ్॥

తా॥ ఇట్లు సంవత్సరమైనపిమ్మట చిరాయువునాతని మేనమామయు కాశీయాత్రను జేసికొనినవారై మంగళగౌరియొక్క వృత్తాంతమేమైనదో తెలిసికొనవలయునని యచ్చటకువచ్చిరి.

శ్లో॥ తంసాజాలాంతరాద్దృష్ట్వా లోకేత్తరముదాన్వితా । పితరౌకథయామాస మమభర్తాసమాగతః ॥ సుహృద్గణం సమాహూయ పూర్వోక్తం పరిచాయకమ్ । దృష్ట్వాసర్వమపిహ్యస్మై దదౌకన్యాం శుచిస్మితామ్॥

తా॥ ఆచిరాయువు వచ్చుటచే నామేడయందు తెరచాటునుండిచూచివిశేషమైన యానందముకలదై నన్నువివాహముజేసికొనిన పెనిమిటివచ్చెనని తల్లిదండ్రులతోఁ జెప్పఁగా నప్పుడు తండ్రితన స్నేహితులందఱిని పిలిపించి పూర్వముసుకేతువు నడిగినరీతిగానే యాచిరాయువునుకూడ కొన్నిగుర్తులను జెప్పుమనగానే యన్నిగుర్తులను జెప్పెను అందువలన సంతోషమగ్నులై యాచిన్నదానిని చిరాయువునకు నప్పగించిరి.

శ్లో॥ శిష్టైఃపరిణయోత్సాహం కారయామాసభూపతిః। వస్త్రాణ్యాభరణాదీని సేనామశ్వాన్ గజాన్రథాన్ ప్రస్థాపయామాస స్నుషో దత్త్వాన్యదపిభూరిశః। పత్న్యాసహచిరాయు స్సమాతులేనసమన్వితః॥ స్వపురంసేనయాసార్థం జగామకులనందనః । శ్రుత్వాజనముఖాత్తస్య చాగతంపితరావుభౌ। విశ్వాసంవేఖతుర్నైవ స్యాత్కథందైవమన్యథా॥

తా॥ పిమ్మటబంధువులు పెద్దలు మొదలగువారితోఁగూడి యారాజుకల్యాణమహోత్సవములను గావించియల్లునకు వస్త్రములు, ఆభరణములు, సేనలు, గుఱ్ఱములు ఏనుగులు, రథములు, మొదలగునవి కానుకలుగానిచ్చి పంపగా నాచిరాయువును తనభార్యను మేనమామను తీసికొని చతురంగబల సమేతుడై మహావైభవముతో నింటికివచ్చుచుండెను ఈవార్తనుజనులువిని యాతనితల్లిదండ్రులతో జెప్పఁగావిని పదహారుసంవత్సరములకంటె యెక్కువజీవించడని భగవంతుడే చెప్పియుండగా దానికి వ్యతిరేకముగా నెట్లుజీవించియుండునని నమ్మకపోయిరి.

శ్లో॥ ఏతస్మిన్నంతరే ప్రాప్తః పిత్రోశ్చిరంజీకమేపసః। పపాతపాద యోర్భక్త్యా పిత్రోస్స్నేహపరిప్లుతః॥ మూర్ధ్న్యవఘ్రాయతం పుత్రం పరమాం ముదమాపతుః॥

తా॥ ఇంతలో నాచిరాయువు తల్లిదండ్రుల వద్దకువచ్చి మిక్కిలిభక్తిగల వాడై వారిపాదములకు వందనమాచరింపఁగా వారునువిశేషమైన ప్రేమగలవారై లేవదీసి తొడలయందు కూర్చుండబెట్టుకొని శిరస్సుమూర్కొనిముద్దాడి పరమానంద మొందిరి.

శ్లో॥ స్నుషాపిమంగళగౌరీ శ్వశురౌప్రణనామసా । అంకేని వేశ్యతాంశ్వశ్రూః పప్రచ్ఛోథవంతమంజసా॥

తా॥ పిమ్మటకోడలగు మంగళగౌరియు నత్త మామలకు నమస్కరింపఁగా నామెతొడలయందు కూర్చుండ బెట్టుకున్నవారై జరిగినవృత్తాంతము నంతయుశీఘ్రముగా జెప్పుమనిరి.

శ్లో॥ స్నుషాపిమంగళాగౌర్యా వ్రతమాహాత్మ్యముత్తమం।కథ యామాసతత్సర్వం యథావృత్తంమహామునే॥

తా॥ ఓ మునీశ్వరుడా! ఆకోడలును మంగళగౌరీదేవియొక్క శ్రేష్ఠమైన వ్రతము నాచరించుటయు నావ్రతమహిమచే తన పెనిమిటి యొక్క గండము తప్పిపోవుటయు మొదలగువృత్తాంతము నంతయు సవిస్తరముగా జెప్పెను,

శ్లో॥ ఇత్యేతత్కథితంతుభ్యం మంగళాగౌరికావ్రతమ్। యఏత చ్ఛృణుయాత్కశ్చి ద్యశ్చాపి పరికీర్తయేత్ । మనోరథాస్తస్య సర్వే సిద్ధ్యంత్యత్ర నసంశయః॥

తా॥ ఓ మునీశ్వరుఁడా! ఈప్రకారము జరిగియుండెడి మంగళగౌరీ వ్రతమును సవిస్తరముగా నీకుఁజెప్పితిని కాఁబట్టి యెవఁడీకథనువినునో చదువునో అట్టి వారుకోరిన కోరికలన్నియు పొందగలరు ఇందువిషయమై సందేహములేదు.

సూతఉవాచ॥ శ్లో॥ సనత్కుమారమిత్యేవం కథయామాస ధూర్జటిః । సచానందంపరం వేభే శ్రుత్వాశ్చర్యకరంవ్రతమ్॥

తా॥ ఓ శౌనకాదిమునులారా! ఈప్రకారము సాంబమూర్తి మంగళగౌరీ దేవియొక్క వ్రతవిధానము నంతయు సనత్కుమారునితో జెప్పఁగావిని కోరికల

సొంపగు నదియగుటచే నా సనత్కుమారుడు మిక్కిలి యానందము నొందెనని సూతమ హేశ్వరుడు చెప్పెను.

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే
శ్రావణమాస మాహాత్మ్యే మంగళగౌరీ వ్రత
కథనంనామ సప్తమోధ్యాయస్సమాప్తః.

అథ అష్టమోధ్యాయః

ఈశ్వరఉవాచ ॥ శ్లో॥ బుధగుర్వోరథోవక్ష్యే వ్రతంపాప ప్రణా శనమ్। యత్కృత్వాశ్రద్ధయామర్త్యః పరాంసిద్ధిమవాప్నుయాత్॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు బుధ గురు వారముల సంబంధమగు వ్రతములను జెప్పెదనువినుము సమస్త పాపములను పోగొట్టునట్టి యావ్రతములను శ్రద్ధగా నాచరించిన మనుజుడు విశేషమైన కార్యసిద్ధిని పొందగలడు.

శ్లో॥ ప్రజాపతిశ్శీతరశ్మిం ద్విజరాజేభ్యషేచయత్। సకదా చిద్గురోర్భార్యాం తారానామ్నీందదర్శహ॥ రూపయౌవన సంపన్నాం లావణ్యమదగర్వితామ్। మోహితోరూప సంపత్త్యా కామబాణవశం గతః॥ స్వగృహేస్థాపయిత్వాతు బలాత్సబుభుజేచతామ్। ఏవంబహు తిథేకాలే గతేపుత్రోబభూవహ॥

తా॥ పూర్వముబ్రహ్మదేవుడు చంద్రుని ద్విజరాజుఅని యేర్పాటుజేసెను అటువంటి చంద్రుడు ఒకానొక సమయంబున రూపము, లావణ్యము, యౌవనము, మొదలగు గుణములచే సమస్తస్త్రీలను మించియున్నదియు తారఅనుపేరుచే బ్రసిద్ధి కెక్కియున్న గురుభార్యను చూచినవాడై దానిసౌందర్యాతిశయమువలన మోహ ముజెంది యామెను తనయింటికి తీసికొనివెళ్లి యామెతో కొంతకాలము సంభోగిం పగా నామెయందు చంద్రునివలన నొకపుత్రుడుదయించెను.

శ్లో॥ బుధోవిద్వాన్ప్రశాలీ సర్వలక్షణసంయుతః। అన్వే షయన్గురుఃపత్నీం జ్ఞాతవాన్శశిసద్మని। యయాచేదేహిమేభార్యాం

త్వంకథం గురుతల్పగః । గురుతల్ప కృతాత్పాపా న్నిష్కృతి స్తే కథం భవేత్ ॥

తా ॥ ఆపిల్లవాడు సప్తమలక్షణములుగలవాడును రూపమువిద్య పొందలగు వానిచే ప్రకాశించుచు బుధుడుఅను పేరుచేప్రసిద్ధి కెక్కియుండెను ఇట్లుండగా బృహస్పతి తనభార్యను వెదకుచురాగా తారను చంద్రునియింట జూచి యోచంద్రుడా నేనునీకుగురువునుకదా నాభార్యనునీవు తీసుకొనిరాతగునా గురుభార్యతో సంభోగించినవానికి ప్రాయశ్చిత్తములేదుగదా.

శ్లో॥ మహాపాతకసంయోగే కథంతేబుద్ధిరాదృతా । గుప్తమేవప్రయచ్ఛేమాం గురుభార్యాంమమప్రియాం ॥

తా ॥ ఓ చంద్రుండా! ఇట్టిమహా పాతకము చేయుటకు నీకుబుద్ధి యేలాగు కలిగినది కాబట్టి నీవు గురుభార్యయు నాకు ప్రియురాలునగు తారను ఎవరికిని తెలియకమునుపే నాకిమ్ము.

శ్లో॥ ప్రాయశ్చిత్తంచరహసి కృత్వానిలకషోభవ । నోచేదింద్రసమీపేతే ఆగనంకథయామ్యహం॥

తా ॥ నీవుచేసినపాపమునకు రహస్యముగా నీప్రాయశ్చిత్తము చేసికొనిపవిత్రుండవుగమ్ము ఆలాగున నీవుచేయనియెడల నీవుచేసినఅపరాధమును దేవేంద్రునితో చెప్పెదను.

శ్లో॥ ఇత్యేవంబహుధోక్తోపి నదదౌతాం కలంకితః । తదాదేవ సంభాంగత్వా కథయామాసగీష్పతిః॥

తా ॥ ఈప్రకారము బృహస్పతి యనేకవిధములుగా చెప్పినప్పటికియాచంద్రుడు తారయందుగల మోహముచే తారనివ్వలేదు అప్పుడుబృహస్పతి దేవసభకు వెళ్లి యీవృత్తాంతము దేవేంద్రునితో నీవిధముగాజెప్పెను.

శ్లో ॥ చంద్రేణమేహ్యపహృతా భార్యాతాంనదదాతిసః। దేవ రాజోసిశక్రత్వం దాపనీయాత్వదాజ్ఞయా॥

తా ॥ ఓయింద్రుడా నాభార్యను చంద్రుడపహరించెను నేనువెళ్లి నాభార్యను నాకిమ్మని ప్రార్థించిన నివ్వలేదు కాబట్టి నీవు దేవతలకంతకిని ప్రభువుగనుక నీయాజ్ఞప్రకారముగా నాభార్యను నాకిచ్చునట్లు చేయవలయును.

శ్లో॥ నోచేత్త్వాంతత్కృతంపాపం సంక్రమిష్యత్యసంశయమ్ ।
రాజా రాష్ట్రకృతంపాపం భుంక్తేశాస్త్రవినిర్ణయాత్ ॥

తా ॥ అలాగు నీవు చేయనియెడల చంద్రుఁడు చేసిన పాపము నీవు పొందగలవు ఎందువల్ల ననగా లోకములో ప్రభువు పాపపుణ్యములను విచారించి దుష్కృతములను చేసినవారికి తగినశిక్ష విధించవలయును అట్లు చేయనిచో ఆదేశవాసుల పాపములను రాజు పొందగలడని శాస్త్రములు నిర్ధారణచేసి చెప్పుచున్నవి.

శ్లో॥ దుర్బలస్య బలంరాజా పురాణేష్వితిభణ్యతే । ఇతిశ్రుత్వా గురోర్వాక్యం చంద్రమాహూయ వాసవః ॥ ఆజ్ఞాపయామాసరుషా దేహిభార్యాం గురోర్ద్విజ। అన్యదారాభిగమనం సమహాపాతకంభవేత్ । గురుదారాభిగమనం మహాపాతక సంజ్ఞితం । తస్మాచ్చంద్ర గురోర్భార్యాం దేహిత్వమవిచారయన్ ॥

తా ॥ మరియు బలము లేనివానికి రాజే బలమని పురాణములయందు చెప్పబడుచున్నది అని యీవిధముగా బృహస్పతి చెప్పిన మాటను దేవేంద్రుడు విని మిక్కిలి కోపముగలవాడై చంద్రుని పిలిపించి యిట్లు చెప్పెను ఓచంద్రుఁడా! ఇతరుల భార్యలతో సంభోగము చేసినను విశేషపాపము లేదు గాని గురుభార్యాసంభోగము మహాపాపము కాఁబట్టి నీవు విచారింపక బృహస్పతికి తారనిమ్ము.

శ్లో॥ దేవేంద్రవచనంశ్రుత్వా నిశాపతిరథాబ్రవీత్ । దాస్యేత్వదాజ్ఞయాభార్యాం పుత్రంనైవదాదామ్యహమ్ ॥

తా ॥ ఇట్లు చెప్పిన దేవేంద్రుని మాటలను చంద్రుడు విని చెప్పుచున్నాడు ఓదేవేంద్రా! నీయాజ్ఞానుసారముగా బృహస్పతికి తారనిచ్చెదను గాని కుమారుడగు బుధుని యివ్వను.

శ్లో॥ మత్సకాశాత్సుతోజాతో మమైవభవయుగ్యతః। గీష్పతిస్త్వాహమత్తోభూత్తతస్సంశయితాస్సరాః॥ తతస్తేనిర్ణయంచక్రుర్జ్ఞాతానాతిచాంగజమ్ । పప్రచ్ఛుస్తేతదాతారాం కేనాయంగర్భఆహితః॥ సత్యంవదస్వకళ్యాణి సమిద్యావక్తుమర్హసి । తదాలజ్జాన్వితాతారా ఔరసోయంవిధోస్సుతః॥

తా ॥ నావలన కుమారుడు కలిగెను కాఁబట్టి నావద్దనే యుండవలెనని చంద్రుఁడు చెప్పెను నావలన కలిగెను కాఁబట్టి నావద్ద నుండవలయునని బృహస్ప

అయినను ఇట్లుభయులు వివాద పడుచుండగా దేవతలకుసందేహంకలిగి యిందు విషయమై యథార్థము తల్లికి తెలిసియుండును కాబట్టి యామెనడిగి నిర్ధారణచేయదలచినవారై తారనుబిలచి యోతారా! ఈపిల్లవాడెవరికలన సంభవించెనో నిజముచెప్పుమని దేవతలడుగగా నప్పుడుతారసిగ్గునొంది యీపిల్లవాడుచంద్రుని వలననేకలిగెనని తారపలికెను.

శ్లో॥ గీష్పతేః క్షేత్రజశ్చాతో యోగ్యస్స్యాత్తస్యదీయతాం ।
శాస్త్రతస్తేవిచార్యాథ దదుశ్చంద్రాయతంబుధమ్॥

తా॥ బృహస్పతి క్షేత్రమునందు బుట్టినవాడు గనుకను చంద్రునకుపుత్రుడు గనుకను ఎవరికినివ్వ వచ్చునని శాస్త్రము విచారించి బుధుని చంద్రునకు నిప్పించిరి.

శ్లో॥ తదాఖిన్నంగురుందృష్ట్వా దదా దేవావరంతదా॥ గచ్ఛ
స్వత్వంచంద్రగృహం తవాప్యస్తిసుతోహ్యయమ్॥ చంద్రస్యగీష్పతేశ్చా
యం గ్రహత్వంయాత్యసౌసుతః॥

తా॥ అప్పుడు దేవతలు బుధునిచంద్రునకు నిప్పించగా బృహస్పతి చిన్నబోయినమనస్సు గలవాడాయెను. అప్పుడు దేవతలిట్లుచెప్పు చున్నారు బుధుడానీవు చంద్రు నింటికి వెళ్లుము ఆయిననుబుధుని విషయములో బృహస్పతికిని చంద్రునకును పుత్రసంబంధముకలదని నుడివిరి.

శ్లో॥ అన్యచ్చాపిసురాచార్య గృహాణేమంవరంశుభమ్। యః
కరిష్యతిమేధావీ మిలిత్వా యువయోర్వ్రతమ్ । తస్యస్యాత్సకలాసిద్ధి
స్సత్యంసత్యంనశంశయః॥

తా॥ ఓ బృహస్పతి మరియొకటి చెప్పెదవినుము నిన్నుబుధుని మీయుభయులను గురించియుకలిపి వ్రతముజేసిన వానికిసమస్తమైన కార్యసిద్ధులు గలుగును సత్యము సందేహములేదు.

శ్లో॥ శ్రావణేమాస సంప్రాప్తే శంకరస్యమహాప్రియే । బుధ
గుర్వోర్వాసరయో ర్యేకరిష్యంతి పూజనమ్ ॥ నైవేద్యం దధిభక్తేన
సాధనే మూలకంభవేత్ । యువయోర్మూర్తిమాలిఖ్య స్థానభేదాత్ఫ
లంలభేత్॥

తా ॥ సాంబమూర్తికి ప్రియకరమగు శ్రావణమాసములో నెవడైనను బుధ గురు వారములయందు బుధుని బృహస్పతి యాకారములను మంటపమునందు వేరు వేరుగా పూజచేసి పెరుగుతో మిళితమైన యన్నమును ముల్లంగి కూరయును నివేదనము చేసినయెడల ఫలమును పొందగలడు.

శ్లో॥ బాలాందోళాపరిస్థానే లిఖిత్వాపూజయేద్యది। సపుత్రం లభతేదీర్ఘా యుషంసర్వగుణాన్వితమ్॥

తా ॥ పిల్లలుతిరిగి సంచరించునట్టి గృహమునందు వీరిప్రతిమలనుంచిపూజించినయెడల సమస్తగుణ సంపత్తి కలవాడు దీర్ఘాయువును కలుగునట్టి పుత్రులను పొందును.

శ్లో॥ కోశాగారే లిఖిత్వాతు పూజయేద్యది మానవః । తస్య కోశావివర్ధంతే క్షీయంతేనకదాచన॥

తా ॥ ధనకొట్లయందు ప్రతిమనుంచి పూజించిన యెడల ఎప్పుడు ధనము క్షీణింపక వృద్ధి పొందుచుండును.

శ్లో ॥ పాకాగారేపాకవృద్ధి ర్దేవాగారేతుతత్కృపా। శయ్యాగారేపూజనేతు స్త్రీవినియోగో నకర్హిచిత్ ॥ ధాన్యాగారే ధాన్యవృద్ధి రేవంత త్తత్ఫలంలభేత్ । సప్తవర్షాణికృత్వైవం తతశ్చోద్యాపనంచరేత్॥

తా ॥ వంటయింటియందుంచి ప్రతిమలను పూజించినయెడల పాకవృద్ధియు దేవతాగృహమందు జరిగినయెడల దేవతుల యనుగ్రహమును, కలుగును పడకయింటియందుంచి పూజించినయెడల భార్యవియోగమెన్నడును సంభవింపదు ధాన్యకొట్లయందుంచి పూజించినయెడల ధాన్యవృద్ధి కలుగును మరియు నేయేకోరికల నుద్దేశించి పూజించిన నవియన్నియు సఫలమగును ఇట్లు యేడుసంవత్సరములు నాచరించి పిమ్మట యుద్యాపనము చేయవలయును.

శ్లో॥ అధివాస్యాహ్నిపూర్వస్మి న్రాత్రౌజాగరణంచరేత్ ।సువర్ణప్రతిమాంకృత్వా పూజయిత్వా యథావిధీ ॥ ఉపచారైషోడశభి స్తతో హోమం సమాచరేత్ । తిలైరాజ్యేనచరుణా తద్దైవచసమిచ్ఛయైః॥ అపామార్గాశ్వత్థమయై స్తతఃపూర్ణాహుతించరేత్ ॥ స్వశ్రీ

యమాతులౌచైవ భోజనీయౌ ప్రయత్నతః ॥ బ్రాహ్మణాన్భోజయే దన్యాన్స్వ్భుంజీతస్వయ మేవచ । ఏవంకృతేన వ్రతవర్యేణ సర్వాన్కామానవాప్నుయాత్ ॥

తా ॥ ఒక బంగారపు ప్రతిమను జేయించి దానికిపగలు షోడశోపచారములచే బూజించి రాత్రిజాగరణముచేసి మరునాఁడుదయమున స్నానముజేసి పరిశుద్ధుఁడై యగ్ని ప్రతిష్ఠాపనముచేసి నువ్వులు, నెయ్యి, అన్నము, ఉత్తరేణి, రావి, సమిధలు మరియు నితరసమిధల చేతను యథావిధిగా హోమముజేసి యనంతరము పూర్ణాహుతిగావించి బంధుపూజను మేనల్లుడు మేనమామ మొదలగు వారిని ఇతరబ్రాహ్మణులను భుజింపజేసి తానును భుజింపవలయును ఇట్లు ఏడు సంవత్సరములు వ్రతమును జేసినవారు సమస్తకోరికలను పొందగలరు.

శ్లో॥ విద్యాకామనయాకుర్యా ద్వేదశాస్త్రార్థ విద్భవేత్ । బుధతాంవ్రతందద్యాత్ గురుస్తుగురుతాంతథా ॥

తా ॥ విద్యనుకోరి వ్రతమును జేసినయెడల వేదశాస్త్రార్థములను దెలిసినవాడగును బుధుని పూజించుటవలన గౌరవముకలవాడు నగును.

సనత్కుమారఉవాచ ॥ శ్లో ॥ భగవన్యత్త్వయాప్రోక్తం భోజ్యౌస్వస్రీయ మాతులౌ । ఏతన్నిమిత్తంకథయ యదివక్తుం క్షమం భవేత్ ॥

తా॥ ఓభగవంతుఁడా! మేనమామను మేనల్లుని భుజింపజేయవలయునని చెప్పితివి దానిని చెప్పుటకు వీలుండునేని దానికికారణము సహేతుకముగా జెప్పవలయును అనిసనత్కుమారు డడిగెను.

ఈశ్వరఉవాచ ॥ శ్లో ॥ పురాకాచిద్ద్విజన్మానౌ దీనౌస్వస్రీయ మాతులౌ। దరిద్రౌపర్యటంతౌతౌ వుదరార్థంకృతశ్రమౌ ॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాఁడు ఓమునీశ్వరా! పూర్వకాలమున బ్రాహ్మణులును దీనులు దరిద్రులునై యుదరపోషణార్థమై చాలాకష్టపడుచుండెడి మేనమామ మేనల్లుడును యిద్దరుకలరు.

శ్లో ॥ కస్మింశ్చిన్నగరేరమ్యే గతౌధాన్యం ప్రయాచితుమ్ । గృహేగృహే పశ్యతాంతౌ శ్రావణేమాసితద్వ్రతమ్।

తా ॥ వారిద్దరు ఒకానొకసమయంబున శ్రావణమాసములో నొకమనోహరముగు పట్టణమునకు యాచనచే ధాన్యమును సంపాదించుటకు వెళ్లగా నాయూరిలో ప్రతిగృహమందును బుధ గురువారవ్రతములచే జూచుచుండిరి.

శ్లో॥ ఇత్థం ద్వౌ తే వ్రతం తత్ర దృష్ట్వా చ సుచకౌతుకౌ। అన్యోన్యం తౌ తదా తత్ర విచారం చక్రతుశ్చిరాత్ । వాసరాణాం తు సర్వేషాం వ్రతం సర్వత్ర దృశ్యతే। బుధగుర్వోర్విదినాతన్నా ద్వాభ్యాం తద్వ్రతం శుభమ్ ॥ అనుష్ఠేయం యతశ్చాస్తి తస్మాత్కర్తవ్యమాదరాత్ । విధ్యజ్ఞానాత్పరం తస్య సంశయం ప్రాపతుః పునః॥

తా ॥ అప్పుడు వారిట్లనుకొనిరి అన్నివారములను గురించి వ్రతములను జూచితిమి కాని బుధగురువారవ్రతముల నెప్పుడును జూడలేదు ఇక్కడ ప్రతియింట నాచరించుచుండిరి కావున మనమును శ్రేష్ఠంబగు నీవ్రతము నాదరముతో నాచరింపవలయునని యన్యోన్యమనుకొనిరి గాని యావ్రతవిధానము దెలియక సందేహము కలవారైరి.

శ్లో॥ తావత్తస్యాం నిశాయాం తు స్వప్నే భూద్విధిదర్శనః। తదాచరితుః పశ్చాత్పరాం సంపదమాపతుః ॥ ప్రత్యహం వృద్ధిగా చాభూత్సంపత్తిస్సర్వగోచరా। ఏవం కృత్వా సప్తవర్షాణాం పుత్రపౌత్రాది సంయుతౌ॥ సాక్షాద్భూతౌ బుధగురూ వరం చ దదతుస్తయోః। యువాభ్యామావయోర్యస్మాద్వ్రతమేతత్ప్రవర్తితం॥

తా ॥ అప్పుడారాత్రియందు భగవంతుని యనుగ్రహమువలన స్వప్నములో నావ్రతవిధానమంతయును గోచరమయ్యెను అప్పుడు వారిరువురు వ్రతము నాచరించినవారై విశేషముగు నైశ్వర్యము నొందిరి ఆసంపత్తియును దినదినము వృద్ధియగుచుండెను ఇట్లు యేడుసంవత్సరము లాచరించిన వారలై పుత్రులు పౌత్రులు నెంద అగు సమస్త సంపత్తులు కలవారైరి. బుధగురువారవ్రతముల నాచరించి భూలోకములో వ్యాపింపజేయుటవలన బుధుడును బృహస్పతియు సంతసించి వారికి ప్రత్యక్షమై వరములనొసగిరి.

శ్లో॥ ఏవమారభ్య తస్మాద్యః కరిష్యతి శుభం వ్రతం । స్వస్త్రీయమాతులాతేన భోజనీయా ప్రయత్నతః । ఏతద్వ్రతప్రభావేన సర్వసిద్ధిః పరా భవేత్ । అంతేచాస్మల్లోకవాసో యావచ్చంద్ర దివాకరౌ ॥

తా ॥ ఓమునీశ్వరా! ఇట్టి వృత్తాంతము జరిగినది కాఁబట్టి యిది మొదలుకొని బుధగురు వారవ్రతముల నాచరించు వారు మేనమామను మేనల్లుని ముఖ్యముగా భుజింప జేయవలయునని బుధగురువులు చెప్పిరి ఈవ్రతము నాచరించుటవలన సమస్త కోరికలనుపొంది జన్మానంతరమున నాలోకమునకువచ్చి సూర్యచంద్రులుండు నంత కాలము నాలోకములో నివసింతురు.

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాస మాహాత్మ్యే ఈశ్వర

సనత్కుమారసంవాదే బుధగురువారవ్రతకథనంనామ

అష్టమోధ్యాయ స్సమాప్తః

అధ నవమాధ్యాయ ప్రారంభః

ఈశ్వరఉవాచ ॥ శ్లో ॥ అతఃపరంప్రవక్ష్యామి శుక్రవారకథానకమ్। యచ్ఛ్రుత్వాశ్రద్ధయామర్త్యో ముచ్యతేసర్వసంకటాత్ ॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాఁడు ఇకముందు అమృతముతో సమానమగు శుక్రవారకథను చెప్పెదవినుము ఏమనుష్యుడైనను శ్రద్ధగా నాకథను వినినవాడు సమస్త కష్టములవల్లను విముక్తుడగును.

శ్లో॥ అత్రైవోదాహరంతీమ మితిహాసంపురాతనమ్। సుశీలోనామరాజాసీ త్పాండ్యవంశసముద్భవః ॥ బహుప్రయత్నశీలోపి హ్యపత్యంనైవచాప్తవాన్। తస్యభార్యాసుకేశీతి నామ్నాసర్వగుణాన్వితా॥

తా ॥ ఓమునీశ్వరా! ఇందునుగురించి పూర్వముజరిగినయొక కథను జెప్పెదను వినుము పూర్వము పాండ్యవంశములోబుట్టిన సుశీలనెడు రాజొకడుడు ఆయనసంతానము లేనివాడై వ్రతములు, తపస్సులు, మొదలగు ఎన్నిప్రయత్నములు చేసినను సంతానము కలుగలేదు ఆరాజునకు సమస్తగుణ యుక్తురాలగు సుకేశియను భార్యకలదు.

శ్లో॥ అపత్యంనయదాలేభే మహాచింతామపావసా। స్త్రీస్వభా

వార్త్తదా వస్త్రఖండాని ప్రతిమాసికే॥ బద్ధ్వోపరం మహచ్చక్రే మహా
సాహసమానసా । అన్యైర్వపయద్గర్భిణీంసా స్వప్రసూత్యనుసారిణీమ్ ॥

తా ॥ ఆరాజుభార్యయును తనకుసంతానము లేకపోవుటచే మిక్కిలి విచారము కలదియగుచు స్త్రీస్వభావముచే నొకసాహస కృత్యమును చేసెను అది యేదియనగా తననడుమునకు గుడ్డపీలికలు జుట్టుకొని తానుగర్భముతో నున్నట్లునటించుచు ప్రతిమాసమునకును అధికముగా నుండులాగున జుట్టుకొనుచు గర్భముకూడ పెరుగుచున్నట్లు దెలియపరచుచు తనతోకూడ ప్రసవించుటకు సమానమైనెలలుకలిగి యథార్థముగా గర్భముతోనున్న స్త్రీయెచ్చట నుండునాయని వెతకుచుండెను.

శ్లో ॥ భావినాదైవయోగేన గృహిణీతత్పురోధసః । గర్భిణ్యాసీత్తదారాజ్ఞః పత్నీకపటకారిణీ॥ ప్రసూతికారిణీంకించిత్తత్కార్యేసా న్యయోజయత్ । దత్వాబహుధనంతస్యై సూతికాయైరహోగతా॥ రాజాచక్రే పుంసవనం తద్వైవానవలోభనమ్ । సీమంతోన్నయనేకాలే మహోత్సవసమన్వితః॥

తా ॥ ఇట్లుండగా దైవవశమున యారాజుగారి పురోహితుని భార్యయు గర్భము కలదాయెను అప్పుడు కపటకృత్యమును చేయదలచినదగుచు మంత్రసానిని బిలచి దానికికొంత ద్రవ్యమునిచ్చి తాను చేయదలచిన కార్యమునందు నియమించి తానంతఃపురమున నుండెను అప్పుడు ఆరాజు తనభార్యనిజముగా గర్భిణియనియే తలచి మిక్కిలిసంతోషము కలవాడై పుంసవనము సీమంతము మొదలగు కృత్యముల నాయాకాలముల యందుచేసెను.

శ్లో ॥ తస్యాఃప్రసూతిసమయం శ్రుత్వాసాపితథాకరోత్ । ఆదద్యగర్భవతీయస్మాత్సాపురోధఃకుటుంబినీ ॥ ఆజ్ఞాప్రసూతికాకృత్యేసూతికావచనేస్థితా । తాంసూతికాంవంచయంతీ చక్రేతన్నేత్రబంధనమ్॥ ప్రేషయామాసతంపుత్రం సారాజమహిషీంప్రతి । కస్యచిద్ధస్తతశ్చక్రమజ్ఞాతమపికేనచిత్॥ రాజ్ఞీగృహీత్వాతంపుత్రం ప్రసూతాస్మీత్యఘోషయత్ । పురోధస్త్రీనేత్రబంధం మోక్షయామాససూచికా ॥

తా ॥ అనంతరము పురోహితుని భార్యకు ప్రసవ సమయమురాగానే యీవార్తను రాజుభార్యవిని మంత్రసానినిబిలచి కొంతకపట యాలోచనచేసి దానితో

చెప్పిపంపగా నామంత్రసాని పురోహితు నింటికివెళ్లి యాయనభార్యతో నీలాగున చెప్పుచున్నది హో యమ్మా నీవయిది మొదటిప్రసవ మగుటవలన నీవుచాలకష్టపడె దవని తలచి రాజుభార్యనన్ను పంపించగా వచ్చితిని నీవు సుఖప్రసవ మగులాగున జేసెదనని చెప్పి నీవుచూచుచుండిన బాధను సహింప జాలవుగాన కండ్లకు గుడ్డకట్ట వలయునని గుడ్డ కట్టి ప్రసవమైన పిమ్మట పుట్టిన మగపిల్లవానిని యెవరికిని తెలియనీ యక రహస్యముగా తానునిమించియున్న యొకమనుషిద్వారా రాజుగారిభార్యవద్ద కనంపి పిమ్మట నాబ్రాహ్మణునిభార్య కండ్లకుగట్టిన గుడ్డ నూడదీసెను ఆరాజుగారి భార్యయు నాపిల్లివానిని తీసుకొని తనుప్రసవమైతినని ప్రకటనచేసెను.

శ్లో॥ సహాసీతం మాంసపిండం తస్యైప్రాదర్శయచ్ఛసా । విస్మయాచ్చైవఖేదంచ స్వాయుంచక్రేతదగ్రతః ॥ కిమరిష్టమిదంజాతం పశ్చాత్కార్యంచశాంతికమ్। సంతతిర్నాస్తిచేన్మాస్తు స్వాదిష్ట్యాజీవితాస్మిభోః। వరంసంచయితాసాసీ త్ప్రసవస్పర్శచింతనాత్ ॥

తా॥ ఈబ్రాహ్మణునిభార్య నిజముగా ప్రసవించియుండగా శిశువుఅచ్చట లేనందున నీలాగున మంత్రసాని మాయోపాయము చేసినది అది యేమనగా తాను వచ్చునప్పుడు తెచ్చిన మాంసపు ముద్దనుకనపరచి అమ్మా నీకు జనియించినది యీ మాంసపుముద్దయే యేమినీదురదృష్టము సరియైనశిశువునుజనియింపలేదు ఇట్లు జరిగినం దుకు నీవెనిమిటిచేతగిన శాంతిని యొనర్పుము సంతానము లేకపోయినను పోనిమ్ము దైవవశముచే నీవైనను బ్రతికితివి అంతేచాలును అనియీరీతిగామంత్రసాని యాశ్చ ర్యము విచారము కలదానివలె కపటముగా నటియించెను ఆబ్రాహ్మణునిభార్యయు తనకుగలిన కొన్నిప్రసవగుర్తులచే నామంత్రసాని మాటనమ్మక సందేహించెను.

శ్లో॥ రాజాశ్రుత్వాపుత్రజన్మ జాతకర్మాద్యకారయత్ । గజానశ్వాన్రథాంశ్చైవ బ్రాహ్మణేభ్యోదదాన్నృపః॥ బద్ధాన్కారాగృహే సర్వాన్మోచయామసహర్షితః । సూతకాంతేనామకర్మసంస్కారాన్సర్వతోకరోత్ । చక్రేప్రియవ్రతఇతి నామపుత్రస్యభూమిపః ॥

తా॥ అనంతరమారాజు తనకు కుమారుడు కలిగెనను మాటవిని సంతోషము కలవాడై యాశిశువునకుజాతకర్మ మొదలగుక్రియల నాచరించిబ్రాహ్మణులకు ఏనుగులు, గుఱ్ఱములను, రథములను,గోవులను, వెండి,బంగారము, మొదలగునవి. ఇ

దానములనుచేసి చెరసాలలోనుంచబడిన ఖైదీలను విడిపించి పురుడు వెళ్లినపిమ్మట నామకరణమొనరించి యాపిల్లవానికి ప్రియవ్రతుడని పేరుపెట్టెను.

శ్లో॥ శ్రావణేమాసిసంప్రాప్తే పురోధోదయితాసతీ । జీవంతి కాంశుక్రవారే పూజయామాస భక్తితః ॥ కుడ్యేవిలిఖ్య తన్మూర్తిం బహుబాలసమన్వితామ్ । పుష్పమాలికయాపూజ్య పంచదీపైరదీపయత్ ॥ గోధూమపిష్టసంభూతైః స్తానభక్ష్యయుతస్వయమ్ । అక్షతాం శ్చైవచిక్షేపయుత్రమే బాలకోభవత్ ॥ తత్రత్వయారక్షణీయో జీవంతికరుణార్ణవే। ఇతిప్రార్థ్యకథాంశ్రుత్వా నమశ్చక్రేయథావిధి ॥

తా॥ అనంతరమా బ్రాహ్మణునిభార్యమంత్రసాని చెప్పినమాటలను నమ్మక తన్నుమోసపుచ్చినదని దలచి శ్రావణమాసములో జీవంతికాదేవి వ్రతమునుచేయనిశ్చయించి యామాసము రాగానే యొకగోడమీద జీవంతికాదేవియొక్క యాకారమును మరికొన్నిబాలుల యాకారములను లిఖియించి పుష్పమాలికలతో బూజించి గోధుమపిండితో నైదు జ్యోతులనుచేసి వెలిగించి షోడశోపచార పూజల గావించి నివేదనముచేసి దయాసముద్రురాలవగునోజీవంతికాదేవీ! నాపిల్లవాడెక్కడనుండినను వానిని నీవురక్షించుచుండుమని ప్రార్థించి దేవిమీద నక్షతల నుంచి యథావిధిగా ప్రదక్షిణ నమస్కారములనుజేసి కథనువిని పూర్వముతాను వెలిగించిన యైదుజ్యోతులను భక్షించెను.

శ్లో॥ జీవంతికాప్రసాదేన దీర్ఘాయుర్బాలకోభవత్ । రరక్ష తమహోరాత్రం దేవీతన్మాతృగౌరవాత్ ॥

తా॥ ఇట్లు ఆబ్రాహ్మణునిభార్య చేసినవ్రతమువలన జీవంతికాదేవి యనుగ్రహించి రాత్రింబగళ్లును పిల్లవానికి నేమియు నరిష్టము సంభవింపకుండా రక్షించుచుండెను.

శ్లో॥ ఏవంకాలేగతేరాజా కాలధర్మముపేయివాన్ । పితృభక్త్యోధతత్పుత్రశ్చక్రేతత్సాంపరాయికమ్ ॥

తా॥ ఇట్లుకొంతకాలము జరిగినపిమ్మట నారాజు మృతినొందగాతండ్రియందు భక్తికలిగినవాడై యాపిల్లవాడు ఆరాజునకు పరలోక కృత్యముల నన్నియు జేసెను.

శ్లో ॥ ప్రియవ్రతోభిషిక్తోభూ ద్రాజ్యేమంత్రిపురోహితైః। పాలయిత్వాప్రజారాజ్యం భుక్త్వాసకతిచిత్సమాః॥

తా ॥ తండ్రి పోయిన పిమ్మట మంత్రులు, పురోహితులు, మొదలగు వారు కుమారుడగు ప్రియవ్రతునకు పట్టాభిషేకము గావించగా నాతండును ననురాగము ప్రజలకు ననురాగము కలవాడై పాలించుచు కొన్ని సంవత్సరములు రాజ్యము జేసెను.

శ్లో॥ పిత్రణ్యవిమోక్షాయ గయాంగంతుంపరిచక్రమే। రాజ్యభారమమాత్యేషు స్థాప్యవృద్ధేషుభక్తితః॥

తా ॥ ఇట్లు కొంతకాలము రాజ్యముజేసి తండ్రియొక్క ఋణమును తీర్చుకొనుటకు గయలో పిండమువేయ దలచిన వాడై వృద్ధులును, యోగ్యులగుమంత్రులకు రాజ్యము నప్పగించెను.

శ్లో ॥ రాజభావంపరిత్యజ్య వేషంకార్పటికందధే। మార్గమధ్యేక్వచిత్పూర్యాం కస్యచిద్గృహమేధినః॥ చక్రేవాసంగృహేతస్య ప్రసూతాగృహిణీత్వభూత్ । పురావష్ట్యాః పంచమేహ్ని తత్పుత్రాః పంచమారితాః ॥

తా ॥ అనంతర మా రాజు తనరాజువేషమునువిడిచి కాశీయాత్రకు వెళ్లేవాని వేషము నవలంబించి కొంతదూరమువెళ్లగా నొకగ్రామములో నొకగృహస్థు నింట నొకదినమున నుండెను అగృహస్థుని భార్యయు ప్రసవించి యాదినమునకు నైదుదినములాయెను అగృహస్థుని భార్యయు ఇదివరలో నైదు పర్యాయములు ప్రసవించుటయు ప్రసవించి యైదవదినమందు షష్టియను బాలగ్రహమువచ్చి పిల్లవానినిజంపుటయు ప్రతి ప్రసవమునకు జరుగుచుండెను,

శ్లో ॥ తదాపిపంచమదిన మాసీ త్తత్రనృపోగతః। రాత్రౌసుప్తేనృపేషష్ఠీ బాలంనేతుంసమాగతా ॥ జీవంత్యావారితాసాతు నృపముల్లంఘ్యమావ్రజ। షష్ఠీనిషేధాజ్జీవంత్యా సాజగామయథాగతా ॥

తా ॥ ఆరాజు వెళ్లినదినము ప్రసవించిన దినమునకు నైదవ దినమై యుండుటవలన పూర్వము వలెనే పిల్లవానిని జంపుటకు రాజు నిద్రించుచుండగా షష్టియను బాలగ్రహమువచ్చినది అప్పుడు జీవంతికాదేవి వచ్చియచ్చట ప్రియవ్రతుడను

రాజుపరుండి యున్నాఁడు ఆయనను అతిక్రమించి నీవువెళ్ల కూడదు అనిజీవంతికా దేవి యాటంకపెట్టగా ఆబాలగ్రహము పిల్లవానిని జంపక తిరిగివెళ్లెను.

శ్లో॥ జీవితంపంచమదినే బాలంతేభేగృహాధిపః । వతత్ప్రిభావః ప్రాయోయం పార్థయామాసతంనృపమ్॥

తా॥ పూర్వముప్రతి ప్రసవమునకు నైదవదినమందే శిశువు మరణించుటయు నిప్పుడుఆవిధముగా జరుగక జీవించియు జూచి యిదియంతయుమనయింటికి వచ్చిన యీరాజుగారి మహిమయనితలచి యిట్లుప్రార్థింప మొదలిడిరి.

శ్లో॥ రాజన్నద్యతనేచాహ్ని తవవాసోస్తుమేగృహే । తవప్రసాదాన్మేబాల షష్టోయంజీవితఃప్రభో॥

తా॥ ఓరాజా! యీదినమందు మాగృహంబున నివసించి వెళ్లవలయును ఏలనవగా ఇదివరలో ప్రసవించిన నైదవదినమందు పిల్లవాడు మరణించుచుండెను ఈప్రకారమైదు పర్యాయములు జరిగెను ఇప్పుడు ఆఱవపిల్లవాడు రాత్రితమరు మా గృహంబున నివసించి యుండుటచే నరిష్టమును జెందక సుఖముగా జీవించుచున్నాడు అనియాగృహస్థులు రాజునుప్రార్థించిరి.

శ్లో॥ ఏవంసంప్రార్థితస్తేన ఉవాచకరుణానిధిః । తతోగతో గయాంరాజా ప్రవృత్తఃపిండపాతనే॥ విష్ణుపాదేతత్రకించి ద్దత్వాశ్చర్యమభూత్తదా। పిండస్యగ్రహణార్థంహి నిస్సృతంతుకరద్వయమ్॥పరం విస్మయమాపన్న స్సంశయంప్రాపభూపతిః । బ్రాహ్మణానుమతఃపశ్చాత్పిండంవిష్ణుపదేదదౌ॥

తా॥ ఇట్లు రాజును స్తుతియింపఁగా నారాజు యిదియంతయు నీశ్వరుని యనుగ్రహమేకాని నాశక్తికాదనిచెప్పి గయకు వెళ్లి విష్ణుపాదమునందు పిండము వేయుగా నాపిండమును గ్రహించుటకు రెండుచేతులు సాచబడెనుఅదిజూచి రాజు ఆశ్చర్యమును పొంది సందేహము కలవాడై యచ్చట కర్మను చేయించు చుండెడి బ్రాహ్మణుని ఇదియేమి యాశ్చర్యముగా నున్నదని యడుగగా నాబ్రాహ్మణుఁడు తిరిగి పిండము వేయుమని చెప్పెను ఆరాజుతిరిగి పిండము వేసెను.

శ్లో॥ పప్రచ్ఛబ్రాహ్మణంకంచిత్ జ్ఞానినంసత్యవాదినం। సచాహ బ్రాహ్మణస్తస్మై పితృద్వయకరావిమౌ॥ కిమిదంత్వద్గృహేగత్వా

మాత్రే పృచ్ఛపదిష్యతి । తతశ్చింతా తురోదుఃఖీ హృదినానావి
చారయత్॥

తా ॥ అనంతరమారాజు సత్యసంధుడును జ్ఞానియునైన యొక బ్రాహ్మణునితో పిండముకొఱకు రెండుచేతులు సాచబడుటయను వృత్తాంతమును జెప్పఁగావిని యిద్దరుతండ్రులకు బుట్టిన వానికి నీవిధముగా జరుగును. దీని యథార్థము నీతల్లికి తెలియును కానయింటికివెళ్లి నిజముతెలిసికొనుమని యాబ్రాహ్మణుఁడు చెప్పఁగా వినియు రాజుమనస్సున దుఃఖముకలవాడై విశేషముగా విచారపడెను.

శ్లో ॥ యాత్రాంకృత్వాతత్రయాతో యత్రాసౌజీవితశ్శిశుః ।
తదాపిపంచమదిన మాసీత్సైవప్రసూతికా ॥ ద్వితీయోప్యభవత్పుత్రో
రాత్రౌషష్ఠీసమాగతా। పునశ్చజీవంతికయా నిషిద్ధాసాబ్రవీచ్ఛతామ్॥
ఏతస్యావశ్యకంకింతే ఏతన్మాత్రాచకింవ్రతమ్। క్రియతేహియత స్త్వంచ
ఏనంరక్షస్యహర్నిశమ్॥

తా ॥ ఇట్లు ఆరాజుయాత్రలన్నియు సేవించుకొని తిరిగియింటికి వెళ్లుటకు బయలుదేరుసరికి కొన్ని సంవత్సరములు పట్టెను తిరిగిపూర్వపు మార్గమునేవచ్చుచు పూర్వందిగిన బ్రాహ్మణుని యింటికేవచ్చెను అప్పుడును ఆబ్రాహ్మణుని భార్యప్రసవించిన యైదుదినములాయెను రెండవకుమారుడు కలిగెనుపూర్వమువలెనే షష్ఠియను బాలగ్రహము పిల్లవానిని జంపుటకు రాగానే జీవంతికయను దేవతవచ్చి యాటంకపరచెను అప్పుడు బాలగ్రహము జీవంతికనడుగుచున్నది ఏమినేను ఎన్నిపర్యాయములు పిల్లలను జంపుటకు వచ్చినప్పటికి నాటంకపరచెదవు ఈరాజు విషయమై యింతప్రేమయేల ఈతనితల్లి యేమివ్రత మాచరించినదని యడిగెను.

శ్లో॥ షష్ఠీవాక్యమితిశ్రుత్వా జీవంతీప్రాహసుస్మితా। తన్నిమిత్తే
నిశిద్రష్టుం జాగ్రదాసీన్నృపాస్స్వపన్॥ సంవాదముభయోరాజా శుశ్రా
వసకలంతదా। శ్రావణేభృగువారేతు ఏతన్మాతామమార్చనే ॥

తా ॥ ఇట్లు పలికిన షష్ఠీవాక్యమును విని జీవంతికచెప్పుచున్నది వీరుభయులుమాట్లాడుచుండగా నారాజునిద్రపోవు వానివలె వీరి మాటలను వినుచుండెను అప్పుడు జీవంతికచెప్పిన దేమనగా ఈరాజుయొక్క తల్లి శ్రావణమాసములో శుక్రవారమునందు నన్ను పూజించుచుండును.

శ్లో॥ వ్రతస్యనియమంసర్వం కురుతేతంవదామితే । పరిదత్తే నవసనం హారితంకంచుకంతథా ॥ నదారయతితద్వర్ణం కాచకంకణ కంకరే । కదాపినోల్లంగయతి తండులక్షాళనోదకమ్ ॥ నైవగచ్ఛత్యధస్తాచ్చహరిత్పల్లవమండపమ్ । కృకలస్యచశాకంనానాశ్నాతి హరివర్ణతః॥ సర్వమేవ మమప్రీత్యై మారయిష్యామి మాసుతమ్ । శ్రుత్వా సర్వంనృపఃప్రాత ర్జగామస్వపురంప్రతి॥

తా॥ ఆ చిన్నది వ్రత మాచరింపుచు చేసెడి నియమము లను చెప్పెదను వినుము, ఆకుపచ్చ వర్ణముగల బట్టను రవికను ధరియింపదు, అట్టి వర్ణముగల గాజులను తొడుగుకొనదు, బియ్యం కడిగిన నీళ్లను దాటదు ఆకు పచ్చని చిగుళ్లతో చేర్పరచిన మంటపము క్రిందుగా దూరి వెళ్లదు, పచ్చని వర్ణము కలుగుట వలన ఆకుకూరలను భక్షింపదు, ఈ ప్రకారము సమస్తము నాకు ప్రీతికరముగా జేయును కాబట్టి ఆపిల్లవాడిని చంపకుండా రక్షించెదను, యిట్లు జీవంతిక బాలగ్రహముతోను చెప్పిన మాటలను వినెను తర్వాత రాజు ఉదయమున లేచి తన పట్టణమునకు తాను వెళ్లెను.

శ్లో॥ ప్రత్యుద్గతానాగరికా ద్దైశికాస్సర్వఏవహి। సప్రచ్ఛమాతరంరాజా త్వయాజీవంతికావ్రతమ్॥ క్రియతేతుకథంమాత నవేద్మీతి చసాబ్రవీత్। సాద్గుణ్యార్థంతు యాత్రాయాః బ్రాహ్మణాంశ్చసువాసినీః॥ ఇచ్ఛన్నృపోభోజయితుం వ్రతంచాపిపరీక్షితుం । సువాసినీభ్యో వస్త్రాణి కంచుక్యఃకంకణానిచ॥ ఆగంతవ్యంభోజనార్థం సర్వాభీరాజసద్మని । తతఃపురోధసఃపత్నీ తత్రదూతమువాచహ॥

తా॥ యిట్లు రాజు తన పట్టణమునకు వచ్చు సరికి ఆ పట్టణమున నుండు వారు ఆ చుట్టు ప్రక్కల వారు నందరు నెదురుగా వచ్చియింటికి తీసికొని వెళ్లిరి. అనంతరము ఓ తల్లీ! నీవు జీవంతికా వ్రతమును చేసితివా యని రాజు అడుగగా నేను చేయలేదని తల్లి చెప్పెను అప్పుడు పరీక్షించి వ్రతమును జేసిన వారిని తెలిసికొన దలచిన వాడై రాజు కాశీయాత్ర చేసికొని వచ్చెనుగాన దానికి సఫలంగా బ్రాహ్మణులకు సమారాధన జేసి బ్రాహ్మణులకు వస్త్రములను సువాసినీ స్త్రీలకు చీరెలను రవికలను కంకణములను నిచ్చునుగాన అందరును రావలెనని చాటింపు వేయగా నప్పుడు పురోహితుని భార్య దూతతోనిట్లు చెప్పెను.

శ్లో॥ హరిద్వర్ణాంమయాకించి ద్గృహ్యతేనకదాచన॥ దూతో నివేదయామాస రాజ్ఞేతస్యాఃప్రభాషితమ్॥

తా॥ ఓయీ! ఎప్పుడును ఆకు పచ్చని వర్ణముగల వస్తువులను నేను ధరింపనని యాదూతతో చెప్పఁగా నామాటను విని దూత రాజుతో బ్రాహ్మణుని భార్య చెప్పిన మాటలన్నియు జెప్పెను.

శ్లో॥ రాజాసర్వంరక్తవర్ణాం తస్యైసంప్రేషయచ్ఛుభమ్। అంగీకృత్యచతత్సర్వం సాపిరాజగృహంయయౌ॥

తా॥ అప్పుడు రాజు ఆ బ్రాహ్మణుని భార్యకు నెఱ్ఱని వర్ణముగలవస్తువులను పంపగా నవితీసికొని రాజు గారి గృహమునకు వెళ్లెను.

శ్లో॥ పూర్వద్వారేతండులానాం దృష్ట్వాక్షాలనజంజలం। మంటపంచహారిద్వర్ణాం దృష్ట్వాన్యద్ద్వారతోయయౌ॥

తా॥ అప్పుడు రాజు పరీక్షార్థమై తూర్పు వాకిటను ఆకుపచ్చని చిగుళ్లు మొదలగు వానితో మంటపమును కట్టించి యా వాకిటనే బియ్యము కడిగిన నీళ్లు పోయించగా నాపురోహితుని భార్య యానీళ్లను త్రొక్కి యామంటపము గుండా వెళ్లుటకు నిష్టములేక మఱియొక ద్వారముగుండా లోపలికి వెళ్లెను.

శ్లో॥ రాజాపురోధసఃపత్నీం నత్వాపప్రచ్ఛచాఖిలమ్।నిమిత్తం నియమస్యాస్య సాప్రోవాచవ్రతంభృగౌ॥

తా॥ యిది యంతయు రాజు చూచి యాబ్రాహ్మణుని భార్యకు నమస్కరించి ఆకు పచ్చని రంగుల వస్తువులను ధరించక పోవుటయు కడిగిన నీళ్లను దాటకుండుటయు మొదలగు నియమములను నీ వేల నవలంబించితి వని యడుగగా నేను శుక్రవారము నందు జీవంతికా వ్రతమును చేయుదును గనుక పూర్వము చెప్పిననియమముల నవలంబించితినని యామె చెప్పెను

శ్లో॥ తంస్పృష్ట్వాతుగదాక్రాంతం పరిస్రుతౌ తత్పయోధరౌ। రాజాసంతంసిషిచతు ధారాభిస్సర్వతస్తనౌ।

తా॥ మఱియు నారాజును చూడగానే యా పురోహితుని భార్యయొక్క స్తనముల వలన పాలు స్రవించుచుండెను.

శ్లో॥ గయాయాంకర్మయుగ్మేన దేవ్యాస్సంవాదత స్తదా। స్తనయోః ప్రస్రవాచ్చైవ రాజాప్రత్యయమాపసః॥ పాలికామాతరంగత్వా పప్రచ్ఛవినయాన్వితః। మాభైర్మాతర్బ్రూహిసత్యం వృత్తాంతంమమ జన్మనః ॥

తా ॥ గయలో పిండమును గ్రహించుటకు రెండు చేతులు సాచుట వలనను జీవంతిక యొక్కయు బాలగ్రహము యొక్కయు సంభాషణ వలనను తన్నుచూడగానే పురోహితుని భార్యకు పాలు స్రవించుట వలనను నమ్మకముకలిగి పెంపుడు తల్లి యొద్దకు వెళ్లి వినయముతోగూడి యోతల్లీ! నీవు భయపడవద్దు నాజన్మ మెటువంటిదో సత్యముగా చెప్పుమని రాజు అడిగెను.

శ్లో॥ శ్రుత్వాసుకేశినీప్రాహ యథాతథ్యేనసర్వశః । హృష్టోభూత్వానమశ్చక్రే పితరాస్వస్యజన్మదౌ ॥ సంపత్యా వర్ధయామాస తౌపరాంముదమాపతుః। ఏకస్మిన్దివసేరాజా జీవంతీంప్రార్థయన్నిశి॥ జీవత్యూచుంజన్మదోమే గమాయాంచకరోకథమ్। తదాస్వప్నగతా దేవీ ప్రాహసంశయనాశకమ్॥ మయాత్వత్ప్రియయాధేయం మాయాం కృత్వానసంశయః ॥ ఏతత్తేసర్వమాఖ్యాతం శ్రావణేభృగువాసరే । ఏతద్వ్రతమనుష్ఠాయ సర్వాన్కామానవాప్నుయాత్॥

తా ॥ యిట్లు రాజు పలుకగా నా మాటలను విని రాజుగారి భార్య యగు సుకేశిని తాను చేసిన కపట కృత్యమునంతయు యథార్థముగా జెప్పెను అప్పుడు రాజు సంతసించి తనయొక్క జన్మకు కారణ భూతులయిన తలి తండ్రులకు మనస్సున నమస్కారము గావించి యా తలితండ్రులకును విశేషముగు ధన ధాన్య సంపత్తుల నొసగగా వారును మిక్కిలి సంతోషించిరి, అనంతర మొకనాటి రాత్రిజీవంతికా దేవిని మనస్సున ధ్యానించి యోతల్లీ ! ఈ బ్రాహ్మణుని భార్య నా యొక్క జన్మకు కారణమై యుండగా నిట్లు రెండవ వారికి కూడ నాకు తలి తండ్రులనుగా నెల జేసితి వని తలపగా నా రాజు యొక్క స్వప్నములో జీవంతికా దేవి కనబడి నీకు మేలు చేయు నిమిత్తమై యిదియంతయు నామాయచే జేయబడినదని చెప్పి యదృ

రాజుయొక్క సందేహమును పోగొట్టెను కాబట్టి ఓయీ మునీశ్వరా! శ్రావణ శుక్రవారమున జీవంతికా వ్రతమును చేయువాడు సమస్త కోరికలను పొందును.

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే

శ్రావణమాస మాహాత్మ్యే శుక్రవారజీవంతికా

వ్రత కథనంనామ నవమోధ్యాయః

సమాప్తః.

అథ దశమాధ్యాయ ప్రారంభః

ఈశ్వరఉవాచ ॥ శ్లో॥ అతఃపరం ప్రవక్ష్యామి మందవారవిధింతవ। సనత్కుమారయత్కృత్వా మందత్వంనైవజాయతే॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓసనత్కుమారా ఇక ముందు శనివారవ్రత విధిని చెప్పెదను వినుము ఆవ్రతము నాచరించుటచే మాంద్యము పొందకుండును.

శ్లో॥ శ్రావణేమాసి దేవానాం త్రయాణాంపూజనంశనౌ। నృసింహస్యశనేశ్చైవ అంజనీనందనస్యచ॥

తా॥ శ్రావణమాసములో శనివారమునందు నృసింహమూర్తి, శనైశ్చరుడు, ఆంజనేయులు అను ముగ్గురియొక్కయు పూజను చేయవలయును.

శ్లో॥ కుడ్యేస్తంభేథవాలిఖ్య నృసింహప్రతిమాంశుభాం। హరిద్రాయుక్చందనేన లక్ష్మ్యాసహ జగత్పతిమ్ ॥ సంపూజ్యనీల పుష్పైశ్చ రక్తైః పీతైశ్చశోభనైః । నైవేద్యంఖచ్చడీసంజ్ఞం శాంకంయుంజారసంజ్ఞితమ్॥ స్వయంచైవతదశ్నీయా ద్బ్రాహ్మణాంశ్చైవభోజయేత్। తిలతైలంఘృతస్నానం నృసింహస్యప్రియంభవేత్॥

తా॥ గోడమీదగాని స్తంభముమీదగాని జగత్ప్రభుతను నృసింహమూర్తియొక్క ప్రతిమను లక్ష్మీదేవిప్రతిమను పసుపుకలిపిన మంచిగంధముతో లిఖించి శుభప్రదములగు నల్లనిపుష్పములు, యెఱ్ఱని పుష్పములు, మొదలగువానిచే పూజించి

ఖజ్జికాయలు, చక్కెరములు, నివేదనజేసి ఆపిండివంటకములనే తాను అనుభవించవలయును బ్రాహ్మణులకు భోజనము పెట్టవలయును నూనెతోను నేతితోను అభ్యంగనము జేయుట నృసింహమూర్తికి ప్రియమగును.

శ్లో॥ శనైశ్చరదినే తైలం ప్రశస్తం సర్వకర్మసు । అభ్యజ్య బ్రా
హ్మణాం స్తద్వత్సువాసిన్యస్తు తైలతః ॥ స్వయమభ్యజ్య చస్నాయా
త్కుటుంబసహితశ్శనౌ । మాషాన్నంచప్రశస్తవ్యం ప్రీణాతినరకేసరీ ॥

తా॥ శనివారమునందు అన్ని కర్మలయందును నూనె యుపయోగించుట ముఖ్యము కాఁబట్టి బ్రాహ్మణులకు సువాసినీ స్త్రీలకును నూనెతో నభ్యంగము జేయించవలయును శనివారమునందు తానును కుటుంబ సహితముగా నూనెతో నభ్యంగనము చేయవలయును గారెలతోకూడ యన్నమును నివేదన చేసినయెడల నృసింహమూర్తి సంతోషించును.

శ్లో॥ ఏవంచతుష్షువారేషు శ్రావణేమాసితద్వ్రతమ్ । కుర్వ
త స్తస్యసదనే లక్ష్మీః స్థిరతరాభవేత్ ॥ ధనధాన్యసమృద్ధిశ్చ అపుత్రః
పుత్రవాన్భవేత్ । ఇహలోకేసుఖంభుక్త్వా అంతేవైకుంఠమాప్నుయాత్ ॥

తా॥ ఈప్రకారము శ్రావణమాసములో నాలుగుశనివారములయందు వ్రతము చేసినయెడల వానియింట లక్ష్మీదేవి స్థిరముగా నివసించి యుండును ధనము, ధాన్యము, సమృద్ధిగానుండును పుత్రులులేనివాడు పుత్రులుకలుగువాడగును ఈలోకంబున సమస్తసుఖముల ననుభవించి యంత్యకాలమందు మోక్షమునొందును.

శ్లో॥ దిగ్వ్యాపినీచసత్కీర్తి న్నృసింహస్యప్రసాదతః । ఏతత్తే
కథితంసౌమ్య నృసింహవ్రతముత్తమమ్॥

తా॥ నృసింహమూర్తి యనుగ్రహమువలన పది దిక్కులయందు వ్యాపించునట్టి కీర్తిగలవాడగును ఇది శ్రేష్ఠమైనది కాఁబట్టి నృసింహ వ్రతమును నీకుజెప్పితిని.

శ్లో॥ ఏవంశనిప్రీణనయా కర్తవ్యంతచ్ఛృణుష్వభో । ఖంజం
బ్రాహ్మణమేకంతు తదభావేతుకంచన ॥ అభ్యజ్యతిలతైలేన స్నాప
యేదుష్ణవారిణా । నృసింహోక్తేనచాన్నేనభోజయేచ్ఛ్రద్ధయాన్వితః ॥

తా॥ ఈప్రకారముగానే శనైశ్చరుని యొక్కయు ప్రీతికొరకు చేయదగిన వ్రతమును జెప్పెదవినుము ఒకకుంటి బ్రాహ్మణునిగాని లేకకుంటిలేని బ్రాహ్మణునిగాని తీసుకొనివచ్చి నువ్వులనూనెతో తలంటి వేడినీళ్లుపోసి స్నానముచేయించవలెను

శ్రద్ధ గలవాడై నృసింహ వ్రతము నకు చేసిన పదార్థములనే చేసి భుజింప చేయవలయును.

శ్లో॥ తైలంలోహంతిలాన్మాషా న్దద్యాత్కృంజలమేవచ। శనైశ్చరప్రీణనాయ శనిశ్చప్రీయతామితి॥

తా॥ శనైశ్చరుఁడు నాయందు దయగలవాఁడుగా నుండవలయునని శనిసంతోషించుట కొరకు నువ్వులనూనె, యినుము, నువ్వులను, మినుములు, కంబళి,మిట్లు దాన మియ్యవలయును.

శ్లో॥ శనైశ్చరస్యాభిషేకం తిలతైలేన కారయేత్। పవిత్రా అక్షతాస్తస్య పూజనేతిలమాషయోః॥

తా॥ నువ్వులనూనెతో శనైశ్చరునకు నభిషేకము చేయవలయును శనిని పూజించుటకు నువ్వులను, మినుములను, అక్షతలునుగా నుపయోగింప వలయును.

శ్లో॥ ధ్యానంతస్యచవక్ష్యామి శృణుష్వావహితోమునే। శనైశ్చరఃకృష్ణవర్ణో మందః కాశ్యపగోత్రిజః॥ సౌరాష్ట్రదేశ సంభూత స్సూర్యపుత్రో వరప్రదః। దండాకృతిమండలేస్యా దింద్రనీలసమద్యుతిః॥ బాణబాణాసనధరశ్శూల భృగ్గృధ్రవాహనః। యమాధిదైవతశ్చైవ బ్రహ్మప్రత్యధిదైవతః॥ కస్తూర్యగురుగంధస్యాత్తథాగుగ్గులు ధూపకః। కుసురాన్నప్రియశ్చైవం విధోస్యపరికీర్తితః॥

తా॥ ఓమునీశ్వరుఁడా! ఈశనైశ్చరుని ప్రార్థనజేయు విధానమును జెప్పెదను సావధానుడవై వినుము నల్లనివర్ణముగలవాఁడును, మెల్లగా నడచువాఁడును, కాశ్యపగోత్రుడును, సౌరాష్ట్రదేశాధిపతియు, సూర్యుని కుమారుడును, వరములనిచ్చువాడును, దండకార మండలంబున నుండువాఁడును, ఇంద్రనీల మణులతోసమాన కాంతిగలవాఁడును, బాణములను ధనుస్సును ధరించువాఁడును, శూలమును ధరించువాఁడును, గద్ద వాహనము గలవాఁడును అధిదైవతయముఁడును, ప్రత్యధిదైవత బ్రహ్మయుగలవాఁడును, కస్తూరి అగరు మిళితమైనగంధమును పూసికొనినవాఁడును, గుగ్గులముధూపముగా గలవాఁడును, పులగమునందు ప్రీతిగలవాఁడువగు శనైశ్చరుఁడు నన్ను రక్షించుగాకయని ధ్యానముజేయవలయును.

శ్లో॥ ప్రతిమాపూజనేచాస్య కార్యాలోహమయీశుభా। అస్యోద్దేశేనపూజాయాం దానంకృష్ణందిజోత్తమ॥

తా॥ ఓ బ్రాహ్మణోత్తమా! శనైశ్చరుని పూజించుటకు యినుపప్రతిమ చేయించుట ముఖ్యము శనిని యుద్దేశించి పూజించునప్పుడు నల్లని వస్త్రములను దానమియ్యవలయును.

శ్లో॥ కృష్ణవస్త్రయుగందద్యా ద్దద్యాద్గాంకృష్ణవత్సకామ్।ఏవం సంపూజ్యవిధివ ప్రార్థయేచ్చ స్తువీతచ॥

తా॥ రెండునల్లని వస్త్రములను, నల్లని ఆవును దూడను, దానమియ్యవలయును ఈప్రకారము యథావిధిగా పూజించి ప్రార్థించవలయును స్తోత్రమును జేయవలయును.

శ్లో॥ యఃపురన్నష్టరాజ్యాయ నలాయపరితోషితః । నిజందదౌమహారాజ్యం సమేసౌరిఃప్రసీదతు ॥

తా॥ రాజ్యభ్రష్టుడైన నలమహారాజు పూజింపఁగా సంతోషించి తిరిగినలమహారాజునకు స్వకీయమైన రాజ్యమువచ్చునట్లుగాచేసిన శనైశ్చరుఁడు నన్నుఅనుగ్రహించుగాక.

శ్లో॥ శనింనీలాంజనప్రఖ్యం మందచేష్టాప్రసారిణమ్। ఛాయామార్తాండసంభూతం తంనమామిశనైశ్చరమ్ ॥

తా॥ నల్లనికాటుకవంటి యాకారము గలవాడును మెల్లని నడకచే సంచరించు వాడును సూర్యుని వలన ఛాయాదేవియందు పుట్టిన వాడునగు శనైశ్చరునకు నమస్కారము చేయుచున్నారము.

శ్లో॥ నమస్తేకోణసంస్థాయపింగలాయనమోస్తుతే । ప్రసాదం కురుదేవేశ దీనస్యప్రణతస్యచ॥

తా॥ కోణములయందు నుండువాడును పింగళవర్ణము గలవాడు నగుఓ శనైశ్చరుడా! నీకు నమస్కారము చేసెదను దీనుడనై నీకు నమస్కరించితిని గాన నాయం దనుగ్రహము కలవాడగుము.

శ్లో॥ ఏవంస్తుత్వా ప్రార్థయిత్వా ప్రణమేచ్చ పునః పునః। పూజనేవైదికోమంత్ర శ్శంనోదేవీరితీహవై ॥ త్రైవర్ణానాంచ శూద్రాణాం నామమంత్రః ప్రకీర్తితః । యఏవంవిధినా మందం పూజయేత్సుసమాహితః ॥ తదీయంతు భయం తస్య స్వప్నేపినభవిష్యతి । ఏవ

మేతద్వ్రతంవిప్ర యేకరిష్యంతిమానవాః ॥ వాసరేవాసరేప్రాప్తే శ్రావణేమాసిభక్తితః। తేషాంశనైశ్చరకృతః పీడాలేశోపినోభవేత్ ॥

తా ॥ యీ ప్రకారము స్తోత్రము ప్రార్థనచేసి మాటిమాటికి నమస్కరింపవలయును బ్రహ్మ క్షత్రియ వైశ్యులనెడు మూడు వర్ణముల వారును పూజించునప్పుడు (శంనోదేవీ రభిష్టయే) అను వేదోక్త మంత్రముచే పూజింపవలయును శూద్రులు శనైశ్చర నామమంత్రముచే పూజింపవలయును స్థిరచిత్తము కలవాడయి యీ ప్రకారముగా శనైశ్చరుని పూజించిన వానికి స్వప్నమందైనను శని వలన భయము కలుగదు ఓ బ్రాహ్మణుడా! యీ ప్రకారము శ్రావణ మాసములో ప్రతి శనివారమునందును భక్తితో పూజించి శనైశ్చరుని గురించిన వ్రతమును చేయువానికి శనైశ్చరుని వలన గలిగే అరిష్టములు కొంచెమైనను కలుగవు.

శ్లో॥ ప్రథమేవాద్వితీయేవా చతుర్థే పంచమేపివా। సప్తమే చాష్టమేవాపి నవమే ద్వాదశేపివా ॥ జన్మరాశేః స్థితోమందః పీడాంచకురుతేసదా। శమగ్నిరితిమంత్రస్య తత్ప్రసాదేజపోమతః ॥ ఇంద్రనీల మణేర్దానం ప్రదద్యాత్తస్యతుష్టయే। అతఃపరం ప్రవక్ష్యామి హానుమత్తుష్టయేవిధిమ్॥

తా ॥ తన జన్మరాశియందు గాని ఆది మొదలు రెండింట నాలుగింట ఐదింట ఏడింట ఎనిమిదింట తొమ్మిదింట పంద్రెండవ స్థానము, యీ చెప్పబడిన స్థానములయందు శని యున్న యెడల పీడను కలుగ చేయును ఆ శనైశ్చరుడు సంతోషించి పీడను పోగొట్టుటకు (శమగ్నిః) అను మంత్రముచే జపముచేసి యింద్రనీల మణిని దానమిచ్చిన యెడల శనిసంతోషించి పీడను పోగొట్టును యిక ముందు ఆంజనేయునకు ప్రీతికరమగు పూజావిధిని జెప్పెను.

శ్లో॥ శనివారే శ్రావణేచ అభిషేకంసమాచరేత్। రుద్రమంత్రేణతైలేన హానుమత్ప్రీణనాయచ॥

తా ॥ శ్రావణ మాసములో శనివారము నందు రుద్రసూక్తము జెప్పుచు నూనెతో నభిషేకము చేసినయెడల ఆంజనేయులు సంతోషించును.

శ్లో ॥ తైలేమిశ్రితసిందూర లేపంతస్యసమర్పయేత్ । జపాకుసుమమాలాభి రర్కమాలాభిరేవచ ॥ మాలాభిర్మాందరాభిశ్చ వటశానాంతధైవచ। పూజయేదంజనీపుత్రం తథాన్యైరుపచారకైః॥యథా

విధియథావిత్తం శ్రద్ధాభక్తిసమన్వితః । జపేద్ద్వాదశనామాని హనుమత్ప్రీతయే బుధః॥

తా ॥ నూనెలో సిందూరము కలిపి సమర్పించవలయును దాసాన పుష్పమాలికలు, జిల్లేడుపువ్వుల మాలికలు, మందారపుష్పముల మాలికలు, పడిమయులు మొదలగు వానిచే పూజింపవలయును, మఱియు శ్రద్ధాభక్తులు కలవాడై శక్తికొలది షోడశోపచారములచే పూజించిన ఆంజనేయులు సంతసించును మఱియు విద్వాంసుడు ఆంజనేయద్వాదశ నామములను జపింపవలెను.

శ్లో॥ హనుమానంజనీసూను ర్వాయుపుత్రో మహాబలః। రామేష్టః ఫాల్గునసఖః పింగాక్షో మితవిక్రమః ॥ ఉదధిక్రమణశ్చైవ సీతాశోకవినాశకః। లక్ష్మణప్రాణదాతాచ దశగ్రీవస్యదర్పహా॥ ద్వాదశైతాని నామాని ప్రాతరుత్థాయయః పఠేత్ । నాశుభంజాయతేతస్య సర్వసంపత్ప్రజాయతే ॥

తా ॥ హనుమాన్, అంజనీసూనుః, వాయుపుత్రః, మహాబలః, రామేష్టః, ఫల్గునసఖః, పింగాక్షః అమితవిక్రమః, ఉదధిక్రమణః, సీతాశోకవినాశకః, లక్ష్మణప్రాణదాతా, దశగ్రీవదర్పహా, అని చెప్పబడు ఆంజనేయుని పండ్రెండు నామములను ప్రాతః కాలంబున పఠియించువానికి నశుభము కొంచమైనను కలుగదు వానికి సమస్తసంపదలు కలుగుచున్నవి.

శ్లో॥ శ్రావణేమందవారేతు ఏవమారాధ్యవాయుజమ్। వజ్రతుల్యశరీరస్స్యా దరోగోబలవాన్నరః॥

తా ॥ శ్రావణమాసములో శనివారమునందీ ప్రకారముగా ఆంజనేయులను పూజించిన మనుష్యుడు వజ్రముతో సమానమగు శరీరము గలవాడును రోగము లేనివాడును బలవంతుడునగును.

శ్లో॥ వేగవాన్కార్యకరణె బుద్ధివైభవభూషితః । శత్రుస్సంక్షయమాప్నోతి మిత్రవృద్ధిఃప్రజాయతే ॥

తా ॥ విశేషమగు బుద్ధిగలవాడై మిక్కిలి చురుకుగా కార్యములను సాధించును శత్రువులు నశించెదరు మిత్రులు వృద్ధినొందెదరు.

శ్లో ॥ వీర్యవాన్కీర్తిమాంశ్చైవ ప్రసాదాదంజనీజనేః । ఆంజనేయాలయేలక్షం హనూమత్కవచంపఠేత్ ॥ అణిమాద్యష్టసిద్ధీనాం

సాధకస్స్వామితా మిమూలాత్ । యక్షగక్షసభేతాలా దర్శనా త్తస్యవే గతః॥ పలాయంతేదశదిశః కంపితాభయవిహ్వలాః ॥

తా॥ అంజనేయుల యనుగ్రహముకలవ కీర్తిగలవాడును, పరాక్రమవంతుడును నగును, మఱియు నాంజనేయుని యాలయము నందు గూర్చుండి ఆంజనేయుని కవచము లక్షపర్యాయములు పారాయణ చేసిన వాడు అణిమాద్యష్ట సిద్ధులు కలిగి ప్రభువగును, వానిని చూడగానే యక్షులు, రక్షస్సులు, భేతాళములు, పిశాచములు మొదలగునవి భయంనొంది గడగడ వడకుచు వేగముగాపారిపోవును.

శ్లో ॥ అశ్వత్థాలింగనంచైవ అశ్వత్థస్యచపూజనమ్ । మందభిన్నేసకతజాడ్య స్సప్తశోఽశ్వత్థస్యస త్తమ । శనావాలింగనంతస్య సర్వసంపత్సమృద్ధిదమ్। పూజనంసప్తవారేషు తత్రాపిశ్రావణాధికమ్ ॥

తా ॥ ఓ సనత్కుమారుడా! శనివారమునందు రావి చెట్టునకు పూజచేయుటయు ప్రదక్షిణము చేయుటయు మంచిది బుద్ధిమాంద్యము కలవాడు ముఖ్యంగా చేయవలయును యిట్లు ఏడు వారములు రావిచెట్టు నకు ప్రదక్షిణలుచేసిన యెడల సమస్తసంపదలు కలుగును శ్రావణమాసములో చేసిన మిక్కిలి ముఖ్యము.

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాస మాహాత్మ్యే ఈశ్వర
సనత్కుమార సంవాదే శనివార వ్రతకధనం నామ
దశమోధ్యాయ స్సమాప్తః

అథ ఏకాదశాధ్యాయప్రారంభః

సనత్కుమారఉవాచ ॥ శ్లో॥ వారవ్రతానిసర్వాణి త్వత్తోదేవ శ్రుతానిమే । తవవాగమృతంపీత్వా తృప్తిర్నైవజాయతే॥ శ్రావణే సకలోమాసో నాస్యన్యః ప్రతిభాతిమే । అథాంత స్తిథి మాహాత్మ్యం కథయస్వజగత్ప్రభో ॥

తా ॥ ఓ జగత్ప్రభుడా! ఏడు వారములను గుఱించిన వ్రతములను నీవు చెప్పగావింటిని అమృత తుల్యములగు వాక్యము లెంత వినినను నాకు తృప్తి తీరలేదు.

నీమాటల వలన శ్రావణ మాసముతో సమానమగు మాసము మఱియొకటి లేదని నాకు తోచుచున్నది. అందువలన శ్రావణమాసములో తిథులయందుండు మహిమను కూడ విన వలయునని యున్నది కాబట్టి వాటి మహిమను కూడా చెప్పుమని సాంబమూర్తిని సనత్కుమారుడడిగెను.

ఈశ్వర ఉవాచ ॥ శ్లో ॥ మాసానాం కార్తికశ్శ్రేష్ఠ స్తస్మాన్మాఘః పరోమతః। తతోపిమాధవశ్శ్రేష్ఠ స్సహాశ్చాపి హరిప్రియః ॥ విశ్వరూపేణచత్వారో మాసాస్తే మమప్రియాః। ద్వాదశస్వపిమాసేషు శ్రావణశ్శివరూపకః॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు ఓ మునీశ్వరా! మాసములలో కార్తికము శ్రేష్ఠమైనది, దానికంటె మాఘమాస ముత్తమ మయినది దానికంటెవైశాఖ మధికమైనది మాఘశీర్షము విష్ణు ప్రీతి కరమైనది నేను ప్రపంచ స్వరూపుడను కాబట్టి యీ నాలుగు మాసములు నాకు ప్రీతికర మైనవి, మఱియు పండ్రెండు మాసములలోను శ్రావణమాసము శివస్వరూప మైనది

శ్లో ॥ తిథయశ్శ్రావణేమాసి సర్వాశ్చవ్రతసంయుతాః। ప్రాధాన్యత స్తథాపిత్వాం వచ్మికాశ్చిత్సుశోభనాః॥

తా ॥ శ్రావణ మాసములో తిథు లన్నియు వ్రతములు కలవియే యగును వినుము శ్రేయస్సు నొసగునట్టి ప్రధానమగు కొన్నితిథులను గుఱించిచెప్పెదవినుము.

శ్లో॥ తిథివారవిమిశ్రంతు వ్రతంమాసేవదామితే। ప్రతిపచ్ఛ్రావణెమాసి యదాసోమయుతాభవేత్॥ సోమవార స్తదాపంచ పతంత్యత్రహిమాసికే। రోటకాఖ్యంవ్రతంతత్ర కర్తవ్యంశ్రావణేనరైః ॥

తా ॥ ఈ శ్రావణమాసములో నేవారముతో నేతిథి గూడిన నే వ్రతమును చేయ వలయునో చెప్పెద వినుము శ్రావణ మాసములో సోమవారము పాడ్యమి యందు వచ్చిన యెడల నా మాసమునందైదు సోమవారములు వచ్చును కాబట్టి పాడ్యమి సోమవారంబున రోటకమను వ్రతమును మనుష్యులు చేయతగియున్నది.

శ్లో ॥ సార్ధమాసత్రయంవాపి రోటకాఖ్యం వ్రతంభవేత్ ।
లక్ష్మీవృద్ధికరంప్రోక్తం సర్వకామార్థసిద్ధిదమ్॥

తా ॥ అది మొదలు మూడుమాసముల పదిహేను దినముల పర్యంతము రోట

కమను వ్రతమును చేయవలయును అట్లు చేసిన లక్ష్మీ ప్రదమనియు సమస్త కోరికల నిచ్చుననియు చెప్పంబడెను.

శ్లో॥ విధానంతస్యవక్ష్యామి శృణుష్వావహితోమునే । శ్రావణస్యసితేపక్షే ప్రతిపత్సోమవాసరే ॥ ప్రాతస్సంకల్పయేద్విద్వాన్ కరిష్యేరోటకవ్రతం । అద్యారాభ్యసురశ్రేష్ఠ కృపాంకురుజగద్గురో ॥

తా॥ ఓ మునీశ్వరుడా! ఆ వ్రతముయొక్క విధానమును చెప్పెదను సావధాన చిత్తముగలవాడవై వినుము వ్రతమును చేయదలచినవాడు శ్రావణశుద్ధపాడ్యమి సోమవార మదయమున యిది మొదలు ప్రారంభించి రోటక వ్రతమును జేసెదను ఓ జగద్గురువా ! నాయందు దయగలవాడవగుమని ప్రార్థనచేసి సంకల్పము చేయవలయును.

శ్లో॥ దినేదినే ప్రకర్తవ్యా పూజా దేవస్యశూలినః। బిల్వపత్రైరఖండైశ్చ తులసీపత్రకైస్తథా॥ నీలోత్పలైశ్చకమలైః కల్హారైః కుసుమైస్తథా। చంపకైర్మాలతీపుష్పైః కువిందైరర్కపుష్పకైః ॥ అన్యైర్నానావిధైః పుష్పై ఋతుకాలోద్భవైశ్శుభైః । ధూపైర్దీపైశ్చ నైవేద్యైః ఫలైర్నానావిధైరపి॥ నైవేద్యమర్పయేన్ముఖ్యం రోటకానాంవిశేషతః। కర్తవ్యారోటకాఃపంచ పురుషాహారమానతః॥ద్వౌతు విప్రాయదాతవ్యౌ ద్వాభ్యాంవై భోజనంమతమ్ । ఏకో దేవాయదాతవ్యో నైవేద్యార్థంసదాబుధైః॥

తా॥ భగ్నముగాని మారేడు దళములు, తులసీ దళములు, నల్లకలువలు, పద్మములు, ఎఱ్ఱ కలువలు, సంపంగి పువ్వులు, జాజి పువ్వులు, గోరింట పువ్వులు, జిల్లేడు పువ్వులు, మఱియు ఆయా ఋతువులయందు కలిగెడు శుభప్రదములగు నితర పువ్వులు మొదలగు వాని చేతను సాంబమూర్తిని నిత్యము పూజచేసి ధూప దీపముల నొసగి యనేక విధములగు ఫలములను నివేదన చేయవలయును మఱియు పురుషుడు భుజించునట్టి యాహార పరిమితి గల ఐదు రొట్టెలను చేసి వానిలో నొకటి దేవునకు నివేదనచేసి రెండు రొట్టెలను బ్రాహ్మణున కిచ్చి రెండు రొట్టెలను తాను భక్షింపవలయును.

శ్లో॥ శివపూజాంవిధాయాథ అర్ఘ్యందద్యాద్విచక్షణః। రంభాఫలంనారికేళం జంబీరంబీజపూరకం॥ఖర్జూరీకర్కటీద్రాక్షా నారిం

గాం మాతులుంగకమ్ । అక్షోటకంచదాడింబం యచ్చాన్యదృతుసంభవమ్॥ తత్తత్ఫలాని దేవాయ యథాశక్త్యా నివేదయేత్ ॥

తా ॥ మిగిలిన పూజనంతయు చేసి యర్ఘ్యమును విడువవలయును నివేదన చేయుటకు అరటిపండ్లు, కొబ్బరికాయలు, నిమ్మపండ్లు, మాదీఫలములు, ఖర్జూర పండ్లు, దోసపండ్లు ద్రాక్షపండ్లు, నారింజపండ్లు, జామపండ్లు, పనస పండ్లు, దానిమ్మపండ్లు మొదలగునవి ఆ ఋతువునందు సంభవించిన ఫలము లన్నియు నివేదనకు నుపయోగింప వలయును.

శ్లో॥ ప్రశస్తమర్ఘ్యదానం తస్యపుణ్యఫలంశృణు। సప్త సాగరపర్యంతాం భూమిందత్వాతుయత్ఫలమ్ ॥ తత్ఫలంసమవాప్నోతి వ్రతంకృత్వావిధానతః।పంచవర్షంప్రకర్తవ్యం మతులంధనమీప్సుభిః॥

తా ॥ అర్ఘ్య ప్రదానము చేయుట ముఖ్య మైనది అందు వలన కలిగెడు పుణ్యఫలమును చెప్పెదవినుము సప్తసముద్రముల పర్యంతముండునట్టి భూమినిదాన మిచ్చిన ఫలమున్ను యథావిధిగా వ్రతముచేసినందువలన పొందును, మఱియు విశేషమగు ధనమును కోరువాడీవ్రతము నైదు సంవత్సరములు చేసిన యెడల సంపూర్ణ ధనవంతు డగును.

శ్లో॥ పశ్చాదుద్యాపనంకుర్యాద్రోటకాఖ్యవ్రతస్యతు । ఉద్యాపనేతుకర్తవ్యౌ హేమరూప్యౌచరోటకౌ॥

తా ॥ అనంతరముద్యాపన చేయవలయును రోటక వ్రతమునకు నుద్యాపన చేయునప్పుడు బంగారముతోను వెండితోను రెండురోటకములను చేయించవలెను.

శ్లో॥ పూర్వేద్యురధివాసస్యాథ ప్రాతర్హోమం సమాచరేత్। సర్పిషాశివమంత్రేణ బిల్వపత్రైశ్చశోభనైః॥

తా ॥ పూర్వ దినమున మంటపారాధనము చేసిన మరునా డుదయమున శివ సంబంధమగు మంత్రముచే నేతితోటి శుభప్రదములగు మారేడుదళములతోటిహోమమును చేయవలయును.

శ్లో ॥ ఏవంకృతేవ్రతేతాత సర్వాన్కామానవాప్నుయాత్ । సనత్కుమారవక్ష్యామి ద్వితీయాంవ్రతంశుభమ్ ॥ యత్కృత్వాశ్రద్ధయామర్త్యో లక్ష్మీవాన్పుత్రవాన్భవేత్। ఔదుంబరాభిధంచైవ తద్వ్రతంపాపనాశనమ్॥

తా ॥ ఓ సనత్కుమారుడా! ఈ ప్రకారము రోటక వ్రతమునకు నుద్యాపన చేసిన యెడల సమస్త కోరికలను పొందును వ విదియ విదియయందు చేయ తగిన దియు శుభప్రద మగునదియు పాపములను పోగొట్టు నదియు నైన ఔదుంబరమను వ్రతమును చెప్పెదను ఆ వ్రతమును శ్రద్ధతో చేసిన మనుజుడు లక్ష్మీ సంపన్నుడును పుత్రులు గలవాడగును.

శ్లో॥ శ్రావణేమాసిసంప్రాప్తే ద్వితీయాయాంశుభేతిథౌ। ప్రాతస్సంకల్ప్యవిధివ ద్వ్రతంకుర్యాద్విచక్షణః॥

తా ॥ శ్రావణమాసము రాగానే శుభప్రదమగు విదియయందు నుదయమున స్నానముచేసి పరిశుద్ధుడై సంకల్పించి వ్రతముచేయవలయును.

శ్లో॥ నారీవాథనరోవాపి పాత్రంస్యాత్సర్వసంపదామ్। సాక్షాదుదుంబరప్రాప్య స్తదభావేతుకుడ్యకే॥ లిఖిత్వాపూజయే త్తత్ర చతుర్భిర్నామమంత్రకైః। ఉదుంబరనమ స్తుభ్యం నమ స్తే హేమపుష్పక॥ సజంతుఫలయుక్తాయ నమోరక్తాండశాలినే । తత్రాధిదేవతేపూజ్యే శివశ్శుక్ర స్తథైవచ॥

తా ॥ యీ వ్రతమును చేసిన పురుషుడుగాని, స్త్రీగాని, సమస్తసంపదలను పొందును. ప్రత్యక్షముగా మేడి చెట్టు సంభవించిన యెడల దానికి పూజ చేయవలయును లేనియెడల గోడయందు దాని రూపమును లిఖియించి నాలుగు నామములచే పూజించ వలెను. అవి యేవియనగా, ఉదుంబర, హేమపుష్పక, జంతుఫల, రక్తాండశాలి, అను నామములచే పూజింపవలయును దానికి అధిదేవతలగు శివుని శుక్రుని ఆ ప్రకారముగానే పూజింపవలెను.

శ్లో॥ త్రయంత్రింశత్ఫలాన్యస్య గృహీత్వాభాగమాచరేత్। ఏకాదశబ్రాహ్మణాయ దద్యాత్తావంతిదైవతే॥ తావంతిస్వయమశ్నీయా న్నాన్నహార స్తు తద్దినే । శివంశుక్రంచ సంపూజ్య రాత్రౌజాగరణంచరేత్ ॥

తా ॥ ముప్పదిమూడు పండ్లను తీసుకొనివచ్చి మూడు భాగములు చేసి పదకొండుపండ్లు దేవతకు నివేదన చేయవలెను పదకొండు పండ్లు బ్రాహ్మణునకు దాన మియ్యవలయును. పదకొండు పండ్లు తాను భుజింపవలయును గాని యా దివంబున

నన్నము తినకూడదు మఱియు శివుని శక్తిని పూజించి యా రాత్రి యంతయు జాగరణము చేసి గడపవలయును.

శ్లో॥ ఏవంకృత్వావ్రతంతాత వర్షాణ్యేకాదశైవతు। పశ్చా దుద్యాపనంకుర్యా ద్వ్రతసంపూర్ణ హేతవే॥

తా॥ ఓ మునీశ్వరా! యీ ప్రకారము పదకొండు సంవత్సరములు వ్రతము చేసి యనంతరము వ్రత సంపూర్తికొఱకు నుద్యాపనము ముఖ్యముగా చేయవలెను.

శ్లో॥ ఉదుంబరస్సువర్ణేన ఫలపుష్పదళాన్వితః। తత్రసంపూజయేద్విద్వా న్ప్రతిమేశివశక్త్యోః॥ ప్రాతహోమం చరేచ్చైవ ఉదుంబరఫలైశ్శుభైః। కోమలైరల్పమాత్రైశ్చ సంఖ్యయా ష్టోత్తరం శతమ్॥ ఉదుంబరసమిద్భిశ్చ తిలైరాజ్యైశ్చ హోమయేత్। ఏవంస మాప్యహోమంతు ఆచార్యంపూజయేత్తతః॥

తా॥ ఆకులు, పువ్వులు, కాయలు, కలుగునట్లుగా బంగారముతో మేడి చెట్టును చేయించి యా ప్రతిమను శివశక్తుల ప్రతిమలను పూజింపవలయును మరునాడుదయమున మేడి పండ్లతోను లేక మృదువైన చిన్న కాయలతో గాని నూట యెనిమిది పర్యాయములు హోమము చేయవలయును మఱియు మేడి సమిధలతోను నువ్వులు నేతి మొదలగు వానితో హోమము చేసి సంపూర్తినొందించి పిమ్మట నాచార్యుని పూజించ వలయును.

శ్లో॥ బ్రాహ్మణాన్భోజయేత్పశ్చా చ్ఛతంశక్త్యాదశాథవా। ఏవం వ్రతేకృతేవత్స ఫలంయత్తాస్య చ్ఛృణుష్వతత్॥ బహుజంతు ఫలో వృక్షో యథాయం సాధకస్తథా। భవేదనేకసుతవాన్వంశవృద్ధిస్తథా భవేత్॥

తా॥ అనంతరము శక్తియున్న యెడల నూరుగురు బ్రాహ్మణులకు గాని లేక పదిమందికిగాని భోజనము పెట్టవలెను ఓచిన్నవాడా! ఈ ప్రకారము వ్రతము చేసినందువలన గలిగెడు ఫలమును వినుము, మేడి వృక్షము విశేష ఫలములు గలదగుచు నన్ని కర్మలకు నెట్లుపయోగించునో ఆ ప్రకారముగానే యనేక పుత్రులు కలిగి వంశవృద్ధికలవాడగును.

శ్లో॥ హేమపుష్పైర్యథావృక్ష స్తథాలక్ష్మీప్రదోభవేత్ ।అద్యా వధికనస్యాపి వ్రతమేతత్ప్రకాశితమ్॥ గోప్యాద్గోప్యతరంచైవ తవాగ్రే కథితంమయా। నైవాత్రసంశయఃకార్యో భక్త్యాచైత ద్వ్రతంచరేత్ ॥

తా ॥ మేడి వృక్షము బంగారము వంటి పుష్పములచే ప్రకాశించి నట్లుగా యీ వ్రతమును చేసినవారు లక్ష్మీ సంపన్నులై యుందురు యింత వరకు యీ వ్రతమును యెవరికిని తెలియ పరచలేదు మిక్కిలి రహస్య మయిన యీ వ్రతమును నీవు భాగ్యుడవై నందున నీకొక్కనికే జెప్పితిని నీవు యెంతమాత్రము సంశయింపకభక్తి గల వాడవై ముఖ్యముగా నీ వ్రతమును చేయు మని సాంబమూర్తి సనత్కుమారుని తో చెప్పెను.

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే
శ్రావణమాస మాహాత్మ్యే వ్రతి పద్రోటకవ్రత
ద్వితీయోదుంబర వ్రత కథనంనామైకా
దశోధ్యాయస్సమాప్తః.

అథ ద్వాదశోధ్యాయ ప్రారంభః

ఈశ్వర ఉవాచ ॥ శ్లో ॥ అతఃపరం ప్రవక్ష్యామి స్వర్ణగౌరీ వ్రతంశుభమ్। శ్రావణేశుక్లపక్షేతు తృతీయాయాంవిధాత్మజ॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు ఓ సనత్కుమారుడా! ఇక ముందు శుభప్రదమగు స్వర్ణగౌరీవ్రతమును చెప్పెదను వినుముఆవ్రతము శ్రావణశుద్ధతదియ యందు చేయవలయును

శ్లో ॥ ప్రాతస్స్నాత్వానిత్యకర్మ కృత్వాసంకల్పమాచరేత్। పార్వతీశంకరౌపూజ్యౌ షోడశైరుపచారకైః॥

తా ॥ ఉదయమున స్నానం చేసి సంధ్యావందనాది నిత్య కృత్యములను నెరవేర్చుకొని సంకల్పము చేసి పార్వతీ పరమేశ్వరులను షోడశోప చారములచే పూజ చేయవలయును.

శ్లో ॥ దేవదేవసమాగచ్ఛ ప్రార్థయేహంజగత్పతే। ఇమాం మయాకృతాంపూజాం గృహాణసురసత్తమ॥

తా ॥ ప్రపంచము నకు ప్రభువును దేవతలలో నుత్తముడవు నగు యో సాంబమూర్తీ! నేను చేయునట్టి పూజను గ్రహించుము నేజేయు పూజాస్థలమునకు వచ్చి నివసింపుమని ప్రాధింపవలెను

శ్లో ॥ వాయనానిప్రదేయాని దంపతిభ్యస్తుషోడశ। భవాన్యాశ్చ మహాదేవ్యా వ్రతసంపూర్ణహేతవే॥

తా ॥ మహాదేవి యగు పార్వతీ దేవి యొక్క తృప్తి కొఱకును వ్రతసంపూర్తి నొందుటకును పదహారు వాయనములను దంపతుల కొఱకు నివ్వవలెను

శ్లో ॥ ప్రీతయేద్విజవర్యాయ వాయనం ప్రదదామ్యహమ్ । ధాన్యాషోడశపక్వాన్నైః ర్వేణుపాత్రాణిషోడశ॥ కుర్యాద్వస్త్రాదిభిర్యుక్తా నావహాయద్విజదంపతీ।వ్రతసంపూర్ణతార్థంతు బ్రాహ్మణేభ్యో దదామ్యహమ్ । స్వలంకృతాస్సువాసిన్యః పాతివ్రత్యేనభూషితాః । మమకార్యసమృద్ధ్యర్థం ప్రతిగృహ్ణంతు శోభనాః ॥ ఏవంషోడశవర్షాణి అష్టౌచత్వారివాపునః । ఏకవర్షంతు సద్యోవా కృత్వాచోద్యాపనంచరేత్ ॥

తా ॥ బ్రాహ్మణులు సంతోషించుట కొఱకు వాయనముల నిచ్చుచున్నానని సంకల్పంచేసి బ్రాహ్మణులను బిలచి వేపుడు బియ్యం పదహారు పిండివంటలతో నిండియున్నవియు నూతన వస్త్రములతో జుట్టబడినవియు పదహారు వెదురు పాత్రలను వ్రతసంపూర్తి నొందుటకు సర్వాలంకార భూషితులును పతివ్రతలు నగు సువాసినీ స్త్రీలకు నిచ్చుచున్నాను నా కార్యసమృద్ధి నిమిత్తమై వారు గ్రహింతురుగాక యని నివ్వవలయును. యిట్లు పదహారు సంవత్సరములు గాని యెనిమిది సంవత్సరాలు గాని, నాలుగు సంవత్సరాలు గాని, ఒక్కసంవత్సరంగాని, తత్కాలమందుగాని, చేసి పిమ్మట నుద్యాపనం చేయవలెను

శ్లో॥ పూజాంతేచకథాంశ్రుత్వా వాచకంసంప్రపూజయేత్ ॥

తా ॥ పూజ చేసిన పిమ్మట కథను చెప్పిన వానిని పూజింపవలెను,

సనత్కుమారఉవాచ ॥ శ్లో॥ కేనచీర్ణంవ్రతమిదం మాహాత్మ్యంచాస్యకీదృశమ్। ఉద్యాపనంకథంకార్యం తత్సర్వంవదమేప్రభో॥

తా ॥ ఓ స్వామీ ! యీ వ్రతమును పూర్వంచేసిన వారెవరు దీని మహిమ యెటువంటిది ఉద్యాపనంచేయు విధ మెట్టిది దీనినంతయు సవిస్తరంగాచెప్పమని సాంబమూర్తిని సనత్కుమారుడడిగెను.

ఈశ్వరఉవాచ॥ శ్లో ॥ సాధుపృష్టంమహాభాగ కథయామితవాగ్రతః । స్వర్ణగౌరీవ్రతంనామ సర్వసంపత్కరంనృణామ్॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు ఓ మునీశ్వరా ! నీవు చేసిన ప్రశ్న యోగ్యంగానున్నది కాబట్టి దాని వివరమంతయు నీకు చెప్పెదను వినవలయును, స్వర్ణగౌరీవ్రతం మనుష్యులకు సమస్త సంపదలనిచ్చును.

శ్లో॥ పురాసరస్వతీతీరే సువిలాఖ్యామహాపురీ । తత్రచంద్రప్రభోనామ రాజాసీద్ధనదోపమః॥

తా ॥ పూర్వ కాలంబున సరస్వతీ నదీతీరంబున సువిలమను నొక పట్టణం కలదు ఆ పట్టణంబున కుబేరునితో సమాన సంపదగల చంద్రప్రభుడను నొక రాజు కలడు,

శ్లో ॥ తస్యాస్తాంరూపలావణ్యే సౌందర్యస్మరవిభ్రమే । మహాదేవీవిశాలాఖ్యే ద్విభార్యేకమలేక్షణె ॥ తయోః ప్రియతరాజ్యేష్ఠాత స్యాసీన్నృపతేస్సతా । సకదాచిద్వనంజేజే మృగయాసక్తమానసః॥ సింహశార్దూలవారాహ వనమాహిషకుంజరాన్ । హత్వాబభ్రామ తృష్ణార్త స్సరాజావిపినంమహత్ ॥

తా ॥ ఆ రాజు తను సౌందర్యంచే మన్మధుని తిరస్కరించు నట్టి రూపలావణ్యం కలవారును, పద్మముల వంటి నేత్రములు కలవారును,మహాదేవి విశాల యను పేర్లుగల యిద్దరు భార్యలుకలరు వారిరువురిలో పెద్దభార్య యందు మిక్కిలిప్రేమ గలవాడై యుండెను, ఆ రాజు యొకనాడు వేటాడుట యందాసక్తి గలవాడయి యడవికి వెళ్లి క్రూరమృగములగు సింహములను, పెద్దపులులను, అడవి పందులను, అడవి దున్నలను, ఏనుగులను, సంహరించి యలసినవాడై దప్పికచే పీడింపబడి జలం నిమిత్తమై యాయడవి వంత యూదిరిగెను.

శ్లో॥ చక్రకారండవాకీర్ణం చంచరీకవికాకులమ్ । ఉత్ఫుల్ల మల్లికాజాతి కుముదోత్పలమండితమ్ ॥ అపూర్వమువనేశోసౌ దదర్శాప్సరసాంసరః । సమాసాద్యసరస్తీరం పీత్వాజలమనుత్తమమ్। భక్త్వా

గౌరీమర్చయంతం దదర్శాప్సరసాంగణమ్ । కిమేతదితిపప్రచ్ఛ రాజా రాజీవ లోచనః ॥

తా ॥ పద్మములవంటి నేత్రములుగల యారాజు యిట్లు వనమంతయు తిరుగగా చక్రవాకములు, కారండవములు, తుమ్మెదలు, కోయిలలు, మొదలగు పక్షులతో వ్యాప్తమైనదియు, వికసించిన పద్మములు, మల్లెలు, జాజులు, తెల్ల కలువలు, నల్ల కలువలు, మొదలగు పుష్పములతో నిండియున్నదియు మనోహరమగు నొకదేవతుల కొలను కనుపింపగా దానివద్దకు వేగి జలమును పానముచేసి యొడ్డున భక్తితో పార్వతీ దేవిని పూజింపుచున్న యప్సరస్త్రీలను జూచి మీరు చేయుచున్న వ్రతమేమి యని యా స్త్రీలనడిగెను.

శ్లో ॥ స్వర్ణగౌరీవ్రతమిదం క్రియతేస్మాభిరుత్తమమ్ । సర్వసంపత్కరంనౄణాం తత్కురుష్వనృపోత్తమ॥

తా ॥ ఓ రాజా! మేము చేయునది స్వర్ణగౌరీ వ్రతము శ్రేష్ఠమైనది మనుష్యులకు సమస్త సంపదల నొసగును కాఁబట్టి నీవును ఈ వ్రతమును చేయుమని యా స్త్రీలు చెప్పిరి.

రాజోవాచ॥ శ్లో॥ విధానంకీదృశంచాత్ర కింఫలంవిస్తరాన్మమ। తాఊచుర్యోషితస్సర్వాః స్త్వతీయాయాంనభోయుజి॥ కర్తవ్యంవ్రతమేతద్ధి స్వర్ణగౌరీతిసంజ్ఞితమ్ । పార్వతీశంకరౌపూజ్యౌ భక్త్యాపరమాయాముదా ॥

తా ॥ యీ వ్రతము నేవిధిగా చేయవలయును చేసినందువలన ఫలమేమి కలుగును దీనినంతయు సవిస్తరముగా జెప్పుమని రాజు ప్రశ్నచేయగా నప్సరస్త్రీలు చెప్పుచున్నారు శ్రావణ మాసములో తదియదినంబున యీ స్వర్ణగౌరీవ్రతమును చేయవలయును యీ వ్రతమునందు పార్వతీ పరమేశ్వరులను మిక్కిలి భక్తి కలిగి సంతోషముతోగూడి పూజింప వలయును.

శ్లో॥ తోరకంషోడశగుణం బధ్నీయాద్దక్షిణేకరే। నరోవామేతు నారీణాం గళేవాబంధనంమతమ్॥

తా॥ అనంతరము పదహారు పోగులు పోసిన తోరమును మగవాడు కుడిచేతికిని ఆడది యెడమ చేతికిని కట్టుకొనవలెను లేక తోరమును కంఠమునందైనను ధరింపవచ్చును అని స్త్రీలు చెప్పిరి.

శ్లో ॥ తత్కృత్వాసోపిజగ్రాహ వ్రతంనియమమానసః। గుణైః షోడశభిర్యుక్తం దోరకందక్షిణేకరే ॥ బధ్నామి దేవదేవేశి ప్రసాదం కురుమేవ్రతం । ఏవం దేవ్యావ్రతంకృత్వా ఆజగామనిజంగృహమ్॥

తా ॥ అనంతర మారాజు నియమముగల మనస్సుతో గూడిన వాడై యా స్వర్ణగౌరీ వ్రతమును చేసి పదహారు పోగులుగల తోరమును కుడిచేతికి కట్టుకొని దేవతులలో నుత్తమ రాలువగు యో గౌరీ నీ వ్రతమును చేసి తోరమును గట్టుకొంటిని కాఁబట్టి నాయందు ననుగ్రహము కలదానివగు మని ప్రార్థించి వ్రతమును పూర్తిచేసి యింటికి వెళ్లెను.

శ్లో ॥ సప్రచ్ఛ దోరకంహస్తే దృష్ట్వాజ్యేష్ఠాతికోపనా । త్రోటయిత్వాచచిక్షేప బాహ్యశుష్కతరూపరి ॥ నకర్తవ్యంనకర్తవ్య మితిరాజ్ఞివదత్యపి। తేనసంస్పృష్టమాత్రేణ తరుఃపల్లవితోభవత్ ॥

తా॥ ఆ రాజింటికి వెళ్లగానే కుడిచేతియున్న తోరమును జూచి పెద్దభార్య మిక్కిలి కోపము కలదగుచు రాజు వలదు వలదన్నను వినక రాజుచేతినుండడి తోరమును త్రెంచివేసి యింటికి వెలుపల నుండెడి యెండిన చెట్టు మీద పారవేయగా నా చెట్టునకుతోరము తగిలినమాత్రములోనే యా చెట్టు చిగుళ్లు పుష్పములు కలదాయెను.

శ్లో ॥ తద్ద్వితీయాతతోదృష్ట్వా విస్మయాకులితాభవత్। తత్రస్థందోరకంఛిన్నం గృహీత్వా సాబబంధహ । తత స్తన్మాస మాసమాహాత్మ్య త్పత్యుఃప్రియతరాభవత్॥

తా ॥ యిదియంతయు రెండవ భార్య చూచి మిక్కిలి యాశ్చర్యముకలదై వ్యాకులము జెంది తెగిపోయి అక్కడ పడియున్న తోరమును తీసుకొని తనహస్తమున కట్టుకొనగా ఆ వ్రత మహిమ వలన ఆరెండవ భార్యయందు మిక్కిలి ప్రేమ గలవాడాయెను,

శ్లో॥ జ్యేష్ఠావ్రతాపచారేణ సాత్యక్తాదుఃఖితావనమ్ । ప్రయయౌసామహాదేవీం ధ్యాయంతీమనసాచసా ॥ మునీనామాశ్రమేపుణ్యే నివసంతీక్వచిత్క్వచిత్॥ నివారితామునివరైః గచ్ఛపాపేయథాసుఖం। ధావంతీవిపినంఘోరం నిర్విణ్ణానిషసాదహ॥

తా ॥ వ్రతము నుల్లంఘన చేయుటచే రాజు కోపించి పెద్దభార్యను వెడలు కొట్టగా నామె యడవులయందు దిరుగుచు దేవిని ప్రార్థించుచు నక్కడనక్కడ

కనపడిన మునుల యాశ్రమము లకు పోగా వారు ఓ పాపాత్మురాలా! యడవులం దేలతిరిగెదవు యింటికి పొమ్ము అని పలికినప్పటికి వినక మహాఘోరమగు నాయడవి యందే తిరుగుచు నలసి విచారపడుచు నొకచోటున కూర్చుండెను.

శ్లో ॥ తత స్సత్కృపయా దేవీ ప్రాదురాసీ త్తదగ్రతః । తాం దృష్ట్వా దండవద్భూమౌ నత్వా స్తుత్వా నృపప్రియా ॥ జయ దేవీ నమస్తుభ్యం జయ భక్తవరప్రదే । జయశంకరవామాంగే జయమంగళమంగళే॥ తతో భక్త్యావరం లబ్ధ్వా గౌరీమభ్యర్చ్య యద్వ్రతమ్ । చక్రే తస్య ప్రభావేన భర్తా తాంచ సయద్గృహమ్ ॥

తా ॥ అనంతరము గౌరీదేవి యా రాజుయొక్క భార్యయందు దయ కలిగి యెదుట ప్రత్యక్షము కాగానే యా రాజు భార్య గౌరీ దేవినిచూచి సాష్టాంగ దండ ప్రణామము చేసి ఓ దేవీ! భక్తవరదే! శంకరవామాంగే! మంగళమంగళే నీకు నమస్కారము అని యీ ప్రకారము ప్రార్థించి యా గౌరీ దేవి వలన స్వర్ణగౌరీ వ్రతమును దెలిసికొని భక్తితో యథావిధిగా నాచరింపగా గౌరీదేవి సంతోషించి వరముల నిచ్చెను అనంతరమామె యింటికి వెళ్లగా వ్రతమహిమచే తనభర్త తిరిగి తనయింట నుంచుకొని పూర్వము వలెనే ప్రేమతో నుండెను,

శ్లో ॥ తతో దేవ్యాః ప్రసాదేన సర్వాన్కామా నవాపసా । తత స్తాభ్యాం నృపో రాజ్యం చక్రే సర్వసమృద్ధిమాన్ । అంతే శివపదం ప్రాప కాంతాభ్యాం సహితో నృపః॥

తా॥ అనంతరమా రాజు పెద్దభార్య గౌరీ దేవియొక్క యనుగ్రహము వలన సమస్త కోరికలను పొందెను యిట్లు ఆ రాజు యిద్దరు భార్యలయందు సమానప్రేమ గలవాడయి సమస్త సంపదల ననుభవించి కొంతకాలము రాజ్యము చేసి అత్యకాల మందు నాయిద్దరు భార్యలతోగూడ కైలాసము చేరెను.

శ్లో॥ యశ్శోభనం వ్రతమిదం కురుతే శివాయాః కుర్యాత్స్వమప్రియతరో భవితా చ గౌర్యాః । ప్రాప్య శ్రియం సమధికాం భువి శత్రుసంఘం నిర్జిత్య నిర్మలపదం స శివస్య యాతి॥

తా॥ ఓ మునీశ్వరుడా! శుభప్రదమగు నీ స్వర్ణగౌరీ వ్రతమును చేసినవాడు నాకును గౌరీదేవికిని ప్రియుడైన వాడగుచు విశేషమగు సంపదను పొంది శత్రువుల నందరిని జయించి శ్రేష్ఠంబగు శివుని నివాసస్థానమైన కైలాసమును చేరుదురు.

శ్లో॥ ఏతస్యోద్యాపనవిధిం సావధానమనాశ్శృణు। శుభేతిథౌ శుభేవారే చంద్రేతారాబలాన్వితే॥ మండపేష్టదళే పద్మే కుంభంధాన్యే పరిన్యసేత్। పూర్ణపాత్రం తామ్రమయం పలషోడశనిర్మితమ్॥ తిలపూర్ణం తత్ర దేవీ శంకరప్రతిమే న్యసేత్। శ్వేతవస్త్ర యుగచ్ఛన్నం శ్వేతయజ్ఞోపవీతినమ్॥ వేదోక్తేనప్రతిష్ఠాచ కర్తవ్యాహి యథావిధి। సమ్యక్పూజాంతుసంపాద్య రాత్రౌజాగరణంచరేత్॥

తా॥ ఓ మునీశ్వరుడా! యీ స్వర్ణగౌరీ వ్రతమునకు నుద్యాపన విధానమును జెప్పెదను సావధానముతో వినుము యోగ్యమైన తిథి వారములు గల దినమందు తారాచంద్ర బలయుక్తముగా నుండు నప్పుడు చేయదలచినవాడై మంటపము జేర్పరచి యష్ట దళములుగల పద్మమును లిఖించి యచ్చట ధాన్యమును రాశిగా బోసి దాని పయిన పదహారు వరటూకుల యెత్తుగల రాగి కలశమును నువ్వులతో నింపించి యుంచి దానిపైని పార్వతీ పరమేశ్వరుల ప్రతిమలనుంచి వేదోక్తమంత్రములచే నావాహనాదులనుగావించి రెండు తెల్లని వస్త్రములను యజ్ఞోప వీతముల నుంచి యథావిధిగా పూజనంతయు గావించి యారాత్రి జాగరణము చేయవలెను.

శ్లో॥ ప్రాతః పూజాంతతఃకృత్వా తతోహోమం సమాచరేత్। గ్రహహోమంపురాకృత్వా ప్రధానంజుహుయాత్తతః॥

తా॥ అనంతరము మరునాడుదయమున ప్రాతఃకాలపూజగావించి ముందుగానవగ్రహ హోమముచేసి పిమ్మట ప్రధానదేవతకు హోమము చేయవలెను.

శ్లో॥ తిలాశ్చయవసంమిశ్రా ఆజ్యేనచపరిప్లుతాః। ద్రవ్యప్రధానేసంఖ్యాతు సహస్రమథవాశతమ్॥ ఆచార్యంపూజయేత్పశ్చాద్వస్త్రాలంకారధేనుభిః। వాయనానిచదేయాని బ్రాహ్మణాంశ్చైవ భోజయేత్॥ దంపతీన్భోజయేచ్చైవ సంఖ్యయాషోడశైవతు। భూయసీందక్షిణాందద్యాత్స్వస్యవిత్తానుసారతః। బంధుభిస్సహభుంజీత హర్షోత్సవ సమన్వితః॥

తా॥ నువ్వులు బియ్యము నెయ్యి కలిపి హోమంచేసి ధనవంతుడుగానుండెనేని విశేషముగాచేయవలెను లేక వెయ్యిపర్యాయములుగాని నూరుపర్యాయములుగాని హోమము చేసిన పిమ్మట నాచార్యునకు వస్త్రములు ఆభరణములు ఆవులు మొదలగువానినిపూజించినిచ్చిపదహారుగురుదంపతులకు వాయనదానమిచ్చిపిమ్మటబ్రాహ్మ

కులనుభుజింపజేసి తనశక్తికొలది వారికివిశేషదక్షిణల నిచ్చియానందముతోగూడిన వాడై బంధువులతోగూడ యనంతరము తాను భుజింపవలయునని సాంబమూర్తి సనత్కుమార మునీశ్వరునితో చెప్పెను.

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాస మాహాత్మ్యే ఈశ్వర
సనత్కుమార సంవాదే తృతీయా తిథౌ స్వర్ణగౌరీ
వ్రతకథనంనామ ద్వాదశోధ్యాయ స్సమాప్తః

త్రయోదశోఽధ్యాయప్రారంభః

సనత్కుమారఉవాచ॥ శ్లో॥ కేనవ్రతేనభగవన్సౌభాగ్యమతులంభవేత్ । పుత్రపౌత్రధనైశ్వర్యం మనుజస్సుఖమేధతే । తన్మేవద మహాదేవ వ్రతానాముత్తమంవ్రతమ్॥

తా ॥ ఓ భగవంతుడా! మనుష్యులేవ్రతమునుచేసిన అమితమగు సౌభాగ్యమును పుత్రులను పౌత్రులను ధనమును ఐశ్వర్యమును పొందునో వ్రతములోశ్రేష్ఠం బగు నటువంటి వ్రతమును జెప్పుమని సనత్కుమారుడు సాంబమూర్తి నడిగెను.

ఈశ్వరఉవాచ॥ శ్లో ॥ అస్తిదూర్వాగణపతే ర్వ్రతంత్రైలోక్యవిశ్రుతమ్॥ భగవత్యాపురాచీర్ణం పార్వత్యాశ్రద్ధయాసహ । సరస్వత్యామహేంద్రేణ విష్ణునాధనదేనచ॥అన్యైశ్చ దేవైర్మునిభిర్గంధర్వైః కింనరైస్తథా। చీర్ణమేతద్వ్రతంసర్వైః పురాభూన్మునిసత్తమ ॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓ మునీశ్వరుడా ! దూర్వాగణపతి యను నొక వ్రతము మూడు లోకముల యందు ప్రసిద్ధికెక్కి యున్నది ఆ వ్రతము పూర్వంబున పార్వతీదేవి, సరస్వతి,ఇంద్రుడు, విష్ణువు,కుబేరుడు, మొదలగువారిచే శ్రద్ధతో చేయబడినది మఱియు నితర దేవతలు. మునీశ్వరులు, గంధర్వులు, కింకరులు మొదలైన వారిచేతను నాచరింపబడి యున్నది.

శ్లో॥ చతుర్థ్యాంభవేచ్ఛుద్ధా నభోమాసిసుపుణ్యదా।తస్యాం వ్రతమిదంకుర్యా త్సర్వపాపౌఘనాశనమ్॥

తా ॥ శ్రావణ మాసములో చవితి విద్ధ మొదలగు దోషములు లేక పూర్ణముగానుండునది పుణ్యప్రదమైనదిగాన ఆదినంబున సమస్తపాపములను పోఁగొట్టునట్టి దూర్వాగణపతి వ్రతమును చేయవలయును.

శ్లో ॥ గజాననంచతుర్బాహుంతు ఏకదంతవిపాటితమ్। విధాయ హేమ్నావిఘ్నేశం హేమపీఠాసనేస్థితమ్॥ తథాహేమమయీందూర్వా తదాధారేవ్యవస్థితమ్ । సంస్థాప్యవిఘ్నహర్తారం కలశేతామ్రభాజనే॥ వేష్టితేరక్తవస్త్రేణ సర్వతోభద్రమండలే । పూజయేద్రక్తకుసుమైః పత్రికాభిశ్చపంచభిః॥అపామార్గంకేమీందూర్వా తులసీపత్రకైస్తథా। అన్యైస్సుగంధైఃకుసుమై ర్యథాలబ్ధైస్సుగంధిభిః॥

తా ॥ ఒక్కదంతము పెరికి వేయుటచే నొక్కదంతముతో నొప్పుచుండెడి విఘ్నేశ్వరుని యొక్క బంగారపు ప్రతిమను బంగారపు పీఠము నందుండు నట్లుగా అట్టి పీఠమును బంగారపు గరికెలుమీద నుండునట్లుగాను చేయించి యట్టి విఘ్నేశ్వరుని ప్రతిమను ఎఱ్ఱని వస్త్రములచే జుట్టబడిన రాగి కలశము నందుంచి యాకలశము సర్వతోభద్రమనెడు మండలమును లిఖియించిదానియందుంచవలెను అనంతరం ఎఱ్ఱని పుష్పములతోను ఉత్తరేణి, జమ్మిగరిక, తులసి దళములు, మొదలగు నైదు విధములగు పత్రములచేతను మఱియు నితర మయిన సువాసనగల పుష్పముల| చేతను పూజింపవలెను.

శ్లో॥ ఫలైశ్చమోదకైఃపశ్చా దుపహారంప్రకల్పయేత్।యథా వదుపచారైశ్చ పూజయేద్గిరిజాసుతమ్॥

తా ॥ అనంతరము ఫలములు ఉండ్రాళ్లు భక్ష్యములు మొదలగు నవి ఫలహార ములుగా సమర్పించి యథా విధిగా షోడశోప చారముల చేతను వినాయకుని పూజ చేయ వలయును.

శ్లో ॥ ప్రతిమాయాం స్వర్ణమయ్యాం నిర్మితాయాం యథావిధి। ఆవాహయామివిఘ్నేశ మాగచ్ఛతుకృపానిధిః ॥

తా ॥ బంగారపు ప్రతిమయందు వినాయకుని యథా విధిగా నావాహనం చేసితిని కాఁబట్టి దయా సముద్రిడవగు విఘ్నేశ్వరుడు వచ్చి యీ ప్రతిమ యందు నివసించు గాక.

శ్లో॥ రత్నస్యూతమిదంహైమం సింహాసనమనుత్తమం । ఆసనార్థమిదందత్తం ప్రతిగృహ్ణాతువిశ్వరాట్ ॥

తా ॥ రత్నఖచితమైన యీ బంగారపు సింహాసనమును, కూర్చుండుటకు నుంచితిని కాఁబట్టి విఘ్నేశ్వరుఁడు గ్రహించుఁగాక

శ్లో ॥ ఉమాసుతనమస్తుభ్యం విశ్వవ్యాపిన్సనాతన । విఘ్నౌఘం ఛిందిసకలం మమపాద్యందదామితే॥

తా ॥ పార్వతీదేవి కుమారుఁడును విశ్వవ్యాపకుఁడవును సనాతనుఁడవు నగు యో విఘ్నేశ్వరా ! నా సమస్త విఘ్నములను పోఁగొట్టుము నీకు పాద్యము నిచ్చుచున్నాను గ్రహింపుము.

శ్లో॥ గణేశ్వరాయ దేవాయ ఉమాపుత్రాయ వేధసే । అర్ఘ్యమేతత్ప్రయచ్ఛామి గృహాణభగవన్నమ ॥ వినాయకాయ శూరాయ వరదాయనమోనమః। ఇదమాచమనీయం తే దదామిప్రతిగృహ్యతాం॥

తా ॥ దేవుండును పార్వతీ దేవి కుమారుఁడును బ్రహ్మ స్వరూపుండు నగు గణాధిపతికి నర్ఘ్యము నిచ్చుచున్నాను ఓ భగవంతుఁడా ! నీవు గ్రహింపుము శూరుండును వరదుఁడునగు వినాయకునకు నమస్కారము ఓ వినాయకా నాచే నియ్యఁబడు యీ ఆచమనమును నీవు గ్రహింపుము.

శ్లో॥ గంగాదిసర్వతీర్థేభ్యో మయాప్రార్థనయాహృతమ్। స్నానార్థం తేమయాదత్తం గృహాణసురపుంగవ ॥ సింధూరేణయథాలక్ష్మ కుంకుమైరంజితంమయా। వస్త్రయుగ్మమిదందత్తం గృహాణత్వాం నమోస్తుతే ॥

తా॥ దేవోత్తమా ! గంగాది సమస్తనదులను ప్రార్థించి తీసికొనిరాఁబడిన జలమును స్నానార్థ మిచ్చితిని కాఁబట్టి గ్రహింపుము సిందూరము కుంకుమచే నలంకరింప బడిన వస్త్రముల నిచ్చితిని కాఁబట్టి యో వినాయకా నీకు నమస్కారము చేసెదను గ్రహింపుము.

శ్లో॥ లంబోదరాయ దేవాయ సర్వవిఘ్నాపహారిణే । ఉమాంగమలసంభూత చందనంప్రతిగృహ్యతాం ॥ అక్షతాశ్చసురశ్రేష్ఠ రక్తచందనచర్చితాః। మయానివేదితాభక్త్యా గృహాణసురసత్తమ ॥

తా ॥ దేవుండును సమస్త విఘ్నములను పోఁగొట్టువాఁడును లంబోదరుఁడు నగు పార్వతీదేవి కుమారునకు గంధము.నిచ్చితిని కాఁబట్టి గ్రహించుఁగాక ఓదేవో

త్తమా ! ఎఱ్ఱని గంధముతో మిశ్రితము లగు నక్షతలను భక్తితో నిచ్చితిని కాఁబట్టి వానిని గ్రహింపుము.

శ్లో ॥ చంపకైః కేతకీపత్రైః జాజీపాటలసంభవైః । గౌరీపుత్రంపూజయామి ప్రసీద సుముఖో భవ ॥ అనుగ్రహాయ లోకానాం దానవానాం వధాయచ । అవతీర్ణః స్కందగురు ధూపంగృహ్ణాతు వై ముదా ॥

తా ॥ సంపంగి పుష్పములు, మొగలి పుష్పములు, దాసాని పుష్పములు, మొదలగు వానిచే పార్వతీదేవి కుమారుని పూజచేయుచుంటిని కాఁబట్టి నాయందు ననుగ్రహముంచుగాక, లోకములను రక్షించుటకును రాక్షసులను సంహరించుటకును నవతరించిన కుమారస్వామికిన న్నయగు వినాయకుడు నాచే నివ్వబడిన ధూపమును సంతోషముతో గ్రహింపుగాక.

శ్లో॥ పరంజ్యోతిః ప్రకాశాయ సర్వసిద్ధిప్రదాయచ । దీపంతుభ్యంప్రదాస్యామి మహాదేవాత్మ నేనమః ॥ గణానాంత్వేతి నైవేద్యమర్పయేన్మోదకాదికమ్ । అన్నంచతుర్విధంచైవ పాయసంలడ్డుకాదికం ॥

తా ॥ పరంజ్యోతి స్వరూపుడును సమస్త సిద్ధుల నిచ్చువాడును మహాదేవ స్వరూపుడవు నగు నీకు దీపమును సమర్పించు చున్నాడను, కుడుములు పరమాన్నం లడ్లు మొదలగు భక్ష్యములతో గూడిన నాలుగు విధము లగు నన్నములతో గూడ (గణానాంత్వా) అనుమంత్రం జెప్పి నీకు నివేదనం చేయుచున్నాను.

శ్లో॥ కర్పూరైలాదిసంయుక్తం నాగవల్లీదళాన్వితమ్ । తాంబూలంతేప్రదాస్యామి ముఖవాసార్థమాదరాత్ ॥

తా ॥ ఓ. వినాయకా! కర్పూరం, లవంగములు, ఏలకులు, పోకచెక్కలు, తమలపాకులు మొదలగు వానితో గూడిన తాంబూలమును ముఖము నందు సువాసనకొఱకు నాదరముతో నీకునిచ్చుచున్నాను

శ్లో॥ హిరణ్యగర్భగర్భస్థం హేమబీజంవిభావసోః । దక్షిణాంతే ప్రదాస్యామి హ్యతఃశాంతిం ప్రయచ్ఛమే ॥ గణేశ్వరగణాధ్యక్ష గౌరీపుత్రగజానన । వ్రతంసంపూర్ణతాంయాతు త్వత్ప్రసాదాదిభానన ॥

తా ॥ ఓ వినాయకా ! బ్రహ్మ యొక్క హృదయమునం దున్నదియు నగ్నికి కారణమైన బంగారపు దక్షిణ నిచ్చుచుంటిని కాఁబట్టి నాకు శాంతిని కలుగఁజేయుము పార్వతియొక్క కుమారుడును ఏనుగు ముఖము కలవాడును గణాధిపతియు

నగు రో విఘ్నేశ్వరా! నీ యనుగ్రహము వలన నే చేసిన వ్రతము సంపూర్ణమయి నది యగుగాక.

శ్లో॥ ఏవంసంపూజ్యవిఘ్నేశం యథావిభవవిస్తరైః । సోపస్కరం గణాధ్యక్ష మాచార్యాయ నివేదయేత్॥

తా॥ యీ ప్రకారము తనశక్తికొలది విఘ్నేశ్వరుని పూజించి యావిఘ్నేశ్వర ప్రతిమను అక్కడ నుంచ బడిన యావత్తు ద్రవ్యములతో కూడ ఆచార్యునకు దానపూర్వకముగా సమర్పించవలెను.

శ్లో॥ గృహాణభగవన్బ్రహ్మన్ గణరాజంసదక్షిణం। ఏతత్త్వద్వచనాదస్య పూర్ణతాంయాతుమేవ్రతమ్॥ ఏవంయః పంచవర్షాణి కృత్వోద్యాపనమాచరేత్ । ఈప్సితాన్ లభతేకామా న్దేహాంతేశంకరంపదమ్॥ యద్యాద్వర్ష త్రయంకుర్యా త్సర్వసిద్ధి మవాప్నుయాత్। ఉద్యాపనంవినాయస్తు కరోతివ్రతముత్తమం॥ సర్వంనిష్ఫలతాంయాతి యథావిధ్యపి యత్కృతమ్ । ఉద్యాపన దినేప్రాప్తే తిస్రైస్స్నానం సమాచరేత్॥

తా॥ భగవత్స్వరూపుడవగు నో బ్రాహ్మణోత్తమా! దక్షిణ సహితముగా నేనిచ్చునట్టి విఘ్నేశ్వరప్రతిమను గ్రహింపుము మీవచన ప్రకారముగానే చేసిన వ్రతము సంపూర్ణము నొందు గాక యని దాన మియ్య వలయును, యీ ప్రకార మైదు సంవత్సరములు వ్రతము చేసి పిమ్మట నుద్యాపనము చేసిన యెడల నీ లోకంబున సమస్తకోరికల ననుభవించి దేహాంతమందు కైలాసమును బొందును లేకమూడు సంవత్సరములు చేసినను సమస్త కోరికలను పొందును, ఉద్యాపనం చేయక వ్రతము మాత్రముననే చేసిన యెడల వాడు యథా విధిగా చేసినను వ్రతము నిష్ఫల మగును, కాబట్టి యుద్యాపన దినమునం దుదయమున నూనెతో తలంటి పోసుకొన వలెను.

శ్లో॥ హేమ్నఃపలార్ధదర్ధార్ధా త్కృత్వాగణపతింబుధః।పంచగవ్యైస్తుసంస్నాప్య దూర్వాభిస్తుప్రపూజయేత్॥

తా॥ విద్వాంసుడు పలటాకు గాని, దానిలో సగముగాని, సార్ధపలంబు గాని, బంగారముతో విఘ్నేశ్వర ప్రతిమనుచేయించి పంచ గవ్యములతో స్నానం చేయించి గరికెలు మొదలగు వానితో పూజింపవలెను.

శ్లో॥ మంత్రైస్తుదశభిర్భక్త్యా శ్రద్ధయాసహితోనరః॥ గణాధీశ నమస్తుభ్య ముమాపుత్రాఘనాశన॥ వినాయకేశపుత్రేతి సర్వదిద్ధిప్రదాయక। ఏకదంతేభవక్త్రేతి॥ తథామూషకవాహన॥ కుమారగురవే తుభ్య మితినామపదైఃపృథక్। పూర్వేద్యురధివాస్యైవ ప్రాతహోమంసమాచరేత్॥ దూర్వాభిర్మోదకైశ్చైవ గ్రహహోమపురస్సరం। పూర్ణాహుతింతతోహుత్వా చాచార్యాదీన్పరిపూజయేత్ ॥

తా॥ ముందు చెప్పబడెడు పదిమంత్రములచేతను ప్రతి మనుష్యుడును శ్రద్ధగా పూజింపవలెను, గణాధీశ, ఉమాపుత్ర, అఘనాశన, వినాయక, ఈశపుత్ర, సర్వసిద్ధి ప్రదాయక, ఏకదంత, ఇభవక్త్ర, మూషక వాహన, కుమారగురో, నీకు నమస్కారము అని యీ పది నామములచేతను వేరువేరుగా పూజింపవలయును. పూర్వదినమునందు మంటపారాధనముచేసి మరునా డుదయమున గరికలు కుడుములు మొదలగు వానిచే గ్రహములకు ప్రధాన దేవతలకును హోమముచేసి యనంతరం పూర్ణాహుతిని గావించి పిమ్మట నాచార్యుడు మొదలగువారిని పూజింపవలెను.

శ్లో॥ గాంసవత్సాంఘటోధ్నీంచ దద్యాద్విత్తానుసారతః। ఏవం కృతేవ్రతేవత్స సర్వాన్కామానవాప్నుయాత్ ॥

తా॥ ఓ చిన్నవాడా! కడవతో సమానమగు పొదుగు గలదియు దూడగలదియు నగు ఆవును గోదానమును, మఱియు తన శక్తికొలది నితర దానములను చేయవలయును యిట్లు వ్రతమును చేసిన రెండల సమస్తకోరికలనుపొందును.

శ్లో॥ మదీయప్రియపుత్రస్య వ్రతేనాహంచతోషితః । భువిదత్వాసర్వభోగం దదామ్యంతేచసద్గతిమ్॥

తా॥ నాకు ప్రియమైన కుమారుడగుట వలన గణపతి వ్రతం చేయుటచేతను సంతోషించి భూలోకమునందుండు నంతకాలము సమస్త భోగముల నిచ్చి యంత్యకాలమునకు కైలాస మిచ్చెదను.

శ్లో॥ యథాశాఖాప్రశాఖాభి దూర్వావృద్ధిగతాభవేత్ ।తథైవ పుత్రపౌత్రాది సంతతిర్వృద్ధిగామినీ॥

తా॥ దూర్వములు వాటివాటికి శాఖలచే నేరీతిగా వృద్ధిపొందునో అరీతిగానే దూర్వాగణపతి వ్రతమును చేసినవాడు పుత్రులు పౌత్రులు. మొదలగు సంతానంచే వంశవృద్ధి గలవాడగును.

శ్లో॥ ఇత్యేతత్కథితంగుహ్యం దూర్వాగణపతివ్రతమ్। శ్రేష్ఠాచ్ఛ్రేష్ఠతరంచైవ కర్తవ్యంసుఖమీప్సుభిః॥

తా॥ ఓ మునీశ్వరుడా! రహస్యం గానుండు నట్టిదియు మిక్కిలి శ్రేష్ఠం బయిన దూర్వా గణపతి వ్రతమును నీకు చెప్పితిని యిట్టి వ్రతమును సుఖము నపేక్షించు వారందరు నాచరింపవలయును,

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాస మాహాత్మ్యే ఈశ్వర సనత్కుమార సంవాదే దూర్వాగణపతివ్రతకధనం నామ త్రయోదశోధ్యాయ స్సమాప్తః

అథ చతుర్దశోధ్యాయ ప్రారంభః

ఈశ్వరఉవాచ॥ శ్లో ॥ అతఃపరంప్రవక్ష్యామి శ్రావణేశుక్లపక్షే। పంచమ్యాంయచ్చకర్తవ్యం తచ్ఛృణుష్వమహామునే ॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓమునీశ్వరా! యిక ముందు శ్రావణ శుద్ధ పంచమీ దినంబున చేయతగిన వ్రతంచెప్పెదను,

శ్లో ॥ చతుర్థ్యామేక భుక్తంతు నక్తంస్యాత్పంచమీదినే। కృత్వాస్వర్ణమయంనాగ మధవారౌప్యసంభవమ్ । కృత్వాదారుమయంవాపి అథవామృన్మయంశుభం । పంచమ్యామర్చయేద్భక్త్యా నాగంపంచఫణాన్వితమ్ । ద్వారస్యోభయతోలేఖ్యా గోమయేనవిషోల్బణాః। పూజయేద్విధివచ్చైవ దధిదూర్వాంకురైశ్శుభైః ॥ కరవీరైర్మాలతీభిర్జాతి పుష్పైశ్చచంపకైః । తథాగంధైరక్షతైశ్చ ధూపైర్దీపైర్మనోహరైః॥

తా॥ చవితియందు నొక్కసారి భుజించి పంచమీదినంబున రాత్రి భుజింపవలయును బంగారంతోగాని వెండితోగాని కొయ్యతోగాని మట్టితో గాని యైదు పడగలుగల సర్పం చేర్పరచి దానిని పంచమీ దినంబున పూజింప వలయును మరియు ద్వారమునకు రెండు ప్రక్కలను విషముతో నధికంగా నుండు సర్పములను

గోమయంతో లిఖియించి గరిక చిగుళ్లు కరవీర పుష్పములు, కల్హార పుష్పములు, జాజిపువ్వులు, సంపంగి పువ్వులు, గంధం, అక్షతలు. మొదలగు వానిచే పూజించి ధూప దీపాదుల నివ్వవలయును,

శ్లో॥ బ్రాహ్మణాన్భోజయేత్పశ్చాత్ఘృతమోదక పాయసైః। అనంతంవాసుకింశేషం పద్మనాభంచకంబలమ్॥ తథాకర్కోటకంనామ నాగమశ్వతథాష్టమమ్। ధృతరాష్ట్రంశంఖపాలం కాళీయంతక్షకంతథా॥ హరిద్రయాచందనేన కుడ్యేనాగకులాధిపాః। సవర్ణమాల్యంశ్చసంలిఖ్య పూజయేత్కుసుమాదిభిః ॥

తా॥ అనంతరము నెయ్యి, పరమాన్నము, కుడుములు, మొదలగు వానిచే బ్రాహ్మణులను భుజింపచేయవలయును మఱియు అనంతరము వాసుకి, శేషుడు, పద్మనాభుడు, కంబలుడు, కర్కోటకుడు, నాగుడు, ధృతరాష్ట్రుడు, శంఖపాలుడు, కాళీయుడు, తక్షకుడు, మొదలగు సర్పరాట్టులను మఱియు యితరసర్పములను గోడయందు పసుపుతోటి మంచిగంధముతోటి యాకారములను లిఖియించి పుష్పములు మొదలగు వానిచే పూజింప వలయును.

శ్లో॥ వల్మీకేపూజయేన్నాగా న్దుగ్ధంచైవహి పాయయేత్। ఘృతయుక్తంశర్కరాది యథేష్టంచార్పయేద్బుధః॥

తా॥ పుట్టయందు పూజచేసి దానిలోనుండు సర్పములు త్రాగుటకు పాలు పోయవలయును మఱియు నేతితో మిళితమైన పంచదార మొదలగు మధురపదార్థముల నిష్టమైనట్లుంచవలయును

శ్లో॥ లోహపాత్రేపోళికాది నకుర్యాత్తద్దినేనరః। గోధూమపాయసంకుర్యాన్నైవేద్యార్థంతుభక్తితః॥

తా॥ ఆదినంబున పోళీలు మొదలగునవి చేయగూడదు యినుము పాత్రను వాడగూడదు నివేదనకు పరమాన్నమును భక్తితో నుంచవలయును

శ్లో॥ భర్జితాశ్చణకాశ్చైవ వ్రీహయోయావనాళికాః। అర్పణీయాశ్చసర్వేభ్య స్స్వయంచైవతుభక్షయేత్॥

తా॥ వేయించిన శనగలును బియ్యమును జొన్నలును సర్పములకు నివేదన చేయవలయును వానినే తాను భుజింపవలయును

శ్లో ॥ బాలకేభ్యోర్పణీయాశ్చ దృఢాదంతా భవంతిహి। వల్మీకస్యసమీపేతు గాయనంవాద్యమేవచ ॥ స్త్రీభిఃకార్యం భూషితాభిః కార్యశ్చైవోత్సవో మహాన్ । ఏవంకృతే కదాచిచ్చ సర్పతో న భయం భవేత్ ॥

తా ॥ ఆనివేదన చేయబడిన శనగలు మొదలగువానిని పిల్లలకు పెట్టవలెను, వానిని భుజించిన పిల్లలు దంతపుష్టి గలవారగుదురు మఱియు స్త్రీలు అలంకరించుకొని పుట్టవద్ద సంగీతము పాడుటయు వాద్యములను వాయించుటయు విశేషమహోత్సవములను జరుపుటయు చేయవలయును యిట్లు చేసిన యెడల వానికి నెప్పటికిని సర్పముల వలన భయము కలుగబోదు

శ్లో ॥ అన్యచ్ఛ్రుణు మహాద్వ్రత లోకానాంహితకామ్యయా।కథయిష్యామికించిత్తే తచ్ఛృణుష్వమహామునే॥

తా ॥ ఓ మునీశ్వరుడా ! ప్రపంచమునకు మేలు గోఱకు మఱియొక సంగతిని నీకు తెలియ పరచెదను దానిని వినుము.

శ్లో ॥ నాగదష్టోనరోవత్స ప్రాప్యమృత్యుంవ్రజత్యధః । అధోగత్వాభవేత్సర్ప స్తస్మాదిహవ్రతంచరేత్ ॥

తా ॥ ఓ చిన్నవాడా! సర్పముచే కరవబడినవాడు మృత్యువునొంది యధోగతుడై తిరిగి సర్పముగా బుట్టును కాబట్టి యట్టి దోషము లేమియు పొందకుండుటకుగాను నాగపంచమీ వ్రతమును చేయవలెను

శ్లో ॥ పూర్వోక్తవిధినాసర్వ మేకభుక్తాదికారయేత్ । నాగనిర్మాణపూజాది విప్రైస్సహతథాదరాత్ ॥

తా ॥ కాబట్టి పూర్వము చెప్పిన రీతిగా ఒక్కసారి భుజించుటయు బ్రాహ్మణులతోగూడ సర్పపూజ గావించుటయు చేయవలెను

శ్లో ॥ ఏవంద్వాదశమాసేషు మాసిమాసివ్రతంచరేత్ । పంచమ్యాంశుక్లపక్షస్య పూర్ణేసంవత్సరేపునః ॥ బ్రాహ్మణాంశ్చ యతీంశ్చైవ నాగానుద్దిశ్య భోజయేత్ । ఇతిహాసవిదేనాగం కాంచనంరత్నచిత్రితమ్ ॥ గాంచదద్యాత్సవత్సాంవై సర్వోపస్కర సంయుతామ్। స్వర్ణశృంగీంరౌప్యఖురాం బహుక్షీరప్రదాయినీమ్ ॥

తా ॥ ఈ ప్రకారము పండ్రెండు మాసములలో ప్రతి మాసము నందును వ్రతమాచరింపవలయును సంవత్సరము పూర్తికాగానే శుక్ల పక్ష పంచమీదినంబున సర్పముల తృప్తికొఱకు బ్రాహ్మణులను యతీశ్వరులను భుజింప చేయవలెను, కథ లను వినిపించిన వానికి రత్నములతో గూర్చబడినబంగారపు నాగప్రతిమను, దూడ గలదియు బంగారపు కొమ్ములు గలదియు వెండి డెక్కలు గలదియు విశేషముగా పాలు నిచ్చునదియు నైన గోవును దానమియ్యవలయును

శ్లో ॥ దానకాలేపఠేదోహి స్మరన్నారాయణంవిభుమ్ ॥ సర్వగంసర్వదాతార మనంతమపరాజితమ్ ॥ యేకేచిన్మేకులేసర్ప దష్టాః ప్రాప్తాహ్యధోగతిమ్ । వ్రతదానేనగోవింద ముక్తిభాజో భవంతుతే॥ ఇత్యుచ్చార్యాక్షతైర్యుక్తం సితచందనమిశ్రితమ్ ॥ వాసుదేవాగ్రతో భక్త్యా తోయంవినిక్షిపేత్ ॥

తా॥ దానమిచ్చు సమయంబున సమస్తమును వ్యాపించినవాడును సమస్తము నిచ్చువాడును ఎవనిచే జయింపబడని వాడును నగు భగవంతుని స్మరించుచు నిట్లు చెప్పవలెను ఓ భగవంతుడా ! నావంశంబున సర్పదష్టులై మృతినొంది యధోగతు లయియుండిరేని వారందరు నిప్పుడు నే జేసిన వ్రత ప్రభావముచే ముక్తి నొందుదురు గాకయని చెప్పి మంచి గంధముతో కలిపిన యక్షతల నుదకముతోగూడభక్తి పూర్వకముగా భగవంతు నెదుట నుదకములో విడువవలెను

శ్లో॥ అనేనవిధినాసర్వే నోమరిష్యంతివామృతాః।సర్పతస్తేవ భియాప్యంతి స్వర్గతింమునిసత్తమ॥

తా॥ యీ ప్రకార వ్రతమాచరించినయెడల నిదివరలో మృతినొందిన వారు ముందు మృతి నొందెడి వారును సర్పముల వలన భయము నొందక స్వర్గమును పొంద గలరు

శ్లో ॥ ఏవంసర్వాన్సముద్ధృత్య కులజాన్కులనందన । ప్రయాతి శివసాన్నిధ్యం సేవ్యమానోప్సరోగణైః । విత్తశాఠ్యవిహీనోయ స్సర్వమేతత్ఫలంలభేత్ ॥

తా ॥ ఓ మునీశ్వరుడా ! ఈ ప్రకారము తన వంశస్థుల నందరిని తరింప జేసి తానును అప్సర స్త్రీలచే సేవింపబడుచు శివలోకమును పొందును తనకు శక్తి కొలది లోభింపక వ్రతమును చేసిన వాడు పూర్వం చెప్పబడిన ఫలమునుపొందును,

శ్లో ॥ నక్తేనభక్తిసహితా స్సితపంచమీషు యే పూజయంతిసు భగాన్ కుసుమోపహారైః । తేషాంగృహేష్వ భయదాహిభవంతి సర్పాహిపాన్ న్వితామణిమయూఖవిభాసితాంగాః ॥

తా ॥ భక్తి కలవారై శుక్లపక్షపంచమీలయందు సర్పములను పుష్పములచే పూజింపుచు నక్తభోజనము చేసిన వారియొక్క గృహముల యందు భయము నెంత మాత్రము కలుగనీయక సర్పములు మణుల కాంతులతో ప్రకాశింపుచు సంతోషముతో తిరుగుచుండును.

శ్లో॥ ప్రతిగ్రహంయేచకుర్యు గృహదానస్య బాడబాః ॥ ప్రయాంతిసర్పతాం తేపి ఘోరాంభుక్త్వాతుయాతనామ్॥

తా॥ యీ వ్రతము నాచరింపని బ్రాహ్మణులు గృహదానమును స్వీకరించినయెడల విశేష నరకము ననుభవించి సర్పరూపులగుదురు

శ్లో ॥ అంతకాలేచయే కేచి న్నాగహత్యావశాదిహ । మృతాపత్యాఅపుత్రావా భవంతిమునిసత్తమ ॥

తా ॥ యెవరైనను సర్పములనుజంపినవారు మృతినొందినపిమ్మట రెండవ జన్మమునందుపుట్టిన సంతానమునశించువారుగాని పుత్రులులేనివారుగాని కాగలరు.

శ్లో॥ కార్పణ్యవశతస్త్రీణాం సర్పతాంయాంతి కేచన । విక్షేపానృతవాదాచ్చ కేచిత్సపాః భవంతిహి॥

తా ॥ స్త్రీలయందు కార్పణ్యముగా నున్నట్టివారును ఆక్షేపణలను చేసిన వారును అబద్ధము పలికినవారును సర్పములుగా పుట్టుదురు

శ్లో॥ అన్యైశ్చాపినిమిత్తైర్యే సర్పతాంయాంతిమానవాః। ఉపాయోయంవినిర్దిష్ట స్సర్వేషాంనిష్కృతౌపరః ॥

తా ॥ మఱియు నితరములగు ననేక కారణముల వలన సర్ప స్వరూపములుగా పుట్టెదరు కాబట్టి అట్టిసమస్తదోషములకును ఈచెప్పబడినవ్రతము మిక్కిలి ప్రాయశ్చిత్తముగా చెప్పబడెను

శ్లో॥ విత్తశాఠ్య విహీనేన కృతాచేన్నాగ పంచమీ । తద్ధితార్థంహరింశేషః సర్వనాగాధిపోవిభుమ్ ॥ బద్ధాంజలిః ప్రార్థయతే వాసుకిశ్చసదాశివం। శేషవాసుకివిజ్ఞప్త్యా శివవిష్ణుప్రసాదితౌ ॥ మనోరథాం స్తస్యసర్వా న్కురుతః పరమేశ్వరౌ । నాగలోకేతుతాన్భోగా

న్భుక్త్వాతువివిధాన్బహూన్ ॥ తతో వైకుంఠమాసాద్య కైలాసంవాపి శోభనమ్। శివవిష్ణుగణోభూత్వా లభతేపరమంసుఖమ్ ॥

తా॥ ద్రవ్యలోపం లేకుండా నాగపంచమీ వ్రతమును చేసినయెడల సమస్త సర్పములకు నధిపతులగు శేషుడును వాసుకియు సంతృప్తులై వ్రతము చేసిన వానికి మేలు చేయుట కొఱకు దోసిలి పట్టుకొని ప్రభువులగు విష్ణుమూర్తిని సాంబమూర్తిని ప్రార్థించెదరు సర్వదేవతా సార్వభౌములగు శివకేశవులు శేష వాసుకుల విజ్ఞాపనచే సంతుష్టాంతరంగులై సమస్త కోరికల నొసగుచున్నారు యిట్లువారొసగిన సమస్తకోరికల నిహలోకంబున ననుభవించి పిమ్మట నాగలోకమున కేగి నచ్చట సంభవించిన సమస్తభోగముల ననుభవించి యనంతరం మంగళ ప్రదములగు వైకుంఠము కైలాస లోకముల కేగి నచ్చట శివ విష్ణువులకు భృత్యగణములతో చేరి సేవ చేయుచు ననంతరం పరమసుఖకరమగు ముక్తినొందెదరు.

శ్లో॥ ఏతత్తేకధితంవత్స నాగానాంపంచమీవ్రతమ్। అతఃపరం కిమన్యత్త్వం శ్రోతుమిచ్ఛసితద్వద॥

తా॥ ఓ చిన్నవాడా! యిట్టి శ్రేయస్కరమగు నాగపంచమీ వ్రతమును నీకు జెప్పితిని మఱియు నింతకంటె మఱియొక వ్రతం యేదియైనను నీవు విన దలచితి వేని దాని నడుగుము చెప్పెదను అని సాంబమూర్తి సనత్కుమారునితో చెప్పెను.

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాస మాహాత్మ్యే ఈశ్వర
సనత్కుమార సంవాదే నాగపంచమీవ్రతకధనం
నామ చతుర్దశోధ్యాయ స్సమాప్తః

పంచదశోధ్యాయ ప్రారంభః

సనత్కుమారఉవాచ॥ శ్లో॥ శ్రుతమాశ్చర్యజనకం నాగానాం పంచమీవ్రతం। షష్ఠ్యాంకథయ దేవేశ కింవ్రతంకీదృశీవిధిః॥ ఈశ్వర ఉవాచ॥ శ్లో॥ శుక్లపక్షేశ్రావణేతు షష్ఠ్యాంకార్యం వ్రతంశుభమ్। సూపౌదనాఖ్యంవిప్రేంద్ర మహామృత్యువినాశనమ్॥

తా ॥ ఓస్వామీ ! ఆశ్చర్యమును కలుగచేసెడి నాగపంచమీ వ్రతమును వింటిని ఇక ముందు షష్ఠీ తిధియందు నే వ్రతమును చేయవలయునో యేవిధిగా చేయవలయునో దానిని చెప్పుమని సనత్కుమారు డడుగగా సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓ బ్రాహ్మణోత్తమా! శ్రావణశుద్ధషష్ఠియందు సూపోదనమనే వ్రతమును చేయవలయును ఆవ్రతమును చేసిన యెడల అపమృత్యువు తొలగుటయే గాక మహామృత్యువైనను తొలగిపోవును.

శ్లో॥ శివాలయేగృహేవాపి శివంసంపూజ్యయత్నతః । సూపోదనస్యనైవేద్య మర్పయేద్విధిసంయుతః॥

తా ॥ శివాలయమునందుగాని తన గృహమునందుగాని శివుని యధావిధిగా పూజించి పప్పు అన్నమును నివేదన చేయవలెను.

శ్లో॥ ఆమ్రస్యలవణంశాకం సాధనేపరికల్పయేత్ । నైవేద్యస్యపదార్థైస్తు వాయనంబ్రాహ్మణస్యచ ॥

తా ॥ ఉప్పుకలిపిన మామిడికాయ కూరను దానికి సాధనముగా నుపయోగింపవలయును ఏ పదార్థములు దేవునకు నివేదనము చేయుచున్నారో ఆ పదార్థములనే బ్రాహ్మణులకు వాయనమివ్వవలయును.

శ్లో॥ యఏతద్విధినాకుర్యాత్తస్యపుణ్యమనంతకమ్। అత్రైవోదాహరంతీమ మితిహాసంపురాతనమ్॥

తా ॥ యీ విధముగా వ్రతమును చేసినవానియొక్క పుణ్యము విశేషముగా నుండును యిందును గురించి పూర్వము జరిగిన కథయొకటి కలదు దానిని జెప్పెదను సావధానముగా వినుము.

శ్లో॥ రాజాసీద్రోహితోనామ బహుకాలమపుత్రవాన్। పుత్రార్థీసతతపశ్చక్రే మహత్పరమదారుణమ్॥

తా॥ పూర్వకాలంబున రోహితుడను రాజు కలడు ఆయనకు చాలాకాలము వఱకు సంతానం లేక పోవుటచే పుత్రులను పొంద వలయుననే కోరికచే మిక్కిలి ఘోరమైన తపస్సుచేసెను,

శ్లో॥ ప్రారబ్ధేనాస్తితేపుత్రో బోధితోపిసవేధసా । నిర్బంధాన్ననివృత్తోభూత్తపసస్సోతిలాలసః ॥

తా॥ యిట్లు తపస్సు చేయగా బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై మహారాజా నీవు చేసిన పూర్వ కర్మలో కుమారుడు కలుగు నట్టి యోగ్యతలేదు కాబట్టి తపస్సును చాలింపుమని యెంత చెప్పినను వినక సంతానమును పొందవలయునను కోరికచే తపస్సును చాలించలేదు,

శ్లో॥ తతస్సంకటమాపన్నో వేధాః ప్రాదురభూత్పునః। పుత్రో దత్తస్తవమయా హ్యల్పాయుస్సభవిష్యతి ॥

తా॥ యిట్లు తీవ్రమగు తపస్సుచేయుటచే కష్టమునొంది బ్రహ్మదేవుడు మరల ప్రత్యక్షమై మహారాజా! నీకు పుత్రునిచ్చితిని కాని యాతడు త్వరలోనే మృతినొందును అని బ్రహ్మదేవుడుచెప్పెను

శ్లో॥ పత్నీరాజామాత్రయోతాం వంధ్యాత్వంతుగమిష్యతి। అపుత్రిత్వాపవాదశ్చ అలమిత్యేవజాయతామ్॥ తతో బ్రహ్మవరాత్పుత్రో హర్షశోకప్రదోభవత్ । జాతకర్మాది సంస్కారాంశ్చక్రేరాజా యథావిధి ॥

తా॥ అనంతర మారాజు రాజుగారిభార్యయు నీ విధముగా నాలోచించిరి సంతానము లేకుండుటచే పుత్రులు లేరనియు గొడ్డురాలనియు లోకులు చెప్పుకొందురు పుట్టి గతించినప్పటికి అట్టి యపవాదకలుగదు గాన స్వల్పాయుర్దాయం కలవాడయినను పుత్రుని నిమ్మని వారు కోరగా నాప్రకారమే బ్రహ్మదేవుడు పుత్రునొసగెను, ఆ పుత్రుడు కలిగినందు కలన సంతోషమును, అల్పాయుర్దాయవంతుడగుటచే విచారమును కలవాడై యారాజు పుట్టిన పిల్లవానికి జాతకర్మాది సంస్కారములన్నియు యథావిధిగా చేసెను

శ్లో॥ రాజ్ఞీసాదక్షిణానామ రాజాచైవసరోహితః । శివదత్త ఇతిప్రేమ్ణాచక్రతుర్నామతస్యతౌ ॥

తా॥ దక్షిణయను పేరుగల రాజుగారి భార్యయు రోహితుడను రాజును ఆ పుట్టిన పిల్లవానికి శివదత్తుడను పేరుపెట్టిరి.

శ్లో॥ ఉపనీతశ్చతనయో రాజ్ఞాతుభయచేతసా । వివాహంనచకారాస్య భూమిపాలోమృతేర్భయాత్ ॥

తా॥ అనంతర మారాజు పిల్లవానికి వయస్సురాగానే ఉపనయనమాత్రం చేసెను అల్పాయుర్దాయము కలుగుటచే మృతినొందు ననే కారణముచే నితనికి వివాహము చేయలేదు.

శ్లో॥ తదాషోడశవర్షేణసౌ మరణంప్రాప్తపుత్రకః । చింతామాపపరాంరాజా బ్రహ్మచారీమృతింస్మరన్॥ యేషాంకులేబ్రహ్మచారీ నిధనంప్రాప్నుయాద్యది । తత్కులంక్షయమాయాతి సోపిదుర్గతిమాపతేత్ ॥

తా ॥ అనంతర మా పిల్లవాడు పదియారవ సంవత్సరము నందు మరణము నొందెను ఎవని వంశములో బ్రహ్మచారిగానుండి మరణమునొందునో వానివంశము అంతరించుటయే గాక అట్టివాడును దుర్గతి నొందును అని యారాజు తన కుమారుడు బ్రహ్మచారిగానుండి మృతినొందినాడని మిక్కిలి దుఃఖము నొందెను.

సనత్కుమార ఉవాచ ॥ శ్లో ॥ దేవదేవ జగన్నాథ పరిహారో స్తివానవా। అస్తిచేచ్చ్వదస్వాద్య దోషశాంతిర్యథాభవేత్॥

తా ॥ దేవదేవుండవును జగత్ప్రభువునగు సాంబమూర్తీ! యిట్టి దోషం బోవుటకు పరిహార మేదైన నున్నదా లేదా, ఉన్నయెడల అటువంటి దోష మేవిధముగా నివర్తించునో చెప్పవలయును

ఈశ్వరఉవాచ ॥ శ్లో ॥ స్నాతకోబ్రహ్మచారీచ నిధనంప్రాప్నుయాద్యది । సయోజ్యశ్చార్కవిధినా సంయోజ్యౌతౌపరస్పరమ్ ॥

తా ॥ ఇట్లు సనత్కుమార మునీశ్వరుడడుగగా సాంబమూర్తి చెప్పుచున్నాడు ఓ మునీశ్వరా ! దీనికి ప్రతిక్రియను చెప్పెదను వినుము స్నాతకుడైనవాడును బ్రహ్మచారియు మృతినొందిన యెడల అర్కవివాహ విధిగా వివాహము చేసి పరస్పరము కూర్చవలెను

శ్లో॥ దేశకాలౌతుసంకీర్త్య ముకగోత్రాదినామతః। వ్రతంనైసర్గికంకుర్యే మృతస్యబ్రహ్మచారిణః॥

తా ॥ దేశకాలములను స్మరించి మృతినొందిన బ్రహ్మచారి యొక్క గోత్రనామములను జెప్పి స్వభావసిద్ధమగు గోదానాది వ్రతవిధులనన్నియు యథాప్రకారముగా జరుపవలెను.

శ్లో॥ హేమ్నాభ్యుదయికంకృత్వా ప్రతిష్ఠాప్యచపావకమ్ । ఆఘారాంతంచసంపాద్య చతుర్వ్యాహృభిర్హువేత్ ॥

తా ॥ బంగారముతో నభ్యుదయ కర్మను చేసి యగ్ని హోత్రమును ప్రతిష్ఠించి అఘారాదిహోమమును గావించి పిమ్మట ఘారాదిచతుర్వ్యాహృతుల హోమమును చేయవలయును.

శ్లో॥ వ్రతపత్యగ్నయేచైవ వ్రతానుష్ఠానసత్ఫలమ్ । సంపాద నాయవిశ్వేభ్యో దేవేభ్యశ్చహుపేద్ఘృతమ్ ॥

తా ॥ బ్రహ్మ చర్యాశ్రమము యొక్క ఫలసిద్ధి కొరకు వ్రతాధి పతియగు నగ్ని హోత్రునకు విశ్వేదేవతులకు రెండు వట్లుగా నాజ్యముతో హోమమును చేయవలయును.

శ్లో॥ తతస్స్విష్టకృతేహుత్వా హోమశేషం సమాపయేత్ । దేశకాలౌపునస్స్మృత్వా కరిష్యేశవివాహకమ్॥

తా ॥ అనంతరము స్విష్టకృతుకొసి పిమ్మట మిగిలిన హోమముల నన్నియు పూర్తి చేయవలెను అనంతరము దేశకాలములను స్మరించి అర్క వివాహము చేసెద నని సంకల్పముచేయవలెను,

శ్లో॥ హేమ్నాభ్యుదయకంకృత్వా అర్కశాఖాంశవంతథా । లిప్త్వాతైలహరిద్రాభ్యాం పీతసూత్రేణవేష్టయేత్ ॥

తా ॥ బంగారముతో నభ్యుదయకర్మను చేసి పిమ్మట జిల్లేడు కొమ్మను శవ మును నూనెతోటి పసుపుతోటి పూసి పచ్చని దారముతో జుట్టవలెను.

శ్లో॥ పీతవస్త్రింయుగేనాపి అగ్నింసంస్థాపయేత్తతః। అఘారాం తేఽగ్నయేచైవ వివాహవిధియోజకమ్॥బృహస్పతయేకామాయ చతు ర్వ్యాహృతిభిస్తథా।ఆజ్యంస్విష్టకృత్ హుత్వాకర్మచైవంసమాపయేత్ ॥

తా ॥ రెండు పచ్చని వస్త్రములను కూడా చుట్టవలయును అనంతరమగ్ని హోత్రమును ప్రతిష్ఠించి వివాహవిధ్యుక్తముగా నాఘారాదిహోమములను చేసి అగ్ని హోత్రుడు బృహస్పతి కాముడు మొదలగు దేవతులకు ధూరాది చతుర్వ్యాహుతుల చేతను ఆజ్యముతో హోమముజేసి స్విష్టకృత్తును చేసి హోమాదికర్మలన్నియుసమా ప్తిని పొందించవలెను

శ్లో॥ అర్కశాఖాంశవంచైవ దాహయేచ్చయథావిధి।మృతస్య మ్రియమాణస్య షడబ్దంవ్రతమాచరేత్॥

తా॥ జిల్లేడు కొమ్మను శవమునుపిమ్మట దహింపవలెను ఈ విధానముమృతి నొందిన వానికిని అప్పుడు మృతినొందబోవువానికిని చేయవలయును, మృతి నొందిన పిమ్మటనే దహింప వలయును యిట్లు ఆరు సంవత్సరములు దీనికి సంబంధములగు క్రియలన్నియు యథావిధిగా జరుపవలయును.

శ్లో॥ త్రింశద్భ్యో బ్రహ్మచారిభ్యో దద్యాత్కౌపీనకాన్ నవాన్। హస్తాభరణకర్ణాభరణాని దద్యాత్కృష్ణాజినానిచ॥ పాదుకాచ్ఛత్రమాల్యాని గోపీచందనమేవచ। మణిపరివాహమాల్యంచ భూషణాని సమర్పయేత్॥

తా॥ అనంతరము నూతనములగు కౌపీనములను, హస్తాభరణములు, కర్ణాభరణములు, కృష్ణాజినములు, పాదుకలు, గొడుగులు, మాలికలు, గోపీచందనము, మణిసమూహములు, మఱియు నితరాభరణములును, ముప్పదిమంది బ్రహ్మచారులకు నివ్వవలయును.

శ్లో॥ ఏవంకృతే విధానేన విఘ్నంకోపినజాయతే। ఏవంశ్రుత్వా బ్రాహ్మణేభ్యో రాజాహృదివ్యచారయత్ ॥

తా॥ ఈ ప్రకారముగా జేసిన యెడల నేవిధమగు విఘ్నము కలుగదు, ఓ మునీశ్వరా! ఈ విధానము నంతయు నా రాజు బ్రాహ్మణులు చెప్పగావిని యీ విధముగా మనస్సున విచారపడెను.

శ్లో॥ భాతి మేకశ్చ వివాహోయ మనుకల్పోనముఖ్యకః। నదదాతి ప్రమీతస్య కన్యాంకశ్చి ద్వధూంయతః॥ అహంరాజాస్మి ప్రదదే రత్నానిచధనంబహు। దదామితస్మై యఃకశ్చిద్దాస్యతేస్యవధూంయది॥

తా॥ అర్కవివాహము రెండవ పక్షముగాని ముఖ్యమైనదికాదు, అయినను జేయవలయు ననుకుంటి నేని మృతినొందిన వానికి కన్య నెవ్వడును ఇవ్వడుగదా, అయి నప్పటికి నేను రాజును కాబట్టి యెవడయినను ధనము నందు నపేక్ష కలిగిన యెడల కన్య నిచ్చినవానికి కోరినంత ధనమునుగాని రత్నములనుగాని యిచ్చెదనని రాజు దేశము నందంతటను ప్రకటన చేసెను.

శ్లో॥ విప్రఃకశ్చిత్పురే తస్మి న్నాసీద్దేశాంతరంగతః। తస్యపూర్వమృతాయాస్తు భార్యాయాఃకన్యకాశుభా॥ ఆసీద్ద్వితీయభార్యాతు దుష్టచిత్తావిచారయత్। సపత్నీ ద్వేషతశ్చాపి బహుద్రవ్యస్యలోభతః॥ దశవర్షాంతు తాంబాలాం దీనాంమాతృవశంగతాం। సాపత్న్యమాతాసాలక్షం గృహీత్వాప్రదదాసుతాం॥

తా॥ ఇట్లుండగా నా పట్టణములో నొక బ్రాహ్మణునకు నొక కుమార్తె కలిగిన పిమ్మట భార్య చనిపోయినది ఆబ్రాహ్మణుడును రెండవ వివాహముచేసికొని

కొంతకాలమునకు దేశాంతరమునకు లేచిపోయెను, యింటివద్ద రెండవ భార్యయూ సవతి కూతురు నుండిరి, ఆ రెండవ భార్య దుష్ట స్వభావము కలది యగుటచే రాజు గారి ప్రకటనను విని సవతి కూతురు నందు ద్వేషము చేతను ధనమునందాశ చేతను పదిసంవత్సరములు వయస్సుగలదియు, బాలికయు, దిక్కులేనిదియు, తన స్వాధీనం లో నేయున్నదియు, తన సవతి కూతురును అతి రూపవతులను పుచ్చుకొని మృతి నొందిన వానికి వివాహం జేయుటకు గాను రాజుగారికిచ్చెను.

శ్లో॥ కన్యాంగృహీత్వాజగ్ముస్తే శ్మశానంసరితస్తటే । వివాహంచక్రతుస్తత్రైవ శవేనసహకన్యకామ్॥

తా! అప్పుడారాజు ఆబ్రాహ్మణ కన్యకను తీసికొని వెళ్లి నదీతీరమువద్దనుండు శ్మశానప్రదేశమునకు శవముతోగూడ తీసికొనివెళ్లి యచ్చటనాకన్యకను శవము నకునువివాహము చేసిరి

శ్లో॥ భోజయిత్వా విధానేన దగ్ధుంసముపచక్రితుః । తతస్సా కన్యకాపృచ్ఛ త్కిమిదంక్రియతేజనాః॥

తా ॥ యిట్లు విధి ప్రకారముగా వివాహముచేసి యాచిన్నదానిని భుజింప చేసి పిమ్మట నాశవమును దహించుటకు ప్రయత్నముచేయుచుండగా నోజనులారా మీరు చేయబోవునది యిదియేమిటి యని యాచిన్నది యచ్చట నుండు మనుష్యులను అడిగినది,

శ్లో॥ తతస్తేదుఃఖితాఃప్రోచు దహ్యతేయంపతిస్తవ । తతః ప్రోవాచసాభీతా రుదతీబాలభావతః॥

తా ॥ అనంతర మక్కడ నుండు వారందరు ఆచిన్నదాని యవస్థకు దుఃఖాక్రాంతులై ఓ చిన్నదానా నీపెనిమిటిని దహింపబోవు చున్నారు అనిచెప్పగా నాచిన్నది భయపడి పిల్ల యగుటచే యేడ్చుచు యిట్లుపలుకుచున్నది

శ్లో॥ పతిఃకిందహ్యతేమేసౌ దగ్ధునైవదదామ్యహమ్ । గచ్ఛధ్వంసహితాస్సర్వే స్థాస్యామ్యత్రాహమేకికా॥

తా ॥ నాపెనిమిటి యెందు నిమిత్తము దహింప వలెను అలా నేను దహింప నివ్వను మీరందరుకలసి వెళ్లవలయును యిచ్చటనే నొక్కదాననుందును,

శ్లో॥ పత్యాసహగమిష్యామి ఉత్తిష్ఠతియదాహ్యసౌ । దృష్ట్వా తస్యాస్తునిర్బంధం కరుణాదీనచేతసః ॥ ప్రారబ్ధవాదినోవృద్ధాః కేచిత్తత్రైవమూచిరే॥

తా॥ నా పెనిమిటి యెప్పుడు లేచునో అప్పుడు నా పెనిమిటితో కూడా లేచి వెళ్లెదను అని యీప్రకారము నిర్బంధముగా మాట్లాడుచుండెడి యీ చిన్నదాని పట్టుదలను చూచిన కొందరు వృద్ధులు ఆమెయొక్క ప్రారబ్ధమును గురించి యిట్లు చెప్పుకొనిరి.

శ్లో॥ అహో కింవా భావికర్మ జ్ఞాయతే నైవ కస్యచిత్ । దీనపాలః కృపాళుశ్చ భగవాన్కిం కరిష్యతి । నిరాశ్రితా చ కన్యేయం మాతు స్సాపత్న్యభావతః ॥ విక్రీతా స్యాద్యతో దేవః కదాచిత్పాలతో భవేత్ । అతోస్మాభిరశక్యోయం దగ్ధుం చాయం తథా శవః ॥ అతోస్మాభిశ్చ గంతవ్యం సర్వేషాం రోచతే యది । సంమంత్ర్యైవం తు సర్వేపి గతా స్తేనగరం ప్రతి ॥

తా॥ యెంత యాశ్చర్యముగానున్నది ఈ చిన్నదానియొక్క కర్మము ముందు యేవిధముగా జరుగబోవునో యెవరికిని తెలియదుగదా దీనులను పాలించువాడును దయగలవాడునగు భగవంతుడేమి చేయునో గదా, యీ చిన్నదానికి నాధారులెవరును లేరు, సవతితల్లి ద్వేషముకలదియగుచు నీరాజునకమ్మెను అందువలన నెప్పుడైన నీచిన్నదానికి భగవంతుడే రక్షకుడగును మన మీ శవమును దహించుటకు సాధ్యం కాకయున్నది కాబట్టి మన మందరికి నిష్టమైన యెడల యింటికి వెళ్లదమే యుత్తమము, అని యీ ప్రకారము వారందరు నాలోచించి ఆ శవమును కన్యకను ఆ శ్మశానములో విడిచి యింటికి జనిరి.

శ్లో॥ సైకా శివం పార్వతీంచ స్మరతీ భయవిహ్వలా । అజానంతీ బాలభావాత్కి మేతదితి విహ్వలా॥

తా॥ ఆ చిన్నదియును నొంటరిగానుండుటవలనను చిన్నతనముగుట వలనను ఈ జరిగిన దంతయును సాకల్యముగా తెలియనిదై భయభ్రాంతురాలయి యేమియు తోచక పార్వతీపరమేశ్వరులను భక్తిపూర్వకముగా మనస్సున ధ్యానించుచుండెను.

శ్లో॥ తస్యాస్సంస్మరణాద్దైన్యాత్సర్వజ్ఞా పార్వతీశివా । కరుణా పూర్ణహృదయా తత్రాజగ్మతు రంజసా॥

తా॥ దీనురాలగు ఆ చిన్నది స్మరణచేయుట వలన సమస్తమును తెలిసిన వారలగు ఆపార్వతీ పరమేశ్వరులు దయతో గూడిన మనస్సుగల వారయి శీఘ్రముగా నచ్చటకువచ్చిరి.

శ్లో॥ వృషారూఢౌతుతౌదృష్ట్వా దంపతీతేజసాంనిధీ । ననామ దండవద్బాలా నజానంత్యపిదైవతే॥

తా ॥ యిట్లు వృషభవాహనముపెక్కి మిక్కిలికాంతితో ప్రకాశించెడియా పార్వతీ పరమేశ్వరు లను చూచి వీరు దేవతులని నిజము తెలియకపోయినను వారికి సాష్టాంగదండ ప్రణామము చేసెను,

శ్లో॥ ఆశ్వాసనంపరంలేభ ఆగతాసంగతి స్త్వితి। ఉవాచచపతిః కింమే జాగృతోనైవజాయతే॥

తా॥ పూర్వ మెవరును లేకుండుటచే భయపడుచుండెడి యాచిన్నది యిప్పు డెవరో సహవాసముగా నుండుట తటస్థించిన దని ధైర్యం కలదియగుచు నావెని మిటి మెళుకువ గలవాడయి లేచుటలేదు యేమికారణమని యాచిన్నది పార్వతీపర మేశ్వరుల నడిగెను.

శ్లో॥ ప్రసన్నౌబాలభావేన దయయాచపరిప్లుతౌ । ఊచతు స్తే జనన్యాస్తు వ్రతంసూపోదనాభిదమ్॥వ్రతంసంకల్ప్యసతిలం గృహీత్వా స్వప్రయచ్ఛమే । బ్రూహియన్మజ్జనన్యా స్తి వ్రతంసూపోద నాభిదమ్॥ కృతంతస్యప్రభావేన ఉత్తిష్టతుపతిర్మమ। తయాకృతంతథాసర్వం శివ దత్త స్తదోత్థితః॥

తా ॥ ఆ చిన్నది యేమియు తెలియని బాలదశయందు నుండుటచే దయగల వారలై పార్వతీ పరమేశ్వరులను గ్రహించి ఓ చిన్నదానా పూర్వము నీతల్లి సూ పోదనమను వ్రతము నాచరించినది, నీవు సంకల్పముచేసి నువ్వులు ఉదకము చేతిలో నుంచుకొని నా తల్లి చేసిన సూపోదన వ్రతఫలమును నీకు ధారపోయుచున్నాను కాఁబట్టి స్మృతిగలవాడవై లేచుగాకయని యుదకమును వదలిపెట్టుమా యని వారు చెప్పగానాచిన్నదియు నావిధముగా నే చేసెను వెంటనే పెనిమిటియగు శివదత్తుడు లేచి కూర్చుండెను.

శ్లో॥ ఉపదిశ్యవ్రతంతస్యా స్తత్రాంతర్దధతుశ్శివౌ । శివదత్త స్తుపప్రచ్ఛ కాత్వంక్వేహాగతోస్మ్యహమ్॥

తా॥ అనంతరము పార్వతీ పరమేశ్వరు లావ్రత విధానమంతయు నాచిన్న దానికి చెప్పి యదృశ్యులైరి పిమ్మట శివదత్తుడా చిన్నదానిని చూచి నీవెవరవు నే నిచటకు రావడమునకు కారణమేమని యాచిన్నదానినడిగెను.

శ్లో॥ సాచాహ కించిద్వృత్తాంతం రాత్రిశ్చాపి గతాభవత్ । ప్రాతర్నదీతీరంగతా జనారాజ్ఞేన్యవేదయత్ ॥ రాజన్పుత్రిస్స్నుషా చైవ నదీతీరేవతిష్ఠతః । ప్రామాణికేభ్యోశ్రుత్వాసా హర్షంలోకో త్తరంయయా॥

తా॥ ఆ చిన్నదియు జరిగిన వృత్తాంతము నంతయు జెప్పెను అనంతరము తెల్లవారగానే యుదయమున నదిలోస్నానముచేయుటకు వచ్చిన మనుష్యులందరు నచ్చట బ్రతికియున్న రాజపుత్రుని చూచి యిండ్లకువెళ్లి ఓ రాజా నీ కుమారుడు బ్రతికినవాడయి కోడలుతో కూడ నదీతీరమందు సంచరించు చున్నారు అని ప్రజలు చెప్పగా విని కొంతవఱకు సందేహము గలవాడై యుండగామరి కొందరు తనకు విశ్వాసము కలవారు చెప్పగా నమ్మకము కలవాడగు నమిత మగు సంతోషమును పొందెను,

శ్లో॥ హర్షభేరీంవాదయన్న నదీతీరంసమాయయా । జనాశ్చ ముదితాస్సర్వే ప్రశశంసుజనాధిపమ్॥ రాజన్గతఃకాలగృహం పుత్రస్తే పునరాగతః। ప్రశశంసుస్నుషాంరాజా కిమహంశస్యతేజన్మైః॥ దురదృష్టోధమశ్చాహం ధన్యేయంసుభగాస్నుషా।ఏతత్పుణ్యప్రభావేణపుత్రో యంజీవితోమమ ॥ ఏవంస్నుషాంసుసంభావ్య రాజాబ్రాహ్మణ సత్తమా। పూజయామాసవిభవైై దానమానపురస్సరమ్ ॥

తా॥ అనంతర మారాజు భేరీమొదలగు వాద్యములను మ్రోయించుచు నదీ తీరమునకు మిక్కిలి సంతోషముతో వెళ్లెను ప్రజలందరును సంతోష చిత్తులగుచు ఓ రాజా! మృతినొందిన నీ కుమారుడు బ్రతుకుటవలన నీవు మిక్కిలియదృష్టవంతు డవు అని రాజును పొగడిరి. అప్పుడు రాజు చెప్పుచున్నాడు నేను యదృష్టవంతు డనని మీరు చెప్పుట సరియైనది కాదు నేను దౌర్భాగ్యుడను హీనుడను, ఈ నా కోడలు మిక్కిలి పుణ్యురాలు, ఈమెయొక్క పుణ్యమహిమచేత నే నా కుమారుడు బ్రతికెను, అని రాజు కోడలను ప్రశంశచేసి బ్రాహ్మణులకు షోడశ మహాదానముల చేసి పూజించెను,

శ్లో॥ బహిర్నీతపరిమితస్య పునర్గ్రామప్రవేశనే।విధింబ్రాహ్మణసందిష్టం శాంతికం విధినాచరత్ ॥

తా॥ మృతినొందుటచే శవమునకు చేయు నుత్క్రాంతక్రియలన్నియు జేసి శ్మశానమునకు తీసికొని పోగా తిరిగి బ్రతుకుట వలన నింటికి వచ్చువానికి చేయు

దగినశాంతి హోమాదిక్రియ లన్నియు బ్రాహ్మణులు చెప్పగావిని యారాజుయథా విధిగా క్రియలనన్నియు చేసెను,

శ్లో॥ ఏతత్తేకథితంవత్స వ్రతంసూపోదనాభిదమ్। పంచవర్షాణి కృత్వైత త్పశ్చాదుద్యాపనం చరేత్॥

తా॥ ఓ మునీశ్వరా! ఇట్టి ఫలము కలది కాఁబట్టి యీసూపోదనమను వ్రతమును నీకు జెప్పితిని ఈ వ్రతము నైదు సంవత్సరములు చేసిన పిమ్మట నుద్యాపనము చేయవలయును

శ్లో॥ ప్రతిమాంపార్వతీశస్య చార్చయేత్ప్రతివాసరే। ప్రాతర్హోమంప్రకుర్వీత చరుణాప్రమదళైస్తథా॥ నైవేద్యంవాయనం చైవ వ్రతోక్తవిధినాచరేత్। పుత్రంచిరాయుషంలబ్ధ్వా చాంతేశివ పురంవ్రజేత్॥

తా॥ ఉద్యాపన విధాన మెద్దియనగా సువర్ణముతో పార్వతీ పరమేశ్వరుల ప్రతిమను చేయించి దానిని నిత్యము పూజింపుచు అన్నముతోను మామిడాకులతోను ప్రాతః కాలంబున హోమము చేయుచు వ్రత విధానములో జెప్పఁబడిన రీతిగా దేవతకు నైవేద్యమును బ్రాహ్మణునకు దానమునిచ్చుచు యథావిధిగా వ్రతమును నాచరించిన యెడల చిరకాలము జీవించునట్టి పుత్రుని బడసి యంత్యకాలంనకు కైలాసంచేరును అని సనత్కుమారునితో సాంబమూర్తి చెప్పెను,

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే

శ్రావణమాస మాహాత్మ్యే సూపోదన షష్ఠీ

వ్రత కథనంనామ పంచదశో

ధ్యాయ స్సమాప్తః.

షోడశోఽధ్యాయ ప్రారంభః.

ఈశ్వర ఉవాచ ॥ శ్లో॥ అతఃపరంప్రవక్ష్యామి శీతలాసప్తమీవ్రతమ్। శ్రావణేశుక్లపక్షేతు సప్తమ్యామాచరేద్వ్రతం॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓ మునీశ్వరా! ఇక ముందు శ్రావణ శుద్ధ సప్తమీదినంబున చేయతగిన శీతలాసప్తమి యను వ్రతమును గురించిచెప్పెదను సావధానముగా వినుము

శ్లో॥ కుడ్యేలిఖిత్వావాపీంతు తథాసలిలదేవతాః। సప్తసంఖ్యా దివ్యరూపా అశరీరిణసంజ్ఞకాః॥ బాలద్వయయుతానారీ పురుషత్రయ సంయుతా। అశ్వశ్చవృషభశ్చైవ శిబికానరవాహనా॥ పూజావార్దేవతానాంస్యాత్షోడశైరుపచారకైః। దధ్యోదనస్యనైవేద్యం సాధనే కర్కటీఫలమ్॥

తా॥ గోడయందు దిగుడుబావి యాకారమును దానిలో దివ్యరూపులును అశరీరులను పేరుగల జలాధి దేవతల నేడుగురును లిఖించవలయును మఱియు నిద్దరు బాలుర ముగ్గురు పురుషులతో గూడి యున్నట్లు యొక స్త్రీ ప్రతిమను లిఖించవలయును ఒక గుఱ్ఱమును ఒక యెద్దును మనుష్యులచే వహింపబడు నొక సవారీని లిఖియించి పిమ్మట జలాధి దేవతలను షోడశోపచారములచే పూజించి దోసపండువ్యంజనముగాచేసి పెరుగుతో కలిపిన యన్నమును నివేదన చేయవలయును,

శ్లో॥ ద్విజాయవాయనందద్యాన్నైవేద్యస్యపదార్థకైః। సప్తవర్షాణికృత్వైవం సువాసిన్యశ్చసప్తవై॥ ప్రత్యబ్దంభోజనీయాస్స్యుః పశ్చాదుద్యాపనంచరేత్। వార్దేవతానాంప్రతిమాః ఏకస్మిన్స్వర్ణపాత్రకే॥ బాలేనసహితాఃపూజ్యా స్నాయంపూర్వేహ్నిభక్తితః। ప్రాతర్హోమంచచరుణా గృహహోమపురస్సరమ్॥ వ్రతమేతత్పురాచీర్ణం ఫలితంచతథాశృణు। సౌరాష్ట్రదేశేనగర మాసీచ్ఛోభనసజ్ఞితమ్॥

తా॥ ఏ పదార్థములను నివేదన చేయుచున్నారో ఆ పదార్థములనే బ్రాహ్మణునకు వాయన మివ్వవలయును ఈ ప్రకారమేడు సంవత్సరములు వ్రతమును చేయుచు ప్రతిసంవత్సరమునందు నేడుగురు సువాసినీ స్త్రీలకు భోజనము పెట్టవలయును అనంతరము నుద్యాపనము చేయవలయును బాలురతో గూడి యున్న

ట్లుగా నిర్మింపబడిన జలాధిదేవత ప్రతిమలను ఒక బంగారపు పాత్రయందుంచి ఉదయమున సాయంకాలంబున భక్తితో పూజింప వలయును నవగ్రహములకు ముందుగాను తర్వాత ప్రధాన దేవతులకును అన్నము మొదలగు వానితో ప్రాతః కాలంబున హోమము చేయవలయును యీ ప్రకారముగా వ్రత మాచరించి ఫలితమును పొందిన వారిని చెప్పెదను వినుము పూర్వకాలంబున సౌరాష్ట్రదేశమునందు శోభనమను నొక పట్టణముకలదు,

శ్లో॥ తత్రాసీద్ధనికఃకశ్చి త్సర్వధర్మపరాయణః। సవాపీఃఖనయామాస నిర్జలేనిర్జనేవనే॥

తా॥ ఆ పట్టణమందు సమస్త ధర్మములయందు నాసక్తిగలరొక ధనవంతుండుకలండు ఆయన జలము నెచ్చటనులేనట్టియు జనసంచారము లేని యడవియందు సమస్త జీవరాసులకు నుపయోగ మగునట్లుగా నెప్పుడును జలముతో నిండి యుండవలయునను భావముతో దిగుడు బావులు మొదలగువానిని త్రవ్వించెను

శ్లో॥ పాదమార్గాంశుభాంరమ్యాం బహుద్రవ్యవ్యయేనసః। పశూనాంజలపానాయ అపియోగ్యాం దృఢాశ్మభిః॥ బద్ధాంచిర స్థాయినీంచ బహిఃప్రాంతేద్రుమైర్యుతం। ఆరామంకారయామాస శ్రాంతపాంథసుఖాయచ॥

తా॥ విశేషముగా ధనమును ఖర్చుపెట్టి గట్టిరాళ్లతో నడచుటకు సుఖముగానుండునట్లు కాలిత్రోవలను పశువులు నీరు త్రాగుటకు తొట్లను మార్గస్థు లకునాయాసమును పోగొట్టునట్టియు బహుకాలము నుండ దగిన తోటలను అచ్చటచ్చట మార్గసమీపములో నేర్పరచెను,

శ్లో॥ పరంశుష్కంజలంతత్ర నలబ్ధంబిందుమాత్రకమ్। ప్రయాసోమేవృథాజాతో ద్రవ్యంచవ్యయితంవృథా॥ ఇతిచింతాపరశ్చాసీద్ధనికోధనదాభిధః। రాత్రౌతత్రైవసుష్వాప స్వప్నేతం జలదేవతాః॥ ఆగత్యకథయామాసు శృణ్వాయంజలాగమే। దాస్యసేయదితేపాత్రం బలిమస్మాకమాదృతః॥ తద్దైవవాపికేయంతే జలపూర్ణాభవిష్యతి। దృష్ట్వైవంగృహమాగత్య పుత్రాయకథమిచ్ఛతి॥

తా॥ ఈ ప్రకారము ధర్మ కార్యములను చేసినప్పటికి నెచ్చట నొక్కబిందువైనను జలము సంభవింపలేదు, అప్పుడు వ్యాకులము కలవాడై నా ఆయాసము

వ్యర్థమైనది, నా సొమ్మంతయు వ్యర్థముగా ఖర్చుఅయినది గదా యని ధనదు
డను పేరుగల అర్థవంతుడు విచారపడి యారాత్రి వచ్చుటనే నిద్రించగా జలదేవ
తలు ఆయన స్వప్నములో కనబడి యోధనవంతుడా! నీవు త్రవ్వించిన బావులలో
నీరు పుట్టుటకు నుపాయమును చెప్పెదను వినుము నీవు మాయందు భక్తికలవాడవై
నీకుమారుని మాకు బలిగానిచ్చితివేని నీవు త్రవ్వించిన బావి యెప్పుడును జలంలో
నిండియుండునని చెప్పి యదృశ్యులైరి, అర్థనికుడును యిటువంటి స్వప్నమును జూచి
యింటికివచ్చి అంతయు కుమారునితో చెప్పెను,

శ్లో॥ ద్రవిణో నామ తత్పుత్ర స్సోపిధర్మపరాయణః । శ్రుణుష్వ
మమవత్సస్య భవాన్మజ్జనకోయతః ॥ తత్రాప్యేతద్ధర్మకార్యం కింవిచా
ర్యమిహత్వయా స్థావరశ్చాస్తిధర్మోయం నశ్వరంచసుతాదికమ్॥ అల్ప
మూల్యం మహావస్తు లాభోయం దుర్లభం క్రియః। శీతాంశుశ్చైవచం
డాంశుర్వర్తతే తనయౌమమ ॥ శీతాంశుర్నామజ్యేష్ఠోయం బలిదేయో
యోవిచారతః। మంత్రోయం సర్వథా స్త్రీభి జ్ఞాతవ్యోనైవ భోపితః॥

తా॥ ఆయనయొక్క కుమారుడును ద్రవిణుడను పేరుగల వాడును ధర్మం
వందాసక్తి గలవాడుగానుండెను యిట్లు తండ్రిచెప్పిన వృత్తాంతమును విన్నవాడై
కుమారుడు చెప్పుచున్నాడు ఓ తండ్రీ! నేను నీకు కుమారుడ నగుటచేత నీమాటను
తప్పక వినవలయును, మరియు నీవు చేయునటువంటిది ధర్మకార్యము నీవు విచా
రింప పనిలేదు, ధర్మము శాశ్వతముగానుండును పుత్రులు మొదలగువారు నశించెదరు
వారు కాబట్టి నశించునట్టి స్వల్పవస్తువునిచ్చి శాశ్వతముగా నుండునటువంటిధర్మ
మును సంపాదించుట మిక్కిలి దుర్లభమైనదిగదా గాన నాకు చంద్రుడు సూర్యుడు
అను పేరుగల యిద్దరు కుమాళ్లు కలరు వారిలో పెద్ద వాడగు చంద్రుని నీవు సందే
హింపక బలిగా నివ్వ వలయును యిట్లు మనము చేసెడి యాలోచనను సమస్తవిధ
ముల స్త్రీలకు తెలియనివ్వకూడదు,

శ్లో॥ ఉపాయస్తత్రమత్పత్నీ గర్భిణీవర్తతేధునా। ఆసన్నప్రస
వాచైవ యాస్యతిస్వపితుర్గృహే॥ ప్రసూత్యర్థంకనిష్ఠోసౌ తయాసహ
గమిష్యతి । తదాకార్యమిదంతాత నిర్విఘ్నంభవిష్యతి ॥

తా॥ తల్లికి తెలియకుండునట్లుగా నుపాయమును జెప్పెదను వినుము నా
భార్య యిప్పుడు గర్భవతియై ప్రసవించుటకు సిద్ధముగా నున్నది. కాబట్టి ప్రసవిం
చుటకు తండ్రిగారియింటికి వెళ్లును అప్పుడు చిన్నకుమారుడగు సూర్యుడు తల్లితో

కూడా వెళ్లను. అప్పుడు మనము యోచించిన కార్యమునకు నెటువంటి విఘ్నము కలుగదు అని కుమారుడు తండ్రితో జెప్పెను,

శ్లో॥ ఇతిశ్రుత్వాపుత్రవాక్యం పితాతంసతుతోషహ । ధన్యో సిపుత్రధన్యోహం త్వయాపుత్రేణపుత్రవాన్ ॥

తా ॥ యిట్లు కుమారుడు చెప్పిన మాటలను తండ్రివిని మిక్కిలిసంతోషించి యోపుత్రకా నీవు చాలాధన్యుడవు నేనును మిక్కిలి ధన్యుడను నీవంటి యోగ్యమైన సంతానము కలుగుట చేతనే నేను పుత్రులు కలవాడనైతి నని తండ్రి కుమారుని మెచ్చుకొనెను,

శ్లో॥ ఏతస్మింతరేతస్యా స్సుశీలాయాఃపితుర్గృహాత్ । ఆకారణం సమగమ త్తదాసాచజగామహ॥ జ్యేష్ఠోస్మాకంసమీపేస్తు కనిష్ఠోనీయ తాంత్వయా। సాతిదైవసతీచక్రే భర్తృశ్వశురవాక్యతః ॥

తా॥ యింతలో ఆయన భార్యయగు సుశీలను ప్రసవమునకు తీసికొని వెళ్లుటకు తండ్రిగారి యింటివద్దనుండి వర్తమానమురాగా అప్పుడు ఆమెతోనిట్లుచెప్పిరి పెద్దకుమారుడు మావద్దనే యుండును చిన్నకుమారుని మాత్రము తీసుకొనివెళ్లవల యునని పెనిమిటియుమామగారును చెప్పగా పతివ్రతయగు నాచిన్నది వీరి యాలోచనను తెలియనది కాబట్టి యా ప్రకారమే పెద్దకుమారుని విడిచి చిన్నకుమారుని తీసుకొని వెళ్లెను,

శ్లో॥ తదాతౌపుత్రపితరౌ తైలేనాభ్యశ్చబాలకమ్ । స్నాపయిత్వాసువస్త్రైశ్చభూషణైస్సమలంకృతం ॥ పూర్వాషాఢావారుణక్షేస్థాపయామాస తుర్మదా । వాప్యావా దేవతాస్తుష్టా భవంత్వితిస మూచతుః ॥

తా॥ అనంతరము తండ్రియు కుమారుడును శిశువును పిల్లవానికి నూనెతోటితలంటి స్నానముచేయించి మంచి వస్త్రములచేతను ఆభరణములచేతను నలంకరించి యా నూతివద్దకు తీసుకొని వెళ్లి జలాది దేవతలు సంతోషింతురు గాకయని యానూతిలో పాతిపెట్టిరి.

శ్లో॥ తద్దైవవాపీపూర్ణాభూ త్సుధాతుల్యేనవారిణా । ఉభౌగృహంజగ్మతుస్తౌ హాషశోకసమన్వితౌ॥

తా॥ అప్పుడు వెంటనే ఆ నూతిలో నమృతముతో సమానమగు జలము పుట్టి నిండి యుండెను పిమ్మట నా తండ్రి కుమారు లిద్దరు యింటికి వెళ్లి పిల్లవానినిబలి యిచ్చుటచే విచారమును, నూతిలో జలము పుట్టుటచే సంతోషమును కలవారైరి.

శ్లో॥ సాసుశీలాపితుర్గేహే సూత్రిపుత్రంత్ర్యేయకం । మాస త్రిమో త్తరంగేహం నిజంగంతుంచసిర్గతా ॥ వాపీసమీపంప్రాప్తాసా వాపీంపూర్ణాం దదర్శహా। విస్మయం పరమంప్రాప్త తత్రస్నానంచ కారహా ॥

తా ॥ అనంతర మాపిల్లవానితల్లి యగు సుశీల తండ్రి గారి గృహమునందు ప్రసవించినది మూడవ కుమారుడు కలిగెను, పిమ్మట తన యింటికి మూడవ మాసము నందు ప్రయాణమై వచ్చుచుండగా దారిలో తన మామగారు త్రవ్వించిన బావిలో జలము పుట్టి సంపూర్ణముగా నిండియుండుట చూచి మిక్కిలి యాశ్చర్యమును పొంది యాబావిలో స్నానము చేసెను.

శ్లో॥ శ్వశురస్య ప్రయాసోమే సార్థకశ్చధనవ్యయః । తద్దినే సప్తమీచాసీ చ్ఛ్రావణేశుక్లపక్షకే॥ సుశీలాయావ్రతంచాసీ చ్ఛీతలా సజ్ఞితమ్ శుభమ్ । సాతత్రిపాకమకరో దోదనంచానయద్దధి ॥ వార్దేవ తాశ్చసంపూజ్య దధన్నంకర్కటీ ఫలమ్ । నైవేద్యం కల్పయామాస దత్వావిప్రాయవాయనం॥

తా॥ యీ నూతి విషయమై నా మామగారియొక్క యాయాసము ధనవ్యయము సఫలమైనదని యాచిన్నది సంతోషించినది ఆ దినము శ్రావణశుద్ధ సప్తమి యగుటచే నాదినంబున శ్రేయస్కరమగు శీతలా వ్రతమును చేయదలచి వంటచేసి కొని అన్నమును పెరుగును తీసికొనివచ్చి జల దేవతులను పూజించి పెరుగు కలిపిన యన్నమును దోసపండును నివేదనము జేసి ఆ పదార్థమునే బ్రాహ్మణునకు వాయనము యిచ్చెను.

శ్లో॥ స్వయంత దేవబుభుజే సహితాస్సహవాసభిః। తతోదూ జనమాత్రింతు తస్యాగ్రామోబభూవహా॥

తా ॥ ఆ పదార్థములనే తాను తనతోకూడ నుండువారును భుజియించి యింటికి ప్రయాణమై వచ్చుచుండగా వచ్చుటికి యా చిన్నదానియొక్క గ్రామము ఒక యామడదూర ముండెను.

శ్లో॥ తతస్సానిగతాచాసీ ద్వారుహ్యశిభికాశుభామ్ । బాలకద్వయసంయుక్తా తదా తా జలదేవతాః॥ ఊచుఃపరస్పరంచాస్యాఃపుత్రో దేయోయతోనయా । అస్మాకం వ్రతమాచీర్ణం ప్రజ్ఞాచవిహితా పరా॥ ఏతద్వ్రతప్రభావేన నూతనోదీయతేసుతః । పూర్వజాతోయది గ్రాహ్యో హ్యస్మత్తోషస్యకింఫలమ్॥ విసర్జయామాసురితీ త్యుక్త్వా నోక్త్వాన్యందయాలవః । మాతరం దర్శయామాసు ర్వాప్యానిస్సార్య బాహ్యతః॥

తా॥ అనంతర మాచిన్నది యిద్దరు కుమాళ్లతో కూడుకొని పవారీ నెక్కి వెళ్లుచుండగా జలదేవతులీప్రకారము తమలోతాము యిట్లుసంభాషించిరి ఈ చిన్నదియు మనయందు భక్తికలదియగుచు మనసంబంధమగు శీతలాసప్తమీవ్రతము నాచరించినది ఈ పెనిమిటి చేతను మామచేతను స్థాపించబడిన పెద్ద పిల్లవానిని మనము తీసికొని నూతనముగా మరియొక పిల్లవానిని మనము యిచ్చినప్పటికి ఈవ్రతప్రభావము మనము సంతోషించుటయు నెంతమాత్రము కనుపడదు కాబట్టి మొదటగా తండ్రి తాతలచే స్థాపింప బడిన పిల్లవానినే యివ్వవలయునని నిశ్చయించి దయాస్వభావము గల యా జలదేవతలు ఆబావినుండి పిల్లవానిని బయటికి తీసి వెళ్లుచుండెడి తల్లియగు సుశీలకు ఆపిల్లవానికి నగపరచిరి.

శ్లో॥ అథావత్పుష్టతోమాతు ర్మాతరిత్యాహ్వయన్శిశుః। సరంశ్రుత్యపుత్రశబ్దంసా పరావృత్యావలోకయత్ ॥

తా॥ అనంతర మాపిల్లవాడు ముందు వెళ్లుచుండెడి తల్లి వెంట వెనుక పరుగెత్తుకొని వెళ్లుచు ఓ తల్లీయని పిలువగా ఆ ధ్వని తనపెద్దకుమారుని ధ్వనిగాతలచి వెనుకకు తిరిగి చూచెను.

శ్లో॥ దృష్ట్వాసానందనంస్వీయం చకితాసాభవద్ధృది। స్థాప్యాంకేమూర్ధ్న్యథ వఘ్రాయ కించిత్పప్రచ్ఛనోసుతమ్ ॥

తా॥ యిట్లు వెనుక వచ్చుచుండెడి తనకుమారునా చిన్నదిజూచి మనస్సున భయపడినదై తనతొడయందు గూర్చుండబెట్టుకొని శిరస్సునముద్దాడి యేదోకొంచె ముతనకుమారునితో నిట్లుపలుకుచున్నది.

శ్లో॥ బిభేమ్యతీవబుధ్వాసా హృదయేత్వన్వచింతయత్। తస్య

రైర్వాదివానీత స్సర్వాలంకారవాన్కథం॥ పిశాచైర్వాదివానీతో మో క్షితశ్చపునఃకథం। చింతాసముద్రేమగ్నాస్స్యు ర్గృహసంబంధినోజనాః॥ ఇత్యేవంచింతయంతీసా నగరద్వారమాపసా । జనాశ్చకథయామాసు స్సుశీలాచసమాగతా॥

తా॥ ఆ పిల్లవాడు భయపడిన వాడుగా నుండుటను తలచి ఓ కుమారా నీవు సర్వాభరణములచే నలంకరింప బడియుంటివి దొంగలెత్తుకొని వెళ్లియుండిరా యేమి? లేక పిశాచములు నిన్నుతీసుకొనిల్లినవాయేమి? వాళ్లవలన నేవిధముగా విడిపించుకొని వచ్చితివి, మన బంధువులందరు విచారచిత్తులై యుండిరి యేమి కారణం అని పిల్లవాని నడుగుచు వ్యాకులము కలదియై పట్టణ సమీపమునకు రాగా సుశీల వచ్చుచున్నదని యా గ్రామములో కొందరు వెళ్లి యామె పెనిమిటితోను మామతోను చెప్పిరి,

శ్లో॥ శ్రుత్వాతుపితృపుత్రౌతౌ పరాంచింతామవాపతుః। కింవ దిష్యతిచాస్మాక మస్మాభిర్వాకిముచ్యతామ్॥

తా॥ ఈ జనులుచెప్పినవార్తను విన్నవారై తండ్రియు కుమారుడును సుశీల వచ్చిన పిమ్మట తన పెద్దకుమారుని సంగతి నడిగిన యెడల నామెతో నేమి చెప్పుదుమాయని చింతాక్రాంతులయిరి,

శ్లో॥ ఏతస్మిన్నంతరేప్రాప్తా పుత్రత్రయసమన్వితా । జ్యేష్ఠం దృష్ట్వాతుతంబాలం శ్వశురశ్చపతిశ్చసః॥ ఆశ్చర్యంపరమంప్రాప పరా ముదమవాపచ। త్వయాకింపుణ్యమాచీర్ణం వ్రతంవాపిశుచిస్మితే॥

తా॥ ఇంతలో ఆ సుశీల ముగ్గురు కుమారులతో కూడా వచ్చెను అప్పుడు పెనిమిటియు మామగారును తల్లితో కూడా వచ్చిన పెద్దపిల్లవానినిజూచి యాశ్చర్యమును మిక్కిలి సంతోషమును పొంది యామెతో నిట్లు పలికిరి, ఓ చిన్నదానా! నీవేమి పుణ్యమాచరించితివి శ్రేయస్కరమగు వ్రతమాచరించితివి.

శ్లో॥ పతివ్రతాసిధన్యాసి పుణ్యావత్యపిభామినీ । మాసద్వయం తుసంజాత మకస్మాన్నాస్త్యభూచ్ఛిశుః ॥ సచత్వయాపునర్లబ్ధో వాపీ పూర్ణాపిచాభవత్। ఏకపుత్రాగతేత స్త్వ మాగతాసిత్రయాన్వితా॥

త్వయోద్ధృతంకులంసుభ్రు కింత్వాంస్తౌమిశుభాననే। శ్వశురేణ స్తుతైవం సా పత్యాప్రేమ్ణాచవీక్షితా॥ శ్వశ్రూశ్చానందితోవాచ పుణ్యామార్గస్య సర్వశః ॥

తా॥ ఓ. చిన్నదానా ! నీవు పతివ్రతవు, ధన్యురాలవు, పుణ్యురాలవు, మన పెద్దపిల్లవాడు అకస్మాత్తుగా రెండుమాసములనుండి యేమికారణము చేతనో మాకు కనుపించుటలేదు అటువంటివాడు యేకారణము చేతనో నీతోకూడ వచ్చుటచేతిరిగి చూడకలిగితిమి మన దిగుడుబావి నీళ్లతో నిండియుండెను నీ దిక్కుడనుండి పుట్టినింటికి వెళ్లునప్పుడు ఒక్క రెండవకొడుకునే తీసుకొని వెళ్లితివి యిప్పుడు ముగ్గురు కుమాళ్లతో గూడ వచ్చితివి, ఓ యోగ్యురాలా నీ వలనమావంశ మంతయు తరించినది, అని యీప్రకారము కోడలను మామగారు స్తుతియించెను పెనిమిటియు దయాస్వభావము కలవాడయి భార్యను ప్రేమించెను యిట్లు వారు సంతోషించినవారై తనయొక్క సుకృతమును గురించి యడుగగా తానుచేసిన శీతలావ్రతమాహాత్మ్యము నంతయు చెప్పెను.

శ్లో॥ ప్రాపుస్సర్వేపి చానందం భుక్త్వాభోగాన్యథేప్సితాన్ ।
ఇత్యేతత్కథితంవత్స శీతలాసప్తమీవ్రతం॥

తా॥ యిట్లు సుశీల చెప్పినమాటలనువిని వారందఱు సంతోషమును పొంది ఇహలోకమున సమస్తసుఖముల ననుభవించి జన్మాంతమున మోక్షముపొందిరి, కాఁబట్టి యో మునీశ్వరా! యిటువంటి ప్రభావము కలదిగనుక శీతలాసప్తమీవ్రతమును చెప్పితిని,

శ్లో॥ దధ్యోదనంశీతలంచ శీతలంకర్కటీఫలమ్ ॥ వాపీజలంశీతలంతు శీతలాశ్చాపి దేవతాః । తాపత్రయస్యసంతాపా చ్ఛీతలావ్రతినస్సతః॥ అతోహేతోస్సప్తమీయం శీతలేతియథార్థికా॥

తా ॥ పెరుగుతో కలిపిన యన్నము చల్లనైనది దోసపండును చల్లని గుణమునిచ్చును బావిజలమును చల్లనైనవి జలాధిదేవతులును చల్లనైనవారు కాబట్టి తాపత్రయములనెడు అగ్నిహోత్రముచే దహింపబడెడు మనుష్యునకు యీ శీతలావ్రతము వలన జలముచే నగ్నిచల్లారిపోవునట్లు తాపత్రియములు నశించిపోవును గాన యీ

శీతలాసప్తమీవ్రతము సార్థకమైన పేరుగలది అని సాంబమూర్తి సనత్కుమార మునీశ్వరునితో చెప్పెను.

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే

శ్రావణమాస మాహాత్మ్యే శీతలాసప్తమీ

వ్రత కథనంనామ షోడశో

ధ్యాయ స్సమాప్తః.

అథ సప్తదశోఽధ్యాయ ప్రారంభః.

ఈశ్వరఉవాచ ॥ శ్లో॥ అథవక్ష్యామి దేవేశ పవిత్రారోపణంశుభమ్। సప్తమ్యామధివాస్యాథ అష్టమ్యామర్పయేత్తుతత్ ॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓ మునీశ్వరుఁడా! శ్రేయస్కరమగు పవిత్రారోపణవ్రతమును చెప్పుచున్నాను వినుము సప్తమీ దినంబున ప్రారంభించి అష్టమీదినంబున సమాప్తిచేయవలసినదిగా శాస్త్రమునందు జెప్పబడెను

శ్లో॥పవిత్రంకారయేద్య స్తుతస్యపుణ్యఫలంశృణు। సర్వయజ్ఞ వ్రతంబానంసర్వ తీర్థాభిషేచనమ్॥ ప్రాప్నుయాన్నాత్రసందేహో యస్మాత్సర్వగతాశివా। నాధనోనచదుఃఖాని నపీడావ్యాధయోపిచ ॥ నభయంశత్రుజంతస్య నగ్రహైఃపీడ్యతేక్వచిత్ । సిద్ధ్యంతిసర్వకార్యాణి అల్పానిచ మహాంతిచ ॥

తా ॥ పవిత్రారోపణ వ్రతమును జేయువాని యొక్క ఫలమును జెప్పెదను వినుము సమస్తయజ్ఞముల చేసినఫలమును సమస్తతీర్థముల యందు స్నానముచేసిన ఫలమును సమస్త దానముల జేసినఫలమును పొందుచున్నాడు ఇందులో నెంతమాత్రము సందేహము లేదు పార్వతీదేవి సమస్తజీవములందును వ్యాపించి యున్నందువలన జేయఁదగినది ఈ వ్రతము జేసినవానికి ధనము లేకపోవుట, దుఃఖములు, పీడ రోగములు, శత్రువుల వలన భయము సంభవింపదు అట్టివానికి నెప్పుడును గ్రహముల పీడయు కలుగదు వానియొక్క కార్యములు కొద్దివయినను గొప్ప వయినను సిద్ధించుచున్నవి.

శ్లో॥ నాతఃపరతరంవత్స అన్యత్పుణ్యవివృద్ధయే। నరాణాంచ నృపాణాంచ స్త్రీణాంచైవవిశేషతః॥ సౌభాగ్యజననంతాత తవస్నేహాత్ప్రకాశితం। శ్రావణేశుక్లసప్తమ్యామధివాస్యవిధానతః॥ సర్వోపస్కరసంయుక్తో దేవ్యాంసద్భక్తిమాంశ్చసః। సర్వాణిపూజాద్రవ్యాణి గంధపుష్పఫలాదిచ॥ నైవేద్యాన్వివిధాంశ్చైవ వస్త్రాణ్యాభరణానిచ। సంపాద్యశోధయేదేతాన్ ప్రాశయేత్పంచగవ్యకం॥

తా॥ ఓ చిన్నవాడా! సమస్త ప్రజలకు నింతకంటె పుణ్యమును వృద్ధిపొందించునట్టి వ్రతము మరియొకటిలేదు స్త్రీలకు ముఖ్యముగా సౌభాగ్యమును కలిగించును, ఇదినీయందు ప్రేమచే ప్రకటనచేసి చెప్పబడుచున్నది కాఁబట్టి యో మునీశ్వరా! శ్రావణశుక్ల సప్తమీదినంబున ప్రారంభించి గౌరీదేవియందు భక్తి కలవారలయి సమస్త సాధన ద్రవ్యముల సమకూర్చుకొని గంధము పుష్పములు ఫలములు మొదలగు పూజా ద్రవ్యముల నన్నియు సంపాదించి యనేక విధములగు నైవేద్య పదార్థములను వస్త్రములు ఆభరణములు మొదలగువానిని సంపాదించిశుభ్రపఱచి పిమ్మట తాను పంచగవ్యములను ప్రాశన చేయవలయును,

శ్లో॥ చరుణాదిగ్బలిందద్యాత్కార్యంచైవాధివాసనమ్। ఛాదయేత్సదృశైర్వస్త్రైః పత్రైశ్చైతత్పవిత్రకమ్॥

తా॥ అన్నముతో నష్టదిక్కులయందును బలులనుంచి గౌరీదేవి నావాహనచేసి ఆధివాసము చేయవలయును శుభ్రములగు నూతనవస్త్రములచేతను పవిత్రములగు మామిడిచిగుళ్లు మొదలగు వానిచేతను పవిత్రమును జుట్టవలయును

శ్లో॥ దేవ్యాస్తన్మూలమంత్రేణ శతవారాభిమంత్రితం। స్థాపయేత్పురతోదేవ్యా స్సర్వశోభాసమన్వితమ్॥

తా॥ దేవియొక్క మూలమంత్రముచే నూఱు పర్యాయములు పవిత్రము నభిమంత్రించి సమస్త శుభముల నొనగూడు నట్లుగా నలంకరించి దేవియొక్క ముందు నుంచవలయును.

శ్లో॥ దేవ్యాస్తుమండపంకృత్వా రాత్రౌజాగరణంచరేత్। నటనర్తకవేశ్యానాం కుశలాన్వివిధాన్గణాన్॥ కారయేద్వాద్యగీతాదీ న్నృత్యవిద్యావిశారదాన్। ప్రత్యూషేవిధివత్స్నాత్వా దిగ్భ్యో దద్యాత్పునర్బలీన్॥

తా॥ దేవతకు మంటపము నేర్పరచి నేర్పరులగు వేశ్యలు నర్తకులు మొదలగు వారిచే నాట్యము గీతము వాద్యము మొదలగునవి మనోహరముగా నుండునట్లు చేయించి యారాత్రియంతయు జాగరణముచే కాలక్షేపముచేసి ప్రాతః కాలంబున యథావిధిగా స్నానాది నిత్యకృత్యముల నెరవేర్చి తిరిగి యెనిమిది దిక్కు లందును భూతబలి నుంచవలెను.

శ్లో॥ దేవీంసంపూజ్యవిధివ త్స్త్రియోభోజ్యా స్తథాద్విజాః। పవిత్రిమర్పయే ద్దేవ్యా ఆదావంతేచదక్షిణామ్ ॥ యథాశక్త్యాథ వేద్వాత్స నియమఃకార్యసాధకః । స్త్రీయోషామృగయాపానం రాజ్ఞావర్జ్యం ప్రయత్నతః॥

తా॥ పిమ్మట దేవతను యథావిధిగా పూజించి స్త్రీలకును బ్రాహ్మణులకును భోజనము పెట్టవలయును పవిత్రమును దేవతకు నర్పణ జేయవలయును ఆదియందు నంతమందు వతశక్తికొలది దక్షిణనుంచవలయును ఓమునీశ్వరా! వ్రతము నాచరించు వానియొక్క నియమములను జెప్పెదను వినుము, స్త్రీలయందు నభిలాష, జూదమాడుట, వేటాడుట, మద్యపానము మొదలగునవి రాజులు విడువవలయును.

శ్లో॥ స్వాధ్యాయశ్చద్విజాచార్యై ర్నకార్యంకమణాంక్రపేః। వణిగ్భిర్నచవాణిజ్యం సప్తపంచదినానివా॥ అథవాత్రీణిచైకంవా దినం తస్యార్ధమేవవా। దేవ్యావ్యాపారఆసక్తిః కర్తవ్యాసతతంహృది॥

తా॥ బ్రాహ్మణులు స్వాధ్యాయము చేయగూడదు వైశ్యులు వ్యవసాయం వర్తకము చేయకూడదు యిటువంటి నియమము ఏడు దినములుగాని యైదుదినములు గాని మూడు దినములు గాని ఒక్కదినముగాని లేక నాలుగు జాములుపర్యంతము గాని నియమము జరుపవలయును ఎల్లప్పుడు దేవతాపూజా వ్యాపారమువందే తన మనస్సున కోరికనుంచవలెను

శ్లో॥ నకరోతివిధానేన పవిత్రారోపణంబుధః । తస్యసాంవత్సరీ పూజా నిష్ఫలాముని సత్తమ॥

తా॥ ఓ మునీశ్వరా! విద్వాంసు డయినవాడు పవిత్రారోపణ వ్రతమును చెప్పిన రీతిగా చేయకుండెనేని సంవత్సర పర్యంతము జేసిన పూజ అంతయు నిష్ఫలమగును.

శ్లో॥ తస్మాద్భక్తిసమాయుక్తైర్నరైర్దేవీపరాయణైః। వర్షేవర్షే ప్రకర్తవ్యం పవిత్రారోపణంశుభమ్॥

తా॥ కావున శుభముల నొసగునటువంటి పవిత్రారోపణ వ్రతమును దేవీధ్యానాసక్తులై భక్తికలవారలగుచు ప్రతిసంవత్సరమును తప్పక చేయుచుండవలెను.

శ్లో॥ కర్కాటకగతేసూర్యే తథాసింహగతేపివా। అష్టమ్యాం శుక్లపక్షస్య దద్యాద్దేవ్యాఃపవిత్రకమ్ ॥ ఏతస్యాకరణేదోషో నిత్యామే తత్ప్రకర్తితమ్ ॥

తా॥ సూర్యుఁడు కర్కాటకరాశియందు గాని సింహరాశియందు గాని ప్రవేశించియుండగా శుక్లపక్ష అష్టమియందు వ్రతమునుచేసి పవిత్రమును దేవతకుసమర్పణ చేయవలయును ఈ వ్రతమును చేయనియెడల నిశ్చయముగా దోషముసంభవించును.

సనత్కుమారఉవాచ॥ శ్లో॥ దేవదేవమహాదేవ పవిత్రంయుత్త్వయోదితం। నిర్మితవ్యంకథంస్వామిన్ తద్వధింవదసర్వశః ॥

తా॥ దేవతలకు దేవుండవగు నోసాంబమూర్తి నిచేత చెప్పబడిన పవిత్రమనునది యేవిధముగా చేయవలయునో దాని విధానము నంతయు సవిస్తరముగా చెప్పుమని సనత్కుమారుడడిగెను,

ఈశ్వరఉవాచ॥ శ్లో॥ హేమతామ్రమయైరూప్యైః సూత్రైః కౌశేయపట్టజైః। కుశైఃకాశైశ్చకార్పాసైః బ్రాహ్మణ్యాకర్తితైశ్శుభైః॥ కృత్వాత్రిగుణితంసూత్రం త్రిగుణీకృత్యసాధయేత్ । తతోత్తమంపవిత్రంతు షష్ట్యాసహశతత్రిభిః॥సప్తత్యాసహితంద్వాభ్యాం శతాభ్యాంమధ్యమంస్మృతమ్। సాశీతినాశతేనైవ కనిష్ఠంతత్సమాచరేత్ ॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, బంగారము వెండి రాగి మొదలగు వానితో సూత్రములు చేయవలయును, లేకపట్టుదారముతో చేయవలయునులేక ప్రత్తితో చేయవలయును లేక దర్భకెల్లుతోనైనా చేయవలయును బంగారము మొదలగు లోహములతో చేయని పక్షమునందు ప్రత్తితో చేయుట మంచిది, ప్రత్తితోజేయని పక్షమునందు బ్రాహ్మణునిచే దారము తీయించి యా దారమును మూడు మడుపులు మడచి యామడచిన దారమును తిరిగి మూడుమడుపులు మడువవలయును యిట్లుపవిత్రమునకు నుపయోగించు దారము పొడవుగా ౩౬౦ మూడువందల అరువది బెత్తల

పొడుగుగలిగి యుండుటముఖ్యము ౨౭౦ రెండువందలడెబ్బదిబెత్తల పొడుగు కలిగి యుండుట రెండవపక్షము ౧౨౦ నూటయెనుబది బెత్తల పొడుగుగలిగి యుండుట మూడవపక్షము. కాబట్టి తనశక్తిననుసరించి చేయవలయును,

శ్లో॥ ఉత్తమంతుశతగ్రంధి పంచాశద్గ్రంధిమధ్యమం । పవిత్ర కంకనిష్ఠంస్యా త్షట్త్రింశద్గ్రంధిశోభనమ్॥

తా॥ ఆ పవిత్రమునకు నూరు ముడులుండుట ముఖ్యము యాభై ముడులుండుట మధ్యమము ముప్పదియారు ముడులుండుటకనీసము,

శ్లో॥ అధవాంగగుణైర్వేదై ద్వాభ్యాంద్వాదశతోపివా । చతుర్వింశద్ద్వాదశాష్ట గ్రంధిభిర్వాపవిత్రకమ్॥

తా॥ నాలుగు వేదములను షడంగవిద్యలచే హెచ్చింపగా ఇరువదినాలుగు సంఖ్యగలవియగును లేక రెండుపండ్రెండ్లు యిరువదినాలుగుయగును కాబట్టి అటువంటి యిరువది నాలుగు ముడులు గాని పండ్రెండు ముడులుగాని యెనిమిదిముడులు గాని పవిత్రమునకునుండునట్లుచేయవలయును,

శ్లో॥ అధచాష్టోత్తరశతం చతుఃపంచాశదేవహి । సప్తవింశతిరేవైవం జ్యేష్టమధ్యకనీయసమ్॥

తా॥ లేక మఱియొక పక్షమున నూటయెనిమిది ముడులు ముఖ్యము యాభైనాలుగు మధ్యమము, యిరువదియేడు కనీసము,

శ్లో॥ అధమంనాభిమాత్రంస్యా దూరుమాత్రంతు మధ్యమం। ఉత్తమంజానుమాత్రంత త్పవిత్రస్యపరిమాణకమ్॥

తా॥ యిక పవిత్ర పరిమాణ మెంతయనగా శిరస్సు మొదలు నాభి వరకు నుండునంత పొడవుగలది హీనము, తొడలు వరకు నుండునటువంటి పొడవు మధ్యమము, మోకాళ్ల వరకు నుండునటువంటి పొడవుగలది యుత్తమము, యిటువంటి పరిమాణము ముడివేసిన పిమ్మట నుండవలెను,

శ్లో॥ రంజ్యాస్సర్వాఃకుంకుమేన పవిత్రగ్రంథయశ్శుభాః। దేవీం పూజ్యపురోభాగే సర్వతోమండలేశుభే॥ కలశేవేణుపటలే పవిత్రాణి నిధాపయేత్। త్రిసూత్ర్యాంబ్రహ్మవిష్ణ్వీశా నావాహ్యచతతశ్శుణు॥ నవసూత్ర్యాంతధోంకారం సోమింవహ్నింవిధింతథా। నాగాంశ్చంద్రరవీశాంశ్చ విశ్వేదేవాంశ్చస్థాపయేత్॥

తా॥ శ్రేయస్కరములగు ఆ పవిత్రములకు వేయబడిన ముడుల నన్నింటిని కుంకుమచే నలంకరింపచేసి శోభస్కరమగు ఆ మండపమున దేవతకు ముందు భాగమున నుంచవలయును అది ఏవిధముగాననగా ఆ పవిత్రముల నొకకలశమునందుంచి యా కలశమును వేణుపాత్రయం దుంచవలయును మొదట మూడు ఆవృత్తులుగా నుండు సూత్రము నందు బ్రహ్మ విష్ణువు రుద్రుల నావాహనము చేయవలయును తొమ్మిది ఆవృత్తులు గలుగుదానియందు 1 ఓంకారము, 2 చంద్రుఁడు, 3 అగ్ని, 4 బ్రహ్మ 5 ఆదిశేషువు, 6 చంద్రుడు, 7 సూర్యుఁడు, 8 ఈశానుడు, 9 విశ్వేదేవతలు, యీ తొమ్మండుగురు నధిదేవతలను తొమ్మిదిపోగులందు నావాహనముజేయవలెను.

శ్లో॥ అతఃపరంప్రవక్ష్యామి స్థాపాస్యగ్రంధిషు దేవతాః। క్రియా చపౌరుషీవీరా విజయాచాపరాజితా॥ మనోన్మనీజయాభద్రా ముక్తిరీశాతథైవచ। ప్రణవాదినమోంతైశ్చ నామభిర్గ్రంథిసంఖ్యయా॥ ఆవర్త్యమానైరావాహ్య పూజయేచ్చందనాదిభిః। ధూపితం ప్రణవేనాభిమంత్ర్య దేవ్యై సమర్పయేత్॥

తా॥ యిక నుందు పవిత్రమునకు వేయఁబడినముడులయందు నావాహనము చేయతగిన దేవతలను చెప్పెదనువినుము క్రియా, పౌరుషీ, వీరా, విజయా, అపరాజితా, మనోన్మనీ, జయా, భద్రా, ముక్తిః, ఈశా, యీ చెప్పఁబడిన దేవతల నావాహనము చేయవలయును, యీ నామములకు మొదట నోంకారమును, చివర నమః పదమును చేర్చవలయును అదియేవిధముగాననగా, ఓం క్రియాయైనమః, ఓం పౌరుష్యైనమః, వీరాయైనమః, విజయాయైనమః, అపరాజితాయైనమః, మనోన్మన్యైనమః జయాయైనమః, భద్రాయైనమః, ముక్త్యైనమః, ఓం ఈశాయైనమః, యీ ప్రకారం నామముల పదింటిని యుచ్చరించుచు పదిముడులు అయినపిమ్మట తిరిగి క్రియా మొదలగు నామములనే చెప్పుచు ఆ పవిత్రమునకుండు ముడుల ననుసరించి ఆవృత్తిగా చెప్పవలయును,

శ్లో॥ ఏతత్తేకధితం దేవ్యాః పవిత్రారోపణం శుభమ్। అన్యేషాం చైవ దేవానాం ప్రతిపత్ప్రభృతిష్వపి॥ పవిత్రారోపణం కార్యం దేవతాస్తావదామితే। ధనదశ్శ్రీస్తథాగౌరీ గణేశస్సోమరాడ్గురుః॥ భాస్కరశ్చండికాంబాచ వాసుకిశ్చతథర్షయః। చక్రపాణిర్హ్యనంతశ్చ శివః కఃపితర స్తథా॥ ప్రతిపత్ప్రభృతిష్వేతాః పూజ్యా స్తిథిషు దేవతాః। ముఖ్యాయా దేవతాయాస్తు పవిత్రారోపణంత్విదమ్ ।

తా॥ ఓ మునీశ్వరా పవిత్రారోపణము గురించి చెప్పితిని యికముందు పాడ్యమి మొదలు పౌర్ణమి వఱకు పదునైదును అమావాస్యతో కూడా పదునారు తిథుల యందు నావాహనము చేయతగిన దేవతలను చెప్పెదను వినుము కుబేరుడు, లక్ష్మి, గౌరి, వినాయకుడు, సోముడు, బృహస్పతి, సూర్యుడు, చండిక, అంబ, వాసుకి, సప్తఋషులు, విష్ణువు, అనంతుడు, శివుడు, బ్రహ్మ, పితృదేవతలు, ఈ పదియారు నధిదేవతలను పాడ్యమి మొదలుగా నాయ తిథులయందు నాయా దేవతల నావాహనము చేసి పూజింపవలయును పవిత్రము సర్పణ చేయుట ముఖ్య దేవతకే చేయవలయును.

శ్లో॥ తదంగదేవతాయాస్తు త్రిసూత్రంస్యాత్పవిత్రకమ్ ।

తా॥ యితర దేవతలకు నర్పించు పవిత్రమునకు మూడు పోగులు గలదిగా నేర్పరచ వలయును

ఈశ్వర ఉవాచ॥ శ్లో॥ అతఃపరంప్రవక్ష్యామి కర్తవ్యంనవమీదినే। శ్రావణేమాసివిప్రేంద్ర పక్షయోరుభయోరపి॥ కుమారీనామికా దుర్గా పూజనీయాయథావిధి । కుర్యాన్నక్తవ్రతంతత్ర క్షీరంమాత్రేక భోజనమ్ ॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓ మునీశ్వరా! యికముందు నవమి యందు చేయతగిన వ్రతమును చెప్పెదను వినుము శ్రావణమాసములో రెండు పక్షముల నవముల యందును కుమారీయను పేరుచే జెప్పబడు దుర్గాదేవిని యథా విధిగా పూజించి నక్తవ్రతము చేయుచు రాత్రివరకునుండి పాలునుగాని తేనెను గాని భక్షించి యుండవలయును.

శ్లో॥ ఉపవాసపరోవాస్యా న్నవమ్యాంపక్షయోర్ద్వయోః। కుమారీవేతినామ్నావై చండికామర్చయేత్సదా॥

తా॥ లేక మేమియు భక్షింపక నిరాహారుడుగానైన నుండవలయును రెండు నవములయందు దుర్గాదేవిని కుమారియను నామముచే నావాహనము చేసి పూజింపవలయును.

శ్లో॥ కృత్వారౌప్యమయీంభక్త్యా దుర్గాంవై పాపనాశనీమ్। కరవీరస్య పుష్పైస్తు గంధైరగరు చందనైః ॥ ధూపేనచదశాంగేన మోదకైశ్చాపిపూజయేత్ । కుమారీంభోజయేత్పశ్చాత్ స్త్రియోవిప్రాంశ్చభోజయేత్ ॥

తా॥ పాపములను హరింపచేయునట్టి దుర్గాదేవియొక్క ప్రతిమను వెండితోను చేయించి యీ ప్రతిమను కన్నేరు పువ్వులతోను అగరు మొదలగు సుగంధ ద్రవ్యములు కలసిన మంచి గంధముతోను పది విధములగు సుగంధ ద్రవ్యములుగల ధూపముతోను కుసుమములతోను, పూజింపవలయును అనంతరము పెండ్లికాని కన్యకను భోజనము పెట్టి పిమ్మట బ్రాహ్మణులు సువాసినీస్త్రీలను భుజింపచేయవలెను.

శ్లో॥ భుంజీతవాగ్యతఃపశ్చా ద్బిల్వపత్రికృతాశనః। ఏవంయః పూజయేద్దుర్గాం శ్రద్ధయా పరయాయుతః ॥ సయాతిపరమం స్థానం యత్రదేవోగురుస్థితః। ఏతత్తేనవమీకృత్యం కథితంవిధినందన ॥ సర్వ పాపప్రశమనం సర్వసంపత్కరంనృణామ్ । పుత్రపౌత్రాదిజనక మంతే సద్గతిదాయకమ్ ॥

తా॥ అనంతరము తాను యితర సంభాషణలనేమియు చేయక మౌనముగలవాడై మారేడుదళములను భక్షించియుండవలయును ఈప్రకారము మిక్కిలి శ్రద్ధగలవాడై యెవడు దుర్గాదేవిని పూజించునో అటువంటివాడు సమస్తమైనవారికి గురువగు భగవంతుడుండు సుత్కృష్టస్థానమునకేగును కాఁబట్టి బ్రహ్మమానసపుత్రుడవగు యోసనత్కుమార మునీశ్వరా! సమస్తపాపములను పోగొట్టునదియు, మనుష్యులకు సమస్త సంపత్తుల నిచ్చునదియు, పుత్రులు పౌత్రుల కలిగించునదియు, చివరకు మోక్షమునొసగునదియు నగు ఈ నవమీవ్రత సంబంధమగు కృత్యమంతయును నీకు సవిస్తరముగా చెప్పితినని సాంబమూర్తి సనత్కుమార మునీశ్వరునితో జెప్పెను.

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే
శ్రావణమాస మాహాత్మ్యే అష్టమ్యాం దేవీపవిత్రారో
పణంనామనవమ్యాం కుమారీ పూజనంనామ
సప్తదశోధ్యాయస్సమాప్తః.

అష్టాదశాధ్యాయ ప్రారంభః.

సనత్కుమారఉవాచ॥ శ్లో॥ భగవన్పార్వతీనాథ భక్తానుగ్రహకారక। కథయస్వ దయాసింధో మాహాత్మ్యం దశమీతిథేః॥

తా॥ పార్వతీదేవికి పెనిమిటియు భక్తుల ననుగ్రహించువాడు దయాసముద్రుడవు నగు యోభగవంతుడా! దశమీతిథియొక్క మహిమను చెప్పవలయునని సనత్కుమారుడు సాంబమూర్తి నడిగెను.

ఈశ్వరఉవాచ॥ శ్లో॥ శ్రావణేశుక్లపక్షేతు దశమ్యాంప్రారభేద్వ్రతమ్। ప్రతిమాసేదశమ్యాంతు శుక్లాయాంవ్రతమాచరేత్॥ ఏవం ద్వాదశమాసేషు కృత్వావ్రతమనుత్తమమ్। నభశ్శుక్ల దశమ్యాంతు తతఉద్యాపనంచరేత్॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓ మునీశ్వరా! ఈ దశమీవ్రతము శ్రావణశుద్ధ దశమియందు ప్రారంభించి పండ్రెండు మాసములలోను ప్రతి శుక్లదశమియందును చేయుచు తిరిగి శ్రావణము రాగానే శుక్లదశమి యందు శ్రేష్ఠంబగు ఈ వ్రతమునకు నుద్యాపనము చేయవలెను,

శ్లో॥ రాజ్యాశయారాజపుత్రః కృష్యర్థంచకృషీవలః। వాణిజ్యార్థంవణిక్పుత్రః పుత్రార్థం గుర్విణీతథా॥ ధర్మార్థకామసిద్ధ్యర్థం లోకఃకన్యావరార్థినీ। యష్టుకామోద్విజవరో రోగ్యారోగ్యార్థమేవచ॥ చిరప్రవసితేకాంతే పత్నీతస్యాగమాయచ। ఏతేష్వన్యేషుకర్తవ్య మాశావ్రతమిదంతథా॥

తా॥ క్షత్రియుడు రాజ్యాపేక్షచేతను వ్యవసాయదారుడు వ్యవసాయము నిమిత్తము, వైశ్యుడు వర్తకనిమిత్తం, గర్భిణీస్త్రీ పుత్రుల నిమిత్తం, సర్వజనులు ధర్మార్థకామముల కొరకును, పెండ్లికాని చిన్నది మంచి వరుడు సంభవించుట కొఱకును, బ్రాహ్మణుడు యజ్ఞముచేయుట కొఱకును, రోగవంతుడు ఆరోగ్యము కొఱకును, పెనిమిటి దూరదేశము వెళ్లి బహుకాలమువరకు రాకుండినయెడల శీఘ్రముగా వచ్చునిమిత్తం వానిభార్యయు, యీ ప్రకారం ఎవరెవరు ఎట్టికోరికగలవారలయియుందురో వారివారి కోరికల సఫలముకొఱకు యీ దశమీ వ్రతమును సమస్తమైనవారును ముఖ్యంగాచేయవలయును,

శ్లో॥ యస్మాద్యస్యభవేదార్తిః కార్యం తేనతదా వ్రతం । నభ
శ్శుక్లదశమ్యాంచస్నాత్వాసంపూజ్య దేవతాః॥ నక్తమాశాసుపూజ్యా
స్తై పుష్పపల్లవచందనైః।గృహాంగణేలేఖయిత్వా యవపిష్టాతకేనవా॥
స్త్రీరూపాధిదేవస్య శస్త్రవాహనచిహ్నితాః । దత్వాఘృతాక్తంనై
వేద్యం పృథగ్దీపాంశ్చదాపయేత్॥

తా॥ ఎవనికి నెట్టి పీడ కలుగునో అట్టి పీడలు తొలగుట కొఱకు చేయవలయును, శ్రావణశుక్లదశమియందు స్నానముచేసి పరిశుద్ధుడై శుభ్రవస్త్రములనుధరించి ఆయాదిక్కుల నధిదేవతులకు పూజచేయు నిమిత్తం రాత్రి వరకు నుపవాసము చేసి వాకిలి ముందర బియ్యపుపిండి బుక్కాయి మొదలగు వానితో నష్ట దిక్కులకు నధిదేవతలను శస్త్రములు వాహనములు మొదలగు వానితోగూడి కొని యున్న వారినిగా స్త్రీవిగ్రహములను లిఖియించి వేరువేరుగా దీపములను వెలిగించి నేతితో మిశ్రితమగునన్నము మొదలగు వానిని వేరువేరుగానివేదనం చేయవలెను,

శ్లో॥ ఫలానికాలజాతాని తతః కార్యంనివేదయేత్ ।ఆశాస్స్వ
శాస్సదాసంతు సిద్ధ్యంతుమే మనోరథాః ॥ భవతీనాంప్రసాదేన సదా
కల్యాణమస్త్వితి। ఏవంసంపూజ్యవిధివ ద్దత్వావిప్రేయదక్షిణామ్॥ అనే
నక్రమయోగేన మాసిమాసిసదాచరేత్॥

తా॥ ఆయాకాలములయందు సంభవించిన ఫలములను నివేదన చేయవలెను. దిక్కులన్నియు శోభస్కరములుగా నుండుగాక నాయొక్క కోరికలు సఫలము లగుగాక, ఓ దేవతులారా! మీయనుగ్రహము వలన నెల్లప్పుడు మాకు శుభము కలుగుచుండుగాకయని ప్రార్థించి దిక్కులకునధిదేవతులను యథావిధిగాపూజించి బ్రాహ్మణులకు భోజనముపెట్టి దక్షిణ తాంబూలాదుల నియ్యవలయును యీప్రకారము సంవత్సరమువఱకు ప్రతిమాసము నందును చేయుచు ఓ మునీశ్వరా! పిమ్మట నుద్యాపనమును యథావిధిగా చేయవలయును,

శ్లో॥ సౌవర్ణీః కారయేదాశాః రౌప్యాఃపిష్టాతకేనవా। జ్ఞాతి
బంధుజనైస్సార్థం స్నాతస్సమ్యగలంకృతః ॥ పూజయేద్భక్తియుక్తేన
చేతసాదశ దేవతాః।స్థాపయేత్క్రమయోగేనమంత్రైరేభిర్గృహాంగణే॥

తా॥ దిక్కులయొక్క అధిదేవతల ప్రతిమలను బంగారముతోగాని వెండితో గాని చేయించవలయును శక్తిలేని పక్షమున బుక్కాయితోనైన వేయవలయును,

అనంతరము స్నానము చేసి పరిశుద్ధుడై సర్వాభరణములచే నలంకరింపబడి వాకిలి ముందర భాగమున దశదేవతలకావాహనము చేసి భక్తితో కూడిన మనస్సు గలవాడై క్రమముగా దశదేవతలను ముందు చెప్పబోయెడి మంత్రములచే నావాహనము చేసి పూజింపవలయును.

శ్లో॥ త్వయిసన్నిహితశ్శక్రః స్సురాస్సురనమస్కృతః। స్వామీ త్రిభువనస్యాస్య ఐంద్రీదిగ్దేవతే నమః॥

తా॥ ఓ తూర్పుదిక్కా! దేవతలచేతను రాక్షసుల చేతను నమస్కరింపబడునట్టియు మూడులోకములకు ప్రభువగు దేవేంద్రుడు నీదిక్కునందు నెల్లప్పుడు నివసించియుండెను అట్టితూర్పుదిక్కునకు నమస్కారము,

శ్లో॥ ఆగ్నేః పరిగ్రహా చ్చాశే త్వమాగ్నేయీతి పఠ్యతే। తేజోరూపా పరాశక్తిః తత స్త్వం వరదా భవ॥

తా॥ ఓ యాగ్నేయదిక్కా! నీవు అగ్నిహోత్రునిచే పరిగ్రహింపబడితివి కాబట్టి ఆగ్నేయమని చెప్పబడితివి అందువలన తేజోరూపిణివై పరాశక్తివైతివి కాబట్టి నేను కోరినవరముల నిత్తువుగాక.

శ్లో॥ ధర్మరాజస్సమాశ్రిత్య లోకాన్సంయమయత్యసౌ। తేన సంయమనీచాసి యామ్యే సత్కామదా భవ॥

తా॥ ఓ దక్షిణదిక్కా! యమధర్మరాజు నీదిక్కునందు నుండి లోకములను శిక్షించుచున్నాడు కాబట్టి సంయమనీ అనేపేరుగల దానివైతివి నాయొక్క కోరికల నిత్తువుగాక.

శ్లో॥ ఖడ్గహస్తాతివిక్రాంతా నిర్ఋతిస్థానమాశ్రితా। తేన నిర్ఋతిరూపాసి త్వమాశాం పూరయస్వ మే॥

తా॥ ఓ నిర్ఋతిదిక్కా! హస్తమునందు ఖడ్గము కలవాడై పరాక్రమించుచు నిర్ఋతియను రాక్షసునిచే నధిష్ఠింపబడితివి కాబట్టి నీవు నిర్ఋతియని చెప్పబడితివి అటువంటి నీవు నామనస్సునందు సమస్త కోరికలను సఫలము చేయుదువుగాక.

శ్లో॥ త్వయ్యాస్తే భువనాధారే వరుణో యాదసాంపతిః। కామార్థదాం ముమర్ధస్థితాం వారుణి ప్రవణా భవ॥

తా॥ ఓ పశ్చిమదిక్కా! నీవు భువనములకు నాధారమైనదానవు జలజంతువులకు నధిదేవతయగు వరుణదేవుడు నీదిక్కునం దుండెను కావున అట్టి నీవు నాయొక్క ధర్మము కొఱకును కార్యసిద్ధి కొఱకు ననుకూలమైన దానవగుదువుగాక.

శ్లో॥ అధిష్ఠితాసియస్మాత్త్వం వాయునాజగదాదినా । వాయవ్యేత్వం మహశ్శాంతిం నిత్యంయచ్ఛమమాలయే॥

తా॥ ఓ వాయవ్యదిక్కా! జగదాధారుడైన వాయువుచే నధిష్ఠింపబడితివి కావున నీవు నిత్యము నాగృహమునందు నివసించి శుభముల నొసగుచుండుము

శ్లో॥ ధనాధిపాధిష్ఠితాసి ప్రఖ్యాతాత్వమిహోత్తరా। నిరుత్తరాభవాన్యాసు దత్వాసర్వ్యమనోరథమ్।

తా. ఓ ఉత్తరదిక్కా! నీవుకుబేరునిచే నధిష్ఠింపబడి ప్రసిద్ధికెక్కితివి కావున నీవు నాయొక్క కోరికల నొసగి మమ్ములను మఱియొక కోరిక లేనివాళ్లనుగాచేయవలయును.

శ్లో॥ ఐశానిజగదీశేన శంభునాత్వమలంకృతా । పూరయస్వ శుభేదేవి వాంఛితానిచమోనమః॥

తా. ఓ యీశాన్యదిక్కా! జగత్ప్రభువగు సాంబమూర్తిచే నధిష్ఠింపబడితివి శుభముల నొసగు నట్టి యోదేవీ! నీకు నమస్కారము చేసెదను నా కోరికలను నొసగుము

శ్లో॥ సర్వలోకోపరిగతా సర్వదాత్వంశివప్రదా : సనకాద్యైశ్చ పరివృతా మాంత్రాహిత్రాహిసర్వదా॥ నక్షత్రాణిచసర్వాణి గ్రహాస్తారాగణాస్తథా । నక్షత్రమాతరోయాశ్చ భూతప్రేత వినాయకాః॥ పూజతాస్తుమయాభక్త్యా భక్తిప్రవణచేతసా। సర్వేమమేష్టసిద్ధ్యర్థం భవంతుప్రవణాస్సదా॥

తా॥ ఓ యూర్ధ్వదిక్కా! ఎల్లప్పుడు శుభముల నొసగు దానవును సనకాది మునీశ్వరులతో గూడి యుండు దానవు నైతివి, ఎల్లప్పుడు నన్ను రక్షింపుచుండుము నీయందు నివసించు నటువంటి అశ్వని మొదలగు నిరువదియేడు నక్షత్రములును సూర్యుడు మొదలగు నవగ్రహములును యితరములగు నక్షత్ర సంఘములును ఆనక్షత్రములకు తల్లులును మఱియు భూతములు ప్రేతలు పిశాచములు వినాయకులు మొదలగు జ్యోతిర్గణములన్నియు భక్తితోగూడిన మనస్సుగలవాడనయి పూజిం

పుచుంటిని కావున అవియన్నియు నెల్లప్పుడు నాయొక్క యిష్టసిద్ధి కొఱకు సన్నిహితులయి యుండుగాక,

శ్లో॥ భుజంగమకులేనత్వం సేవితాసియతోహ్యధః । నాగాంగనాభిసహితా తుష్టాభవమమాద్యవై ॥

తా॥ భూతలము మొదలు పాతాళమువరకు నుండు యో అధోదిశా ! నీవు సర్పకులముచే సేవింపబడుచుంటివి నీవు సంతోషమైన మనస్సుగలదానవై సర్పస్త్రీలతోగూడినదానవగుచు నాయొక్క కోరికల నొసగుము

శ్లో॥ ఏభిర్మంత్రైస్సముభ్యర్చ్య పుష్పధూపాదినాతతః । అలంకారాంశ్చవాసాంసి ఫలానిచనివేదయేత్ ॥

తా॥ ఈ ప్రకారము నధిజమునిచ్చు మంత్రములచే పదిదిక్కులను పుష్పములును ధూపం మొదలగు వానిచే పూజించి అనంతరం అలంకారములు వస్త్రములు ఫలములు మొదలగువానిని యాదెవతలకు సమర్పించవలయును,

శ్లో॥ తతోవాద్యాదినాదేన గీతనృత్యాదిమంగళైః । నృత్యతీభిర్వరస్త్రీభిర్జాగరేణనిశాంనయేత్ ॥

తా॥ అనంతరము వాద్యములు మొదలగు వానియొక్క ధ్వనులచేతను సంగీతము నాట్యము మొదలగు మంగళధ్వనులచేతను నాట్యమునందు నేర్పుగలమనోహరులగువేశ్యల నాట్యముచేతను ఆరాత్రియంతయు జాగరణముచే గడపవలెను,

శ్లో॥ కుంకుమాక్షతతాంబూల దానమానాదిభిస్సుఖం। అతివాహ్యచతాంరాత్రిం హర్షయుక్తేనచేతసా ॥ ప్రభాతేప్రతిమాఅర్చ్య బ్రాహ్మణాయనివేదయేత్। అనేనవిధినాకృత్వా క్షమాప్యప్రణిపత్య చ॥ భుంజీతమిత్రైస్సహిత స్సుహృద్బాంధుజనేనచ । ఏవంయః కురుతే తాత దశమీవ్రతమాదరాత్ ॥ సర్వాన్కామానవాప్నోతి మనసాభిమతాన్నరః। స్త్రీభిర్విశేషతఃకార్యం వ్రతమేతత్సనాతనమ్॥

తా॥ సంతోషయుక్తమైన మనస్సుగలవారలై కుంకుమ అక్షతలు తాంబూలములు మొదలగువాని నిచ్చుట ఈ మొదలగు సత్కారములచే నారాత్రి నంతయు వెళ్లబుచ్చి తెల్లవారినపిమ్మట ఆప్రతిమలను తిరిగి పూజించి బ్రాహ్మణునకు దానమియ్యవలయును యీ ప్రకారము వ్రతమాచరించి యక్కడనుండు పెద్దలకు నమస్కారముచేసి క్షమార్పణగోరి పిమ్మట స్నేహితులు బంధువులు పెద్దలు మొదలగు

వారితోగూడి భుజింపవలయును, ఓ చిన్నవాడా! ఈప్రకారము దశమీ వ్రతమును శ్రద్ధతో చేసినవాడు తనమనస్సునకోరిన సమస్తకోరికలను పొందును పురాతనమగు యీదశమీవ్రతమును స్త్రీలు ముఖ్యముగాచేయవలయును.

శ్లో॥ ప్రాణివర్గేషు యతోనార్యశ్శ్రద్ధాకామపరాయణాః। ధన్యంయశస్యమాయుష్యం సర్వకామఫలప్రదమ్। కథితంచమునిశ్రేష్ఠ మయావ్రతమిదంతవ। నానేనసదృశంచాన్య ద్వ్రతమస్తిజగత్త్రయే॥

తా॥ స్త్రీలు ముఖ్యముగా చేయుటకు హేతువేమనగా సమస్త ప్రాణిసమూహములయందు ధర్మాది కార్యముల జేయుటయందు స్త్రీలు మిక్కిలి శ్రద్ధ గలవారలయి యుందురు అందువలన స్త్రీలు తప్పకజేయవలెను, ఓ మునీశ్వరా! ఐశ్వర్యము నొసగునదియు కీర్తి నిచ్చునదియు ఆయుస్సు నిచ్చునదియు సమస్తకోరికల నొసగునదియు కాబట్టి యీదశమీవ్రతమును నీకు జెప్పితిని మూడులోకముల యందును దీనితో సమానమగు వ్రతము మఱియొకటిలేదు,

శ్లో॥ యేమానవావిధిజపుంగవ కామకామాః సంపూజయంతి దశమీషు సదాదశాశాః। తేషాము శేషనిహితాః హృదయస్థకామా నాశాఃఫలంతికిమిహాస్తి బహూక్తి తేన॥

తా॥ బ్రహ్మమానస పుత్రులలో శ్రేష్ఠుడవగు యోసనత్కుమారా ! ఈ వ్రతము యిట్టిది అట్టిది అని విశేషముగా చెప్పవలసినదిలేదు ఎవరయినను కోరికల నపేక్షించి ప్రతిశుక్ల దశమి యందును పదిదిక్కులను పూజింతురో వారియొక్క హృదయమందుండెడి సమస్తకోరికలను దిక్కులు సంతసించియిచ్చును,

శ్లో॥ మోక్షప్రదానేనాయాసో నాత్రకార్యావిచారణా।వ్రతంచానేనసదృశం నాభూతంనభవిష్యతి॥

తా ॥ ఓ మునీశ్వరా యీవ్రతము మోక్షము నొసగు విషయములో సులభముగా నొసగును, యీ విషయములో విచారణ యెంతమాత్రము చేయనక్కరలేదు దీనితో సమానమగు వ్రతము యిది వరకు నెక్కడను జరిగియుండలేదు యిక ముందు

నెక్కడను జరుగబోదు అని యీప్రకారము సాంబమూర్తి సనత్కుమార మునీశ్వరునితో జెప్పెను,

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాసమాహాత్మ్యే ఈశ్వర
సనత్కుమార సంవాదే ఆశాదశమీవ్రత కథనం
నామ అష్టాదశోధ్యాయ స్సమాప్తః

అథైకోనవింశోధ్యాయ ప్రారంభః.

ఈశ్వరఉవాచ॥ శ్లో॥ అథవక్ష్యేనభోమాసి పక్షయోరుభయోరపి। ఏకాదశ్యాంతుయత్కృత్యం తచ్ఛృణుష్వమహామునే॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓమునీశ్వరా, యికముందు శ్రావణమాసములో రెండుపక్షములయందు వచ్చునటువంటి యేకాదశులయందు చేయతగిన కృత్యమును చెప్పెదను సావధాన మనస్సుగలవాడవై వినుము.

శ్లో॥ నకస్యచిన్మయాఖ్యాతం గుహ్యమేతదనుత్తమమ్। మహాపుణ్యప్రదంవత్స మహాపాతకనాశనమ్॥ వాంఛితార్థప్రదంనౄణాం శ్రుతంపాపాపహారకం।శ్రేష్ఠవ్రతానాంసర్వేషాంశుభమేకాదశీవ్రతం॥

తా॥ ఓ చిన్నవాడా, శ్రేష్ఠంబైన యీ యేకాదశీవ్రతము నిదివరలో నెవరికిని నేను చెప్పియుండలేదు రహస్యముగానున్నది కాఁబట్టి యీ యేకాదశీవ్రతము విశేషమగు పుణ్యమునిచ్చునదిగాను మహాపాతకములను నశింపుచేయునదిగాను మనుష్యులకు కోరిన కోరికల నిచ్చునది గాను ఉపపాతకముల నన్నింటిని నశింపుచేయునదిగాను శ్రేష్ఠఁబగు వ్రతముల నన్నింటిలోను గొప్పదిగాను శుభముల నొసగునదిగాను సమస్తమైన మహామునులచేతను జెప్పబడెను,

శ్లో॥ తత్తేహంసంప్రవక్ష్యామి సమాహితమనాశ్శృణు। దశమ్యాముపసిస్నాత్వా కృతసంధ్యాదికశ్శుచిః॥ ప్రార్థ్యాజ్ఞాంవేదవిదుషః పురాణజ్ఞాన్ జితేంద్రియాన్। సంపూజ్యదేవదేవేశం షోడశైరుపచారకైః॥ ఏకాదశ్యాంనిరాహారస్థిత్వాహమపరేహని। భోక్ష్యామిపుండరీకాక్ష శరణంమేభవాచ్యుత॥

తా॥ కాఁబట్టి యోమునీశ్వరా, యీ యేకాదశీ చరితమును నీకు జెప్పెదను సావధాన చిత్తముగలవాడవై వినుము దశమిదినంబున ప్రాతఃకాలంబున స్నానము చేసి పరిశుద్ధుఁడై సంధ్యావందనాది నిత్యకృత్యముల నెరవేర్చుకొని వేదమును జదివిన వారు పురాణమును తెలిసినవారు యింద్రియములను జయించినవారు యీ మొదలగు సత్పురుషుల వలన ననుజ్ఞగొని దేవదేవుండగు భగవంతుని షోడశోపచారముల చేత పూజించి పద్మములవంటి నేత్రములుగల యోనారాయణమూర్తీ యీదినంబున యేకభుక్తంబును ఏకాదశీదినంబున నుపవాసంబును జేసి ద్వాదశీదినంబున భుజించెదను ఓ భగవంతుడా నన్ను రక్షింపుమని ప్రార్థించవలెను,

శ్లో॥ కుర్యాచ్చనియమంవత్స గురుదేవాగ్నిసన్నిధౌ । తద్దినే భూమిశాయీస్యా త్కామక్రోధవివర్జితః॥

తా॥ ఓ చిన్నవాడా! ఈ మూడు దినములయందు నియమముగానుండి గురువులు దేవతలు అగ్నిహోత్రము వీరిసన్నిధానమునందే నివసింపుచు కామ క్రోధాది దుష్టగుణములను విడిచి శాంతస్వభావము గల వాడగుచు యీ మూడు దినములయందును భూమియందే పరుండవలయును,

శ్లో॥ తతఃప్రభాతేవిమలే కేశవార్పితమానసః। శ్రీధరేతితవా వాక్యం క్షుత్ప్రస్ఖలనాదిషు ॥ పాఖండాదిభిరాలాపం దర్శనంశ్రవణం తథా। త్యజేద్దినత్రయంవత్స వ్రతంకైవల్యకారణమ్ ॥

తా॥ ఓ చిన్నవాడా! అనంతరము ఏకాదశినాఁడుదయమున లేచి విష్ణువందు చిత్తముగలవాడై తుమ్మినను దగ్గినను శ్రీధర శ్రీధర అని స్మరణ చేయుచు పాషండులు మొదలగు వారిని చూచుట వారితో సంభాషించుట వారి మాటలను వినుట ఈ మొదలగువాటిని మూడు దినములు విడిచి ముక్తికి కారణమగు ఏకాదశీ వ్రతమును చేయవలయును,

శ్లో॥ తతోమధ్యాహ్నసమయే నద్యాదావిమలేజలే । స్నానం కుర్యాజ్జితక్రోధః పంచగవ్యపురస్సరమ్॥ ఆదిత్యాయనమస్కృత్య శ్రీధరంశరణంవ్రజేత్ । స్వవర్ణాచార విధినా కృతకృత్యో గృహం వ్రజేత్ ॥

తా॥ అనంతరము మధ్యాహ్న కాలంబున నదులు మొదలగు పవిత్రములగు జలంబున స్నానముచేసి క్రోధాదిదుర్గుణములనువిడిచి పంచగవ్యప్రాశనచేసి సూర్యు

నకు నమస్కారము చేసి భగవంతుని శరణను పొంది తన కులాచార సంబంధమగు కృత్యములను నెరవేర్చి యింటికిరావలెను.

శ్లో ॥ పూజయేచ్ఛ్రీధరంతత్ర శ్రద్ధాభక్తిపురస్సరమ్ । పుష్పై ర్ధూపైస్తథాదీపై ర్నైవేద్యైర్వివిధైరపి॥

తా ॥ అనంతరము శ్రద్ధాభక్తులతో గూడినవాడై పుష్పములు ధూపములు దీపములు అనేక విధములగు నైవేద్యములు మొదలగు వానిచే శ్రీధరుని పూజింపవలయును.

శ్లో॥ గీతవాద్యైఃకథాభిశ్చ జాగరంకారయేన్నిశి । కుంభంసంస్థాపయిత్వాతు రత్నగర్భంసకాంచనమ్ ॥ ఛాదితంవస్త్రయుగ్మేనసితచందనచర్చితం । ప్రతిమాం దేవదేవస్య శంఖచక్రగదాభృతామ్॥ కృత్వాయుదావత్సంపూజ్య ప్రభాతేవిమలేసతి । ద్వాదశ్యాం కృతకృత్యస్తు శ్రీధరేతిజపేద్బుధః॥ పూజయేద్దేవదేవేశం శంఖచక్రగదాధరం। విప్రాయదద్యాత్కలశం హేమదక్షిణయాన్వితమ్॥

తా ॥ ఒక కలశమునకు మంచిగంధము పూసి దానికి నూతనమగు రెండు వస్త్రములను జుట్టి దానిలో రత్నములు బంగారము నుంచి శంఖము చక్రము గద మొదలగు నాయుధములచే నొప్పబడుచుండెడి విష్ణుమూర్తి ప్రతిమను పూర్వమందు చెప్పబడిన కలశమునందుంచి యథావిధిగా పూజించి యారాత్రి యంతయు సంగీతము వాద్యములు హరికథా కాలక్షేపములు మొదలగు వానిచే వెళ్లబుచ్చి ద్వాదశినాడు తెల్లవారగానే లేచి స్నాన సంధ్యావందనాది నిత్యకృత్యముల నెరవేర్చి శ్రీధరునియందే చిత్తముగలవాడై యా ప్రతిమను తిరిగి పూజించి దక్షిణతో గూడ యాకలశమును ప్రతిమను ఆచార్యునకు దానమియ్యవలయును,

శ్లో ॥ విశేషాన్నవనీతంతు తత్రదేయంద్విజాతయే । శ్రీధరః ప్రీయతామేద్య శ్రియంపుష్ణాత్వనుత్తమామ్॥ ఇత్యుచ్చార్యమునిశ్రేష్ఠ సమభ్యర్చ్యజగద్గురుమ్ । సంభోజ్యవిప్రముఖ్యాంశ్చ దద్యాచ్ఛక్త్యాతు దక్షిణామ్ ॥

తా ॥ ఓ మునీశ్వరా! శ్రీధరుడు సంతోషించుగాక నాకు విశేషమగునైశ్వర్యమునిచ్చుగాక యని ప్రార్థించి జగత్ప్రభువగు విష్ణుమూర్తిని పూజించి నవనీతము మొదలగు నవన్నియు బ్రాహ్మణునకు నిచ్చి మఱియు నితరులగు బ్రాహ్మణులకుకూడ భోజనము పెట్టి తనశక్తికొలది దక్షిణ నియ్యవలయును.

శ్లో॥ భృత్యాదీన్భోజయిత్వాతు యవసంగోషుదాపయేత్ । స్వయంభుంజీతచతత స్సుహృద్బంధుసమన్వితః॥

తా॥ అనంతరము భృత్యులు మొదలగు వారికిని భోజనము పెట్టి గోవులకు పచ్చిక మొదలగు మేతవేసి అనంతరము స్నేహితులు బంధువులు మొదలగు వారితో గూడి తాను భుజింపవలెను,

శ్లో॥ సనత్కుమారకథిత స్తే శుక్లైకాదశీవిధిః । ఏవమేవనభోమాసి కృష్ణాయా మపిసాధయేత్॥

తా॥ ఓ సనత్కుమారా! ఈ ప్రకారము శ్రావణశుక్ల ఏకాదశీ వ్రతము చెప్పబడినది యీ ప్రకారముగానే శ్రావణ మాసములో బహుళ ఏకాదశియందును వ్రతము చేయవలయును,

శ్లో॥ అనుష్ఠానంతుల్యమేవ దేవనామ్నిపరంభిదా। జనార్దనః ప్రీయతాంమే వాక్యమేతదుదీరయేత్॥

తా॥ రెండు యేకాదశులయందును కృత్యములు సమానమె గాని నామములు మాత్రము వేరు అది యేవిధముగా ననగా శుక్లపక్ష యేకాదశియందు పూజించి నప్పుడు శ్రీధరుడనియు బహుళపక్షయేకాదశియందు పూజించునప్పుడు జనార్దనుడనియు పూజింపవలయును,

శ్లో॥ శుక్లాయాంశ్రీధరోదేవః కృష్ణాయాంతుజనార్దనః।ఏత త్తేసమ్యగాఖ్యాత ముభయైకాదశీవ్రతమ్॥

తా॥ శుక్లపక్షంబున శ్రీధరుడనియును, బహుళ పక్షంబున జనార్దనుడనియు విష్ణుమూర్తికి వేరువేరు నామముల చెప్పఁబడుచున్నాడు కాఁబట్టి యీవిధ మగు రెండు యేకాదశీ వ్రతములను నీకు చక్కగా వివరించి చెప్పితిని.

శ్లో॥ నానేనసదృశంపుణ్యం నభూతంనభవిష్యతి। ఇదంత్వయా గోపనీయం నదేయందుష్టమానసే॥

తా॥ దీనితో సమానమగు పుణ్యవ్రతము ఇదివరకు నెక్కడను లేదు యిక ముందును కలుగబోదు కావున యిది నీవు రహస్యముగానుంచుము దుష్టస్వభావులకు చెప్పఁ గూడదు,

ఈశ్వరఉవాచ ॥ శ్లో॥ అథవక్ష్యామి ద్వాదశ్యాం పవిత్రారోపణంహరేః । ఉక్తఃపూర్వోవిధిర్దేవ్యాః పవిత్రారోపణేతవ ॥ విశేషః

యచ్చైతంవక్ష్యే సావధానమనాశ్శృణు । అథాధికారిసందిష్టస్తంశ్రుణుష్వవదామి తే॥

తా ॥ ఓ మునీశ్వరుఁడా, యిక ముందు ద్వాదశి యందువిష్ణువును గుఱించి పవిత్రారోపణ వ్రతమును చెప్పెదనువినుము, ఈ పవిత్రారోపణ విషయమై యిదివరకు దేవీ సంబంధమగు పవిత్రారోపణమునకు చెప్పబడినట్లుగానే కృత్యము లన్నియును సమానము దీనియందు గల విశేషములు మాత్రము చెప్పెదను సావధానమనస్సుగల వాడవై వినుము దీనియందు వ్రతము చేయుటకు తగిన అధికారి విషయమును గుఱించిచెప్పబడినది కావున దానిని గుఱించిచెప్పెదను,

శ్లో ॥ బ్రాహ్మణఃక్షత్రియో వైశ్య స్తథా స్త్రీశూద్రఏవచ । స్వధర్మావస్థితాస్సర్వే భక్త్యాకుర్యుఃపవిత్రకమ్॥

తా॥ బ్రాహ్మణుఁడు క్షత్రియుఁడు వైశ్యుఁడు స్త్రీలుశూద్రులు అందరును తమ ధర్మములయందుండువారలై భక్తితో కూడుకొని యీపవిత్రారోపణ వ్రతమును జేయవచ్చును,

శ్లో॥ అతోదేవీతిమంత్రేణ ద్విజోవిష్ణోర్నివేదయేత్ । స్త్రీశూద్రాణాంనామమంత్రే ణైనసంపూజయేద్ధరిమ్॥

తా॥ విష్ణువునుగురించి పవిత్రమునర్పించునప్పుడు బ్రాహ్మణుఁడు అతోదేవీ అను మంత్రమును జెప్పుచు నర్పింపవలయును స్త్రీలుశూద్రులువిష్ణువుయొక్క పేరును చెప్పుచు పవిత్రమునర్పింపఁగలయును,

శ్లో॥ కద్రుద్రాయేతిమంత్రేణ ద్విజశ్శంభోర్నివేదయేత్ । స్త్రీశూద్రాణాంనామమంత్రే ణైనసంపూజయేద్ధరమ్ ॥

తా ॥ శివునిగురించి పవిత్రారోపణ వ్రతవిషయములో కద్రుద్రాయ అను మంత్రమును చెప్పి బ్రాహ్మణుడు పవిత్రమునర్పించవలయును శివునినామములను చెప్పి స్త్రీలు శూద్రులు పవిత్రమునర్పించవలయును,

శ్లో ॥ కృతే మణిమయంకార్యం త్రేతాయాం హేమసంభవం । పట్టజంద్వాపరేసూత్రం కార్పాసంతుకలౌస్మృతం॥

తా॥ కృతయుగములో మణులతోగూర్చబడిన పవిత్రమును త్రేతాయుగములో బంగారపు పవిత్రమును, ద్వాపరయుగములో పట్టుపవిత్రమును, కలియుగములో ప్రత్తిసంబంధమగు పవిత్రమును నర్పణచేయవలెను,

శ్లో॥ యతిభిర్మానసంకార్యం పవిత్రారోపణంశుభమ్ । కృత్వా నిచపవిత్రాణి వైణవేపట్టలేశుభే॥ సంస్థాప్య శుభ్రవస్త్రేణ పిధాయపురతోన్యసేత్ । క్రియాలోపవిధానార్థం యత్త్వయాపి హితంప్రభో ॥ మయైతక్రియతే దేవ తవతుష్ట్యై పవిత్రకం। నమేవిఘ్నోభవేద్దేవ కురునాథదయాంమయి॥

తా॥ ఈ పవిత్రారోపణమును యతీశ్వరులు మనస్సునందే చేయవలయును, యీ పవిత్రములను వెదురు పాత్రయందుంచి శుభ్రమగు నూతన వస్త్రములచే గప్పియో ప్రభువా, నేను పాత్రను వస్త్రముచే గప్పినరీతిగానే నాకృత లోపములనన్నియును గప్పుము, నీవు సంతసించుటకు ఈ పవిత్రారోపణ వ్రతమును చేసితిని ఓ స్వామీ నాయందు దయగలవాడవై నేచేయు వ్రతమునకు విఘ్నము కలిగింపకుము అని ప్రార్థించవలెను

శ్లో॥ సర్వథాసర్వదా దేవ మమత్వంపరమాగతిః। ఏతత్పవిత్రోహంత్వాంత తోషయామిజగత్పతే॥

తా॥ ఓ దేవా, యెల్లప్పుడు సమస్త విధములచే నీవే నాకుదిక్కు ఓస్వామీ నేను యీపవిత్రస్వరూపుడనై నిన్ను సంతోషింపజేయువాడనగుదును,

శ్లో॥ కామక్రోధాదయోహ్యేతే నమేస్యుర్వ్రతఘాతకాః।అద్యప్రభృతి దేవేశ యావద్వర్షసమాపనం॥ తావద్రక్ష త్వయాకార్యా త్వద్భక్తస్యనమోస్తుతే॥

తా॥ ఓ స్వామీ! వ్రతమునకు విఘ్నముకలిగించెడి కామము క్రోధము మొదలగు దుర్గుణములు నాకు కలుగ నీయకుము యిది మొదలు సంవత్సరము పూర్తి అగుపర్యంతము నీవునన్ను రక్షింపుము నీకునమస్కారము చేసెదను,

శ్లో॥ దేవంసంప్రార్థ్యకలశే పాత్రే వేణుమయేశుభే। సంస్థితస్య పవిత్రస్య కుర్యాత్ప్రార్థనమాదృతః । సంవత్సరకృతార్చాయాః పవిత్రీకరణాయభోః॥ విష్ణులోకాత్పవిత్రాద్య ఆగచ్ఛేహనమోస్తుతే॥

తా॥ యీ ప్రకారము దేవతను ప్రార్థించి వెదురుచే నిర్మింపబడిన శోభస్కరమగు పాత్రయందుంచబడిన పవిత్రము నిట్లుప్రార్థించవలెను, ఓ పవిత్రమా నేను సంవత్సరపర్యంతము చేసిన పూజను పవిత్రము చేయుటకొఱకు నిప్పుడు విష్ణులోకమునుండివచ్చితివి నీకునమస్కారము,

శ్లో॥ విష్ణుతేజోద్భవంరమ్యం సర్వపాపప్రణాశనం । సర్వకామప్రదం దేవ తవాంగేధారయామ్యహమ్॥

తా॥ ఓ స్వామీ! విష్ణు తేజస్సువలన కలిగినదియు మనోహర మయినదియు సమస్తపాపములను పోగొట్టునదియు సమస్తకోరికల నొసగునదియు యీ పవిత్రము నీశరీరమందుంచెదను,

శ్లో॥ ఆమంత్రితోసి దేవేశ పురాణపురుషోత్తమ । అతస్త్వాం పూజయిష్యామి సాన్నిధ్యంకురు తేనమః । నివేదయామ్యహం తుభ్యం ప్రాతరేతత్పవిత్రికమ్॥

తా॥ ఓ స్వామీ నారాయణమూర్తీ! నిన్నుపూజించుట కొఱకు ఆవాహన చేసితిని కావున నీకు నమస్కారము చేసెదను నాకు ప్రత్యక్షమగుము ప్రాతఃకాలంబున యీ పవిత్రికను నీకు నర్పణచేసెదను,

శ్లో॥ తతఃపుష్పాంజలిందత్వా రాత్రౌజాగరణంచరేత్ । ఏకాదశ్యామధివస్ద్వా దశ్యామర్చయేన్నమః॥

తా॥ అనంతరం పుష్పాంజలినిచ్చి యారాత్రి జాగరణ చేయవలయును ఇట్లు ఏకాదశినాడు ఆవాహనచేసి ద్వాదశినాడుదయంబున తిరిగి పూజింపవలెను,

శ్లో॥ గంధదూర్వాక్షతైర్యుక్తం సమాదాయపవిత్రకమ్। దేవదేవనమస్తుభ్యం గృహాణేదంపవిత్రకం ॥ పవిత్రీకరణార్థాయ వర్ష పూజాఫలాయచ॥

తా॥ గంధం గరికెలు అక్షతలు మొదలగు వానితో నలంకరింపబడిన పవిత్రమును పుచ్చుకొని ఓ స్వామీ! నన్ను పవిత్రమును చేయుటకును సంవత్సరపర్యంతము నే చేసిన పూజ సఫలమ గుటకును నీ కర్పణచేయు నటువంటి పవిత్రి మును గ్రహింపుము,

శ్లో॥ పవిత్రంమాంకురుష్వాద్య యన్మయామయాకృతంకృతం। శుద్ధోభవామ్యహం దేవ త్వత్ప్రసాత్సురేశ్వర ! మూలసంపుటితైర్మంత్రై రేతైర్దద్యాత్పవిత్రకమ్॥

తా॥ ఓ స్వామీ ! నేనుచేసిన పాపమును పోగొట్టి నన్ను పవిత్రునిగాచేయుము, ఓ దేవతా సార్వభౌమా ! నీయనుగ్రహము వలన పరిశుద్ధుడ నగుదును అని

ప్రార్థించి మూల బీజాక్షరములతో సంపుటి చేయబడిన మంత్రములతో పవిత్రమును స్వామికి నర్పణచేయవలెను,

శ్లో॥ మహానైవేద్యకం దత్వా నీరాజ్య ప్రార్థయేత్తతః।
మూలమంత్రేణజుహుయా ద్వహ్నౌసఘృతపాయసమ్॥

తా॥ మహానైవేద్యము నిరాజనము మొదలగునవి జరిపి పిమ్మట నగ్నిహోత్రమునందు మూల మంత్రముతో నెయ్యి పరమాన్నము మొదలగు వానిని హోమము చేయవలయును,

శ్లో॥ విసర్జయిత్వామంత్రేణ చానేన పవిత్రకం। సాంవత్సరీంశుభాంపూజాం సంపాద్యవిధివన్మమ॥ వ్రజేదానీంపవిత్రత్వం విష్ణులోకంవిసర్జితం।ఉత్తార్యబ్రాహ్మణేదద్యా త్తోయేవాథవిసర్జయేత్॥ ఏతత్తేకథితంవత్స పవిత్రారోపణంహరేః।ఇహలోకేసుఖంభుక్త్వా అంతేవైకుంఠమాప్నుయాత్॥

తా॥ యీ మూలమంత్రంతో నీ పవిత్రమునకు నుద్వాసన చెప్పి ఓపవిత్రమా సంవత్సరపర్యంతం నే చేసినపూజను సఫలమగునట్లు చేసితివి నీవిప్పుడు విష్ణులోకమునకు వెళ్లుము అనిచెప్పి యా పవిత్రమును తీసి బ్రాహ్మణునికైనియ్యవలయును లేక యుదకంలోనైనా విడువ వలయును యీ విధముగ విష్ణుని గురించిన పవిత్రారోపణ వ్రతమును నీకు జెప్పితిని యీ వ్రతమును చేసివా రిహలోకమున సుఖములనొంది యనంతరం మోక్షమునొందుదురు అని సనత్కుమారమునీశ్వరునితో సాంబమూర్తి చెప్పెను,

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే
శ్రావణమాస మాహాత్మ్యే ఉభయైకాదశీవ్రతకథనం
ద్వాదశీ వ్రతకథనంనామ ఏకోనవింశో
ధ్యాయస్సమాప్తః.

అథ వింశోఽధ్యాయ ప్రారంభః.

ఈశ్వరఉవాచ॥ శ్లో॥ త్రయోదశీదినేకృత్యం కథయామితవా గ్రతః। అత్రానంగః పూజనీయో షోడశై రుపచారకైః॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓ సనత్కుమారా! త్రయోదశీదినమందు చేయుదగిన విధానమును చెప్పెదను వినుము ఈ త్రయోదశీవ్రతమునందు షోడశోపచారములచే మన్మథుని పూజింపవలయును.

శ్లో॥ అశోకైర్మాలతీపుష్పైః పద్మైర్దేవప్రియైస్తథా। కౌసుంభైర్బకులైః పుష్పైస్తథాన్యై రపిమాదకైః॥ రక్తాక్షతైః పీతగంధైర్ద్రవ్యైస్సౌగంధికైశ్శుభైః। పుష్టిజనకైర్ద్రవ్యైః రేతోవృద్ధికరైః వరైః॥

తా॥ అశోకపుష్పములు, మాలతీపుష్పములు, పద్మములు, దేవప్రియపుష్పములు, కుంకుమపువ్వులు పొగడపుష్పములు, మఱియు మత్తకలిగించెడు నితర పుష్పములు, యెఱ్ఱని యక్షతలు, పచ్చనిగంధములు, శోభస్కరమగు సుగంధద్రవ్యములు, బలకరమగు ద్రవ్యములు, రేతస్సును వృద్ధిచేసెడు నితర ద్రవ్యములు, మొదలగువానిచే మన్మథుని పూజించవలయును.

శ్లో॥ నైవేద్యమర్పయేచ్చైవ తాంబూలం ముఖరోచకమ్। తాంబూలేయోజయేద్ద్రవ్యం చిక్కణంక్రముకంశుభం॥ ఖాదిరంచూర్ణకంజాతీ త్వచంజాతీఫలంతథా। లవంగైలానారికేళ బీజస్యశకలం లఘు॥ స్వర్ణవర్ణాప్యాణిపాత్రాణి కర్పూరం కేసరంతథా। జాతానిమగధేదేశే నాగవల్లీదళానిచ॥ శ్వేతవర్ణానిపక్వాని జీర్ణానిచదృఢానిచ। రక్తయుక్తానిదేయాని ప్రీతయేశంబరద్విషః॥

తా॥ అనంతరము నైవేద్యము చేయవలయును పిమ్మట తాంబూలము నివ్వవలయును, తాంబూలములో నుంచు ద్రవ్యము లేవియనగా చికిని పోకచెక్కలు, కవిరియుండలు, జాజిపత్రి, జాజికాయలు, లవంగములు, ఏలకులు, యెండినకొబ్బరి యొక్క చిన్న చిన్న ముక్కలు. పచ్చకర్పూరము కుంకుమపువ్వు, మగధ దేశమందు పుట్టినటువంటివియు బంగారువంటి వర్ణముకలవిగాని, తెల్లనివర్ణముకలవిగాని, యెఱ్ఱగా నుండునవి గాని, మృదువయినవియు దృఢమగు తమలపాకులతో కూడ తాంబూలమును ముఖమునందు సువాసన కలుగనియ్యవలయును.

శ్లో॥ మాక్షికమలసారేణ నిర్మితాభిశ్చవర్తిభిః । నీరాజయేచ్చిత్రభవం పుష్పాంజలిముదార్పయేత్॥

తా॥ మైనముతో నిర్మింపబడిన వత్తులతో మన్మథునకు దీపమునిచ్చి పిమ్మట పుష్పాంజలులను సమర్పింపవలయును.

శ్లో॥ ప్రార్థయేన్నామభిస్తస్య తానితేకథయామ్యహం। సర్వోపమానసౌందర్యః ప్రద్యుమ్నాఖ్యోహరేస్సుతః॥

తా॥ ఆమన్మథుని నామములను స్మరించుచు ప్రార్థన చేయవలయును కావున ఆమన్మథుని నామములను నీకు చెప్పెదను సమస్తమైనవారికంటె నధికమగు సౌందర్యము కలవాడును విష్ణుమూర్తికి కుమారుడును ప్రద్యుమ్నుడను పేరుగల మన్మథుడు నన్నురక్షించుగాక,

శ్లో॥ మీనకేతనకందర్పకానంగామన్మథస్తథా । మారఃకామాత్మసంభూతో ఝషకేతుర్మనోభవః॥

తా॥ మీనకేతన, కందర్ప, అనంగ, మన్మథ, మార, కామ, ఆత్మసంభూత, ఝషకేతు, మనోభవ, అను నామములచే జెప్పబడు మన్మథుడు నన్నురక్షించుగాక.

శ్లో॥ రతిపీనఘనోత్తుంగస్తనయోఃపత్రవల్లికా । యస్యవక్షసికస్తూర్యా శోభతేపరిరంభణాత్॥

తా॥ రతీదేవి నాలింగనము చేసికొనుటవలన యామెయొన్నతమగు కుచము అందు కస్తూరిచే నలంకరింపబడిన మకరికాపత్రరచనలు మన్మథుని వక్షస్థలంబునందు చిహ్నితములైనవి అట్టిమనోహరుడగు నన్నురక్షించుచుండుగాక.

శ్లో॥ పుష్పధన్వన్‌శంబరారే కుసుమేషోరతేఃపతే। మకరధ్వజపంచేషో మదనస్మరసుందర॥

తా॥ పుష్పములు ధనస్సుగాగలవాడును, శంబరాసురునకుశత్రువును, పుష్పములు బాణములుగా గలవాడును, రతీదేవికి పెనిమిటియు, మకరము ధ్వజముగా గలవాడును, అయిదుపుష్పములు బాణములుగా గలవాడును, సుందరుడునగు మన్మథుడు నన్నురక్షింపుచుండుగాక.

శ్లో॥ దేవానాంకార్యసిద్ధ్యర్థం శివతీక్ష్ణహుతాశన । వరోపకారసీమానం ధ్వనయన్స్వేనకర్మణా॥

తా॥ దేవతల యొక్క కార్యమును సాధించుటకు నీవు సాంబమూర్తి యొక్క తపోవిఘ్నము చేయగా నిన్ను తృతీయ నేత్రాగ్నిచే భస్మము చేసెను కావున నీవు చేయునట్టి కృత్యములన్నియు పరోపకారము కే చెప్పుచున్నవి.

శ్లో॥ నిఖి తమాత్రంవిజయే వసంతేస్తుసహాయతా। త్వన్మనో రంజనే శక్ర స్తిష్ఠత్యేవ దివానిశి॥

తా॥ నీకు యుద్ధమునందు వసంతుడు సహాయుడను మాటమాత్రము మే గాని నీవు స్వయముగానే జయింపగలవాడవు నీమనస్సును సంతోష పెట్టుట యందు దేవేంద్రుడు రాత్రింబగలును ప్రయత్నము చేయుచుండును,

శ్లో॥ స్వపదభ్రంశనేతాపిన్త్వ తపస్విభ్యోబిభేతిసః। త్వదన్యశ్శంభునాకోన్యో విరుధ్యేద్దృఢమానసః ॥

తా॥ ఎండ కలనగా ఎవరైనను కఠినమగు తపస్సుచేయుగా తనయింద్రపదవిని కోరుదురనే భయముచే వారి తపోవిఘ్నము చేయుటకు నెల్లప్పుడు నీ సహాయమును కోరుచుండును నీకంటె నితరమగు మతిరొకడు ధైర్యముకలవాడయి యొకడు సాంబమూర్తితో విరోధము పెట్టుకోగలవాడగును,

శ్లో॥ పరబ్రహ్మానందసమానంద ద స్త్వదృతే త్రకః। మహామోహస్యసైన్యేషు త్వాదృశః కో స్తివీర్యవాన్॥

తా॥ బ్రహ్మానందముతో సమానమగు ఆనందమును కలిగించుట యందు నీకంటె నితరుడొకడునులేడు ప్రపంచమును మోహింప చేయునట్టి సేనలలో నీతో సమానమగు పరాక్రమము కలవాడులేడు,

శ్లో॥ అనిరుద్ధపితా కృష్ణాత్మజో యశ్చసురప్రభుః। మలయాచలసంభూత చందనాగురువాసితః॥

తా॥ అని రుద్ధునకు తండ్రియు కృష్ణమూర్తి కుమారుడును దేవతలకు ప్రభువును మలయ పర్వతమువలన పుట్టినమంచిగంధము అగరు మొదలగు వానిచే పరిమళించువాడవునై యుంటివి.

శ్లో॥ దక్షిదిజ్మాతరిశ్వా సహాయ స్తేజగజ్జయే। శరత్సుధాంశుమిత్ర జగత్సర్జనకారణ॥

తా॥ శరత్కాల చంద్రుడు సహాయముగాకలవాడును ప్రపంచోత్పత్తికి కారణుడునగు ఓమన్మధుడా! ప్రపంచమును జయించుటయందు మలయ మారుతము నీకుసహాయము,

శ్లో॥ నాథత్వదస్త్రం పరమమమోఘమతిదూరగమ్ । మర్మచ్ఛిదామకరుణం రహితంప్రతికారతః॥ సుకుమారం శ్రవణమపి నిస్సీమక్షోభకారణమ్। స్వతుల్యస్యపదార్థస్య దర్శనాదపిసాధకమ్॥

తా॥ ఓ స్వామీ! నీయొక్క బాణము మిక్కిలి గొప్పదియు వ్యర్థము కానిదియు మిక్కిలి దూరప్రదేశమునకైనను వెళ్లునదియు నెంత మాత్రమును దయ లేకుండా మర్మములను నొప్పించునదియు నెచ్చటను అడ్డు లేనిదియు మృదువైనను తన పేరును వినినంత మాత్రముననే యమితమగు మనోవ్యాధిని కలిగించునదియు తనకు సమానమగు పదార్థమును చూచినంత మాత్రముననే పొందుటకు సాధనమయి యుండును,

శ్లో॥ ప్రవృత్తిముఖ్యాలంకార స్సహాయేనజగజ్జయే। సర్వేశ్రేష్ఠాస్త్వయాదేవా ఉపహాస్యాఃకృతావిభో॥

తా॥ ప్రపంచమును జయించుటకు మనుష్యుల యొక్క అలంకారమే నీకు ముఖ్యమగు సాధనము ఓ ప్రభువా! గొప్పవారగు సమస్తమైన దేవతలను నీవు పరిహసించుచున్నావు-

శ్లో॥ బ్రహ్మైకన్యాలంపటోభూ ద్బృందాసక్తోహరిస్స్మరైః । పరదారకళంకేన అస్పృష్టవ్యశ్శివోయతః॥ స్వశక్త్యామేవనిరతోబహుకాలంవ్యవాయవాన్। దుష్కర్మనిరతశ్చేంద్రో గౌతమస్యవధూంప్రతి। ద్విజరాజోగురోర్భార్యాం బలాదేవాపహారవాన్ । విశ్వామిత్రస్తపోభ్రష్టః కింకింనాకారిభూయసః॥

తా॥ నీకు అందరును లోబడిరి అదియేవిధముగా ననగా బ్రహ్మదేవుడు తన కూతురియందు వాంఛగలవాడాయెను, విష్ణుమూర్తి బృందయను స్త్రీయందా సక్తిగలవాడాయెను, సాంబమూర్తి పరభార్యారతుడగుట వలననే అయనను స్పృశింపగూడదనిరి, మఱియు తనశక్తియందే బహుకాలము సంభోగము చేసెను, దేవేంద్రుఁడు దుష్టప్రవర్తనకలవాడయి గౌతమమునీశ్వరుని భార్యతో సంభోగించెను, ద్విజులకురాజు అని చెప్పబడుచుండెడి చంద్రుడును తనగురువగు బృహస్పతియొక్క భార్యను బలాత్కారముగానే తీసుకొని వెళ్లెను, విశ్వామిత్రమునియు అనేకపర్యాయములు తపోభ్రష్టుడై యెట్టిదుష్కృత్యములుచేయలేదు-

శ్లో॥ ఉక్తాః ప్రాధాన్యత స్తేతే కిః బహూక్తేనమానద। విరలా స్సంతిలోకేస్మిన్ బ్రహ్మజ్ఞావశవర్తినః॥

తా॥ ఓ మన్మథుడా! యీ మొదలగు వారిని కొందరిని ముఖ్యమగు వారిని చెప్పితిని, విశేషముగా చెప్పవలయునని యవసరమేలేదు కావున నీవు బాణములకు లోబడక జితేంద్రియులగువారు కొంచెముగానే యుందురు.

శ్లో॥ తస్మాత్ప్రసీద భగవాన్ కృత మాపూజ మానయా। పూజితశ్శ్రావణే శుక్ల త్రయోదశ్యాం మనోభవః॥ ప్రవృత్తిలం పటుస్వాతి వీర్యంపుష్టిం దదాత్యసౌ। నివృత్తిమార్గనియత స్స్వవికారం హరత్యపి॥

తా॥ ఓ స్వామీ! అందువలన నేజేసిన యీపూజచే నీవు నన్ను అనుగ్రహింపుము శ్రావణశుక్లత్రయోదశియందు మన్మథుని పూజించినయెడల ప్రవృత్తిమార్గమునందు కోరికగలవానికి వీర్యమును బలమునిచ్చుచున్నాడు, అపేక్షారహితునకు వికారములను పోగొట్టుచున్నాడు.

శ్లో॥ సకామస్య స్త్రియోరమ్యా పీనోత్తుంగపయోధరాః। శరత్పూర్ణసుధారశ్మి వదనాః కమలేక్షణాః॥ లంబాతినీలకుటిల స్నిగ్ధకేశ్య స్సునాసికాః। రంభోర్వ్యాగుప్తగుల్ఫాశ్చ గతినిర్జితకుంజరాః॥ కామాగారాజితాశ్వత్థ పలాశా అతిశోభనాః। బృహచ్ఛ్రోణ్యః కంబుకంఠ్యో బృహజ్జఘనశోభితాః॥ బింబోష్ఠ్యః సింహకట్యశ్చ నానాలంకారభూషితాః। మనోరమా దదాత్యేష స్సంతుష్టశ్శ్రావణేర్చయా॥

తా॥ కోరికలు గలవాడై మన్మథుని శ్రావణమాసములో పూజించినయెడల మన్మథుడు సంతోషించినవాడై యున్నతమగు కుచములు కలవారును, శరత్కాలమునందు సంపూర్ణుడగు చంద్రుని వంటి ముఖము గలవారును, పద్మమువంటి నేత్రములు కలవారును, పొడవైన మృదువగు నల్లని వెంట్రుకలు ముంగురులు కలవారును, చక్కని ముక్కు కలవారును, అరటి స్తంభములవంటి తొడలు కలవారును, రమ్యమగు పిక్కలు కలవారును, ఏనుగు నడకలను మించిన నడక గలవారును, రమ్యములగు రావియాకులవంటి యోనులు కలవారును, పెద్దవియగు పిరుదులు కలవారును శంఖమువంటి కంఠము కలవారును, చక్కని జంఘలచే ప్రకాశించువారును, దొండపండువంటి అధరోష్ఠము కలవారును, సింహనడుమువంటి నడుముకలవారును, అనేకమగు అలంకారములచే ప్రకాశించువారును, మనోహరులగు స్త్రీలను భార్యలనుగా సమకూర్చును.

శ్లో ॥ శుక్లపక్షేత్రయోదశ్యాం దదాతిచసుతాన్ బహూన్। చిరాయుషోగుణాఢ్యాంశ్చ సుఖరూపాన్ సుసంతతీన్॥

తా ॥ మరియు శుక్ల పక్ష త్రయోదశియందు పూజించినయెడల చిరకాలం జీవించువారును, మంచిగుణములు కలవారును, సుందర రూపులును, యోగ్యులునగు అనేక పుత్రుల నొసగువాడగును.

శ్లో ॥ కర్తవ్యంయత్త్రయోదశ్యా మేతత్తేకథితంశుభం। అతః పరంచతుర్దశ్యాం కర్తవ్యంశృణుమానద॥

తా॥ ఓ మన్మథుడా! త్రయోదశియందు చేయతగినదియు శుభప్రదమగు కృత్యము చెప్పితిని, యికముందు చతుర్దశియందు జేయతగిన కృత్యమును చెప్పెదను.

శ్లో॥ అష్టమ్యాంకథితం దేవ్యాః పవిత్రారోపణంతవ। తత్రచే న్నకృతంతర్హి చతుర్దశ్యాంతుకారయేత్॥

తా॥ ఓ మునీశ్వరుడా! అష్టమియందు దేవిని గురించి పవిత్రారోపణవ్రతమును చెప్పితిని అప్పుడు ఆవ్రతమును చేయకుండి నట్లయిన యెడల చతుర్దశియందు చేయవలయును.

శ్లో ॥ పవిత్రంతుతత్రేత్రస్య చతుర్దశ్యాంసమర్పయేత్। పవిత్రసాధనంసర్వం దేవీవిష్ణుపవిత్రవత్॥

తా ॥ చతుర్దశియందు చేసినప్పుడు సాంబమూర్తికి పవిత్రము సర్పించవలయును పవిత్రవిధాన మంతయు దేవిని గురించియు విష్ణుని గురించియు చెప్పిన విధముగానే జరుపవలయును-

శ్లో॥ ఊహఃపరంప్రకర్తవ్యః ప్రాధాన్యాదిషునామసు। శైవాగమేషుయత్ప్రోక్తం జాబాలాదిషుయత్పరం॥

తా॥ ప్రాధాన్యాదులయందు చెప్పతగిన నామముల విషయమై శైవశాస్త్రములయందు జాబాలాదులచే జెప్పబడిన గ్రంథములందునున్న రీతిగానుమరియు వాటికి ననుసరణగాతనమగలిగిన యూహప్రకారముగాను కల్పనచేసిచెప్పవలెను-

శ్లో॥ వికల్పాత్కశ్చిదత్రహ విశేషస్తంవదామితే। ఏకాదశాథవానూత్రైత్రింశతాచాష్టయుక్తయా॥ పంచాశతావా కర్తవ్యం తుల్యగ్రంథ్యంతరాలకం। ద్వాదశాంగుళమానాని తథాచాష్టాంగుళా

నిచ॥ లింగవిస్తారమానాని చతురంగుళికానివా। అర్చయేచ్ఛివతుష్ట్యర్థం విధిఃపూర్వోక్తవేవహి॥

తా॥ యిక్కడ కొంచెము విశేషముకలదు దానిని చెప్పెదను వినుము పదకొండు పోగులుగాని ముప్పది యెనిమిది పోగులుగాని యేబది పోగులుగాని పవిత్రమునకు పోయవలయును. ముడులు సమాన యెడము కలుగునట్లుగానే ముడివేయవలయును పండ్రెండు అంగుళములు గాని యెనిమిది అంగుళములు గాని నాలుగంగుళములుగాని పొడవుయుండునట్టి లింగమును పూజింపవలయును శివుని సంతోషము కొఱకు పూజావిధియంతయు పూర్వము చెప్పబడిన రీతిగానే చేయవలయును -

శ్లో॥ ఫలాదిపూర్వమేవోక్తమంతేకైలాసమాప్నుయాత్। ఏతత్తేకథితంవత్స కిమన్యచ్ఛ్రోతుమిచ్ఛసి॥

తా॥ ఓ చిన్నవాడా! దీనికి కలుగు ఫలమంతయు పూర్వము చెప్పబడినవిధముగానే కలుగును కాబట్టి యిదియంతయు నీకు చెప్పితిని మఱియు నేదియైనను వినుటకు కోరిక కలిగిన యెడల దాని నడుగుము చెప్పెదను అని సాంబమూర్తి సనత్కుమారునితో చెప్పెను-

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాసమాహాత్మ్యే ఈశ్వర

సనత్కుమారసంవాదే త్రయోదశీవ్రత చతుర్దశీ

వ్రత కథనంనామ వింశోధ్యాయః

స్స మా ప్తః.

ఏకవింశోఽధ్యాయః ప్రారంభః.

సనత్కుమారఉవాచ॥ శ్లో॥ పౌర్ణమాస్యా విధింబ్రూహి కృపాంకృత్వాదయానిధే। మాహాత్మ్యంశ్రుణ్వతాంస్వామిన్ శ్రవణేచ్ఛాప్రవర్ధతే॥

తా ॥ దయ ముగు రీశ్వర ఓసాంబమూర్తీ, శ్రావణశుద్ధ పౌర్ణమియందు చేయతగిన కృత్యమును నాయందు దయగలవాడవై చెప్పుము నాకు వినవలయునని ఆసక్తి కలిగియున్నదని సనత్కుమారుడు సాంబమూర్తినడిగెను-

ఈశ్వర ఉవాచ ॥ శ్లో॥ ఉత్సర్జనముపాకర్మ అధ్యాయానాం భవేదిహ । పౌషపూర్ణా మాఘపూర్ణా అథవోత్సర్జనే తిథిః ॥

తా ॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, అభ్యసించిన వేదములకును ఉపాకర్మయు ఉత్సర్జనయు చెప్పబడెను ఈ పుష్యపౌర్ణమి గాని మాఘపౌర్ణమి గాని ఉత్సర్జన కాలము చెప్పబడెను కావున అట్టి తిథియందయినను చేయవలెను

శ్లో॥ పౌషస్యప్రతిపద్వాపి మాఘమాసస్యవాభవేత్ । యుక్తం వా రోహిణీసంజ్ఞ ముత్సర్జనకృతా భవేత్ ॥

తా॥ లేక పుష్యమాస పాడ్యమిగాని మాఘమాస పాడ్యమిగాని చెప్పబడిన తిథియై యుండెను లేక రోహిణీ నక్షత్రయుక్త తిథియందైనను చేయవలెను-

శ్లో॥ అథవాన్యేషు కాలేషు స్వస్వశాఖానుసారతః । సహప్రయోగోయుక్తస్స్యా దుత్సర్గప్రకృతిద్వయే ॥

తా॥ లేక వారివారి శాఖల ననుసరించిన కులాచార ప్రకారముగా ఉపాకర్మయును ఉత్సర్జనయును ఒక్కసారి గానే చేయుట యాచారము గూడ కలిగి యుండి యున్నది-

శ్లో॥ అతోనభః పౌర్ణమాస్యా ముత్సర్జన మిహోచ్యతే । ఉపాకర్మణిచైవంస్యా చ్ఛ్రవణర్క్షంతుబహ్వృచామ్ ॥

తా॥ అందువలన ఈ శ్రావణమాస పౌర్ణమియందే ఉపాకర్మయును ఉత్సర్జనయును చెప్పబడెను వాజసనేయిశాఖ ననుసరించిన వారికి ఉపాకర్మనుగురించి శ్రవణ నక్షత్రము చెప్పబడెను-

శ్లో॥ చతుర్దశ్యాంపౌర్ణమాస్యాం ప్రతిపద్దివసేపివా । యత్రవా శ్రవణర్క్షంస్యా ద్బహ్వృచానాంతుతద్దినే ॥

తా॥ శ్రావణమాసములో చతుర్దశి పౌర్ణమి పాడ్యమి ఈ మూడు తిథులలో శ్రవణ నక్షత్రయుక్త తిథియందు వాజసనేయి శాఖీయులు ఉపాకర్మ చేయుదురు-

శ్లో॥ యజుషాంపౌర్ణమాస్యాంస్యాత్సామగానాంతుహస్తభే। శుక్రగుర్వోరస్తమయే ఉపాకర్మచరేత్సుఖం॥ ఆరంభఃప్రథమోనస్యాదితిశాస్త్రవిదాంమతమ్। గ్రహసంక్రాంతమప్యేతు కాలేకాలాంతరేభవేత్॥

తా॥ యజుశ్శాఖీయులు శ్రావణపౌర్ణమి యందు చేయుదురు సామవేదావలంబులు శ్రావణమాసములో హస్తానక్షత్రముతో గూడిన తిథియందు చేయుదురు- గురుశుక్ర మౌఢ్యములయందును చేయుదురు- మొదటగా నుపాకర్మ మౌఢ్యములలో చేయ గూడదని శాస్త్రవేత్తల యభిప్రాయము మఱియు పౌర్ణమి గ్రహణము సంక్రాంతి మొదలగు వానిచే దోషముగలదగునేని యీ దినము విడిచి మఱియొక కాలమునందు చేయవలెను-

శ్లో॥ పంచమ్యాం హస్తయుక్తాయాం పూర్ణాయాంవానభస్యకే। స్వస్వగృహ్యానుసారేణ ఉత్సర్జనముపాకృతిః॥

తా॥ శ్రావణమాసములో హస్తానక్షత్రయుక్త పంచమియందుగాని పౌర్ణమియందు గాని తమ తమ శాఖల ననుసరించి యుపాకర్మయు ఉత్సర్జనయు చేయవలయును-

శ్లో॥ మలమాసేతుసంప్రాప్తే శుద్ధమాసితుసాభవేత్। నిత్యం కర్మద్వయంచేదం ప్రత్యబ్దంనియమాచ్చరేత్॥

తా॥ శ్రావణమాసము అధికమాసము వచ్చెనేని శుద్ధశ్రావణ మాసములోనే ఉపాకర్మ చేయవలయును, ఉపాకర్మయు ఉత్సర్జనయు ననెడు రెండుకర్మలును ప్రతిసంవత్సరమును ముఖ్యముగా చేయతగినవి-

శ్లో॥ ఉపాకర్మసమాప్తౌతు సంస్థితేషుద్విజాతిషు। అర్పణీయస్స్త్ర చాదీపో రోపి ద్విభస్త్రసంసది॥

తా॥ ఉపాకర్మను పూర్తిచేసి బ్రాహ్మణులు కూర్చుండి యుండగా నప్పుడా సభయందు స్త్రీలు దీపదానం చేయవలెను-

శ్లో॥ ఆచార్యఃప్రతిగృహ్ణాతి దీపందద్యాద్ద్విజాతయే। సౌవర్ణేరాజతేవాపి పాత్రేతామ్రమయేపివా॥ ప్రస్థమాత్రంతు గోధూమాన్ దీపంతత్పిష్టసంభవమ్। దీపపాత్రంసంవిధాయ జ్వాలయేత్తత్రదీపకమ్॥

తా॥ బంగారము వెండి రాగి మొదలగు వానిచే నిర్మింపబడిన పళ్లెములో పోసి గోధుమలనుంచి దానిపైని గోధుమపిండితో చేయబడిన ప్రమిదెయందుదీపము వెలిగించి యాగోధుమలపైనుంచి దీపముతోగూడ యీ పళ్లెమును ఆచార్యుడు గ్రహించుగాకయని చెప్పి బ్రాహ్మణునకు దానమియ్యవలెను.

శ్లో॥ ఆజ్యేనవాథతైలేన వర్తిత్రయసమన్వితమ్ । సదక్షిణం సతాంబూలం బ్రాహ్మణాయనివేదయేత్॥

తా॥ నెయ్యిగాని నూనెగాని యుంచి మూడు వత్తులుగల దీపమును వెలిగించి దక్షిణ తాంబూలములతో గూడ ఆ దీపమును బ్రాహ్మణునకు దానమియ్యవలయును-

శ్లో॥ దీపంసంపూజ్యవిప్రంచ మంత్రమేతముదీరయేత్ । సదక్షిణసతాంబూల స్సభాదీపోయముత్తమః॥ అర్పితో దేవదేవస్య మమ సంతుమనోరథాః। సభాదీపప్రదానేన పుత్రపౌత్రాదికంకులమ్॥ సర్వం హ్యుజ్జ్వలతాంయాతి వర్ధతేయశసాసహ। స్వరంగనాభిస్సదృశొంరూపంజన్మాంతరేలభేత్॥ సౌభాగ్యంచైవలభతే భర్తుఃప్రియతరాభవేత్। ఏవంకృత్వాపంచవర్షాణాం తతఉద్యాపనంచరేత్॥

తా॥ దీపమును వెలిగించి యాదీపమును బ్రాహ్మణుని పూజించి యిట్లుచెప్పవలయును, దక్షిణతాంబూలముల సహితముగా శ్రేష్ఠంబగు ఈదీపమును భగవత్స్వరూపుండగు బ్రాహ్మణునకు యిచ్చుచున్నాను నాకోరికలన్నియు సఫలములగుగాకయని చెప్పి దీపదానము చేయవలయును- యిట్లు సభాదీపదానము చేయుట వలన పుత్రులు పౌత్రులు మొదలగు వానితోగూడిన వారలై వారివంశమంతయు కీర్తిచేతను సమస్త సద్గుణములచేతను ప్రకాశించునట్టిదగును - ఆస్త్రీలకు మఱియొక జన్మంబున దేవతా స్త్రీలతో సమానమగు సౌందర్యము కలుగును చిరకాలముసువాసినీత్వము పెనిమిటికి ప్రేమతోగూడిన ప్రియురాలుగా నుండును యిట్లు అయిదు సంవత్సరము లీప్రకారముగా చేసి పిమ్మట నుద్యాపనము చేయవలెను-

శ్లో॥ విప్రాయదక్షిణాందద్యా ద్యథాశక్త్యాచభక్తితః । సభాదీపస్యమాహాత్మ్య మేతత్తేకథితంశుభమ్॥

తా॥ భక్తికలదియగుచు బ్రాహ్మణునకు తనశక్తి కొలదియు దక్షిణనియ్యవలయును ఓ మునీశ్వరుఁడా! ఇట్టి ఫలము నొసగునది కాఁబట్టి శ్రేయస్కరమగు దీని మహిమనంతయు జెప్పితిని-

శ్లో॥ శ్రావణాకర్మసంస్థాచ తస్యామేవనిశిస్మృతా ఉత్త రంసర్పబలి స్తత్రై చవిధీయతే॥

తా॥ శ్రవణా నక్షత్రము నందాచరించిన కర్మయు నా రాత్రియే చేయవలయును పిమ్మట నచ్చటనె సర్పబలియు జరుపవలెను-

శ్లో॥ ఇదంసంస్థాద్వయంకుర్యా త్స్వస్వగృహ్యానుపేక్ష్యచ । హయగ్రీవస్యావతార స్తస్యామేవతథాస్మృతః॥

తా॥ యీ చెప్పబడిన రెండుకర్మలయొక్క విధానము వారివారి సూత్రము ననుసరించి చేసికొనవలయును ఆతిథియందే హయగ్రీవావతారమనియు జెప్పబడెను-

శ్లో॥ హయగ్రీవజయంత్యాస్తు అత్రైవ మహోత్సవః॥ ఉపాసనావతాంతస్య నిత్యంసుపరికీర్తితః॥

తా॥ యీ దినమందు హయగ్రీవావతారము కలుగుటవలననె విశేషమహోత్సవము జరుగుచుండును ఈ యుత్సవము హయగ్రీవమంత్రోపాసన కలవారు ముఖ్యముగా చేయుదురు-

శ్లో॥ శ్రావణ్యాంశ్రవణెపూర్వం జాతోహయశిరాహరిః। జగా మసామవేదంతు సర్వకిల్బిషనాశనమ్॥

తా॥ శ్రావణమాసములో శ్రవణానక్షత్రము ప్రవేశించగానే విష్ణుమూర్తి హయగ్రీవుడనే పేరుగలవాడై యుద్భవించి సమస్తపాపములను పోగొట్టునట్టిసామ వేదమును గ్రహించెను-

శ్లో॥ సింధూనదీవితస్తాయాం ప్రవృత్త స్తత్రిసంగమే। శ్రవణర్క్షేతత స్తత్ర స్నానంసర్వార్థసిద్ధిదమ్ ॥

తా॥ సింధూనది సముద్రము సంగమగు చోట హయగ్రీవావతారము కలిగినది కావున శ్రవణా నక్షత్రము వచ్చినప్పుడు ఆతీరంబున స్నానము చేసిన యెడల సమస్త కోరికలు ఫలించును-

శ్లో॥ తత్రసంపూజయేద్విష్ణుం శంఖచక్రగదాధరమ్ । శ్రోతవ్యాన్యథసామాని పూజ్యావిప్రాశ్చసర్వథా॥

తా॥ అక్కడను శంఖము చక్రము గద మొదలగు నాయుధములతో గూడిన విష్ణుమూర్తిని పూజింపవలయును సామవేదమును వినవలయును సమస్త విధముల చేతను బ్రాహ్మణులను పూజింపవలెను-

శ్లో॥ క్రీడితవ్యంచభోక్తవ్యం తత్రైవస్వజనైస్సహ। జలక్రీడా చకర్తవ్యా నారీభిర్భర్తృలబ్ధయే॥

తా॥ అక్కడనే తమబంధువులతో కూడ హయగ్రీవ సంబంధమగు నాటపాట లను జరిపి భుజింపవలయును తిరిగి జన్మమునందు యోగ్యమగు పెనిమిటిని పొంద గలందులకు స్త్రీలు జలక్రీడలు కూడ జరుపవలయును,

శ్లో॥ స్వస్వదేశేస్వస్వగృహే అపికుర్యాన్మహోత్సవమ్। పూజయేచ్చహయగ్రీవం జపేన్మంత్రంచతంశృణు॥

తా॥ మఱియు తమ తమ దేశమునందును తమ తమ గృహముల యందును హయగ్రీవుని పూజించి విశేష మహోత్సవమును గూడ జరుప వలయును, మఱియు మఱియు హయగ్రీవ మంత్రమును గూడ జపింపవలయును కాబట్టి దానిని చెప్పె దను వినుము-

శ్లో॥ ప్రణవాదిర్నమశ్శబ్దస్తతోభగవతేఇతి। ధర్మాయచతుర్థ్యంతం యోజ్యచాత్మవిశోధనమ్॥ పునరంతేనమశ్శబ్దో మంత్రశ్చాష్టాదశాక్షరః। సర్వసిద్ధికరశ్చాయం మంత్రప్రయోగైకసాధకః॥ పురశ్చరణమేతస్య అక్షరాణాంతుసంఖ్యయా।లక్షంవాధసహస్రంవా కలౌతుస్యాచ్చతుర్గుణం॥

తా॥ మొదటగా ప్రణవమును పిమ్మట నమశ్శబ్దము తర్వాత భగవతేధర్మాయ శ్రీహయగ్రీవాయ అనియు చివరను తిరిగి నమశ్శబ్దమును చేర్చవలయును ఇట్లు చేర్చగా (ఓం నమో భగవతే ధర్మాయ శ్రీహయగ్రీవాయ నమః) అను నటువంటి అష్టాదశాక్షరములు గల మంత్ర మేర్పడును ఈ మంత్రము సమస్త కార్య సిద్ధులను చేయును షట్ పదమును చేర్చినయెడల ప్రయోగములయందు నుపయోగింపబడును, యీ మంత్రమును అక్షరలక్షగాని యెన్నియక్షరములు కలవో అన్ని వేలుగాని పురశ్చరణను చేసిన యెడల యీకలియుగములో నాలుగురెట్లు ఫలము కలుగును.

శ్లో॥ ఏవంకృతేహయగ్రీవ స్తుష్టస్సర్వాన్కామాన్దోభవేత్। ఏతస్యామేవపూర్ణిమాయాం రక్షాబంధనమిష్యతే॥

తా॥ యీ ప్రకారము చేసినయెడల హయగ్రీవుడు సంతోషించినవాడై మంచి కోరికల నన్నియు ఫలింప చేయును యీ పౌర్ణమియందునే రక్షాబంధన మను నట్టిదియు జెప్పబడెను-

శ్లో॥ సర్వరోగోపశమనం సర్వాశుభవినాశనమ్ । శ్రూయతాం మునిశార్దూల ఇతిహాసం పురాతనమ్॥

తా॥ ఈ రక్షాబంధన మనునట్టి కర్మ సమస్తరోగములను సమస్తఅశుభములను నివారణ చేయును కావున యో మునీశ్వరుడా! దీనినిగురించి యొక యితిహాసము కలదు దానిని చెప్పెదను వినుము.

శ్లో॥ ఇంద్రాణ్యాయత్కృతంపూర్వ మింద్రస్య జయసిద్ధయే। దేవాసురమభూద్యుద్ధం పురాద్వాదశవార్షికమ్॥

తా॥ అది యింద్రుని జయము నిమిత్తమై శచీదేవి రక్షాబంధనము చేసినది అది యేవిధముగాననగా పూర్వము దేవతలకును రాక్షసులకును పండ్రెండుసంవత్సరములు యుద్ధము జరిగెను.

శ్లో॥ శక్రందృష్ట్వా తదాశ్రాంతం దేవీప్రాహ సురేశ్వరమ్। అద్యభూతదినం దేవ ప్రాతస్సర్వంభవిష్యతి ॥ అహంరక్షాంవిధాస్యామి తేనాజేయోభవిష్యసి। ఇత్యుక్త్వాపౌర్ణమాస్యాంసా పౌలోమీకృతమంగళా ॥ బబంధదక్షిణేపాణౌ రక్షాంమోదప్రదాంతతః । బద్ధరక్షస్తతశ్శక్రః కృతస్వస్త్యయనోద్విజైః ॥ మద్రివదానవానీకం క్షణాజ్జిగ్యేప్రతాపవాన్। వాసవోవిజయీభూతః పునరేవజగత్త్రయే॥

తా॥ అప్పుడు దేవేంద్రుడు అలసియుండగా వానిభార్య శచీదేవి పెనిమిటిని జూచి యిట్లు పలుకుచున్నది, ఓ నాథా యీదినము భూతముల సంబంధమగు దినము, యీదినమున ఆగినయెడల రేపు ఉదయమున అంతయు నీకుజయముకలుగును నేను నీకు రక్షాబంధనమును చేసెదను అందువలన నీవు యితరులచే జయింప బడవు, అని చెప్పి శచీదేవి పౌర్ణమియందు దేవేంద్రునికి మంగళకృత్యములనుచేసి సంతోషమును కలిగించు నట్టి కంకణమును కుడిచేతికి కట్టెను యిట్లు దేవేంద్రుడు కంకణమును కట్టుకొని బ్రాహ్మణులవలన దీవనలనొంది ప్రతాపము కలవాడై తిరిగిరాక్షసులవద్దకు వెళ్లి వారితో యుద్ధముచేయగా ఒకక్షణములోనే వారినోడించి మూడు లోకములను జయించినవాడాయెను.

శ్లో॥ ఏవప్రభావోరక్షయాః కథితస్తేమునీశ్వర । జయదస్సుఖదశ్చైవ పుత్రారోగ్యధనప్రదః॥

తా॥ ఓ మునీశ్వరుడా! శ్రావణ రక్షాబంధనము ఇటువంటి సామర్థ్యము కలదియైనను మఱియు జయమును సుఖమును పుత్రులను ఆరోగ్యమును ధనమును కలుగఁ జేయును.

సనత్కుమారఉవాచ॥ శ్లో॥ క్రియతే కేనవిధినా రక్షాబంధస్సురోత్తమ। కస్యాంతిథౌ కదా దేవ ఏతన్మే నక్తుమర్హసి॥

తా॥ ఓ స్వామీ ఏతిథియందు ఏకాలంబున ఏవిధిగా రక్షాబంధనము చేయవలయునో దానిని చెప్పుము.

శ్లో॥ యథాయథాహిభగవ న్విచిత్రాణిప్రభాషసే। తథాతథా నమేతృప్తి ర్బహ్వర్థాశ్శృణ్వతఃకథాః॥

తా॥ ఓ భగవంతుడా! అనేక అర్థములుకలవియు ఆశ్చర్య కరములగు కథలను నీవు చెప్పుచుండగా వానిని వినుట వలన నాకు యెంత వరకును తృప్తి గలుగుటలేదని సనత్కుమారుడు చెప్పెను.

ఈశ్వరః ॥ శ్లో॥ సంప్రాప్తే శ్రావణేమాసి పౌర్ణమాస్యాం దినోదయే। స్నానంకుర్వీతమతిమా న్స్మృతిశ్రుతివిధానతః॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు ఓ మునీశ్వరా! శ్రావణ మాసములో పౌర్ణమి నాడుదయంబున లేచి శ్రుతిస్మృతుల ననుసరించు నట్లుగా స్నానము చేయవలయును.

శ్లో॥ సంధ్యాజపాదిసంపాద్య పితౄన్దేవానృషీం స్తథా। తర్పయిత్వాతతఃకుర్యా త్స్వర్ణపాత్రవినిర్మితామ్ ॥ హేమసూత్రైశ్చసంబద్ధాం ముక్తాదివిభూషితామ్। కౌశేయతంతుభిఃకీర్ణై ర్విచిత్రై ర్మలవర్జితైః॥ విచిత్రగ్రంథసంయుక్తాం పత్రగుచ్ఛైశ్చరాజితామ్ సిద్ధార్థైశ్చాక్షతైశ్చైవ గర్భితాంసుమనోహరామ్॥ సంస్థాప్యకలశంతత్ర పూర్ణపాత్రేతుతాంన్యసేత్॥

తా॥ సంధ్య జపము మొదలగునవి యాచరించి పితృదేవతలు ఋషులు మొదలగువారికి తర్పణచేసి బంగారపు తీగలతో గూడినదియు ముత్యములు మొదలగువానితో నలంకరింపబడినదియు, నిర్మల మయినదియు, విచిత్రములగు పట్టుదారములతోకూడినదియు చిగురుటాకులుపుష్పగుత్తులు మొదలగువానినుంచి విచిత్రముగాముడులు వేయబడినదియు, తెల్లఆవాలు అక్షతలు మొదలగు వానితో మిశ్రితమయినది

యును, మనోహరమైన కంకణమును ఒక బంగారపు కలశమును బియ్యముచే నింపించి దానిపైన యాకంకణమునుంచవలయును.

శ్లో॥ ఉపవిశ్యాసనేరమ్యే సుహృద్భిః పరివారితః। వేశ్యానర్తన గానాది కృతకౌతుకమంగళః॥ తతఃపురోధసాకార్యో రక్షాబంధస్సమంత్రకః ॥ యేనబద్ధోబలీరాజా దానవేంద్రో మహాబలః తేనత్వామను బధ్నామి రక్షేమాచలమాచల॥

తా॥ మనోహరంబగు ఆసనంబున కూర్చుండి తన బంధుమిత్ర బ్రాహ్మణ సమేతుడై వేశ్యలు మొదలగువారిచే నృత్యము గీతము వాద్యము మొదలగు మంగళ ధ్వనులు జరుప బడుచుండగా మంత్ర సహితముగా పురోహితునిచే రక్షాబంధన మును చేయించు కొనవలయును, అప్పుడు చెప్పవలసిన మంత్రమేదియనగా ఓరక్షా బలవంతుడును రాక్షస శ్రేష్ఠుడగు బలిచక్రవర్తి దేనిచే కట్టబడెనో అట్టినిన్ను కట్టు చున్నాను కావున కదలకుండా నుండుమని చెప్పి కట్టవలెను-

శ్లో॥ బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యై శ్శూద్రైశ్చైవాన్యమానవైః। రక్షాబంధః ప్రకర్తవ్యో ద్విజాన్సంపూజ్యయత్నతః ॥

తా॥ బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, మఱియు నితర జాతులు వారు సమస్తమయిన వారును తమతమ శక్తికొలదియు బ్రాహ్మణులను పూజించి రక్షాబంధనం చేయించుకొనవలయును.

శ్లో॥ అనేనవిధినాయస్తు రక్షాబంధనమాచరేత్ । ససర్వదోష రహితస్సుఖీసంవత్సరంభవేత్॥

తా॥ యీ ప్రకారముగా రక్షాబంధనము చేయించుకొనిన వాడు సమస్త దోషములను పోగొట్టుకొనిన వాడయి సంవత్సర పర్యంతము వఱకును సుఖమును కలిగిన వాడయి యుండును.

శ్లో॥ యశ్శ్రావణే విమలమాసి విధానవిజ్ఞో రక్షా విధానమిద మాచరతేమనుష్యః । ఆస్తేసుఖేనపరమేణ సవర్షమేకం పుత్రైశ్చ పౌత్రసహిత స్ససుహృజ్జనశ్చ॥

తా॥ పవిత్రమగు శ్రావణ మాసములో యీచెప్పబడిన రక్షాబంధన విధిని జరుపు కొనినవాడు సంవత్సర పర్యంతము విశేషమగు సుఖము కలవాడై పుత్రులు పౌత్రులు స్నేహితులు మొదలగు వారితోగూడి సమస్తసుఖముల నొందును.

శ్లో॥ భద్రాయాంచనకర్తవ్యో రక్షాబంధశ్శుచివ్రతైః। బద్ధా రక్షాచభద్రాయాం విపరీతఫలప్రదా॥

తా॥ పరిశుద్ధమగు వ్రతము నాచరించు వారు రక్షాబంధనమును భద్రతిథి యందు చేయకూడదు, భద్రాతిథియందు రక్షాబంధనమును చేసిన యెడల వ్యతిరేకఫల మిచ్చును అని సాంబమూర్తి సనత్కుమారునితో చెప్పెను.

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాసమాహాత్మ్యే ఈశ్వర
సనత్కుమారసంవాదే ఉపాకర్మోత్సర్జనశ్రవణాకర్మ
సర్పబలి సభాదీప హయగ్రీవజయంతీరక్షాబంధ
విధి కథనంనామ ఏకవింశోఽధ్యాయః
సమాప్తః.

అథ ద్వావింశోఽధ్యాయప్రారంభః.

ఈశ్వరః॥ శ్లో॥ శ్రావణేబహుళేపక్షే చతుర్థ్యాంమునిసత్తమ। వ్రతంసంకష్టహరణం సర్వకామఫలప్రదమ్॥

తా॥ ఓ మునీశ్వరుడా! శ్రావణ బహుళ చవితి యందు సమస్త కోరికల నొసగునట్టి సంకష్టహరణమను వ్రతము కలదు అని సాంబమూర్తి చెప్పెను,

సనత్కుమారః॥ శ్లో॥ క్రియతే కేనవిధినా కింకార్యంకించపూజనమ్। ఉద్యాపనంకదా కార్యం తన్మేవదసువిస్తరమ్॥

తా॥ ఓ భగవంతుడా! యీ సంకష్ట హరణవ్రతము ఏప్రకారము చేయవలయునో యేయేవస్తువులు కావలయునో యేప్రకారముగా పూజింపవలెనో ఉద్యాపనము ఎప్పుడు చేయవలయునో యిదియంతయు సవిస్తరముగా చెప్పుమని సనత్కుమారుడు సాంబమూర్తిని తిరిగి ప్రశ్నచేసి యడిగెను.

ఈశ్వరః॥ శ్లో॥ చతుర్థ్యాంప్రాతరుత్థాయ దంతధావన పూర్వకమ్॥ గ్రాహ్యంవ్రతమిదంపుణ్యం సంకష్టహరణంశుభమ్॥ నిరా

హారోస్మి దేవేశ యావచ్చంద్రోదయో భవేత్ । భోక్ష్యేఽహం పూజయి త్వా త్వాం సంకష్టాత్తారయస్వమామ్॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓ మునీశ్వరా! శ్రావణమాసంలో చవితి యందు సదయంబున లేచి దంతధావనాది కృత్యములనుదీర్చి స్నానముచేసి పరిశుద్ధుడయి దేవాస్వామీ! యీదినంబున పుణ్యప్రదమైనదియు శ్రేయస్కరమగు సంకష్టహరణవ్రతమును చేసెదను చంద్రోదయమగునంత పర్యంతము నిరాహారుడనై నిన్ను పూజించి పిమ్మట భుజించెదను కావున నన్ను కష్టములనుండి తొలగింపుము.

శ్లో॥ ఏవంసంకల్ప్య వై ధాత్రీః స్నాత్వా కృష్ణ తిలైశ్శుభైః । విధాయచాహ్నికంసర్వం పశ్చాత్పూజ్యో గణాధిపః ॥

తా॥ ఓ బ్రహ్మపుత్రుడా! యీ ప్రకారము ప్రాతఃకాలంబున సంకల్పము చేసి నల్లనువ్వుల నూనెతో అభ్యంగనముచే స్నానముచేసి సంధ్యావందనము అగ్నిహోత్రము వైశ్వదేవము మొదలగు పగటి కృత్యముల నెరవేర్చి పిమ్మట వినాయకుని పూజింపవలయును.

శ్లో॥ త్రిభిర్మాషైస్తదర్ధేన తృతీయాంశేనవాపునః । యథాశక్త్యాథవా హైమీం ప్రతిమాం కారయేద్బుధః॥

తా॥ వ్రతమును చేయదలచినవాడు జ్ఞానసంపన్నుడై పదిహేను గురువిందగింజలయెత్తు గల బంగారముతోగాని దానిలోసగముగాని మూడవవంతు బంగారముతోగాని లేక తనశక్తిననుసరించి బంగారపు ప్రతిమను చేయించవలెను.

శ్లో॥ హేమాభావేతురౌప్యేణ తామ్రేణాపియథాసుఖమ్ । సర్వదాదరిద్రేణ కర్తవ్యామృన్మయీశుభా॥

తా॥ బంగారము లేనప్పుడు వెండితోగాని రాగితోగాని చేయించవలెను, అంతకును శక్తిలేక దరిద్రుడుగానుండువాడు మట్టితోనైనను చేయవలెను.

శ్లో॥ విత్తశాఠ్యంనకర్తవ్యం కృతేకార్యంవినశ్యతి । రమ్యేష్టదళపద్మేతు కుంభంవస్త్రయుతంన్యసేత్॥ జలపూర్ణంపూర్ణపాత్రే గణదేవం ప్రపూజయేత్ । షోడశైరుపచారైస్తు మంత్రైర్వైదికతాంత్రికైః ॥

తా॥ తనశక్తికొలదియు చేయవలయును గాని శక్తికలిగిన యెడల లోపము చేయకూడదు అలా చేసినయెడల తాను చేసినకార్యము వ్యర్థమగును కావున ప్రారంభమున అష్టదళములు గల మనోహరమగు పద్మాకారము నేర్పరచి యుదకముతో నిండింప బడిన పూర్ణకలశము నుంచి దానియందు ఆ ప్రతిమనుంచి వేదోక్తమంత్రములచే షోడశోపచారములతోను వినాయకుని పూజింపవలెను,

శ్లో॥ మోదకాన్కారయేద్విప్ర తిలయుక్తాన్దశోత్తమాన్ । దేవాగ్రేస్థాపయేత్పంచ దశవిప్రాయదాపయేత్ ॥

తా॥ ఓ బ్రాహ్మణుడా! నువ్వులతో గూడినవియు శ్రేష్ఠంబగు పదికుడుములను చేసి అయిదు కుడుములను స్వామికి నివేదనచేసి అయిదుకుడుములను బ్రాహ్మణునకు వాయన మియ్యవలెను,

శ్లో॥ పూజయిత్వాతుతంవిప్రం భక్తిభావేన దేవతమ్ । దక్షిణాంతుయథాశక్త్యా దత్వాచప్రార్థయేత్తతః ॥

తా॥ భక్తికలవాడయి యా బ్రాహ్మణుని దేవతతో సమానునిగా దలచి పూజించి తనశక్తికొలదియు దక్షిణనిచ్చి పిమ్మట ఈవిధముగా ప్రార్థింపవలెను.

శ్లో॥ విప్రవర్యనమస్తుభ్యం మోదకాంస్తేదదామ్యహం। సఫలాన్పంచసంఖ్యాకాన్ దేవదక్షిణయాయుతాన్॥ ఆపదుద్ధరణార్థాయ గృహాణద్విజసత్తమ । అబద్ధమతిరిక్తంవా ద్రవ్యహీనం మయాకృతం। తత్సర్వంపూర్ణతాంయాతు విప్రరూపగణేశ్వర। బ్రాహ్మణాన్భోజయేచ్చైవ స్వాద్వన్నైర్యథాసుఖం॥

తా॥ ఓబ్రాహ్మణోత్తమా నీకు నమస్కారము చేసెదను ఓస్వామీ! పండ్లతోను దక్షిణతోను గూడిన అయిదు కుడుములను నీకు దానమిచ్చుచున్నాను అవి గ్రహించిన వాడవై ఆపత్తులవలన నన్ను తరింపచేయుము ద్రవ్యము లేని వాడనయి యిట్టి వ్రతమును చేయుచుంటిని కావున బ్రాహ్మణ స్వరూపమును ధరించిన యో వినాయకుడా! దానినంతయు సంపూర్ణమగునట్లుచేయుము అని ప్రార్థించిపిమ్మట రుచిగల పదార్థములతో బ్రాహ్మణులకు భోజనం పెట్టవలెను-

శ్లో॥ చంద్రాయార్ఘ్యంప్రదాతవ్యం శృణుతన్మంత్రమాదితః॥ క్షీరసాగరసంభూత సుధారూపనిశాకర ॥ గృహాణార్ఘ్యం మయాద

త్రం గణేశప్రీతివర్ధనమ్ । ఏవంకృతేవి నేవ ప్రసన్నః స్యాద్గణాధిపః ॥ దదాతి వాంఛితాన్కామాం స్తస్మాత్ప్రయతమాచరేత్ ॥

తా॥ అనంతరము చంద్రునకు దర్శనమయ్యెను అమంత్రకముగా నమస్కారముగా వినుము పాలకపండ్లు నూనెతో పుష్పములు అర్పించి స్వర్గాప్తుడవై రోహిణీచంద్రుడా! నేనిచ్చునటువంటి యర్ఘ్యమును గ్రహించుము నా కోరికలను వృద్ధిపొందింపుము అనిచెప్పి యర్ఘ్యమియ్యవలయును యీ ప్రకారముగా చేసిన యెడల గణాధిపతిసంతోషించినవాడై కోరిన సమస్త కోరికల నొసగును, కావున యీసంకష్ట హారణ వ్రతము నాచరించవలయును-

శ్లో॥ విద్యార్థీలభతేవిద్యాం ధనార్థీలభతేధనమ్॥ పుత్రార్థీపుత్రమాప్నోతి మోక్షార్థీలభతేగతిమ్ । కార్యార్థీ కార్యమాప్నోతి రోగీరోగాద్విముచ్యతే॥

తా॥ విద్యను కోరినవాడు విద్యను, ధనమును కోరినవాడు ధనమును పుత్రులను కోరినవాడు పుత్రులను, మోక్షమును కోరినవాడు మోక్షమును, కార్యములను కోరినవాడు కార్యములను పొందును రోగము కలవాడు ఆరోగ్యం కలవాడగును-

శ్లో॥ ఆపత్స్వవర్తమానానాం నృణాంవ్యాకులచేతసాం । చింతయాగ్రస్తమనసాం వియోగస్నేహ్యాదాంతథా ॥ సర్వసంకష్టహారణం సర్వాభీష్టఫలప్రదమ్। పుత్రపౌత్రాదిజననం సర్వసంపత్కరంనృణామ్॥ పూజనేచజపేచైవ మంత్రింతేకథయామ్యహమ్। తారోత్తరంనమశ్శబ్దం హేరంబంమదమోదితం ॥ చతుర్థ్యంతం ప్రశస్తంచ సంకష్టస్య నివారణమ్। స్వాహాంతంచవదేన్మంత్ర మేకవింశతివర్ణకమ్ ॥

తా ॥ ఆపత్తులతో గూడుకొనిన వారియొక్కయు మనోవ్యాకులము గల వారి యొక్కయు చింతతో గూడిన వారియొక్కయు స్నేహితుల వియోగము గల వారి యొక్కయు సమస్త కష్టములను తొలగించునదియు సమస్తకోరికల నిచ్చునది యును పుత్రులను పౌత్రులను కలిగించునదియు మనుష్యులకు సమస్త సంపత్తుల నొసగునటువంటి యీవ్రతమును ముఖ్యముగా చేయవలయును పూజచేయునప్పుడును జపము చేయునప్పుడు నుపయోగింపవలసినమంత్రమును చెప్పెదనువినుము (ఓంనమో భగవతే హేరంబాయ మదమోదితాయ నమస్స్వాహా) అనునటువంటిదియు నిరువది యొక్క అక్షరములు గల మంత్రమును పఠించిన యెడల సమస్త కష్టములును తొలగి పోవును,

శ్లో॥ ఇంద్రాదిలోకపాలాంశ్చ సమంతాదర్చయేత్సుధీః। మోదకానాంప్రకారంచ అన్యం తేకథయామ్యహమ్॥

తా॥ ఇంద్రుఁడు మొదలగు అష్టదిక్పాలకులను అంతటను పూజింపవలెను, మఱియు యింకొక విషయముగలదు అది కుడుముల సంబంధమయినది దానిని నీకు చెప్పెదను వినుము-

శ్లో॥ పక్వముద్గైస్త్రైర్యుక్త్వా మోదకాఘృతపాచితాః। అర్పణీయాగణేశాయ నారికేళేనగర్భితాః॥

తా॥ పక్వమగు నువ్వులు కొబ్బరి బెల్లము కలిపి యదిపూర్ణముగా లోపల పెట్టి పైన గోధుమపిండితో కప్పుగా నుండునట్లుచేసి నేతితో వండి యవి వినాయకునకు నివేదన చేయవలెను-

శ్లో॥ తతోదూర్వాంకరాన్గృహ్ణా న్నేభిర్నామపదైఃపృథక్। పూజయేద్గణనాథంచ తానినామాని వైశ్రుణు॥

తా॥ అనంతరము గరికచిగుళ్లతో ముందుచెప్పబోయెడు ఈగణాధిపతినామములను స్మరింపుచు వేరువేరుగా గణనాథుని పూజింపవలయును-

శ్లో॥ గణాధిపనమస్తేస్తు ఉమాపుత్రాఘనాశన। ఏకదంతేభవక్త్రేతి తథామూషకవాహన॥ వినాయకేశపుత్రేతి సర్వసిద్ధిప్రదాయక। విఘ్నరాజస్కందగురో సర్వసంకష్టనాశన॥ లంబోదరగణాధ్యక్ష గౌర్యంగమలసంభవ। ధూమ్రకేతో బాలచంద్ర సిందూరాసురమర్దన॥ విద్యావిధానవికట శూర్పకర్ణేతిచైవహి। పూజయేద్గణపంచైవ మేకవింశతినామభిః॥

తా॥ గణాధిప, ఉమాపుత్ర, అఘనాశన, ఏకదంత, ఇభవక్త్ర, మూషకవాహన, వినాయక, ఈశపుత్ర, సర్వసిద్ధి ప్రదాయక, విఘ్నరాజ, స్కందగురో, సర్వసంకష్టనాశన, లంబోదర, గణాధ్యక్ష, గౌర్యంగమల సంభవ, ధూమ్రకేతో, బాలచంద్ర, సిందూర, అసుర మర్దన, విద్యా విధాన, వికట, శూర్పకర్ణ, నీకు నమస్కారము అనిచెప్పి యీయిరువదొక్క నామములచేతను వినాయకుని పూజింపవలయును.

శ్లో॥ పూర్ణయేచ్చతతో దేవం భక్తినమ్రఃప్రసన్నధీః। విఘ్నరాజనమస్తేస్తు ఉమాపుత్రాఘనాశన॥ యదుద్దిశ్యకృతంమేద్య యథా

శక్త్యా ప్రపూజనమ్ । తేనతుష్టో మమాద్యాశు హ్యస్మాన్కామాన్ప్రపూరయ ॥

తా ॥ అనంతరము దేవతను నిర్మలమగు బుద్ధి కలవాడగుచు భక్తి కలవాడై ప్రార్థించవలయును ఓ విఘ్నరాజా! నీకు నమస్కారము చేసెదను ఉమాపుత్ర, అఘనాశన, నేనిని భజించి నాశక్తి కొలదియు పూజించితినో అటువంటి నాపూజచే గణాధిపతి సంతోషించినవాడై నామనస్సు యందుండెడి సర్వ కోరికలనిచ్చి నామనోరథము సఫలము చేయుగాక-

శ్లో ॥ విఘ్నాన్నాశయమేసర్వాన్ నానావిధోపస్థితాన్బహూన్ ।త్వత్ప్రసాదేనకార్యాణి సర్వాణీహకరోమ్యహమ్॥

తా॥ నా సంబంధమగు నవేక విధములైన విఘ్నములను నశింపు చేయుము నీ యనుగ్రహముచే సమస్త కార్యములను చేయుగలవాడనైతి-

శ్లో॥ శత్రూణాంబుద్ధినాశంచ మిత్రాణాముదయంకురు। తతో హోమంప్రకుర్వీత శతమష్టోత్తరంతథా॥

తా॥ ఓవినాయకా! నాశత్రువులను నశింపఁజేసి మిత్రులను వృద్ధి చేయుము అని ప్రార్థించి పిమ్మట నూటయెనిమిది పర్యాయములు హోమంచేయవలెను-

శ్లో ॥ మోదకైర్వాయనందద్యా ద్ఘృతసంపూర్ణహేతవే । లడ్డుకైర్మోదకైర్వాపి స ప్తభిః ఫలసంయుతం ॥ గణేశప్రీణ నార్థాయ బ్రాహ్మణాయదదామ్యహమ్ ॥ కథాంశ్రుత్వాతతఃపుణ్యాం దద్యాదర్ఘ్యంప్రయత్నతః॥ చంద్రాయపంచవారంతు మంత్రేణానేనసత్తమ॥ క్షీరోదార్ణవసంభూత అత్రిగోత్రసముద్భవ। గృహాణార్ఘ్యంమయాదత్తం రోహిణ్యాసహితశ్శశిన్॥

తా॥ వినాయకుడు ప్రీతినొందుట కొఱకును వ్రతము పూర్తినొందుట కొఱకును బ్రాహ్మణునకు నేను వాయనమిచ్చుచున్నానని ఏడు లడ్డూలనుగాని బూరెలనుగాని ఫలములతోగూడ బ్రాహ్మణునకు వాయనమిచ్చి పిమ్మట పుణ్యప్రదమైన కథనువిని ఓ మునీశ్వరుఁడా ! యీ ముందుచెప్పబోవు దానిచే చంద్రునకు నైదు పర్యాయములు అర్ఘ్యమియ్యవలయును అది యేవిధముగా ననగా పాలసముద్రమునందు జనించిన వాడవును, అత్రిమహాముని వంశమునందు జన్మించిన వాడవునగు

యో చంద్రుడా! నీభార్యయగు రోహిణీదేవితో గూడినవాడవై నేనిచ్చునటువంటి యర్ఘ్యమును గ్రహింపుమని చెప్పి యర్ఘ్యమిదునవలెను-

శ్లో॥ తతః క్షమాపయేద్దేవం శక్త్యావిప్రాంశ్చభోజయేత్। స్వయంభుంజీతతచ్ఛేషం యద్దేవబ్రాహ్మణార్పితమ్॥

తా॥ అనంతరము భగవంతుని క్షమార్పణగోరి పిమ్మట తనశక్తికొలదియు బ్రాహ్మణులకు భోజనముపెట్టి మిగిలిన పదార్థమును బ్రాహ్మణులవలన ననుజ్ఞగొని తాను భుజింపవలెను-

శ్లో॥ సప్తగ్రాసాన్ మౌనయుక్తో హ్యశక్తస్తుయథాసుఖమ్॥ ఇత్థంకుర్యాత్త్రిమాసేషు చతుర్ష్వపివిధానవిత్॥

తా॥ మౌనముకలవాడై ఏడు కబళములను భుజింపవలయును అందువలన దృఢముగా నుండువాడు కానంతనేని తనశక్తిప్రకారము భుజింపవలెను ఈ ప్రకారము మూడు మాసములుగాని నాలుగు మాసములు గాని యథావిధిగా వ్రతమును చేయవలయును-

శ్లో॥ ఉద్యాపనంపంచమేతు కుర్యాద్ధీమాన్ ప్రయత్నతః। సౌవర్ణం వక్రతుండంచ శక్త్యాకుర్యాద్విచక్షణః॥

తా॥ విద్వాంసుడీప్రకారము వ్రతమాచరించి అయిదవ మాసములో నుద్యాపనము చేయవలయును అందునిమిత్తమై తనశక్తికొలదియు బంగారపు వినాయక ప్రతిమను చేయించవలయును-

శ్లో॥ పూర్వోక్తేనవిధానేన పూజయేద్భక్తిమాన్నరః॥ చందనేనసుగంధేన పుష్పైర్నానావిధైశ్శుభైః॥

తా॥ అనంతరము పూజించువాడు భక్తికలవాడగుచు పరిమళించుచున్న మంచిగంధముతోను శుభప్రదములగు అనేకవిధములగు పువ్వులతోను పూర్వము చెప్పబడిన ప్రకారముగా పూజచేయవలయును-

శ్లో॥ నారికేళఫలేనైవ దదాదర్ఘ్యంసమాహితః। దద్యాద్భక్త్యావిప్రాయ వాయనంఫలసంయుతమ్॥ శూర్పపాయస సంయుక్తం రక్తవస్త్రేణవేష్టితం। సౌవర్ణంగణపంతస్మై దద్యాచ్చైవసదక్షిణం॥

తా॥ స్వస్థచిత్తుడై కొబ్బరిజలముతో నర్ఘ్యమియ్యవలయును అనంతరం చేటలు పరమాన్నము ఫలములు మొదలగు వానితోగూడ యెఱ్ఱని వస్త్రముతో జుట్టి

బడిన బంగారపు వినాయక ప్రతిమను దక్షిణసహితముగా భక్తుడగు బ్రాహ్మణునకు వాయన మిచ్చవలయును-

శ్లో॥ తిలానామాఢకం దద్యా ద్వ్రతసంపూర్ణహేతవే। తతః క్షమాపయే ద్దేవం విఘ్నేశః ప్రీయతా మితి॥

తా॥ వ్రతము సంపూర్తినొందుటకు తూమెడు నువ్వులను దానమియ్యవలయును అనంతరము విఘ్నేశ్వరుడు సంతోషించుగాకయని క్షమాపణగోరవలెను-

శ్లో॥ ఇత్థముద్యాపనంకృత్వా హయమేధఫలంలభేత్ । సర్వ కార్యాణిసిద్ధ్యంతి మనోభిలషి తాన్యపి॥

తా॥ ఈ ప్రకార ముద్యాపనము చేసినయెడల అశ్వమేధయాగము చేసిన ఫలము నొందును మరియు మనస్సున కోరబడిన సమస్త కార్యములు సఫలమగును-

శ్లో॥ పూర్వకల్పే గతేస్కందే పార్వత్యాపై కృతంకిల। చతుష్వపిచమాసేషు మమవాక్యేనసత్తమ॥

తా॥ పూర్వకల్పంబున నేను చెప్పగా కుమారస్వామియు పార్వతీదేవియు నాలుగు మాసములు చేసిరి-

శ్లో॥ పంచమేమాసిదృష్టస్తు కార్తికేయోహ్యపర్ణయా। సముద్రపానవేళాయాం హ్యగస్త్యేనపురాకృతం ॥ త్రిషుమాసేషు విఘ్నేశ ప్రసాదాత్సిద్ధిమాపసః। షణ్మాసవిధింవిప్రేంద దమయంత్యా కృతంత్విదమ్ః నలమన్వేషయంత్యాచ తతోదృష్టోనలోభవత్ ॥

తా॥ యిట్లు పార్వతియు కుమారస్వామియు చేయగా చూచి యగస్త్యుడు సముద్రపానము చేయదలచినప్పుడు అయిదవమాసమునందు ప్రారంభించిన వాడై మూడు మాసములు చేయగా విఘ్నేశ్వర దనుగ్రహము కలవాడై సిద్ధిపొందెను దమయంతి నలమహారాజును వెతకునప్పుడు యీ వ్రతం నారంభించి యారు మాసములుచేయగా విఘ్నేశ్వరుని యనుగ్రహంవలన తిరిగి భర్తనుపొందెను-

శ్లో॥ నీతేనిరుద్ధే బాణస్య నగరంచిత్రలేఖయా । క్వగతః కేన నీతోసా విత్యభూద్వ్యాకులస్స్మరః । ప్రద్యుమ్నంపుత్రశోకార్తం ప్రీత్యారుక్మిణ్యభాషత॥

తా॥ అనిరుద్ధుని చిత్రలేఖ బాణాసురుని పట్టణమునకు తీసికొనివెళ్లినప్పుడు తండ్రియగు మన్మథుడు నాకుమారుని యెవరుతీసుకొనివెళ్లిరో యెక్కడికి వెళ్లెనో విచారపడుచుండగా మన్మథుని తల్లియగు రుక్మిణీదేవి కుమారునితో నిట్లు చెప్పుచున్నది-

శ్లో॥ శృణుపుత్రప్రవక్ష్యామి యద్వ్రతంమామకేగృహే। రాక్షసేనపురానీతే బాలకేత్వయిఖండితే॥ త్వద్వియోగజదుఃఖేన హృదయం మమదారితమ్ ॥ కదాద్రక్ష్యే మ్యహంపుత్ర ముఖమత్యంతసుందరమ్ ॥

తా॥ ఓ పుత్రుకా! నేను చేసిన వ్రత ప్రభావమును చెప్పెదను వినుము నా గృహంబున నీవు జన్మించి నప్పుడు శంబరాసురుడు వచ్చి నిన్ను, బాలుడవై యుండగా యెత్తుకొనిపోయెను, అప్పుడు నీవినియోగముచే దుఃఖము వలన నామనస్సు భేదింపబడెను మిక్కిలి సుందరుడగు నాకుమారునియొక్క ముఖము నెప్పుడుచూచెదనాయని విచారపడితిని-

శ్లో॥ అన్యస్త్రీణాంసుతాన్దృష్ట్వా మమచేతోవిదీర్యతే। మమపుత్రోభవన్నాసౌ వయసామేనమానసః॥ ఇతిచింతాకులాయామే గతాన్యబ్దానిభూరిశః । తతోయద్దైవయోగేన రోమశోమునిరాగతః ॥

తా॥ ఇతర స్త్రీలయొక్క పుత్రులను జూడగా వయస్సుచేతనుగానీ శరీర సౌందర్యము చేతనుగాని, నాకుమారుడీ విధముగానే యుండునని నామనస్సు పరితాపబడుచుండెను ఇట్లు కొన్ని సంవత్సరములు వెళ్లగా కొంతకాలమునకు దైవయోగమువలన నావద్దకు రోమశమహాముని వచ్చెను.

శ్లో॥ తేనోపదిష్టంవిధివత్స ర్వచింతాహరంవ్రతం। సంకష్టాఖ్యచతుర్థ్యాస్తు చతుర్వారంమయాకృతమ్॥ తత్ప్రసాదాత్త్వమాయాతో హత్వాశంబరమాహవే । జ్ఞాత్వాచకురుపుత్రత్వం తతోజ్ఞాస్యసినందనమ్ ॥

తా॥ సమస్తచింతలను పోగొట్టునట్టి సంకష్ట చతుర్థీవ్రతమును ఆరోమశ మునీశ్వరుడు నాకు చెప్పగా నేను నాలుగు పర్యాయములు యథావిధిగా చేసితిని. అప్పుడు వినాయకుని యనుగ్రహము వలన యుద్ధమునందు శంబరాసురుని నీవు సంహరించినవాడవై తిరిగి మనగృహమునకు వచ్చితివి, కావున నీవును ఈవ్రతవిధానము తెలిసికొనిన వాడవై చేసిన యెడల ని కుమారుడు యెక్కడనున్నదియు నీవు తెలిసికొనగలవు,

శ్లో॥ ప్రద్యుమ్నేనకృతంవిప్ర గణనాథస్యతోషణమ్ । శ్రుతో బాణాసురపురేనిరుద్ధోనారదాత్తతః ॥ గత్వాబాణాసురపురం యుద్ధం

కృత్వాను సారిణమ్ । కృతాను రేతసా సాధ్వీం జిత్వా బాణాసురం రణే॥ ఆనీతస్స్నుషయా సాధ్వీ మనిరుద్ధ స్తదా మునే । అన్యైర్దేవా సురై ః పూర్వం కృతం విఘ్నేశతునాశనమ్॥

తా॥ యిట్లు రుక్మిణీదేవి చెప్పగా మన్మథుఁడు వినాయకునకు ప్రీతికరమగు సంకష్ట చతుర్థీవ్రతముచేసెను అప్పుడా వ్రతమహిమవలన నారదుఁడువచ్చి బాణాసురపట్టణమునందు అనిరుద్ధుండు కలఁడని చెప్పగా మన్మథుఁడు బాణాసుర పట్టణమునకు వెళ్లి యా బాణాసురునితోను వానికి సహాయకారియైన సాంబమూర్తితోను ఘోరమగు యుద్ధము చేసినవారిని జయించి కోడలుతో సహితముగా ననిరుద్ధుని తీసికొని వచ్చెను మఱియు నో మునీశ్వరుఁడా! ఇతరులగు దేవతులు రాక్షసులు మొదలగువారు విఘ్నేశ్వరుని ప్రీతికొఱకు పూర్వమీవ్రతము చేసిరి.

శ్లో॥ అనేనసదృశంలోకే సర్వసిద్ధికరం వ్రతమ్ । తపోదానం చతీర్థంచ విద్యతేనాత్రకుత్రచిత్॥

తా॥ కావున దీనితో సమానమగునదియు సమస్తకార్యసిద్ధులను చేయునట్టి వ్రతము మఱియొకటిలేదు తపస్సుగాని దానముగాని తీర్థము గాని దీనితో సమానమగునది లేదు.

శ్లో॥ బహునాత్రకిము క్తేన నాస్త్యన్యత్కార్యసిద్ధయే । నోపదేశంత్వభక్తాయ నాస్తికాయశఠాయచ॥ దేయంపుత్రాయశిష్యాయ శ్రద్ధాయుక్తాయసాధవే॥

తా॥ దీని మహిమను గుఱించి విశేషముగా చెప్పనవసరములేదు కార్యసిద్ధిని చేయునట్టిది మఱియొకటిలేదు కావున భక్తిలేనివానికిని భగవంతుఁడు లేఁడనువానికిని మూర్ఖునకును యీవ్రతము నుపదేశింపఁగూడదు కుమారునకును శిష్యునకును శ్రద్ధకలవానికిని సత్పురుషునకు నుపదేశింపవలయును.

శ్లో॥ మమప్రియోసివిప్రర్షే ధర్మిష్టవిధినందన। కార్యకర్తాసి లోకానా ముపదిష్టమతస్తవ॥

తా॥ బ్రహ్మకుమారుండవగు ఓ మునీశ్వరుడా! నాకు ప్రియమగువాడవును లోకములకు నుపకారమగు కార్యములను చేయువాడవు కావున యీ వ్రతమును నీకు నుపదేశించితినని సాంబమూర్తి సనత్కుమారునితో చెప్పెను-

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే
శ్రావణమాస మాహాత్మ్యే చతుర్థ్యాం సంకష్ట
హరణ వ్రతకథనంనామ ద్వావింశో
ధ్యాయ స్సమాప్తః.

త్రయోవింశోఽధ్యాయ ప్రారంభః.

ఈశ్వరః॥ శ్లో॥ కృష్ణాష్టమ్యాంనభోమాసి వృచం దేవినిశీథకే। దేవక్యాజీజనత్కృష్ణం యోగోస్మిన్వసు దేవతః॥ సింహరాసిగతేసూర్యే కర్తవ్యస్సమహోత్సవః॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, ఓ మునీశ్వరుడా! శ్రావణ మాసమునందు సూర్యుఁడు సింహరాశియందు ప్రవేశించియుండగా బహుళాష్టమి దినంబున చంద్రుఁడు వృషభరాసియందుండు సమయంబున రాత్రి నిశీదిసమయమందు దేవకీవసు దేవులవలన కృష్ణస్వరూపుడై భగవంతుడావిర్భవించెను కావున యీదినము మంచి పుణ్యప్రదమగుకాలము యిటువంటిదినంబున విశేషమహోత్సవము చేయతగినది.

శ్లో॥ సప్తమ్యాంలఘుభుక్కుర్యాద్దంతదావనపూర్వకమ్।ఉప వాసస్యనియమస్స్వపేద్రాత్రౌజితేంద్రియః। కేనలేనోపవాసేనకృష్ణ జన్మదినంనయేత్॥

తా॥ సప్తమి దినంబున దంతదావనాది కృత్యములనుదీర్చి స్నానసంధ్యా వందనాది నిత్యకర్మలనుచేసినవాడై పండ్లు మొదలగువానిని కొంచెముగా భుజించి నియమము కలవాడయి యింద్రియములను జయించి లఘూపవాసముతో ఆ రాత్రిని వెళ్లబుచ్చవలయును మఱియు నేమియు భక్షింపక శుష్కోపవాసముతో నైనయూ కృష్ణాష్టదినంబును వెళ్లబుచ్చవలయును-

శ్లో॥ సప్తజన్మకృతాత్పాపా న్ముచ్యతేనాత్రిసంశయః । ఉపావృత్తస్తుపాపేభ్యో యస్తువాసోగుణైస్సహ ॥ ఉపవాసస్సవిజ్ఞేయః స్సర్వభోగవివర్జితః॥

తా॥ యిందువలన ఏడుజన్మంబులయందు చేసిన పాపమైనను నశించిపోవును యిందువిషయమై సందేహము లేదు, ఉపవాసమువలనా పాపములవలన విముక్తబడి సద్గుణములు కలవాడై సమస్త భోగములను విడిచి యుండుట యుపవాసమని చెప్పబడు దని మునీశ్వరులు వక్కాణించిరి-

శ్లో॥ తతోష్టమ్యాంతిలైస్స్నాత్వా నద్యాదౌవిమలేజలే। సుదేశేశోభనంకుర్యా ద్దేవక్యాస్సూతికాగృహమ్॥ నానావర్ణైః స్సువాసోభిశ్శోభితంకలశైఃఫలైః ॥ పుష్పైర్దీపావలీభిశ్చ చందనాగరుధూపితం। హరివంశస్యచరితం గోకులంతత్ర లేఖయేత్॥

తా॥ అనంతరము నువ్వులనూనెతో తలంటికొని నిర్మలమగు నదీజలములో స్నానముచేసి పరిశుద్ధుడై శుభ్రవస్త్రములను ధరించి శుచియగు ప్రదేశమందు దేవకీదేవియొక్క పురిటి గృహమును లిఖించి యనేక వర్ణములు కలవియు పరిమళముకలపుష్పములు కలశములు ఫలములు దీపపంక్తులు మొదలగు వానిచే మనోహరంగా నలంకరించి అగరు కస్తూరి చందనము మొదలగు పరిమళ ద్రవ్యములచే పరిమళింపచేసి విష్ణువంశమును గోపాలకులవంశము నచ్చటలిఖించవలెను-

శ్లో॥ యుక్తంవాదిత్రనినదైః నృత్యగీతాదిమంగళైః। షష్ట్యా దేవ్యాధిష్ఠితాంచ తన్మధ్యేప్రతిమాంహరేః ॥ కాంచనీరాజతీంతామ్రీం పైత్తలీం మృన్మయీంతువా । వార్క్షీం మణిమయీంవాపి వర్ణైర్లిఖితాంయథా ॥ సర్వలక్షణసంపన్నాం పర్యంకేచాష్టశల్యకే। ప్రసూతాం దేవకీంతత్ర స్థాపయేన్మంచకోపరి॥

తా॥ వాద్యములు నృత్యము గీతము నాట్యము మొదలగు మంగళధ్వనులను ప్రయోగింపుచు బంగారము వెండి రాగి యిత్తడి మొదలగు లోహములతోగాని మట్టితోగాని కొయ్యతోగాని మణులతోగాని విష్ణుమూర్తి ప్రతిమను పూతకియను రాక్షసియు బాలహంతయు షష్టియను దానితోగూడ నిర్మించి లేక రంగులతోనైన నిర్మించి యాప్రతిమను అక్కడనుంచవలయును మరియు నచ్చట పందిరిపట్టిమంచమును దానిపైన రెనిమిది బొమ్మలుతో గూడిన పరుపును దానియందు సర్వలక్షణసంపన్నురాలును బాలింతరాలు నగు దేవకీప్రతిమనుంచవలయును-

శ్లో॥ సుప్తంబాలంతత్రహరిం పర్యంకే స్తనపాయినమ్। యశోదాంతత్రచైకస్మిన్ ప్రదేశేసూతికాగృహే॥ ప్రసూతంకన్యకాంచైవ కృష్ణపార్శ్వేతు సంలిఖేత్। కృతాంజలిపుటాన్దేవాన్ యక్షవిద్యాధరామరాన్॥

తా॥ ఆశయ్యయందు పాలుత్రాగుచున్నట్లును నిద్రించుచున్నట్లును బాలుడగు కృష్ణుని విగ్రహమును వేయవలయును, ఆ పురిటి గృహమువంటి మఱియొక ప్రదేశంబున ఆడశిశువును కనినట్లుగా యశోదాదేవియొక్క విగ్రహమును కృష్ణ విగ్రహమునకు సమీపముగా లిఖించవలయును, మఱియు యక్షులు విద్యాధరులు దేవతలు మొదలగువారు దోసిలిపట్టుకొని కృష్ణమూర్తిని ధ్యానించుచున్న వారలనుగా లిఖించవలయును-

శ్లో॥ వసుదేవంచతత్రైవ ఖడ్గచర్మధరంస్థితమ్। కాశ్యపోవసుదేవోయ మదితిశ్చైవదేవకీ॥ శేషోబలోయశోదాపి ఆదిత్యంశాద్బభూవ హ। నందఃప్రజాపతిర్దక్షో గర్గశ్చాపిచతుర్ముఖః॥ గోప్యశ్చాప్సరసస్సర్వా గోపాశ్చాపిదివౌకసః। కాలనేమిశ్చకంసోయం నియుక్తాస్తేన చాసురాః॥ గాధేనుకుంజరాశ్వాశ్చ దానవాశ్శస్త్రపాణయః। లేఖనీయాశ్చతత్రైవ కాళీయోయమునాహ్రదే॥

తా॥ మఱియు నచ్చట ఖడ్గము చర్మము మొదలగు నాయుధములనుధరించి యున్నట్లుగా వసుదేవ విగ్రహమును లిఖించవలయును మఱియు కాశ్యపముని యంశమగు వసుదేవుని, అతిధియొక్క అంశమగు దేవకీయశోదలను, ఆదిశేషుని అంశమగు బలరాముని, దక్షప్రజాపతి అంశమగు నందుని, చతుర్ముఖ బ్రహ్మయొక్కయంశమగు గర్గమునీశ్వరుని, అప్సరసల యొక్క అంశమగు గోపికా స్త్రీలను, సమస్త దేవతల అంశమగు గోపాలకులను, కాలనేమి అంశమగు కంసుని, వానిచే నియోగింపబడిన సమస్త రాక్షసులయొక్క అంశజాలగునట్టియు హస్తమందు నాయుధధారులయినటువంటియు గార్దభాసురుడు ధేనుకాసురుడు గజాసురుడు అశ్వాసురుడు మొదలగువారిని లిఖించవలయును మఱియు నచ్చటనే యమునా నదియందు మడుగులో కాళీయుడను సర్పవిగ్రహముండునట్లుగాను లిఖింపవలయును-

శ్లో॥ ఇత్యేవమాదియత్కించిచ్చరితంహరిణాకృతమ్। లేఖ

యిత్యావాహ్య ప్రయత్నేన పూజ యేద్భక్తి తత్పరః॥ ఉపచారై ష్షోడశభి ర్దేవ కీ చేతిమంత్రతః॥

తా॥ ఈ ప్రకారము కృష్ణమూర్తి యవతారములో జరిగిన చరిత్రము ననుస రించిన వారియొక్క విగ్రహములనన్నియు లిఖించి భక్తికలవాడై ప్రయత్నముచే పూజాద్రవ్యముల నన్నియు సంపాదించి దేవకీ అనుమంత్రమును జెప్పుచు షోడశోప చారములచే పూజింపవలయును-

శ్లో॥ గాయద్భిః కిన్నరాద్యై స్సతతపరిణతాం వేణువీణాని నాదైః। భృంగార్యాదర్శ దూర్వా దధికలశకరైః కింకరై స్సేవ్యమానామ్। పర్యంకేస్వాసనస్థా ముదితతరపుత్రిణీ సమ్యగాస్తే। సాదేవీదివ్య మాతా విజయసుతసుతా దేవకీకాంతయుక్తా॥

తా॥ వేణు వీణ మొదలగు సాధనములతో సంగీతము పాడుచుండెడిగంధ ర్వులతో చుట్టుకొనబడినదియు- బంగారము దర్పణము గరికలు పెరుగు కలశములు మొదలగునవి హస్తములయందుంచు కొనిన కింకరులచే సేవింపబడినదియు, కుమా రుండగు కృష్ణుని తొడలయందుంచుకొని యానందయుక్తమగు ముఖముకలదియైశోభ స్కరమగు శయ్యయందు గూర్చున్నదియు, దేవమాతయగు అదితి యంశము వలన బుట్టిన దేవకీదేవి పెనిమిటియగు వసుదేవునితో కూడియుండి సర్వోత్కృష్టముగా ప్రకాశించుగాకయని ధ్యానము చేయవలయును-

శ్లో॥ ప్రణవాదినమోంతైశ్చ పృథఙ్నామాను కీర్తనైః। కుర్యాత్పూజావిధిజ్ఞస్తు సర్వపాప నుత్తయే॥ దేవక్యావసు దేవస్య వాసుదేవస్యచైవహి।బలదేవస్యనందస్య యశోదాయాఃపృథక్పృథక్॥

తా॥ వేరుగా నామములను జెప్పుచు మొదట ఓంకారమును చివర నమః అనుపదమును జెప్పవలయును - పూజావిధిని తెలిసికొనిన వాడగుచు సమస్త పాప ములు నశించుటకై అను దేవకీదేవి-వసుదేవుడు, కృష్ణమూర్తి, బలరాముడు,యశోద నందుడు మొదలగువారలకు వేరువేరుగా పూజచేయవలయును-

శ్లో॥ చంద్రోదయేశశాంకాయ అర్ఘ్యందద్యాద్ధరింస్మరన్ । క్షీరోదార్ణవసంభూత అత్రిగోత్రసముద్భవ॥ నమ స్తేరోహిణీకాంత అర్ఘ్యంనః ప్రతిగృహ్యతామ్॥

తా ॥ పాల సముద్రమునందు జన్మించిన వాడును అత్రిమునీశ్వరుని వంశమునందు జన్మించినవాడును రోహిణీదేవికి పెనిమిటియగు ఓచంద్రుడా! నీకు నమస్కారము చేసెదను- నాచే నివ్వబడిన యర్ఘ్యమును గ్రహింపుమని ప్రార్థించి భగవంతుని మనస్సున దలచుచు చంద్రోదయ కాలమునందు చంద్రునకు నర్ఘ్యమిడువలయును-

శ్లో ॥ దేవక్యావసుదేవంచ నందంచైవ యశోదయా । రోహిణ్యాచసుధారశ్మిం బలంచహరిణాసహ ॥ సంపూజ్యవిధివద్దేహీ కింనాప్నోతిసుదుర్లభమ్ । ఏకాదశీకోటిసంఖ్యా తుల్యాకృష్ణాష్టమీతథా ॥ ఏవంసంపూజ్యతద్రాత్రౌ ప్రభాతేనవమీదినే । యథాహరేస్తథాకార్యో భగవత్యామహోత్సవః॥

తా ॥ దేవకీయుక్తుండగు వసుదేవుని యశోదాయుక్తుండగు నందుని రోహిణీయుక్తుండగు చంద్రుని బలరాముని కృష్ణుని యథావిధిగా పూజించిన వానికిపొందశక్యముగాని దేమియులేదు అవగా సమస్తమును పొందును కావున ఈ కృష్ణాష్టమి యనునది కోటి యేకాదశులను చేసిన ఫలము నొసగును గాన కృష్ణాష్టమీ దినంబున రాత్రి పూర్వమందు చెప్పినరీతిగా పూజించి తెల్లవారిన పిమ్మట నవమీ దినంబున కృష్ణునకును భగవత్స్వరూపిణి యగు శక్తికిని సమానముగా నుత్సవము జేయవలెను-

శ్లో॥ బ్రాహ్మణాన్భోజయేత్పశ్చా ద్దద్యాద్ద్వైగోధనాదికమ్ । యద్యదిష్టతమంతత్త కృష్ణోమేప్రీయతామితి॥

తా ॥ అనంతరము కృష్ణమూర్తి నాయందనుగ్రహము కలవాడగు గాక యని గోవులు ధనము బంగారము భూములు మొదలగు తనకిష్టమగు వాని నన్నియు దానములనిచ్చి పిమ్మట బ్రాహ్మణులకు భోజనంపెట్టవలెను-

శ్లో॥ నమస్తేవాసుదేవాయ గోబ్రాహ్మణహితాయచ। శాంతిరస్తుశివంచాస్తు ఇత్యుక్త్వాతంవిసర్జయేత్ ॥

తా ॥ గోవులకును బ్రాహ్మణులకును మేలును చేయునటువంటి వాసుదేవునకు నమస్కారము, శాంతియు శుభమును నాకు కలుగుచు నుండుగాకయని దేవతను ద్వాసన చెప్పవలయును-

శ్లో॥ తతోబంధుజనైస్సార్థం స్వయంభుంజీతవాగ్యతః। ఏవం యఃకురుతేదేవ్యాః కృష్ణస్యచమహోత్సవమ్ ॥ ప్రతివర్షం విధానేన

యథోక్తంలభతేఫలం । పుత్రసంతానమారోగ్యం సౌభాగ్యమతులం భవేత్ ॥

తా॥ అనంతరము జ్ఞానము కలవాడయి బంధువులతో గూడుకొని భుజింపవలయును, ఈప్రకారము ప్రతిసంవత్సరము కృష్ణునకు శక్తికి పూజగావించి యుత్సవమును చేసినవాడు పుత్రసంతానము ఆరోగ్యము సామ్యములేని ఐశ్వర్యము పొందదగు చెప్పిన ఫలములనన్నియుపొందగలడు-

శ్లో॥ ఇహధర్మమతిర్భూత్వా అంతేవైకుంఠ మాప్నుయాత్ ॥

తా ॥ ఈ లోకంబునయందు వంతకాలము ధర్మమునందాసక్తి కలవాడయి జన్మాంతమునందు వైకుంఠలోకమునకేగును.

శ్లో॥ ఉద్యాపనమథోవక్ష్యే పుణ్యేహ్నివిధిపూర్వకమ్। పూర్వేద్యురేకభక్తాశీ స్వపేద్విష్ణుంస్మరన్హృది । ప్రాతస్సంధ్యాది సంపాద్య బ్రాహ్మణైస్స్వస్తివాచయేత్ ॥

తా॥ ఇకముందు యుద్యాపనమును చెప్పెదను వినుము, పంచాంగ శుద్ధిగల దినమునందు యుద్యాపనము చేయదలచిన వాడయి పూర్వదినమునందు ఒక్కపర్యాయమేభుజించి మనస్సున భగవంతుని ధ్యానింపుచు ఆరాత్రినిద్రించవలయును మరు నాడుదయమున ప్రాతః కాలంబున స్నానసంధ్యాది నిత్యకర్మలను నెరవేర్చుకొని వ్రతమును ప్రారంభించుటకు బ్రాహ్మణులను బిలచి పుణ్యాహవాచనాది క్రియలను చేయించుకొనవలయును-

శ్లో॥ ఆచార్యంవరయిత్వాతు ఋత్విజశ్చైవపూజయేత్। వతేనవాతదర్థేన తదర్థార్థేనవాపునః ॥ ప్రతిమాం కారయేచ్ఛక్త్యా విత్తశాఠ్యంనకారయేత్ । మండపేమండలేదేవా న్బ్రహ్మాద్యాన్స్థాపయేద్బుధః ॥

తా॥ అనంతరము ఆచార్యునకు ఋత్విక్కులకు వరుణల నివ్వవలయునునవటాకుగాని అందులోసగముగాని అందులోనాలుగవవంతుగాని తనశక్తి కలిగినట్లు బంగారముతో ప్రతిమను చేయించవలెను శక్తికిలోపము చేయకూడదు, ఆప్రతిమను మంటపము నందుంచి పిమ్మట బ్రహ్మ మొదలగు దేవతల నందరి నావాహనము చేయవలయును-

శ్లో॥ తత్రసంస్థాపయేత్కుంభం తామ్రమ్మృణ్మయమేవవా। తస్యోపరిన్యసేత్పాత్రం రాజతంవైణవంతువా॥

తా॥ ఆమంటపమునందే రాగికలశమునుగాని మట్టికుండనుగాని బియ్యముతో నిండించి యుంచవలయును- దానిపైని వెండిపళ్లెముగాని రాగిపళ్లెముగాని వెదురుపాత్రగాని యుంచవలయును-

శ్లో॥ వాససాచ్ఛాద్యగోవిందం తత్రసంపూజయేద్బుధః। ఉపచారైష్షోడశభిర్మంత్రైర్వైదికతాంత్రికైః॥

తా॥ విద్వాంసుడగువాడు ఆ మంటపమందుంచిన విష్ణుప్రతిమయందు అఖండితమగు నూతన వస్త్రమునుంచి పిమ్మట వేదోక్తమంత్రములతోను కల్పోక్తమంత్రములతోను షోడశోపచార పూజలను గావింపవలెను-

శ్లో॥ తతోర్ఘ్యంహారయేదద్యాద్దేవకీసహితాయచ। శంఖేకృత్వాజలంశుద్ధం సపుష్పఫలచందనమ్॥ జానుభ్యామవనీంగత్వానారికేళఫలాన్వితమ్। జాతఃకంశవధార్థాయ భూభారోత్తారణాయచ॥ కౌరవాణాంవినాశాయ దైత్యానాంనిధనాయచ। గృహాణార్ఘ్యం మయాదత్తం దేవక్యాసహితోహరే॥

తా॥ అనంతరము దేవకీ సహితుడైన కృష్ణునకు నర్ఘ్య మియ్యవలయును అది యేవిధముగాననగా శంఖములో జలమునుంచి పుష్పములు ఫలములు మంచిగంధము మొదలగువానితో నా శంఖము నలంకరించి కొబ్బరికాయను నా శంఖమును చేతనుంచుకొని మోకాళ్లను భూమిమీద నుండునట్లుగా వంచి దేవకీ సహితుడవగు యో కృష్ణమూర్తీ! నీవు కంసుని సంహరించుటకును భూభారమును హరించుటకును కౌరవులను నశింపు చేయుటకును రాక్షసులను వధించుటకును జన్మించితివి కావున నేనిచ్చునట్టి యర్ఘ్యమును గ్రహింపుము, అని ప్రార్థించి యర్ఘ్య మియ్యవలెను-

శ్లో॥ చంద్రాయార్ఘ్యంతతోదద్యాత్ పూర్వోక్తవిధినాసుధీః॥

తా॥ విద్వాంసుడు పూర్వమునందు చెప్పబడిన రీతిగానే చంద్రునకు నర్ఘ్య మియ్యవలెను-

శ్లో॥ నమస్తుభ్యంజగన్నాథ దేవకీతనయప్రభో। వసుదేవాత్మజానంత త్రాహిమాంభవసాగరాత్॥

తా॥ దేవకీ వసుదేవులకు కుమారుడవును, మూడులోకములకు ప్రభుడవునగు రయో కృష్ణమూర్తీ! నీకు నమస్కారము చేసెదను సంసారసముద్రమునుండి నన్ను రక్షింపుము.

శ్లో॥ ఇత్థంసంప్రార్థ్య దేవేశం రాత్రౌజాగరణంచరేత్। ప్రత్యూషే విమలేస్నాత్వా పూజయిత్వాజనార్దనమ్॥ పాయసేనతిలాజ్యైశ్చ మూలమంత్రేణభక్తితః। అష్టోత్తరశతంహుత్వా తతఃపురుషసూక్తతః॥ మంత్రేణేదంవిష్ణురితి జుహుయాద్వైఘృతాహుతీః॥

తా॥ యీప్రకారము భగవంతుని ప్రార్థించి రాత్రిజాగరణముచేసిమరునాడుదయంబున నిర్మలమగు జలములో స్నానముచేసి కృష్ణునిపూజించి మూలమంత్రమునుచ్చరింపుచు పరమాన్నము తిలలు నెయ్యి మొదలగు వానిచే నూటయెనిమిది పర్యాయములు హోమముచేసి పిమ్మట పురుషసూక్తముతోను, ఇదంవిష్ణుః, అనుమంత్రముతోను ఆజ్యహోమము భక్తితోనుచేయవలెను.

శ్లో॥ హోమశేషంసమాప్యాథ పూర్ణాహుతిపురస్సరం। ఆచార్యంపూజయేత్పశ్చా భూషణాచ్ఛాదనాదిభిః॥ గామేకాంకపిలాందద్యా ద్వ్రతసంపూర్ణహేతవే॥

తా॥ అనంతరము పూర్ణాహుతి మొదలగు హోమములనన్నియుసమాప్తి నొందించి అనంతరము ఆచార్యునకు వస్త్రములు ఆభరణములు మొదలగు వానినిచ్చి పూజించి వ్రతము పూర్తినొందుటకు కపిలగోవును దానమియ్యవలెను.

శ్లో॥ పయస్వినీ సుశీలాంచ సవత్సాం సగుణాంతథా। స్వర్ణశృంగీంరౌప్యఖురాం కాంస్యదోహాని కాయుతామ్॥ ముక్తాపుచ్ఛాంతామ్రపృష్ఠీం స్వర్ణఘంటా సమన్వితామ్। వస్త్రచ్ఛన్నాం దక్షిణాఢ్యామేవంసంపూర్ణతామియాత్॥

తా॥ ఎటువంటి గోదానము చేయవలయుననగా, పాలునిచ్చునదియు, మంచి స్వభావముగలదియు, దూడగలదియు, సుగుణములు కలదియు, బంగారపు కొమ్ములు కలదియు, వెండి డెక్కలుగలదియు, కంచుపాదుగుతో కూడినదియు, తోకయందు ముత్యము లుంచబడినదియు, రాగివీపుతో నుండినదియు, బంగారపు ఘంటలు కలదియు, నూతనవస్త్రముచే గప్పబడినదియు, నగు గోవును సంపూర్ణమగు దక్షిణతో కూడ నిచ్చినయెడల వ్రతము సంపూర్తినొందును-

శ్లో॥ కపిలాయాఅభావేసి గౌరన్యాపిప్రదీయతే। తతఃపశ్చాద్ద్విజేభ్యశ్చ దక్షిణాంచయథార్హతః॥

తా॥ కపిలగోవు సంభవించనప్పుడు మఱియొకటి యేగోవు నయినను దానమివ్వవచ్చును అనంతరము ఋత్విక్కులకు వారికి తగినట్లుగా దక్షిణ నివ్వవలయును.

శ్లో॥ బ్రాహ్మణాన్భోజయేత్పశ్చాద్దద్యాత్తేభ్యశ్చ దక్షిణామ్। కలశాన్జలసంపూర్ణాన్దద్యాచ్చైవసమాహితః॥

తా॥ అనంతరము ఎనమండుగురు బ్రాహ్మణులకు భోజనము పెట్టి నిర్మలమగు మనస్సు కలవాడగుచు- జలముతో నిండియుండిన నూతన కలశములను దక్షిణలతో సహితముగా వారికి నివ్వవలెను-

శ్లో॥ బ్రాహ్మణ్యానుజ్ఞాంతథా తేభ్యో భుంజీతసహబంధుభిః। ఏవం కృతే బ్రహ్మపుత్ర వ్రతోద్యాపనకర్మణి॥ నిష్పాపస్తత్క్షణాదేవ జాయతేవిబుధోత్తమః॥

తా॥ అనంతరము వారివల ననుజ్ఞ తీసికొని తాను బంధువులతో కూడభుజింపవలయును బ్రహ్మమానసపుత్రుడవగు యోసనత్కుమారా! ఈప్రకారము వ్రతమునకు నుద్యాపనముచేసిన బ్రాహ్మణుడు అక్షణమునందే పాపమువలన విడువబడును-

శ్లో॥ పుత్రపౌత్రసమాయుక్తో ధనధాన్యసమన్వితః। భుక్త్వాభోగాంశ్చిరంకాల మంతేవైకుంఠమాప్నుయాత్॥

తా॥ ఇహలోకంబున పుత్రులు పౌత్రులతో కూడినవాడై ధనము ధాన్యం మొదలగు నైశ్వర్యము కలవాడగుచు చాలాకాలము సమస్త సుఖముల ననుభవించి యంత్యకాలమందు శాశ్వతమగు వైకుంఠలోకమున కేగును అని సాంబమూర్తి సనత్కుమారునితో చెప్పెను-

ఇతి శ్రీస్కాందపురాణే ఈశ్వర సనత్కుమార సంవాదే

శ్రావణమాస మాహాత్మ్యే శ్రీకృష్ణ జన్మాష్టమీ

వ్రత కథనంనామ త్రయోవింశో

ధ్యాయ స్సమాప్తః.

అథ చతుర్వింశోఽధ్యాయ ప్రారంభః.

ఈశ్వర ఉ॥ శ్లో॥ పురాకల్పే బ్రహ్మపుత్ర దైత్యభారప్రపీడితా। బ్రహ్మాణం శరణం ప్రాప పృథ్వీ దీనాతివిహ్వలా॥

తా॥ సాంబమూర్తి చెప్పుచున్నాడు, బ్రహ్మదేవుని కుమారుడవగు ఓ సనత్కుమారా! పూర్వకల్పమందు భూదేవి దుష్టులయిన రాక్షసుల భారమును సహింపలేనిదై దైన్యభావముచే వ్యాకులము కలదియగుచు బ్రహ్మదేవుని శరణు పొందెను-

శ్లో॥ వృత్తాంతం తిస్మ్ముఖాచ్ఛ్రుత్వా బ్రహ్మ దేవగణైస్సహ। క్షీరాబ్ధిం దేవ హరిం గత్వా తుష్టావ స్తుతిభిః పరం॥

తా॥ రాక్షసుల వలన తనకుగలిగిన బాధను భూదేవి చెప్పగా విని బ్రహ్మదేవుడు దేవతులతో కూడుకొనినవాడై పాలసముద్రమందు వటపత్రమున శయనించియున్న విష్ణుమూర్తి వద్దకు వెళ్లి యనేకవిధములుగా విష్ణుని స్తోత్రము చేసిరి.

శ్లో॥ ప్రాదురాసీత్తతో దిక్షు శ్రుత్వా సర్వం దిధేర్ముఖాత్ ! మా భైష్ట దేవా దేవక్యా జఠరే వసుదేవతః॥ అవతీర్ణో భవిష్యామి హరిష్యే భూమివేదనామ్। భవంతు యాదవా దేవా ఇత్యుక్త్వాంతర్దధే విభుః॥

తా॥ యిట్లు నాలుగు ముఖంబుల వలననను పలుకుచుండగా నాలుగుదిక్కుల యందును ప్రతిధ్వను లిచ్చుచున్నట్టి ఆ బ్రహ్మదేవుని స్తోత్రము విన్నవాడై విష్ణుమూర్తి యిట్లు చెప్పుచున్నాడు, ఓ దేవతులారా॰ రాక్షసులవలన మీరు భయపడవలదు దేవకీ వసుదేవుల వలన నేను భూమియందవతరించి భూభారమును హరించెదను కావున మీరును భూమియందు యాదవులుగా పుట్టవలయును అని చెప్పి ప్రభువగు విష్ణుమూర్తి యంతర్ధానము నొందెను,

శ్లో॥ దేవక్యా జఠరే జాతో వసుదేవేన గోకులే। స్థాపితః కంసభీతేన వవృధే తత్ర కంసహా॥

తా॥ అనంతరము విష్ణుమూర్తి వసుదేవుని వలన దేవకీదేవియొక్క గర్భమునందు జన్మించగా కంసుని వలన భయముచే వసుదేవుడా కృష్ణమూర్తిని తీసికొని వెళ్లి యాదవులుండెడి ప్రదేశమునందు విడిచిరాగా నక్కడ కృష్ణుడు పెరుగుచుండెను.

శ్లో॥ ఆగత్య మధురాం పశ్చాత్ కంసస్సగణమాహనత్ । తత స్సర్వే పౌరజనాః ప్రార్థయామాసురాదరాత్ ॥

తా॥ అనంతరము కంసుడు సేనాసమేతుడై మధురా పట్టణమునకు వచ్చి యాదవులను బాధింపగా నా పట్టణ జనులందరును దీనులై కృష్ణుని యిట్లు ప్రార్థించుచున్నారు-

శ్లో॥ కృష్ణకృష్ణమహాయోగి న్భక్తానామభయప్రద। ప్రాణఘ్నాన్ పాహినో దేవ శరణాగతవత్సల॥

తా॥ భక్తులకు అభయమిచ్చువాడవును శరణుపొందిన వారియందు ప్రేమ గలవాడవును యోగీశ్వరులలో నగ్రేసరుడవునగు ఓకృష్ణమూర్తీ! మా ప్రాణములకు బాధకలిగించెడి దుష్టులను సంహరించి నన్ను్మలను రక్షింపుము-

శ్లో॥ కించిద్విజ్ఞాపయే దేవ ఏతన్నోవక్తుమర్హసి। తవజన్మదినేకృత్యం నజ్ఞాతం కేనచిత్క్వచిత్ ॥ జ్ఞాత్వాచ తద్దినేసర్వే కుర్మోవర్ధాపనోత్సవమ్ । తేషాంద్రుష్ట్వాచతాంభక్తిం స్వస్మిన్ శ్రద్ధాంచసౌహృదమ్॥ కృత్యంజన్మదినేతేభ్యః కథయామాస కేశవః । శ్రుత్వా తేపి తథాచక్రు ర్యథానార్తేనతద్వ్రతం॥

తా॥ ఓ ప్రభువా! మేము ప్రార్థించి విజ్ఞాపనము చేయుచున్నాము- అది యేదనగా నీవు జన్మించినదినమందు చేయవలసిన కృత్యమేదియో మాలోనొకరైనను ఎప్పుడును తెలిసికొనియుండలేదు ఆవిషయమును మీరు చెప్పినయెడల ఆప్రకారముగా ఆ దినమునందు వర్ధంతి యుత్సవమును చేసెదము అని ప్రార్థించగా నప్పుడు కృష్ణమూర్తి తనయందు వారికుండెడి భక్తియును శ్రద్ధయును మిత్రభావమును జూచినవాడై వారికి తనజన్మదినమందు చేయవలసిన విధానమంతయు జెప్పగా వారువిన్నవారై యథాప్రకారముగాచేసిరి.

శ్లో॥ వరాంశ్చబహుధాప్రాదా ద్భగవాన్వ్రతకారిణే। అత్రైవోదాహరంతీమ మితిహాసంపురాతనమ్॥

తా॥ అప్పుడు భగవంతుండగు కృష్ణమూర్తి వ్రతము చేసినవారికి యనేక విధములగు వరముల నిచ్చెను దీనిని గురించి పూర్వము జరిగిన కథ యొకటి కలదు దానిని చెప్పెదను వినుము-

శ్లో॥ అంగదేశోద్భవో రాజా మిత్రజిన్నామనామతః । తస్యపుత్రో మహాసేన స్సత్యజిత్సత్పథేస్థితః॥ పాలయామాససర్వజ్ఞో విధివద్రంజయన్ప్రజాః ॥

తా॥ అంగదేశమునందు అమిత్రజిత్తు అను రాజు కలడు వానికి సత్యజిత్తు అను నొకకుమారుడు గలడు అతడు సమస్తరాజనీతి నెరింగిన వాడై సన్మార్గమునందు ప్రవర్తించుచు చతురంగబల సమేతుడై ప్రజలకు ననురాగము కలిగింపుచు న్యాయముగా భూమి నేలుచుండెను-

శ్లో॥ తస్యైవంవర్తమానస్య కదాచిద్దైవయోగతః। పాఖండైస్సహసంవాసో బభూవబహువాసరమ్। తత్సంసర్గాత్సనృపతిరధర్మైక నిరతో౽భవేత్॥

తా॥ యిట్లు కొంతకాలము వెళ్లగా దైవయోగముచే నొకప్పుడు నాస్తికమతస్థులతో సహవాసము కలిగి పిమ్మట బహుకాలము వరకు వారితోనే చెలిమి చేయుటవలన నారాజు అధర్మప్రవర్తనుడయియుండెను-

శ్లో॥ వేదశాస్త్రపురాణాని నినిందబహుశోనృపం। వర్ణాశ్రమగతేధర్మే విద్వేషఃపరమంగతః॥

తా॥ వేదములు శాస్త్రములు పురాణములు మొదలగు వానినెల్ల ననేక విధములుగా నారాజు నిందించుచుండెను వర్ణాశ్రమ ధర్మముల యందును మిక్కిలి ద్వేషము కలవాడయియుండెను-

శ్లో॥ ఏవంబహుతిథేకాలే ప్రయాతేమునిసత్తమ । కాలేననిధనంప్రాప్తో యమదూతవశంగతః॥ బధ్వాపాశైర్నీయమానో యమదూతైర్యమాంతికమ్ । పీడితస్తాడ్యమానోసౌ దుష్టసంగతిదోషతః॥ నరకేపాతితఃప్రాప యాతనాంబహువత్సరమ్ । భుక్త్వాపాపస్యశేషేణ పైశాచీం యోనిమాస్థితః ॥ క్షుధాతృష్ణా సమాక్రాంతే భ్రమన్సమరుధన్వసు ॥

తా॥ యిట్లు బహుకాలము జరుగగా నో మునీశ్వరుడా! ఆరాజు కాలవశముచే మరణము నొందెను అంతట యమదూతలువచ్చి పాశములచేకట్టి యమునివద్దకు తీసికొనివెళ్లి యనేక విధములుగా బాధలుపెట్టి దుర్మార్గుల సహవాసము కలిగి యుండుటవలన నితనిని నరకములలో పడవేసి యనేక సంవత్సరములు యాతనపెట్టి పాపముల నన్నిటి ననుభవింపచేసి పిమ్మట పిశాచ శరీరములో ప్రవేశపెట్టిరి-అప్పు

ఆకలి దాహము మొదలగు వానిచే పీడింప బడుచు నిర్జల ప్రదేశముల యందు తిరుగుచుండెను-

శ్లో॥ కస్యచిత్త్వథ వైశ్యస్య దేహమావిశ్య సంస్థితః । సహ తేనైవ సంయాతో మథురాం పుణ్యదాం పురీమ్ । సమీపే రక్షకైస్తస్య తస్మాద్దేహాద్బహిష్కృతః॥

తా॥ ఒకప్పుడు ఒక వైశ్యుని దేహములో ప్రవేశించి పుణ్యప్రదమగు ఆమథురాపట్టణములో ప్రవేశించగా యితడు పిశాచము పట్టిన వాడని యాపట్టణ కావలి వారలు వెడలిగొట్టిరి అప్పుడా పిశాచము వైశ్యునిదేహము విడిచిపోయెను-

శ్లో॥ బభ్రామ విపినే సోథ ఋషీణామాశ్రమేషు చ। కదాచిద్దైవయోగేన హరేర్జన్మాష్టమీదినే ॥ క్రియమాణాం మహాపూజాం వ్రతిభిర్మునిభిర్ద్విజైః। రాత్రౌ జాగరణం చైవ నామసంకీర్తనాదిభిః॥ దదర్శ సర్వం విధివచ్ఛుశ్రావాథ హరేః కథామ్ । నిష్పాప స్తత్క్షణాదేవ శుద్ధో నిర్మలమానసః ప్రేతదేహం సముత్సృజ్య విష్ణులోకే విమానగః ॥ యమదూతైః పరిత్యక్తో దివ్యభోగసమన్వితః॥ విష్ణుసాయుజ్యమాపన్నో వ్రతస్యాస్య ప్రభావతః॥

తా॥ అనంతర మాపిశాచము అరణ్యముల యందును మునీశ్వరుల యాశ్రమములయందును తిరుగుచుండగా నొకప్పుడు దైవయోగము వలన నొకచోట కృష్ణాష్టమీదినంబున మునీశ్వరులును బ్రాహ్మణులును వ్రతము చేయుచు విశేషపుణ్యప్రదమగు కృష్ణునియొక్క పూజను గావించి పిమ్మట నారాత్రి విష్ణునామ స్మరణము కథాశ్రవణము మొదలగు వానిచే జాగరణము చేసిరి ఆపిశాచము యిదియంతయు చూచుట వలనను విష్ణు కథలను వినుట వలనను ఆ క్షణమునందే పాపము వలన విడుదలబడి పరిశుద్ధుడై నిర్మలమగు మనస్సుగలవాడగుచు పిశాచ శరీరము వదలిపోయెను, అప్పుడు యమదూతలు విడిచిపెట్టివెళ్లగా విష్ణు దూతలువచ్చి దివ్యవిమానం మీద నెక్కించి విష్ణులోకమునకు తీసికొనివెళ్లిరి, అక్కడ దేవతా సంబంధమైన భోగముల నన్నియు ననుభవించి యావ్రతమహిమ వలన విష్ణుసాయుజ్యమును పొందెను-

శ్లో॥ నిత్యమేతద్వ్రతం చైవ పురాణే సార్వకాలికమ్ । కథ్యతే విధివత్సమ్యఙ్మునిభిస్తత్త్వదర్శిభిః । సార్వకాలికమేవైతత్కృత్వా కామానవాప్నుయాత్ ॥

తా॥ ఓ మునీశ్వరా! యథార్థముగా తెలిసికొనిన మునీశ్వరులు ఈ వ్రతమును సర్వకాలముల యందును ముఖ్యముగా చేయవలయునని పురాణములలో జెప్పియున్నారు కావున ఎల్లప్పుడును యీ వ్రతము చేసినవాడు కోరికలన్నియును పొందును.

శ్లో॥ ఏవంయఃకురుతేకృష్ణ జన్మాష్టమ్యాంవ్రతంశుభమ్। భుక్త్వాహవివిధాన్భోగా న్శుభాన్కామాన వాప్నుయాత్॥

తా॥ యీ ప్రకారము కృష్ణ జన్మాష్టమీదినంబున శుభప్రదమైన వ్రతమును చేసిన వాడు యీ లోకంబున సమస్త సుఖముల ననుభవించి సమస్త శుభములను కోరికలను పొందును.

శ్లో॥ తత్రదేవవిమానేన వసేకాలక్షంవిధేస్సుత। భోగాన్నానావిధాన్భుక్త్వా పుణ్యశేషాదిహాగతః॥ సర్వకామసమృద్ధస్తు సర్వాశుభవివర్జితః। కులేనృపతివర్యాణాం జాయతేమదనోపమః॥

తా॥ అంత్యకాలమందు దేవదూతలు వచ్చి దేవ విమానమందు గూర్చుండ బెట్టుకొని స్వర్గలోకమునకు తీసుకొని వెళ్లుదురు, ఓ బ్రహ్మకుమారా! అక్కడ సమస్త భోగముల ననుభవించి పుణ్యంమిగులుట వలన భూలోకంలో గొప్పరాజుల కుటుంబంలో మన్మథునితో సమానమగు సౌందర్యం కలవాడయి జన్మించి యేవిధమగు నశుభములను పొందక సమస్త కోరికలయొక్క ఫలితం నొందుచుండును,

శ్లో॥ యస్మిన్సదైవవిషయే లిఖితంస్యాత్పురార్చితమ్। కృష్ణజన్మోపకరణం సర్వశోభాసమన్వితమ్॥ పూజ్యతేవిశ్వసృట్తత్ర వ్రతై రుత్సవంయుతైః॥ పరచక్రభయంతత్ర నకదాచిద్భవిష్యతి॥

తా॥ పూర్వమున చెప్పబడినదియు సమస్త శుభములతో గూడి నటువంటి కృష్ణజన్మ సంబంధమగు చరిత్రం ననుసరించిన విగ్రహాదులు లిఖింపబడినవై యెవని యొక్క దేవతా గృహమందుంచబడి పూజింప బడునో యెక్కడ సమస్తోత్సవముల తోగూడుకొనినట్లుగా వ్రతములుచేయబడి భగవంతుడు పూజింపబడునో అటువంటి ప్రదేశంబుని ఇతరరాజులసంబంధమగు భయం యీతిబాధలు మొదలగునవి యెన్నడును కలుగవు.

శ్లో॥ పర్జన్యః కామవర్షీ స్యా దీతిభోగ్యనభయం క్వచిత్ । గృహే వా పూజయేద్యస్తు చరితం దేవకీజనేః॥ తత్రసర్వసమృద్ధంస్యా న్నోపసర్గాద్భయంభవేత్ । సంసర్గేణాపి యోభక్త్యా వ్రతం పశ్యేదనాకులః। సోపిపాపవినిర్ముక్తః ప్రయాతిహరిమందిరం॥

తా॥ మేఘుడు సస్యములకు నుపయోగమగునట్లు వర్షించుచును అతివృష్టి అనావృష్టి మూషకశలభములు మొదలగువానివలన బాధలెన్నడును కలుగవు కృష్ణ జన్మచరితము పూజింపబడిన గృహమునందు సమస్త ఐశ్వర్యములు సమృద్ధిగానుం డును తిరిగిజన్మించుట యనుభయము కలుగదు, సత్పురుషుల సహవాసమువలనగాని భక్తివలనగాని కృష్ణుని వ్రతమును స్థిరచిత్తుడై చూచినవాడు సమస్త పాపముల వలన విడువఁబడి జన్మానంతరమున శాశ్వతమగు విష్ణులోకమును పొందునుఅనియీ ప్రకారంగా సాంబమూర్తి సనత్కుమార మునీశ్వరునితో చెప్పినట్లుగా సూత మునీశ్వరుడు శౌనకాదిమునీశ్వరులతోఁ జెప్పెను.

ఇతి శ్రీస్కాందపురాణే శ్రావణమాసమాహాత్మ్యే ఈశ్వర

సనత్కుమారసంవాదే కృష్ణజన్మాష్టమీవ్రతకథనం

నామ చతుర్వింశోఽధ్యాయః

సమాప్తః

శ్రావణమాసమాహాత్మ్యం

సంపూర్ణము.

అథ న్యాసాదికమ్.

ఓం అస్య శ్రీకృష్ణసహస్రనామస్తోత్రమాలామన్త్రస్య పరాశర ఋషిః, అనుష్టుప్ ఛన్దః, శ్రీకృష్ణః పరమాత్మా దేవతా, శ్రీకృష్ణేతి బీజమ్, శ్రీవల్లభేతి శక్తిః, శార్ఙ్గీతి కీలకం, శ్రీకృష్ణప్రీత్యర్థే పారాయణే వినియోగః, అథన్యాసః, పరాశరాయ ఋషయే నమ ఇతి శిరసి, అనుష్టుప్ ఛన్దసే నమ ఇతి ముఖే, గోపాల కృష్ణాయ దేవతాయై నమః ఇతి హృదయే శ్రీకృష్ణాయ బీజాయ నమ ఇతి గుహ్యే, శ్రీవల్లభాయ శక్త్యై నమ ఇతి పాదయోః, శార్ఙ్గధరాయ కీలకాయ నమ ఇతి సర్వాఙ్గే అథ కరన్యాసః, శ్రీకృష్ణ ఇత్యారభ్య శూర వంశైకధీ రిత్యన్తాని అఙ్గుష్ఠాభ్యాం నమః, శౌరి రిత్యారభ్య స్వభాసోద్భాసితవ్రజ ఇత్యన్తాని తర్జనీభ్యాం నమః, కృతాత్మవిద్యా విన్యాస ఇత్యారభ్య ప్రస్థాన శకటారూఢ ఇతి మధ్యమాభ్యాం నమః, బృన్దావన కృతాలయ ఇత్యారభ్య మధురాజనవీక్షిత ఇత్యనామికాభ్యాం నమః, రజక ప్రతిఘాతక ఇత్యారభ్య ద్వారకా పురకల్పన ఇతి కనిష్ఠికాభ్యాం నమః, ద్వారకానిలయ ఇత్యారభ్య పరాశర ఇతి కరతలకర పృష్ఠాభ్యాం నమః, ఏవం హృదయాదిన్యాసః కార్యః,

అథ ధ్యానమ్.

శ్లో॥ కేషాంచిత్ప్రేమపుంసాం విగళితమనసాం బాలలీలావిలాసం కేషాంగోపాలలీలాఙ్కితరసికతను ర్వేణువాద్యేన దేవమ్. కేషాంవామాసమాజే జనితమనసిజో దైత్యదర్పాపహారం జ్ఞాత్వాభిన్నాభిలాషం సజయతి జగతామీశ్వరస్తాదృశోఽభూత్, ౧, క్షీరాబ్ధౌకృతసంస్తవస్సురగణైర్బ్రహ్మాదిభిః పణ్డితైః ప్రోద్భూతో వసుదేవసద్మని ముదాచిక్రీడయా గోకులే. కంసధ్వంసకృతే జగామ మధురాం సారామ సద్వారకాం గోపాలోఽఖిలగోపికా జనసఖః పాయాదపాయాత్సనః, ౨, ఫుల్లేన్దీవరకాన్తి మిన్దువదనం బర్హావతంసం ప్రియం శ్రీవత్సాఙ్క ముదారకౌస్తుభధరం పీతాంబరం సుందరం, గోపీనాం నయనోత్పలార్చితతనుం గోగోపసఙ్ఘావృతం గోవిన్దం కలవేణువాదనరతం దివ్యాఙ్గభూషం భజే.